

తెలుగుదేశం

ప్రథమ రాష్ట్ర మహాసభలు 1983 ప్రత్యేక సంచిక

With best compliments from :

Grams : 'OILPRODUCT' Guntur

Telex No. '0471-239 OIL IN'
Phones : Office 22233
Factory 22604
24777
24985
25833
25926

JAYALAKSHMI
Cotton And Oil Products Pvt. Ltd.,

REGISTERED OFFICE & FACTORY

PERECHERLA, Guntur Dist., Andhra Pradesh

(Registered Exporters and Government Recognised Export House)

The first unit in Andhra Pradesh to successfully manufacture and distribute Refined Rice Bran Oil on commercial scale.

MANUFACTURERS OF :

Cotton Lint, Cotton Linters, Cottonseed Washed and Refined Oils, Edible Grade Rice Bran Oil, Industrial Grade Rice Bran Oil, Industrial Hard Oils, Poultry & Cattle Feeds.

EXPORTERS OF :

Decorticated Cottonseed Extractions, Rice Bran Extractions, Groundnut Extractions etc.,

CI

"తెలుగుదేశం"

ప్రథమ రాష్ట్ర మహాసభలు

షేక్ మౌలాలి, బిల్డింగ్ సెంటర్
D. No. 29-32-17, భవానీ వీధి
సూర్యారావుపేట, విజయవాడ-520 002

ప్రత్యేక సంచిక

ప్రచురణ:

ఆహ్వాన సంఘము

కాకతీయనగర్, విజయవాడ

1983 మే 26, 27, 28

సంపాదకుడు: తుమ్మల చౌదరి

తెలుగుదేశం ప్రథమ మహాసభలు

సమన్వయ సంఘము

అధ్యక్షులు :

శ్రీ బెజవాడ పాపిరెడ్డి, ఎం. ఎల్. ఎ.

ఉపాధ్యక్షులు :

శ్రీ సుంకర సత్యనారాయణ
(కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు)

సభ్యులు :

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి
శ్రీ ఎ. మహిపాల్‌రెడ్డి
,, పి. రాధాకృష్ణ
,, ఎల్. నరశింహనాయక్
,, వై. శశిభూషణరావు
,, ఐ. వి. సోమరాజు
,, బి. వి. రెడ్డి
,, చార్లస్ శోభన్‌బాబు
,, రాజేశం గౌడ్ (కరీంనగర్)
,, వి. కృష్ణప్రసాద్ (ఖమ్మం)
,, కె. సత్యనారాయణ (శ్రీకాకుళం)
,, అబ్దుల్ రజాక్ (కర్నూలు)
,, జి. బాబురావు (విజయనగరం)
,, ఐ. తిమ్మారెడ్డి (కర్నూలు)
,, కొమ్మినేని సీతయ్య (గుంటూరు)
,, కె. రామచంద్రరావు (ప॥గోదావరి)
,, డా॥ డి. వెంకటేశ్వరరావు
,, బి. సత్యనారాయణరెడ్డి, ఎం. పి.,
,, పుచ్చలపల్లి పెంచలయ్య, ఎం. పి.
,, ఆరేటి కోటయ్య, ఎం. ఎల్. ఎ., (ప్రకాశం)
,, జి. బుచ్చయ్య చౌదరి, ఎం. ఎల్. ఎ.,
(తూ. గోదావరి జిల్లా)
,, ఎం. వెంకట్రామానాయుడు, ఎం.ఎల్.ఎ., (చిత్తూరు)
,, తుమ్మల వెంకట కృష్ణారావు
(ఆహ్వాన సంఘ అధ్యక్షులు)
,, వడ్డె శోభనాద్రీశ్వరరావు (ఆహ్వానసంఘ కార్యదర్శి)
,, జె. ఆదినారాయణరావు (అనంతపురం)
,, ఎ. ఉమాశంకర రెడ్డి (చిత్తూరు)
,, టి. లక్ష్మారెడ్డి (మెదక్)
,, పి. యాదగిరి (ఆదిలాబాద్)
,, వి. శివాజి (వరంగల్)
,, విజయమోహనరెడ్డి (మెహబూబ్‌నగర్)
,, ఎస్.వి.యల్. నరశింహరావు (నిజామాబాద్)
,, ఎం. సీతారామయ్య (నల్గొండ)
శ్రీమతి గిరిజాకుమారి (నెల్లూరు)
శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్టణం)

మహాసభల ఆహ్వానసంఘం

అధ్యక్షులు :

శ్రీ తుమ్మల వెంకటకృష్ణారావు

ఉపాధ్యక్షులు :

శ్రీ మల్లెల పద్మనాభరావు
శ్రీ జి. ధర్మారావు
శ్రీ అంకెం ప్రభాకరరావు, ఎం. ఎల్. ఎ.

కార్యదర్శి :

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు

సహాయ కార్యదర్శులు :

శ్రీ సులేమాన్ (కార్పొరేటర్)
శ్రీ గోవాడ మల్లిఖార్జునరావు, ఎం. ఎల్. ఎ.
శ్రీ పి. ఎస్. వి. ప్రసాదరావు

కోశాధికారి : శ్రీ కె. వి. పి. బసవేశ్వరరావు

సభ్యులు :

శ్రీ వసంత నాగేశ్వరరావు, ఎం. ఎల్. ఎ.
,, నిమ్మగడ్డ సత్యనారాయణ ,,
,, ఎ. జయప్రకాష్ ,,
,, దేవినేని రాజశేఖర్ ,,
,, బొర్రా వెంకటస్వామి ,,
,, వి. నాగభూషణం (నందిగామ సమితి అధ్యక్షులు)
,, అక్కినేని కృష్ణారావు (జిల్లా పార్టీ అధ్యక్షులు)
,, కాకాని రామమోహనరావు
శ్రీమతి ఎర్నేని సీతాదేవి (ముదినేపల్లి నియోజకవర్గం)
శ్రీ కమ్మిలి విఠల్‌రావు (కైకలూరు నియోజకవర్గం)
,, తంగిరాల ప్రభాకరరావు (నందిగామ నియోజకవర్గం)
,, ఎ. వి. కె. సూర్యారావు (మైలవరం)
,, ఎన్. వి. హిమార్జునకుమార్ (నూజివీడు)
,, ఎం ఎ. వెంకటకృష్ణ (జగ్గయ్యపేట)

శ్రీ ఎ. లోకేశ్వరరావు, ఎం. ఎల్. ఎ.
,, మిర్యాల పూర్ణానందం ,,
,, బి. ఎస్. జయరాజ్ ,,
,, ఎం. రత్నబోస్ ,,
,, అంబటి బ్రాహ్మణయ్య (అవనిగడ్డ సమితిఅధ్యక్షులు)
,, మూల్పూరి శోభనాచలం
,, వి. శివరామప్రసాద్ (జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు)
,, సైకం అర్జునరావు
,, గొర్రెపాటి రామకృష్ణ (నిడుమోలు నియోజకవర్గం)
,, పెద్ది వీరభద్రరావు (గుడివాడ నియోజకవర్గం)
,, ఎస్. టి. జి. భాష్యకార్లు (గన్నవరం)
డా॥ బి. వి. పూర్ణచంద్రరావు (మల్లేశ్వరం)
శ్రీ సుంకర కృష్ణమోహనరావు (తిరువూరు)

ఆర్థిక ఉపసంఘము

శ్రీ మాజేటి ప్రహ్లాదరావు, అధ్యక్షులు
,, పర్వతనేని జగన్మోహనరావు
,, అనుమోలు శేషగిరిరావు
,, వీరమాచనేని ప్రకాశరావు
,, దేవినేని రాజశేఖర్, ఎం. ఎల్. ఎ.
,, దర్శన్‌సింగ్
,, నాదెండ్ల నారాయణ

శ్రీ కె. వి. పి. బసవేశ్వరరావు, కన్వీనర్
,, రావి శోభనాద్రిచౌదరి
,, పి. ఎస్. వి. ప్రసాదరావు
,, అడుసుమిల్లి జయప్రకాష్, ఎ. ఎల్. ఎ.
,, బి. ఎస్. జయరాజ్, ఎం. ఎల్. ఎ.
,, పుల్లేటికుర్తి ప్రసాదరావు
,, బి. సూర్యనారాయణ

రవాణా ఉపసంఘము

శ్రీ కేశినేని వెంకయ్య, అధ్యక్షులు
,, కె. వి. ఎస్. వర్మ
,, పావులూరి మల్లిఖార్జునరావు

శ్రీ బి. రాఘవేంద్రరావు, కన్వీనర్
,, మూల్పూరి శివాజి
,, పాలడుగు వీరభద్రరావు

శ్రీ చలసాని చౌదరి

వసతి సదుపాయ ఉపసంఘము

అధ్యక్షులు : శ్రీ అక్కినేని లోకేశ్వరరావు, ఎం. ఎల్. ఎ.

శ్రీ వేమూరి బసవ కుటుంబరావు (కన్వీనర్)
,, తుమ్మల తిలక్
,, కె. వెంకటేశ్వరరావు
డా॥ సి. సుఖాకరరావు

శ్రీ కోనేరు ప్రసాదరావు (కన్వీనరు)
,, బొబ్బా రామారావు
డా॥ డి కృష్ణమోహనరావు
డా॥ ఎం. జగన్మోహనరావు

డా॥ ఎం. వెంకటేశ్వరరావు

భోజన సదుపాయ ఉప సంఘము

శ్రీ నిమ్మగడ్డ సత్యనారాయణ, ఎం. ఎల్. ఎ., అధ్యక్షులు
,, తాతినేని జనార్ధనరావు
,, వి. బసవకుటుంబరావు
,, వల్లమూడి మదనమోహనరావు

శ్రీ మొవ్వా వెంకటేశ్వరరావు, కన్వీనర్
,, ఎమ్. ఎస్. ప్రకాశరావు
,, వి. నారాయణరావు
,, వెలివెల సుబ్బారావు

సాంస్కృతిక ఉప సంఘము

శ్రీ ఎం. రత్నబోస్, ఎం. ఎల్. ఎ., అధ్యక్షులు
,, యలమంచిలి సుబ్బారావు
,, కె. వి. పద్మనాభరావు
,, చిలకపాటి రాజేంద్రప్రసాద్
,, నేరెళ్ళ లక్ష్మణరావు

శ్రీ కోట నరసింహారావు, కన్వీనర్
,, ఎ. బ్రహ్మానందరెడ్డి
,, కొండవీటి రవీంద్ర
,, అడుసుమిల్లి కోటేశ్వరరావు
,, కె. వి. రాఘవరావు

మహోవాడు ఉపసంఘం

శ్రీ బి. ఎస్. జయరాజ్, ఎం.ఎల్.ఎ. అధ్యక్షులు
,, నల్లూరి వెంకటరత్నం, కార్పొరేటర్, కన్వీనరు
,, దుగ్గిరాల సురేంద్రబాబు, కార్పొరేటర్

శ్రీ జె. విజయభూషణకుమార్
,, చిగురుపాటి కృష్ణారావు
,, జి. లజపతిరాయ్

ప్రచార ఉపసంఘం

శ్రీ ఎ. జయప్రకాష్, ఎం. ఎల్. ఎ., అధ్యక్షులు
,, కోట నరసింహారావు, కన్వీనరు
,, వై. సుబ్బారావు
,, ఎ. బ్రహ్మానందరెడ్డి
,, కె. వి. పద్మనాభరావు

,, కె. రవీంద్ర
,, చిలకపాటి రాజేంద్రప్రసాద్
,, నేరెళ్ళ లక్ష్మణరావు
,, ఎ. కోటేశ్వరరావు
,, కె. వి. రాఘవరావు

తెలుగు యువత సమ్మేళనం – నిర్వహణ కమిటి

డా॥ డి. వెంకటేశ్వరరావు, అధ్యక్షులు
శ్రీ దేవినేని రాజశేఖర్, ఎం. ఎల్. ఎ.
శ్రీ ఎం. పూర్ణానందం, ఎం. ఎల్. ఎ.

సేవాదళ ఉపసంఘం

శ్రీ దేవినేని రాజశేఖర్, ఎం. ఎల్. ఎ., అధ్యక్షులు
శ్రీ సొంగా స్టీఫెన్
శ్రీ రాజా

ప్రత్యేక సంచిక ఉపసంఘం

అధ్యక్షులు : శ్రీ అక్కినేని కృష్ణారావు

శ్రీ డి. జనార్ధనరావు, కన్వీనరు
,, మండవ రత్తయ్య
,, తాతినేని రవికుమార్
,, జి. సూర్యనారాయణ
,, కె. మారుతి

శ్రీ కృష్ణాజీ కన్వీనరు
,, కె. వి. పద్మనాభరావు
,, పరుచూరి కోటేశ్వరరావు
,, బండి శ్రీమన్నారాయణ
,, ఎ. సుబాస్‌బాబు

సంపాదకుడు : శ్రీ తుమ్మల చౌదరి

Jagjivan Ram

Phone : 376555
6 Krishna Menon Marg
NEW DELHI 110 001

MESSAGE

I am happy to learn that the "Telugu Desam" has completed one year of spectacularly successful and eventful life and is going to celebrate it at an annual conference of tbe party to be held at Vijayawada on 26, 27 and 28 of May 1983. The rise of Telugu Desam has been more than meteoric. Its success is bound to change the course of political events not only in the South but the whole country. It is all due to the dynamic personality and forward looking ideology of its leader, Shri N. T. Rama Rao. There is much in store for the Desam and its leader. The nation will watch with great interest the impact it produces on the politics and administration in the country.

I, on my part, send my sincere good wishes for the success of the conference, Telugu Desam and Shri N. T. Rama Rao.

(Sd.) Jagjivan Ram

H. N. BAHUGUNA
M. P.

सत्यमेव जयते

Tele : 694323
81 Lodi Estate
New Delhi 110 003

MESSAGE

I am glad to know that the first Annual Conference of the Telugu Desam is going to be held at Vijayawada from 26th to 28th May 1983 and that it has been planned to bring out a special Souvenir to mark the occasion. I am sure that Telugu Desam will not only pull out the State of Andhra from the mire that it was in during the Congress (I) regime, but also set a new trend in the Indian political system for the survival of democratic norms and democratic institutions which is being systematically destroyed by the Ruling Party.

I send all my good wishes for the success of the Conference.

(Sd.) H. N. Bahuguna

CHIEF MINISTER
WEST BENGAL

CULCUTTA

MESSAGE

I am happy to know that the First Annual Conference of the 'TELUGU DESAM' Party will be held at Vijayawada from May 26 to 28, 1983. While thanking you for your kind invitation, I regret my inability to attend the Conference because of my pre-occupations with the Panchayat Elections and two Assembly bye-elections in the State.

The deliberations of your party conference, I am sure, will cover all important issues relating to the present day national polity. What is important for us at the moment is to mobilize all right-thinking forces to strengthen the unity and integrity of the country. The nation derives its strength from the harmonious relationship between different religious, linguistic and ethnic groups. The designs of the disruptive elements that are active at different places of the country to jeopardise this happy relationship must be foiled by all means. We have been demanding for rearrangement of Centre-State relations for quite some time in the interest of the democratic-federal structure of our country. While we demand more powers for the States, we insist that the Centre too should be invested with enough powers to run the affairs of the nation. The document on Centre-State relations adopted by our Government in December 1977, makes clear our stand. Recently the Centre has set up the 'Sarkaria Commission' to go into this vital question of Centre-State relations. Since the terms of referance and other details of the Commission have not yet been formulated, we are not in a position to make comments about its possible outcome.

I hope that the Telugu Desam Party will fulfil the expectations of the people of Andhra Pradesh who have reposed great faith in it.

I wish the Telugu Desam Party Conference and Mass Rally all success and extend my cordial greetings to your party-men, delegates, the invited leaders and the members of the audience.

(Sd.) Jyoti Basu

M. G. Ramachandran
Chief Minister

Fort St. George
MADRAS-600 009



MESSAGE

The Telugu Desam Party is in its infancy. Yet, it has acquitted itself creditably within a short period of assumption of office in Andhra Pradesh. The Founder - Leader of the party, Thiru N. T. Rama Rao, has geared up the administrative machinery and initiated many progressive measures for socio-economic development. The Krishna waters agreement is a shining example of the astute statesmanship of my dear brother, Thiru N. T. Rama Rao, who enjoys the confidence of all sections of people in Andhra Pradesh.

The regional parties represent the aspirations of the people for a better deal for the States By ensuring uniform regional growth, the Regional parties Indirectly help strengthening the unity of India.

I am happy that the Firt Annual Conference of Telugu Desam party is to be held at Vijayawada. I am sure that the Telugu Desam Party which has received a massive mandate from the people of Andhra Pradesh will continue to break new grounds in enriching the life of the people.

I have great pleasure in sending my best wishes for the success of the Conference.

(Sd.) M. G. Ramachandran

తెలుగుతల్లి

మా తెలుగుతల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి.

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి.

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య గొంతులో తియ్యందనాలు
నిత్యమై నిఖిలమై నిలచియుండేదాక

నీ పాటలే పాడుతాం నీ ఆటలే ఆడుతాం
జై తెలుగుతల్లి జై తెలుగుతల్లి.

— శంకరంబాడి సుందరాచార్య

29-3-1982న తేదీ తెలుగుదేశం ఆవిర్భవించింది



9-1-1983న అధికారం స్వీకరించింది



ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన జనసముద్రం



జన సమూహంలో శపథం



ఇకపై ప్రజలే ప్రభుత్వం

"తెలుగుదేశం" మహాసభలు జరుగుతున్న శుభ తరుణం. గత ఏడాది మార్చి 29వ తేదీ నుంచి జరిగిన సంఘటనలు కనుల ముందర కదలాడుతున్నవి. ఉత్తేజాన్ని ఉరకలెత్తించిన దృశ్యాలు, ఉద్వేగాన్ని ఉప్పొంగించిన దృశ్యాలు, ఆనంద భాష్పాలు జాలువారిన దృశ్యాలు.... ఎన్నో.... ఎన్నెన్నో....

ముప్పయి అయిదు సంవత్సరాలుగా తిష్ఠ వేసుకుని స్వార్థపరులై తెలుగుజాతి గౌరవాన్ని గంగలో కలిపిన గత పాలకులపై జాతికి ఏవగింపు కలిగింది. అందుకే అఖిలాంధ్ర ప్రజానీకం చరిత్ర ఎరుగని తీర్పు ఇచ్చింది. తిరుగులేని గుణపాఠం నేర్పింది. ఎన్ని తరాలు గడచినా మర్చిపోని విప్లవాత్మకమైన మార్పు అది.

ఇకపై ప్రజలే ప్రభుత్వం. ప్రభుత్వమే ప్రజలు. ప్రజలకు ప్రభుత్వానికి భేదం లేదు. మనమంతా నిస్వార్థంతో పనిచేసి ఆ అవినాభావ సంబంధాన్ని పెంపొందిస్తేనే గానీ ఈ దేశంలో పరిపూర్ణమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. సమాజ సంక్షేమం లక్ష్యంగా పురోగమిస్తేనే తప్ప ప్రగతి సాధ్యం కాదు. నేను నా కోసం కాదు.... నువ్వు నీకోసం కాదు.... మనమంతా అందరి కోసం....అనుకుని పనిచేసేతప్ప ఫలితాలు సాధించలేం.

ధనస్వామ్యం – పేదరికం అనే రెండు వర్గాలుగా సమాజం విడిపోయి ఉంది. నేను ధనికులకు విరోధిని కాదు. కాని తెలివితేటలు వ్యక్తి స్వార్థానికి ఉపయోగపడగూడదు. ఆర్థికపరంగా అందరికీ వనరులు కల్పించి అన్ని కుటుంబాల సంక్షేమం చూసి పదిమందిని తీర్చిదిద్దిననాడే వాటికి సార్థకత. అలా కాకుంటే అంతా వ్యర్థం.... నిరర్థక ... నిష్ప్రయోజనం....

హెచ్చు తగ్గులు రూపుమాపి సమానతకు మార్గం వేసిననాడు గానీ మన ప్రజాస్వామ్య వ్యవస్థకు నిజమైన నిర్వచనం ఇవ్వలేం. ప్రజాప్రతినిధులు పాలకులై, ప్రజాసేవకు అంకితమై తరించగలిగిననాడు మాత్రమే పాలక వ్యవస్థ పటిష్ఠంగా పనిచేయగలుగుతుంది. అందరికీ సమానావకాశాలు కల్పించి తరతమ భేదాలులేని సమసమాజ స్థాపనకై శ్రీకారం చుట్టిననాడు గానీ మన ఆశయాలకు, లక్ష్యాలకు సంపూర్ణ సాఫల్యం చేకూరదు. అదే పరమార్థం.

సత్యసంధత, త్యాగశీలత శూన్యమై స్వార్థంతో, ధన దాహంతో పొట్టలు నింపుకోవటం పరమార్థమని పాలక వ్యవస్థ భావించినంతకాలం అది నడిబజారులో నిట్టనిలువునా చీల్చి చరమాంకం పాడినట్టవుతుంది. ఇలాంటి దుష్కృత్యాలను సమాజం ఇక సహించబోదు.

రైతే రాజు కావాలి. శ్రామికుడే చక్రం తిప్పాలి. అన్నవాక్కు సత్యస్వరూపంలో పరమోత్కృష్ట విధానంగా పరిఢవిల్లాలి. అన్నదాత రైతుకు కడగండ్లు లేకుండా పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించుకునే స్వేయాధికారం లభించాలి. శ్రమజీవుల కృషికి తగిన ఫలితాన్ని ముట్టచెప్పాలి.

మురికివాడలో మురికి బ్రతుకులు గడుపుతూ బిడ్డల భవిష్యత్తు చూసుకోలేని నిస్పృహమయమైన, నిరాశామయమైన జీవితాలు మన సమాజంలో ఎంతమాత్రం కానరాగూడదు. అమాయకత్వం, అసహాయత అలుసు కాగూడదు.

న్యాయంకోసం మనం సాగించే పోరాటంలో న్యాయదేవతకు చెవులేగాని కన్నులు లేవన్న సూక్తిని మార్చివేయాలి. న్యాయదేవత కళ్ళ గంతలు విప్పాలి. డబ్బున్నవారికే న్యాయం కాకుండా సమ సమతాభావంతో ఈనాడు సమాజంలో అట్టడుగునఉన్న బలహీనవర్గాలకు, పేద వర్గాలకు, నిర్వేదనతో కుంగిపోతున్న అమాయక గ్రామీణ సమాజానికి, చైతన్యవంతమైన జీవితాన్ని అందించాలి.

మనది ఏక కుటుంబమని, ప్రాంతీయ విద్వేషాలకు తావులేని సోదర బంధమని, కుల మత వర్గ విభేదాలకు అతీతంగా తెలుగు జాతి అంతా ఒక్కటేనని, అందరి హృదయాలలో, నిర్మలంగా, నిశ్చయంగా, నిర్దుష్టంగా ప్రస్ఫుటం కావాలి. అనాడుగాని మనకు, మన జాతికి తగిన గౌరవం లభించదని, జాతి సమైక్యతే మన రాష్ట్రాభివృద్ధికి పరిష్కారమార్గమని ప్రతి ఒక్కరం గుర్తించాలి.

రాష్ట్రంలో ఉన్న సహజ సంపదను, వనరులను సౌభ్రాతృత్వ సరళిలో అందరూ అందుకోవాలి. అది కాని కాదు మనమాశించిన సమసమతా సమాజం. ఇది కాని, కాదు మన మాశించిన సాంఘిక న్యాయం. ఆ సాంఘిక న్యాయంకోసమే మన ప్రయత్నం. దాన్ని అందించగలిగితేనే నా సేవ తరిస్తుందని నా భావన.



తెలుగుజాతి ఆశలకు ఆశయాలకు ప్రతీక

“తెలుగుదేశం” ప్రణాళిక

(తొలి మహానాడు - ది. 10-4-’82)

తెలుగు ప్రాభవ పునరుజ్జీవనానికి నాంది “తెలుగుదేశం” అవతరణ. దుష్టశక్తుల గ్రహణం తొలిగి, తెలుగుతేజం దశదిశలా వ్యాప్తి చెందాలన్న లక్ష్యంతో కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా రూపుదిద్దుకుంది “తెలుగుదేశం”. తెలుగు వాళ్ళంతా పచ్చగా ఉండాలని, అన్నిరంగాల్లో తెలుగునాడు ముందడుగు వేయాలని “తెలుగుదేశం” ఆకాంక్ష. ఇదే దాని ప్రాణం. . ప్రణవం. జాతి ఔన్నత్యానికి భంగకరంగా వ్యవహరించే పాలకులపై దండయాత్రే “తెలుగుదేశం”.

పరదాస్యంలో బానిసబంధాలలో మగ్గి హీనంగా లజ్జాకరమైన స్థితిలో జాతి మనుచుండగా, తెల్లదొరతనాన్ని ధిక్కరించి చేతనున్న తుపాకులతో ఎదురు తిరిగి, 1857లో విప్లవజ్వాల రగిలించిన భారత వీరజవానులకు మానివాళులు. ఆనాటి భారతస్వాతంత్ర్య మహాసంగ్రామానికి నాయకత్వం వహించి నడిపించిన రాణీఝాన్సీలక్ష్మీబాయికి మాజోహారులు.

దుష్టరాక్షస ముష్కరశక్తులను ఆత్మస్థయిర్యంతో అహింసాసిద్ధాంతంతో త్యాగనిరతితో ఎదిరించి 1947 వ సంవత్సరంలో భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధింపజేసిన జాతిపిత మహాత్మగాంధీకీ, భరతమాత ముద్దుబిడ్డలు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్ధార్‌పటేల్, నేతాజీ, రాజేంద్రప్రసాద్, మదనమోహన మాలవ్యా, అబుల్‌కలాంఆజాద్ అంబేత్కర్, ఆంధ్రకేసరిటంగుటూరి, బూర్గుల రామకృష్ణారావు ఇత్యాది జాతీయస్వాతంత్ర్య సమరవీరునకు మా నమోవాకములు, శ్రద్ధాంజలులు.

పలువురి త్యాగదీక్షతో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో అవతరించిన తెలుగురాష్ట్రం గతిమాలి ఈనాడు కుక్షింభరుల హస్తగతమైంది. త్యాగాలు వారివి, ఫలితాలు వీరివి అన్నట్టుగా జాతి ఔన్నత్యానికి అవమానం కలిగే విధంగా ప్రజలను దోచుకుంటూ దుర్భరావస్థలపాలుచేస్తున్న పాలకులపై దండయాత్రే ఈ “తెలుగుదేశం”. చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే లంచగొండి చెంచాల నిర్మూలనమే మా ధ్యేయం.

అష్టకష్టాల పాలవుతూ అలోలక్ష్మణా అంటూ, ఆకలి మంటలతో నకనక లాడుతున్న అభాగ్య, నిర్భాగ్య, బాధిత, పీడిత బడుగువర్గ సోదరులకు చేయూతనివ్వటం, కష్టాలు తీర్చటం “తెలుగుదేశం” సంకల్పం.

కాలం మారినా గతులుమారని, నాయకులు మారినా కడగండ్లు తీరని మన తెలుగు సంఘాన్ని సముద్ధరించి, జాతిసమైక్యతను ప్రబోధించి ఒక తాటి మీద నడపటమే “తెలుగుదేశం” ఆశయం. ఈ అనుభూతితో, ఆశయాలతో ప్రారంభించబడిన “ తెలుగుదేశం ” ప్రణాళికను మమ్ము ప్రోత్సహించి, ఆశీర్వదిస్తున్న అశేష తెలుగు సోదరుల సన్నిధిని ఉంచుతున్నాను.

1 రాజకీయ సుస్థిరత

ప్రజాజీవనం ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోతూ ఉండాలంటే రాష్ట్రంలో రాజకీయ సుస్థిరత అత్యంత ఆవశ్యకము. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులే తమ ముఖ్యమంత్రిని ఎన్నుకున్నంతకాలం ఈ సుస్థిరత తెలుగునాట బలంగా ఉన్నది. కేంద్రం తన అడుగులకు మడుగులొత్తే వ్యక్తిని ముఖ్యమంత్రిగా ప్రజలమీద రుద్దటం ప్రారంభించిన నాటినుంచి రాష్ట్రంలో రాజకీయ సుస్థిరతకు బీటలు ప్రారంభమయ్యాయి. రాజకీయ సుస్థిరత లేనందువల్ల కలిగిన దుష్పరిణామాలు ప్రజాజీవితాన్ని సంకటమయం చేశాయి. “తెలుగుదేశం” ఈ దుష్టసాంప్రదాయానికి స్వస్తివాచకం పలికి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటానికి, నిజమైన ప్రజానాయకుణ్ని ఎన్నుకోటానికి కృతనిశ్చయంతో ఉంది.

2 శాంతిభద్రతలు

రాజకీయ సుస్థిరత కొరవడటంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు మృగ్యమయ్యాయి. అరాచకం ప్రబలింది. దుష్టసంఘ విద్రోహశక్తుల ఆగడాలు పెచ్చుమీరాయి. సామాన్య ప్రజల దైనందిన జీవితానికి భద్రత లేకుండా పోయింది. హత్యలకు, దోపిడీలకు అంతులేదు. ఆడపడుచు మానానికి రక్షణలేమ.“ఆడపిల్లలు అర్ధరాత్రి ఒంటరిగా పయనించగలిగిన నాడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లవుతుంది” అన్న గాంధీజీ ఆశయం అపహాస్యం పాలైంది.

ఈ నికృష్ట పరిస్థితిని చక్కదిద్ది సామాన్య ప్రజానీకం, నిర్భీతితో నిత్యజీవితం కొనసాగించగలిగేలా, ఆడపడుచుల మాన ప్రాణాలవైపు ఏ దుష్టశక్తి కన్నెత్తి చూడలేని విధంగా కట్టుదిట్టమైన సామాజిక వ్యవస్థను రూపొందించి, క్రమశిక్షణను పెంపొందించి, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా కాపాడటానికే “తెలుగుదేశం” దీక్ష పూనింది.

3 గ్రామీణాభివృద్ధి

పల్లెసీమలు మనదేశానికి పట్టుగొమ్మలు. అన్నదాతలైన ఆ పల్లెసీమలు ఈనాడు పట్టణ వ్యామోహంలో మగ్గి నీరసించి, నిర్జీవమైపోతున్నాయి. దాదాపు ముప్పైవేలపైచిలుకు గ్రామాలున్న మనరాష్ట్రం తిరిగి కళాకాంతులతో శోభిల్లాలంటే గ్రామీణాభ్యుదయమే శరణ్యం. గతిలేక

పొట్టచేత పట్టుకుని పట్టణాలకు ఎగబాకుతున్న గ్రామీణ ప్రజలవలసను అరికట్టి ప్రణాళికాబద్ధమైన కుటీర పరిశ్రమల ప్రోత్సాహంతో గ్రామీణప్రజల ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచి, గ్రామసీమలను స్వయంసమృద్ధవంతంచేసి వాటికి కొంగొత్త రూపు రేఖలను దిద్దుతుంది "తెలుగుదేశం".

4 విద్య

నేటి విద్యావిధానం వ్యక్తిని తన కాళ్లమీద తను నిలబడేలా చేసేందుకు అనువైనదికాదు. ప్రజల నైతిక ప్రమాణాలను పెంపొందించేదిగానూలేదు. మన జాతీయతను ప్రతిబింబించేదీకాదు. ఈ విద్యావిధానాన్ని పునర్వ్యవస్థీకరించి వృత్తి విద్యలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి, పైసా వున్నవాడికే విద్యాలయాల్లో సీట్లు ఇస్తున్న మచ్చ సంప్రదాయాన్ని తుదిముట్టించి ప్రతిభవున్నవాడికే విద్యాలయంలో ప్రవేశార్హతకల్పించి విజ్ఞానానికి పూలబాటవేస్తుంది. "తెలుగుదేశం" మహిళలకు అనువైన వృత్తివిద్యలలో శిక్షణకు ప్రాధాన్యమిచ్చే ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలన్నది "తెలుగుదేశం" సంకల్పం. అజ్ఞానంధకారాలు నలుదిశలా వ్యాపించివున్న ప్రస్తుత తరుణంలో వయోజన విద్యకు ప్రాధాన్యమిచ్చి చైతన్యదీప్తిని వెలిగించాలన్న ఉత్కంఠతో ఉన్నది "తెలుగుదేశం"

5 పరిశ్రమలు

అనేక ఖనిజసంపదలకు నిలయమై ముడి సరుకులకు కొరతలేని తెలుగునాట పారిశ్రామికాభివృద్ధికి అపారమైన అవకాశాలుఉన్నా వీటి సద్వినియోగానికి నిర్దుష్టమైన కృషి జరగక పోవటం విచారకరం. ఇక్కడి ముడిసరుకుని ఇతర రాష్ట్రాలకు, దేశాలకు తరలించడంవల్ల, రాష్ట్ర సంపద క్షీణించి పారిశ్రామికంగా దెబ్బతిని మన పౌరులకు ఉపాధి దొరకటం లేదు. నిరుద్యోగసమస్య పరిష్కారం కావటం లేదు. ఈ ప్రమాదపరిస్థితిని తప్పించి రాష్ట్రాన్ని పారిశ్రామికం చేయటానికి " తెలుగుదేశం " ప్రాధాన్యతనిచ్చి కృషిచేస్తుంది.

ఇతర దేశాల సహకారంతో భారీపరిశ్రమల నిర్మాణానికి, కేంద్రరంగ పరిశ్రమలు మన రాష్ట్రంలో ఎక్కువగా నెలకొల్పటానికి కృషిచేస్తుంది "తెలుగుదేశం". చిన్నతరహా పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలకు తరలించి గ్రామాలలో యువకులకు ఉద్యోగావకాశాలను మెరుగుపరుస్తుంది.

పారిశ్రామిక వికేంద్రీకరణ ద్వారా పట్టణాలకే పరిశ్రమలను పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా వికేంద్రీకరించి పరిశ్రమల పరిపుష్టిని సాధిస్తుంది. పటిష్టమైన కార్మిక సహకారంతో ఉత్పత్తిలో సమృద్ధిని సాధిస్తుంది "తెలుగుదేశం".

6 వ్యవసాయం – నీటిపారుదల

రైతే దేశానికి వెన్నెముక అన్నది ఒకనాటి నానుడి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం ప్రాతిపదిక. వ్యవసాయానికి అవసరమైన రకరకాల ఎరువులు, క్రిమిసంహారక మందులు మొదలైన వాటిధరలకు, వ్యవసాయోత్పత్తుల ధరలకు మధ్య పొంతనలేకుండా పోయింది. ఫలితంగా రైతులపై భారం పెరిగి వారు కృంగిపోతున్నారు. వ్యవసాయం గిట్టుబాటుకాని స్థితికి దిగజారిపోయింది. కష్టాలు తీర్చేనాథుడులేడు. నోరులేని రైతు చెప్పుకోలేక, చావలేక చిక్కిచిక్కి శల్యమై దిక్కులేక నానాటికీ దీనావస్త పాలవుతున్నాడు. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటుధరలు నిర్ణయించి, ఆధరలు పడిపోకుండా కాపాడి, రైతుకు బాసటగా నిల్చి, రైతన్న సంక్షేమానికి నడుం కడుతుంది తెలుగుదేశం. రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తుల రవాణాపైఉన్న నిర్బంధాలను తొలగిస్తుంది. పరిమితులను భూములకే కాకుండా ఆదాయానికి కూడా వర్తించేటట్లు కృషిచేస్తుంది "తెలుగుదేశం".

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించినప్పటికీ అవి ఆచరణలోకి రావటంలేదు. జీవన వ్యయానికి అనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాల రేట్లను సవరించి, వారి స్థితిగతులను మెరుగుపరచటానికి 'తెలుగుదేశం' పనిచేస్తుంది.

రాష్ట్రంలో ప్రారంభించబడిన పెద్దతరహా బహుళార్ధసాధక ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉండటం మాట అలా ఉంచి, ఇతర ప్రాజెక్టులుకూడా ఇంకా ఆరంభదశలోనే ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ కాల్వల త్రవ్వకం పని అలాగే ఉంది.

స్వరాజ్యం వచ్చి 34 ఏళ్ళు గడిచినా రాయలసీమ ప్రజలకు నీటిఎద్దడి తీరలేదు. ప్రస్తుత ప్రాజెక్టుల నిర్మాణాన్ని తీవ్రతరంచేసి శీఘ్రగతిని పూర్తిచేయటానికి "తెలుగుదేశం" కంకణం కట్టుకున్నది. శ్రీశైలం జలాలను రాయలసీమ, తెలంగాణా క్షేత్రాలకు అందించటానికి విరామమెరుగక కృషి జరుపుతుంది.

7 విద్యుచ్ఛక్తి

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అపారమైన సౌకర్యాలున్నప్పటికి ఉత్పత్తిమాత్రం లోపభూయిష్టంగానే వుంది. ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తి మన అవసరాలకే చాలనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తిని ఇతర రాష్ట్రాలకు ఇచ్చి ఇక్కడిలోటును మరింతలోటుగా చేయడం అందరికీ తెలియనిదికాదు పంటపండించే రైతు పంపుసెట్టుకు మాత్రం విద్యుచ్ఛక్తిలేదు.


తెలుగుదేశం
ప్రథమ రాష్ట్ర మహాసభలు
జరుగుతున్న
శుభ తరుణంలో
ముఖ్యమంత్రి
గౌ॥శ్రీ॥ రామారావు గారికి
ఆంధ్ర ప్రజానీకానికి
ఇవే మా
శుభాభినందనలు!
విజయా పిక్చర్స్
విజయవాడ-గుంతకల్లు

గ్రామీణ విద్యుదీకరణ నత్తనడక నడుస్తోంది. పొరుగురాష్ట్రాలు శరవేగంతో గ్రామాలను కాంతివంతం చేస్తోంటే నగంవరకు మన గ్రామాలు ఇంకా అంధకార బంధురంగానే ఉంటున్నాయి.

"తెలుగుదేశం" విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ప్రాముఖ్యత ఇచ్చి విద్యుత్ ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తిచేస్తుంది. విద్యుత్‌సంస్థ నిర్వహణలో అవకతవకలను సమూలంగా నిర్మూలిస్తుంది. వ్యవసాయదారులకు చౌకధరలో విద్యుత్ సరఫరాచేస్తుంది. ఇంటింటికిదీపం మన ధ్యేయం. సాధ్యమైనంతవరకు పరిశ్రమలకు విద్యుత్‌పరఫరా నిరాఘాటంగా సాగే ప్రయత్నంచేస్తాం. పరిశ్రమలు కుంటుపడకుండా, ఉత్పత్తులు తగ్గకుండా అహర్నిశలు కృషిచేస్తాం.

8 ఆహారపదార్థాలు-నిత్యావసర వస్తువులు

రాష్ట్రంలో ఆహారధాన్యాలు అపారంగా పండుతున్నా బజారులో నిత్యావసరవస్తువుల కొరతమాత్రం నిత్యం తాండవిస్తోంది. పెరుగుతున్న ధరలు, కల్తీవస్తువులతో సామాన్య గృహిణి సతమతమైపోతున్నది.

నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించటం ప్రజా ప్రభుత్వపు ప్రథమకర్తవ్యం "తెలుగుదేశం" ఇందుకు ఆమూలాగ్రమైన చర్యలు ప్రారంభిస్తుంది. అటు ఉత్పత్తిదారును, ఇటు వినియోగదారును పీల్చి పిప్పిచేస్తున్న మధ్యదళారీల ఆటకట్టిస్తుంది. సక్రమమైన, కట్టుదిట్టమైన పంపిణీ వ్యవస్థకు పునాదులువేస్తుంది. కల్తీని అరికడుతుంది. గ్రామీణ ప్రాంతాలలోకూడా చౌకడిపోల వ్యవస్థను విస్తృతంచేసి, సామాన్య గృహిణి తన సంసారాన్ని సంతృప్తిగా నిర్వహించుకోటానికి సరైన వాతావరణాన్ని సృష్టిస్తుంది "తెలుగు దేశం".

9 రవాణా

రాష్ట్రంలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అవినీతిపరులు, అసమర్థులు అయిన అధికారుల, పాలకుల చేతుల్లో ఇది "వెర్రివాడి పెళ్ళాం వాడకెల్లా వదిన" అన్న సామెతలా తయారైంది. ఎక్కడికక్కడ దీన్ని దోచుకు తింటూ నిర్వీర్యం చేస్తున్నారు. మాటిమాటికీ రేట్లను పెంచి ప్రజలను బస్సెక్కటానికి భయపడేలా చేస్తున్నారు.

రవాణా వ్యవస్థలో పేరుకునిపోయిన దుర్నీతిని, వృధా వ్యయాన్ని తొలగించి, రవాణా సౌకర్యాలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా క్రమబద్ధం చేయటానికి 'తెలుగుదేశం' కృషిచేస్తుంది. పల్లెపల్లెకు బస్సు అనే లక్ష్యం ప్రాతిపదికగా ప్రతిగ్రామాన్నీ కలుపుతూ రవాణాసౌకర్యాలను దశలవారీగా మెరుగుపరచటం మా పార్టీ లక్ష్యం.

10 హరిజన గిరిజన అరుంధతీ వర్గాల సంక్షేమం

స్వాతంత్ర్యం సిద్ధించి 34 సంవత్సరాలు గడిచినా కూడా హరిజనోద్ధరణకు, ఇతర దళితవర్గాల అభ్యున్నతికి బాపూజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలు కలలుగానే మిగిలిపోయాయి. ఈ సోదరులు ఈనాటికీ సామాజికంగా, ఆర్థికంగా అతి దుర్భరమైన జీవయాత్ర సాగిస్తున్నారు.

వీరికి సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించి తోటివారితో సమానస్థాయికి ఎగిరేలా 'తెలుగుదేశం' దీక్షబూని పనిచేస్తుంది. అరుంధతీ సోదరుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. గిరిజనాభ్యుదయానికికూడా 'తెలుగుదేశం' అవసరమైతే అభివృద్ధి పథకాలు చేపడుతుంది. వారు తెచ్చే అటవీ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, గిట్టుబాటు ధరలు అందించి, వారి అమాయకత్వాన్ని అసరాచేసుకుని మోసగిస్తున్న అధికారుల, దళారుల ఆటకట్టిస్తుంది' తెలుగుదేశం'.

ఈ దళితవర్గాలలో నిరక్షరాస్యతను నిర్మూలించటానికి ప్రాథమిక పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యంతో ఉచితంగా పుస్తకాలు ఇవ్వడంతో విజ్ఞాన దీపకళిను ఆ చిరంజీవుల మేధస్సులలో వెలిగించి సత్ప్రవర్తన కల్గిన భావిపౌరులుగా తీర్చిదిద్దటం "తెలుగుదేశం" ధ్యేయం.

11 అంటరానితనం, అత్యాచారాల నిర్మూలన

మానవాళి మనుగడకే మచ్చగా తయారయిన అంటరానితనం ఇంకా కొనసాగటం సిగ్గుచేటు. మానవుడు గ్రహాలను జయిస్తున్న తరుణంలోకూడా ఈకురీతికి సమాధి కట్టలేకపోవడంపట్ల భారతజాతి తలవంచుకోవలసిఉంది.

హరిజనులపై అత్యాచారాలు నానాటికి పెరిగిపోతున్నాయి. సజీవదహనాలు, మానభంగాలు, నిత్యకృత్యమైపోతున్నాయి. వీటికి "తెలుగుదేశం" సమాధి కడుతుంది. కుల ప్రాతిపదికమీద, హరిజనవాడలోనే పేరుతో ప్రత్యేకంగా గూడాలను ఏర్పాటు చేయటాన్ని "తెలుగుదేశం" వ్యతిరేకిస్తుంది.

గ్రామీణస్థాయి మొదలు అన్నిస్థాయిలలోను హరిజనులకు, ఇతర వర్గాలకు మధ్య గల వ్యత్యాసాలను పూర్తిగా తొలగిస్తుంది.

12 మహిళా సంక్షేమం

"కలకంఠి కంట కన్నీరొలికిన సిరి ఇంటనుండ నొల్లదు"…. ఇది పెద్దలు పలికిన పవిత్రవాక్కు, కన్నతల్లికి, ఆడపడుచుకు, ఇల్లాలికి అత్యంత గౌరవ ప్రదమైన

స్థానం కల్పించిన సంస్కృతి మనది. కాని ఈనాటి మహిళ అతి దయనీయమైన జీవితాన్ని గడుపుతోంది. వరకట్నపు దురాచారాలకోరలలో చిక్కుకుని బలైపోతోంది. భర్త, అత్తమామలు రాచిరంపాన పెడుతోంటే విరక్తితో ఆత్మహత్యకు పాల్పడుతోంది. హత్యలకు గురవుతోంది. తెలుగింటిఆడపడుచు ఎదుర్కొంటున్న ఈ దుర్భరపరిస్థితిని అంతం చెయ్యటానికి "తెలుగుదేశం" దీక్షాధారణచేస్తున్నది. చట్టాలు శాసనాలతో ఈ వరకట్న పిశాచాన్నిఅంత మొందించలేము. ప్రజాచైతన్యం ఒక్కటే దీనికి పరిష్కారమార్గం.

యువతులలో, మహిళలలో, విద్యార్థులలో, ప్రజలందరిలో అలాటి చైతన్య వెల్లువకు 'తెలుగుదేశం' అవిరళ కృషి ఆరంభిస్తుంది.

మహిళా సంక్షేమాన్ని తన ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పని చేస్తుంది. అందుకోసం మహిళా సంక్షేమ నిధిని ప్రత్యేకంగా ఏర్పాటుచేసి అన్నిరంగాలలోనూ, అన్ని తరగతుల మహిళలకు సహాయం చేయటానికి తగు పథకాలు రూపొందిస్తుంది.

13 వెనుకబడిన వర్గాల సంక్షేమం

రజకులు, నాయీబ్రాహ్మణులు, స్వర్ణకారులు, చేనేత పనివారు, కుమ్మరి, కమ్మరి మున్నగు అనేక వెనుకబడిన వర్గాలవారు మన సమాజంలో ఉన్నారు. ఈ వర్గాలకు చెందినవారికి వారి వృత్తులలో అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది "తెలుగుదేశం".

వృత్తిపరమైన సంఘాల ఏర్పాటును ప్రోత్సహిస్తుంది. ఆయా సహకార సంఘాల ద్వారా వారి ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచుకోవటానికి 'తెలుగుదేశం' దోహదంచేస్తుంది. వారికి కావలసిన వృత్తి సంబంధమైన ముడిసరుకులను క్రమమైన ధరలకు అందించి వారి ఉత్పత్తులకు సరైన విలువ లభించేలా మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తుంద.

14 గంగపుత్రుల సంక్షేమం

రాష్ట్రానికి 964 కిలోమీటర్ల కోస్తా ప్రాంతంఉంది. ఈ తీరం పొడవునా లక్షలాది మత్స్య పారిశ్రామికులు జీవయాత్రసాగిస్తున్నారు.

చేపలు పట్టేందుకు కావలసిన సౌకర్యాలేమీ వీరికి సమృద్ధిగా లేవు. ఫలితంగా అనేక విదేశీ నౌకలు మన తీరంలో ప్రవేశించి మత్స్య సంపదను కొల్లగొట్టుకుపోతున్నాయి. తీరం పొడవునా ఉన్న మత్స్యకారులందరికీ సరైన హంగులు సమకూర్చి తద్వారా వారి జీవన స్థితిగతులను మెరుగు పరచటం, వారికి కావలసిన మంచినీరు తదితర సౌకర్యాలను, గృహవసతిని, వారిపిల్లలకు విద్యాసౌకర్యాలనుకల్పించటం 'తెలుగుదేశం' తనకర్తవ్యంగా భావిస్తుంది.

15 ప్రభుత్వోద్యోగులు

ప్రభుత్వయంత్రాంగ నిర్వహణకు ప్రభుత్వోద్యోగులందరూకూడా వెన్నెముకలాంటివారు. వారి సంపూర్ణసహకారం లేనిదే ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా నడవదు. రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సరిసమానంగా ఉండేటట్లుచూస్తుంది "తెలుగుదేశం" ప్రభుత్వోద్యోగుల సమస్యలు పరిశీలించటానికి శాశ్వతమైన పద్ధతిలో సంప్రదింపుల యంత్రాంగాన్ని ఏర్పాటుచేస్తుంది.

16 అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం

రాష్ట్రంలో మహమ్మదీయులు, క్రైస్తవులు మున్నగు అల్ప సంఖ్యాక ప్రజలు లక్షలాదిమంది వున్నారు. వారందరికీ "తెలుగుదేశం" పూర్తిరక్షణ కల్పిస్తుంది. ముస్లింల వక్ఫ్ బోర్డులకు కోట్లాది రూపాయలు విలువచేసే ఆస్తిపాస్తులున్నాయి. వాటినిర్వహణ సరిగాలేక వాటివల్ల సంక్రమించే ప్రయోజనాలు ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు సక్రమంగా చేరటంలేదు. ఈ పరిస్థితులను చక్కబరచి వక్ఫ్ ఆస్తుల ఆదాయాలు పేదముస్లింల అభ్యున్నతికి సరిగా అందేలా "తెలుగుదేశం" కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేస్తుంది.

అంతేకాక ఉర్దూభాషకు గౌరవప్రదమైన స్థానం కల్పించి భాషావికాసానికి దోహదం చేస్తుంది. ముస్లిం బాలలకు ఉర్దూవిద్యాబోధనలో వసతులు కల్పిస్తుంది.

17 పరిశుద్ధ పాలన

ప్రభుత్వ పరిపాలన స్వచ్ఛంగా పరిశుద్ధంగా సాగిస్తామని వెనుకటి ప్రభుత్వాలు చెప్పిన మాటలన్ని నీటమూటలే అయ్యాయి. పాలనా యంత్రాంగంలో పైనుంచి కిందవరకూ అన్నిస్థాయిలలో లంచగొండితనం, అవినీతి, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం అంటువ్యాధుల్లా అలుముకుని ఉన్నాయి. ప్రభుత్వ కార్యకలాపాలలో వ్యక్తిగత స్వోత్కర్షలకు దుబారా, ఆడంబరం, పెరిగిపోయాయి. ఫలితంగా లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. 'తెలుగుదేశం' ఇలాంటి అవినీతిని ఇకపై సాగనివ్వదు. ప్రభుత్వ పరిపాలన సాధ్యమైనంత పొదుపుగా, నిరాడంబరంగా సాగేందుకు ఈ పార్టీ పటిష్టమైన చర్యలు తీసుకొంటుంది.

పనులకోసం ప్రజలు ప్రభుత్వకార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగి ముడుపులు చెల్లించుకునే దుర్గతికి స్వస్తిచెప్పి, త్వరితగతిని ఫైళ్ళు కదలాడి పనులు జరిగేలా పరిపాలనా యంత్రాంగాన్ని తీర్చిదిద్దుతుంది. అవినీతిని అంతం చేస్తుంది.

18 మురికివాడల ఉద్ధరణ

పట్టణ ప్రాంతాలలోని మురికివాడలలో నివసిస్తున్న వేలాది, లక్షలాది నిరుపేద ప్రజలకు పారిశుధ్యం, మంచినీటి సదుపాయం మున్నగు సౌకర్యాలు కల్పించి, వాసయోగ్య మైన వసతులతో వారి జీవన స్థితిగతులను మెరుగుపరచ టానికి సత్వర చర్యలు తీసుకొంటుంది.

19 కుటుంబ సంక్షేమం

సుఖప్రదమైన జీవితానికి అనుగుణంగా ప్రజలు తమతమ ఆర్థిక పరిస్థితులనుబట్టి కుటుంబాలను పరిమితం చేసుకునేలా 'తెలుగుదేశం' ప్రోత్సహిస్తుంది.

20 పన్నులు

రాష్ట్ర ప్రభుత్వ పన్నులకు సంబంధించినంతవరకు చట్టాలను సులభతరం చేస్తుంది. 'తెలుగుదేశం' కేంద్ర ప్రభుత్వ పన్నుల విషయంలోకూడా సులభమైన మార్గాలు అన్వేషించవలసిందని కేంద్రాన్ని కోరుతుంది. పన్నుల ఎగవేతను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి పన్నులలో రాష్ట్రానికి లభించే వాటాను పెంచాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతుంది.

21 మద్యనిషేధం

ఎక్సైజు శాఖద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు లభిస్తోంది. అయితే మద్యపానంవల్ల ప్రజాజీవితం ఇక్కట్లపాలు కావటం క్షేమదాయకం కాదు. ఎన్నో సామాన్య సంసారాలు దీనివల్ల సమస్యల వలయంలో చిక్కుకుంటున్న మాట అందరూ ఎరిగినదే కాబట్టి తమతమ సంసారాల శ్రేయస్సుదృష్ట్యా, ఆరోగ్యదృష్ట్యా మద్య పానానికి బానిసలు కారాదని 'తెలుగుదేశం' ఉద్బోధిస్తుంది.

22 వైద్యం – ఆరోగ్యం

రాష్ట్రంలో ఆస్పత్రుల నిర్వహణ అస్తవ్యస్తమై పోయింది. వైద్యసౌకర్యాలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు నరకకూపా లుగా తయారవుతున్నాయి. జనాభాతో పోలిస్తే పడకల సంఖ్య అతితక్కువగా ఉన్నది. డాక్టర్లు రోగుల నిష్పత్తిలో కూడా చాలా వ్యత్యాసం ఉంది. ఇక గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు మరింత దారుణంగా ఉన్నాయి. 'తెలుగు దేశం' ఈ పరిస్థితిని చక్కదిద్దుతుంది. ప్రతి గ్రామానికి వైద్యసౌకర్యం విస్తరింపజేస్తుంది. ఆస్పత్రుల నిర్వహణను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యమన్న సూత్రాన్ని తు. చ. తప్పకుండా నిర్వర్తింపజేస్తుంది.

23 మతసామరస్యం

రాష్ట్రంలో అన్ని మతాలవారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. వారి వారి విశ్వాసాలను 'తెలుగుదేశం' కాపాడు తుంది. మతపరమైన పవిత్ర స్థలాలకు రక్షణ ఉండేటట్లు చూస్తుంది. రాష్ట్రంలో అన్ని మతాలవారు సోదరభావంతో సహజీవనంతో కలిసిమెలిసి మెలిగే వాతావరణాన్ని సృష్టిస్తుంది.

24 నివేశన స్థలాలు

ప్రకృతి ప్రసాదించిన భూమి విస్తారంగా ఉన్నా నిరుపేదలు తలదాచుకోవడానికి ఓగుడిసె వేసుకునేందుకు స్థలం దొరకకపోవటం శోచనీయం. ఇంతవరకూ ఇళ్ళ స్థలాలు లేనివారికి స్థలాలు ఇవ్వడం, స్థలాలు ఉన్నా పట్టాలు లేని వారికి పట్టాలు మంజూరు చేయడం 'తెలుగుదేశం' ఏడాదిలో పూర్తిచేస్తుంది.

25 సమగ్ర గ్రామీణ గృహవసతి

పట్టణాల పెంపునకు ప్రస్తుతం వినియోగపడుతున్న జీవితభీమానిధులను, హడ్కో సహాయాన్ని, కేంద్రప్రభుత్వ సహాయాన్ని, అంతస్తుల ప్లాట్లనిర్మాణానికి, స్టార్ హోటళ్ళ నిర్మాణానికి మాత్రమేకాకుండా సమగ్రగ్రామీణ గృహవసతి సౌకర్యాన్ని కల్పించటానికికూడా వినియోగిస్తుంది. 'తెలుగు దేశం' అంతస్తునిర్మాణంకంటే గుడిసెల కంతలు పూడ్చ టమే 'తెలుగుదేశం' ధ్యేయం.

26 వికలాంగుల సముద్ధరణ

చీకటిముసురుకున్న వికలాంగుల అంధకారజీవితంలో ఆశాజ్యోతిని వెలిగించి బాధితులైన సోదరులకు అసరాగా నిలిచి అదుకోవడమే 'తెలుగుదేశం' ధ్యేయం. మానవసేవ మాధవసేవ అన్నదే 'తెలుగుదేశం' పరమార్థం. వికలాంగు లకు అనువైన శరణాలయాలు నెలకొల్పటం, దుఃఖాదుల కన్నీరు తుడవటం 'తెలుగుదేశం' ఆశయం.

27 విద్యార్థులు

విద్యార్థులలో విజ్ఞాన వికాశాలను పెంపొందించే ప్రగతి పథకాలను రూపొందిస్తుంది 'తెలుగుదేశం'. విద్యార్థు లలో ఉన్న అసంతృప్తిని, నిస్పృహను పారద్రోలి వారికి ఉద్యోగావకాశాలను ఎక్కువగా కల్పిస్తుంది. విద్యార్థులలో నవచైతన్యాన్ని పెంపొందించి మన జాతికి వన్నెతెచ్చే క్రీడాకారులుగా తయారు చేసేందుకు కృషిచేస్తుంది. ఇప్ప టికే రూపొందిఉన్నా అచరణలోకి రాకుండా నిలిచిపోయిన నిరుద్యోగభృతి సౌకర్యాన్ని వెంటనే అమలు జరుపుతుంది.

28 విజ్ఞాన వినియోగం

మేధావివర్గ ప్రతిభా ప్రాభవాలను రాష్ట్రాభివృద్ధికీ, తెలుగుజాతి ఔన్నత్యానికి తోడ్పడేలా వినియోగించుకోవడం మా ధ్యేయం పార్టీసభ్యులు కాకపోయినా, వృత్తులను వదులుకోకపోయినా వారివారి ప్రతిభకుతగ్గ విధంగా గౌరవ ప్రదమైన హోదా కల్పించి ప్రభుత్వ సలహాసంఘ సభ్యులుగా స్థానం కల్పించి వారి అమూల్యమైన సలహాలను స్వీకరించి వివిధ రంగాలలో రాష్ట్రాభివృద్ధిని సాధించడం "తెలుగు దేశం" ధ్యేయం.

29 సాంస్కృతిక వికాసం .

సంగీత, సాహిత్య, నృత్య, నాటక, లలితకళా రంగాలలో తెలుగుతనాన్ని, తెలుగు సంస్కృతిని పరిపోషిస్తూ ఆయా కళలపురోభివృద్ధికి ఆయారంగాలలో నిష్ణాతులైన వారి సలహా సంప్రదింపుల అధారంగా "తెలుగు దేశం" ఆసక్తిదాయకమైన, నేత్రపర్వమైన, శ్రవణానంద కరమైన నూతన కార్యక్రమాలను రూపొందిస్తుంది.

30 సమన్వయ సంఘాలు

'తెలుగుదేశం' ఆశయాలను అమలు పరచటానికి వీలుగా ప్రతి రంగంలోనూ, ప్రతిశాఖలోనూ సమన్వయ సంఘాలను నియమిస్తుంది 'తెలుగుదేశం' ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలచి వ్యావసాయిక, పారిశ్రామిక, కార్మిక, తదితర రంగాలలో ఉన్న ఇబ్బందులను, ఇక్కట్టులను ప్రభుత్వదృష్టికి తెచ్చి, వారి జీవనాన్ని శాంతియుతంగా తృప్తివంతంగా చేయడం ఈ సమన్వయ సంఘాల లక్ష్యం.

అ) కర్షక సమన్వయ సంఘాలు :

ఇటు వ్యవసాయ కార్మికుల కూలిరేట్లకు అటు వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలను సమన్వయ పరచటం, అధిక పంటలు పండించటానికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక ఔషధాలు. నీటి వనరులు సులభంగా సకాలంలో సక్రమ మార్గంలో లభించేలా చేయడం, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడటం, గ్రామీణుల సాధకబాధకాలను ప్రభుత్వానికి తెలియపరచి పరిష్కరించటం కోసం వ్యవసాయదారులతో కూడిన సమన్వయ సంఘాలను ఏర్పాటు చేస్తుంది 'తెలుగుదేశం'.

ఆ) కార్మిక సమన్వయ సంఘాలు :

ఇటు కార్మికులను, అటు యజమానులను సమన్వయ పరచి వైరుధ్యాలను నిర్మూలించి, సామరస్య సాధనతో సమ్మెలు, లాకౌట్లు లేకుండా, ద్వేషభావం పెరగకుండా, జాతీయ భావంతో పరిశ్రమాభివృద్ధిద్వారా రాష్ట్రాభివృద్ధిని సాధించటం, ఏదైనా అవాంఛనీయమైన వాతావరణం ఏర్పడితే తక్షణం దానిని ప్రభుత్వ దృష్టికితెచ్చి చక్కదిద్దే చర్యలు తీసుకునేలా చేయటంకోసం కార్మిక సమన్వయ సంఘాలను ఏర్పాటుచేస్తుంది 'తెలుగుదేశం'.

ఇ) మహిళా సమన్వయ సంఘాలు :

ప్రభుత్వం తలపెట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలుజరిగేలా చూడటానికి, ఏమైనా అవకతవకలు ఉంటే ప్రభుత్వం దృష్టికితెచ్చి నివారించటానికి మన ఆడపడుచుల జీవితాలను కళకళ లాడుతూ, తృప్తితో నవ్వుతూ ఉండేలా చేయటానికి మహిళలతోకూడిన సమన్వయ సంఘాలను 'తెలుగుదేశం' నియమిస్తుంది.

ఈ) విద్యార్థి సమన్వయ సంఘాలు :

విద్యారంగంలో 'తెలుగుదేశం' ప్రవేశపెట్టే విప్లవాత్మకమైన భావాలను పటిష్టంగా అమలు జరిపేందుకు, జ్ఞానవంతమైన పాఠ్యాంశాలను నిర్ణయించి సంస్కరించేందుకు, తెలుగుభాషను సముద్ధరించేందుకు, పేదప్రజల జీవిత వికాసానికి ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలుజరిగేలా చూడటానికి, అవకతవకలుంటే తక్షణం నివారించడానికి, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులతోకూడిన సంఘాలను నియమించి విద్యాబోధనను నిజమైన విజ్ఞాన బోధనగా మార్చటం 'తెలుగుదేశం' ఆదర్శం.

ఉ) యువజన సమన్వయ సంఘాలు :

ఈనాడు పట్టణాలలో పెరిగిపోతున్న అరాచకత్వాన్ని దౌర్జన్యాన్ని, దోపిడీని, రాక్షసత్వాన్ని, అమానుషత్వాన్ని, చీకటిబజారు వ్యాపారులను, అక్రమ లాభార్జనపరులను, సంఘాన్ని దోచుకుతింటున్న విద్రోహశక్తుల ఆటలను అరికట్టడానికి, యువశక్తిని సంఘాలుగా ఏర్పరచి పల్లె-పట్టణ-రాష్ట్రవ్యాపితంచేసి సమాజానికి శాంతిప్రసాదించటం, అవసరమైతే ప్రభుత్వదృష్టికి తెచ్చి ఈ నాగరిక వాతావరణాన్ని అణగదొక్కటం, చెడును నిర్మూలించటం, 'తెలుగుదేశం' ఆశయం.

31 సత్యశీలం

ప్రజాప్రతినిధులు వారివారి విధినిర్వహణలో ప్రజలకిచ్చిన హామీలకు, చేసిన ప్రాథమిక ప్రతిజ్ఞలకు, వారివారి నియోజకవర్గ ప్రజలకిచ్చిన వాగ్దానాలకు భంగంగా ప్రవర్తించిన పక్షంలో, అవినీతికి పాల్పడిన పక్షంలో 'తెలుగు దేశం' నియమావళికి భంగకరంగా వ్యవహరించిన పక్షంలో నియమించిన కమిటీలు అతడిని దోషిగానిర్ధారించినపక్షంలో ఆ ప్రజాప్రతినిధిని ఆ నియోజకవర్గ ప్రజలముందె నిలపటం ప్రజానిర్ణయానికి, వదిలివేయటం 'తెలుగుదేశం' సత్యశీలం.

జై తెలుగునాడు !

జై జై తెలుగునాడు !!

"తెలుగుదేశం" తిరుపతి సదస్సు

1982 మే 28 తెలుగు ప్రజానీకం తిరుపతి దివ్య క్షేత్రంలో 'జనవాహిని'గా పొంగి పొరలిన పుణ్య దినము. ఆ రోజు తిరుపతిలో 'తెలుగుదేశం' ద్వితీయ సదస్సు జరిగింది. తెలుగుదేశ చరిత్రలో అది ఒక మైలురాయి. ఆనాడు చేయబడిన కొన్ని ముఖ్యమైన తీర్మానాలను యిక్కడ కార్యకర్తల కొరకై పొందుపరుస్తున్నాము.

— సంపాదకుడు

భాషావిధానం : 10 సూత్రాలు

రాజరికపు వ్యవస్థలోను, ఆ తదనంతరం బ్రిటిషువారి పాలనాకాలంలోను ప్రజలను అన్నివిధాల అణచివుంచటానికి ప్రభుత్వ పాలననుండి వారిని దూరంగా వుంచటానికి పాలక వర్గాలు సాధారణ ప్రజలకు తెలియని భాషనే పాలనా భాషగా పోషిస్తూ వచ్చాయి. రాజ్యశక్తికి అదనంగా భాషనుగూడా ఒక ఆయుధంగా ఉపయోగించుకొని వారు ప్రజలను అణచి వుంచుతూ వచ్చారు. ప్రజాభాషలు కానట్టి సంస్కృతం, పారశీకం, ఇంగ్లీషు భాషలనే వారు అధికార భాషలుగా ఆదరిస్తూ, ప్రజల భాషల అభివృద్ధి వికాసాలను నిరోధిస్తూ వచ్చారు. విద్యాబోధనకు, పరిపాలనకు, విద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, న్యాయస్థానాలలో అనేక శతాబ్దాలుగా పరభాషలే చలామణి అవుతూవచ్చిన కారణంగా పాలక వర్గాలు, మేధావివర్గాలు భాషాపరమైన ఆధిక్యతను పెంచుకొని ప్రజలనుండి దూరమైపోషడమేగాక, సాధారణ ప్రజలలోని సృజనాత్మక శక్తులు నశించిపోతూ వచ్చాయి.

భిన్న భాషలు, సంస్కృతులు గల విశాల భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టి చెందాలన్నా, దేశ సమగ్రత కాపాడాలన్నా, సమైక్యత పెంపొందాలన్నా, అభివృద్ధి సాధించబడాలన్నా ప్రజల భాషలలోనే పరిపాలన సాగాలనే మౌలిక ప్రజాస్వామ్య సూత్రాన్ని స్వాతంత్ర్య సమరం కాలంనాటి భారత జాతీయ కాంగ్రెస్ గుర్తించి, భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం కోరుతూ తీర్మానించింది. అయితే స్వాతంత్ర్యం వచ్చి మూడున్నర దశాబ్దాలు గడచిపోయినా స్వభాషా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడి రెండున్నర దశాబ్దాలు గడచినా తెలుగు భాషకు ప్రభుత్వ కార్యాలయాల్లో, న్యాయస్థానాలలో, విద్యాలయాల్లో స్థానంలేని దౌర్భాగ్య స్థితిలోనే తెలుగు ప్రజలు ఉంచబడ్డారు.

రాజ్యభాషగా పరిగణించబడి ప్రభుత్వంచే అధికార యుతంగా ఆదరింపబడని ఏ భాషా పరిపుష్టి చెందదు, వికసించదు. ప్రభుత్వ కార్యాలయాల్లో, కోర్టులలో, విద్యాలయాల్లో అన్ని స్థాయిలలో ఉపయోగపడగల విధంగా తెలుగు భాష వికసించలేదనే కుంటివాదనలతో తెలుగుభాషకు తెలుగు రాష్ట్రంలో స్థానం లేకుండా చేయటానికి ప్రజావ్యతిరేకులైనపాలకవర్గాలవారు ఇంతకాలంగా సాగిస్తూ వచ్చిన మోసపూరిత విధానాలు యికముందు సాగనివ్వమని 'తెలుగుదేశం' పార్టీ తీవ్రహెచ్చరిక చేస్తున్నది.

1. సచివాలయం మొదలు, సమితి కార్యాలయం వరకు అన్ని స్థాయిలలో ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో తక్షణం తెలుగు ఏకైక అధికార భాషగా పరిగణించబడి తెలుగు భాషలోనే రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగాలి.

2. దిగువ న్యాయస్థానాలు మొదలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వరకు అన్నిస్థాయిల్లో తెలుగు భాషలోనే కార్యకలాపాలు జరగాలి.

3. ప్రాథమిక పాఠశాలలు మొదలు, విశ్వవిద్యాలయాల వరకు అన్ని స్థాయిలలో తెలుగుభాషే బోధనాభాషగా గుర్తించబడాలి.

4. గవర్నరు పిల్లలు మొదలు శ్రామికుని బిడ్డల వరకు బాల బాలికలందరికీ ఒకే విధమయిన ఏక ప్రమాణ విద్యాభ్యాసం జరిగేవిధంగా విద్యావ్యవస్థను సంస్కరించాలి. అంతేకాక తెలుగునాడులో తెలుగు భాష ఒక్కటిమాత్రమే తప్పనిసరిగా నేర్చుకోవలసిన భాషగా అమలుచేయాలి.

5. హిందీ, తమిళం, కన్నడం, మళయాళం లాంటి ఇతర భారతీయ ప్రజా భాషలుగాని, ఇంగ్లీషు, రష్యన్, జర్మన్. జపానీస్ లాంటి విదేశీ భాషలుగాని, నేర్చుకోదలచిన వారికి అవి ఐచ్ఛిక భాషలుగా బోధించటానికి ఏర్పాట్లు జరగాలి.

6. తెలుగునాడులో వుండే తంతి తపాలా, రైల్వేలాంటి ప్రజా జీవన సంబంధిత కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలోగూడా తెలుగుభాషనే కార్యకలాపాలు జరగాలి.

7. తెలుగునాడులోవున్న పారిశ్రామిక, వ్యాపారసంస్థలు అవి ప్రభుత్వ సంస్థలయినా, ప్రయివేటు సంస్థ లయినా - అన్నీ, తమ కార్యకలాపాలన్నీ తెలుగు లోనే నిర్వహించాలి.

8. కేంద్రప్రభుత్వంతోను, ఇతర రాష్ట్ర ప్రభుత్వాల తోను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలమేరకు మాత్రమే ఇంగ్లీషుభాష వాడకాన్ని పరిమితం చేయాలి.

9. తెలుగునాడులో భాషా పరమైన అల్ప సంఖ్యాక వర్గా లకు చెందినవారు తమపిల్లలకు తమ మాతృభాషలో విద్యాబోధన చేసుకొనేందుకు సౌకర్యాలు కలుగ చేయటంతోపాటు, తెలుగు నేర్చుకునే విధానం అమలు పరచాలి.

10. తెలుగునాడులో ఉర్దూ మాతృభాషగాగల ప్రజలు అసంఖ్యాకంగా వున్న కొన్ని ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలలో ఉర్దూ భాషకు తగు ప్రాధాన్యత యివ్వబడాలి.

భాషారంగంలో ఈ దశసూత్ర పథకాన్ని తక్షణం అమలులో తీసుకొని రావటానికి తెలుగుదేశం తనను తాను అర్పించుకొంటూ, తెలుగు రాష్ట్రంలో తెలుగు భాషకు అన్నింటా ప్రథమస్థానం లభింపచేయుటకు, అవసరపడిన ఎట్టి త్యాగాలకయినా సంసిద్ధులుగా వుండాలని తెలుగు ప్రజ లకు పిలుపు యిస్తున్నది.

నిత్యావసర వస్తువుల సరఫరా

స్వాతంత్ర్యం వచ్చిన మూడున్నర దశాబ్దాల కాల ములో దారిద్ర్యరేఖకు దిగువున వుండి కటిక పేదరికంతో నికృష్ట జీవితాలు గడుపుతున్న ప్రజల సంఖ్య 20 నుండి 50 శాతానికి చేరింది. ఆంధ్రప్రదేశ్ జనాభాలోని 6 కోట్ల మందిలో 3 కోట్లకు పైగా ప్రజలు దుర్భర దారిద్ర్యంతో, చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. అసంఖ్యాకు లైన ఈ ప్రజలకు పూర్తికాలం పనిగాని, లాభసాటి వృత్తి గాని లేక, రోడ్లమీద, చెట్లక్రింద, మురికి కూపాలయిన గుడిసెలలో నికృష్టమైన జీవితాలు గడుపుతున్నారు. తమకు, తమ పిల్లలకు పుష్టికరమైన ఆహారం లేక, ప్రకృతి తీక్షణత నుండి కనీసం శరీరాన్ని కాపాడుకోటానికి బట్టలుగూడా లేక దుర్భరంగా జీవిస్తున్నారు. కోట్లాదిమంది అయిన ఈ పేదలు ఆకాశాన్నంటుతున్న ధరల కారణంగా కనీస పాటిమేరకు కూడా జీవితావసర వస్తువులు కొనరేక పస్తులుంటున్నారు. బియ్యం, జొన్నలు, సజ్జలు, రాగులులాంటి ఆహారధాన్యాలు, పప్పుధాన్యాలు, వంటనూనెలు, తదితర నిత్యావసర సరకులు వారికి అందుబాటులో లేనంతగా ధరలు పెరిగిపోయినాయి. ఇంకా పెరుగుతున్నాయి.

ఎండనక, వాననక రెక్కలు ముక్కలు చేసుకొని పంటలు పండించే రైతాంగానికి, వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించటంలేదు. పాలకపక్షం, ప్రభుత్వం, మధ్య దళారీలు కుమ్మక్కయి రైతాంగంనుండి అతి తక్కువ ధరలకు సేకరించిన వ్యవసాయక ఉత్పత్తులను అతి ఎక్కువ ధరలకు అమ్మటంద్వారా అటు రైతులను, ఇటు వినిమయదారులను అతి దారుణంగా దోచుకొంటున్నారు. ఇందుకోసం కృత్రిమమైన కొరతలు కలిగించి అధిక ధరల పరిస్థితి సృష్టిస్తున్నారు.

పేదలందరికీ వృత్తి ఉద్యోగాలద్వారా పని చూపించి వారికి ఆహార పదార్థాలు తదితర కనీస జీవితావసర సరు కులు అందుబాటు అయ్యేలాగు చూడటం, ప్రజా ప్రభుత్వం యొక్క కనీసపాటి విద్యుక్తధర్మం. ఈ కనీస విధి నిర్వ హణలోగూడా ఘోరంగా విఫలమయిన కాంగ్రెస్ ప్రభు త్వం గత 25 సంవత్సరాల తమ హయాంలో రాష్ట్రప్రజల పరిస్థితిని మరింత దారుణ స్థితికి-దిగజార్చింది. పర్యవ సానంగా దేశానికే 'అన్నపూర్ణ' అనతగిన తెలుగునాడులో ప్రజలు అన్నపానాలు లేక ఆకలి దప్పికలతో మలమల లాడిపోతున్నారు. ఈ భయానక పరిస్థితియొక్క మృత్యు గుహ్వారంనుండి పేదప్రజలను రక్షించవలసిన గురుతర పవిత్ర బాధ్యతను తెలుగుదేశం స్వీకరిస్తుంది.

ధనరాసులు ప్రోగుచేసుకోవటమే ధ్యేయంగా పెట్టు కొని అటు రైతాంగం కష్టార్జితాన్ని, ఇటు ప్రజల ఆకలిని తమ స్వార్థప్రయోజనాలకు వాడుకొంటున్న గుత్తవ్యాపా రుల, మధ్యదళారుల, ప్రభుత్వ ఉన్నతాధికారుల భ్రష్ట రాజ కీయ నాయకుల ఆట కట్టించటంలో నిర్దాక్షిణ్యంగా వ్యవహ రిస్తుంది. రైతాంగం శ్రమించి పండించే పంటకు గిట్టుబాటు ధరలు లభింప చేయడంతోపాటు, వినిమయదారులకు అందు బాటులో వుండే ధరలకు మారుమూల గ్రామాలలో సయితం జీవితావసర వస్తువులు సరఫరాచేసే బాధ్యతను తెలుగుదేశం తన ప్రథమ కర్తవ్యంగా స్వీకరిస్తుంది. సాధారణ ప్రజలు ఉపయోగించే బియ్యం కిలో 2 రూపాయలు మించని ధరకు అందరికీ లభింపచేస్తుంది. అదేవిధంగా పప్పుధాన్యాలు, వంట నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులుకూడా సామాన్య ప్రజ లకు అందుబాటులో వుండే ధరలకు సరఫరా జరిగేటట్లు బాధ్యత వహిస్తుంది. పేదప్రజలకు కనీస జీవితావసర సరుకులు అందుబాటు ధరలకు లభింపచేసే ఈ పథకం అమలుకు అవసరపడినమేరకు సబ్సిడీ యిచ్చి అందుకయ్యే వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలుగుదేశం ప్రకటిస్తున్నది.

పార్టీ మార్పిడులు - తెలుగుదేశం వైఖరి

ధనార్జన, పదవీకాంక్షలే నేటి రాజకీయ రంగానికి ప్రేరణగా పరిణమించి సర్వ రాజకీయ నైతిక విలువలు కొడిగట్టిపోయి విషవలయంగా తయారైపోయిన నేటి రాజ

With best compliments

from

Yelamanchili

BABU RAO

GODAVARRU

Krishna Dt.

Phones : 32
62876

With best compliments from :

M/s. Tungabhadra Industries Limited

KURNOOL

Manufacturer's of :-

TUSHAR VANASPATI,
BHARATI BAKERY VANASPATI,
TUSHAR REFINED OIL,
NIRALA HALF BAR SOAP & NIRALA CAKE SOAP

శుభాకాంక్షలతో !

M/s. కర్నూలు ఇండస్ట్రియల్ ఎస్టేట్

ఇండస్ట్రియలిస్ట్స్ అసోసియేషన్,

కర్నూలు.

కీయ రంగంలో ఉన్నత విలువలు పునఃప్రష్ట అత్యంత కఠినమైనదని తెలుగుదేశం గుర్తిస్తున్నది. శాపన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ధనార్జన, పదవీ కాంక్షలే ధ్యేయంగా పెట్టుకొని తమను ఎన్నుకున్న ప్రజలకు, తమకు ఆశ్రయం ఇచ్చిన రాజకీయ పార్టీలకు వెన్నుపోటు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారు. దుస్తులు మార్చినంత తేలిగ్గా పార్టీలను మారుస్తున్నారు. శాసన సభలకు, పార్లమెంటుకు ఎన్నుకోబడిన సభ్యులను తిరిగి వెనకకు పిలిచే, లేదా పదవి నుండి దింపే హక్కు ప్రజలకు లేకపోవటాన్ని ఆసరా చేసుకొని రాజకీయపార్టీలు తమ అధికారం నిలబెట్టుకోవటానికి శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను అనేక ప్రలోభాలకు గురిచేస్తూ పార్టీ మార్పిడులను ప్రోత్సహిస్తున్నాయి.

ఈ పరిస్థితిలో తెలుగునాడు రాజకీయ రంగంలో సర్వ భ్రష్టాచారాలను నిర్మూలించి, సదాచారాన్ని నెలకొల్పి ఉన్నత విలువలు పునఃప్రష్టకై కంకణం కట్టుకున్న తెలుగుదేశం ఈ పార్టీ మార్పిడులకు ఖండించటమే కాక తమ పార్టీ సభ్యులు ఇట్టి భ్రష్టాచారాలకు పాల్పడకుండా అవసరమయిన అన్ని కట్టుదిట్టాలను తీసుకొంటుందని నిర్దుష్టంగా ప్రకటిస్తున్నది.

ఇపుడు పార్టీలో సభ్యులుగావున్న శాసనసభ్యులు, తెలుగువేశం పార్టీ తరపున ఎన్నికైనవారు కారుగనుక వారుగూడా తక్షణం తమ శాసనసభా సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని పార్టీ ఆదేశిస్తున్నది. ఇకముందు తెలుగుదేశంలో చేరదలచిన ఇతర పార్టీలకు చెందిన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ సభ్యత్వాలకు, ఇతర అధికార పదవులకు రాజీనామా ఇవ్వాలని, ఇవ్వవలసి వుంటుందని పార్టీ నిర్దేశిస్తున్నది.

పార్టీ మారినప్పుడు తమ శాసనసభ సభ్యత్వాలు కూడా వదులుకోవాలని, తిరిగి ఎన్నిక కావాలనే నైతిక విలువలకు మార్గదర్శకులైన కీర్తిశేషులు శ్రీ ఆచార్య నరేంద్ర దేవ్, హెచ్. ఎం. బహుగుణ, ఎన్. భాస్కరరావుగార్లు దేశ రాజకీయాలలో ప్రవేశపెట్టిన ఆదర్శాన్ని అన్ని రాజకీయ పార్టీలు తమ విధానంగా ప్రకటించి, ఇతర పార్టీలనుంచి తమ పార్టీలోకి చేరే శాసనసభ్యుల విషయంలో ఇదే వైఖరి అవలంభించడం ద్వారా రాజకీయాలలో ఏర్పడిన భ్రష్టాచారాలను నిర్మూలించడానికి తెలుగుదేశంతో సహకరించవలసినదని అభ్యర్థిస్తున్నది.

భూములు ఆక్రమణ

పేదవారికి ఇళ్లులేకపోయినా, ఇస్తామన్న వాగ్దానాలు నెరవేర్చకపోయినా, ప్రజాప్రతినిధులుగా గద్దె నెక్కి, ఆ ప్రజల అవసరాలను విస్మరించి, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ విలువైన ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించి, భుక్తం చేసుకుని, స్వార్థాన్ని పెంచుకుంటున్న ఈనాటి నాయకుల, అధికారుల నడతను తెలుగుదేశం గర్హిస్తోంది. ఈ తీర్మానం ద్వారా నిరసన తెలుపుతోంది.

ఇప్పటికైనా ఈ ప్రజాద్రోహాన్ని గుర్తించి, దానిపై సమగ్రమైన, నిస్పాక్షికమైన న్యాయ విచారణను సుప్రీం కోర్టు న్యాయమూర్తి ద్వారా జరిపించి, ఈ దురాగతానికి ఒడిగట్టిన వారిని శిక్షించి ప్రజాస్వామ్యానికి సరైన నిర్వచనము ఇవ్వాలని తెలుగుదేశం హెచ్చరిస్తున్నది. నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం ప్రజల చేతుల్లో పడుతుందని దాని పరిణామాలకు పరిపూర్ణమైన బాధ్యత ఈనాటి అధికార పార్టీయే స్వీకరించవలసి వుంటుందని తెలుగుదేశం గుర్తుచేస్తున్నది.

కాలాతీతం కాకుండా వెంటనే ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రతినిధుల సభ ఏకగ్రీవముగా తీర్మానిస్తున్నది.

అనేకమంది మంత్రులు, అధికార పార్టీ నాయకులు, అధికారులు ఈ ప్రజావిద్రోహ చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన దృష్ట్యా వీరు యింకా పరిపాలనలో వుంటే సమగ్ర నిస్పాక్షికమైన విచారణ జరగదన్న భావంతో ఈ మంత్రివర్గాన్నే బర్తరఫ్ చెయ్యాలని మాపార్టీ అధ్యక్షుడు ఇదివరకే డిమాండ్ చేశారు. ఆయన డిమాండ్‌ను ఈ ప్రతినిధుల సభ పూర్తిగా సమర్థిస్తున్నది.

With the best compliments from

M/s. ANDHRA OIL REFINERY

Prop : KANTI BROTHERS

40/323, BELLARY ROAD, KURNOOL-518 001

Phones : 42 & 747

Manufacturers of :

"JYOTI" Brand Double Refined Groundnut Oil

With best compliments from :

Phones : Off. 481 Resi. 255 & 781 Auto 681

C. Mallikarjuna & Bros.

LORRY TRANSPORT, GOODS CLEARING & FORWARDING COMMISSION AGENTS

Accredited Transporters For :

Sri Rayalaseema Paper Mills Ltd., – T. G. L. Group Industries – Alimchand Topandas – Rayalaseema Mills – Adoni Cotton Mills (Unit N. T. C.)

Agents : Patel Roadways (P) Ltd., 510 – Sister Concern – Mallikarjuna Transporters, Adoni & Kurnool.

Railway Goods Shed, ADONI-518 301

WITH BEST COMPLIMENTS FROM :

PHONES : Mill : 1776, Off : 1596, Res : 201 — Kurnool

Ranga Roller Flour Mills, Kurnool

Mill 7 to 11 Plots, Industrial Estate, KALLUR, Kurnool-518 001

Regd Office : **38/154, Minchin St., KURNOOL-518 001**

Use Always SURYA BRAND RAVVA and ATTA MAIDA

చేయెత్తి జైకొట్టు!

చేయెత్తి జైకొట్టు తెలుగోడా
గతమెంతొ ఘనకీర్తి కలవోడా!

సాటిలేని జాతి ఓటమెరుగని కోట
నివురుగప్పి నేడు నిదురపోతుండాది
జైకొట్టి మేల్కొల్పు తెలుగోడా
గతమెంతొ ఘనకీర్తి గలవోడా!

వీరరక్తపు ధార వారవోసిన సీమ
పలనాడు నీదెరా వెలనాడు నీదెరా
బాలచంద్రుడు చూడ ఎవరోడోయ్
తాండ్రపాపయగూడ నీవోడు!

నాయకీనాగమ్మ మల్లమాంబా మొల్ల
మగువమాంచాల నీ తోడబుట్టినవోళ్ళె
వీరవనితలగన్న తల్లేరా
ధీరమాతల జన్మభూమేరా!

రాజ్యమంటే వీర భోజ్యమన్నాడు మన
తిక్కనార్యుని మాట ధీరులకు బాటరా
పూర్వపౌరుష మెరిగి బ్రతకాలి
కార్యశూరులు నేడు కావాలోయ్!

— వేములపల్లి శ్రీకృష్ణ

పాటలీ పుత్రమ్ము కోట కొమ్మలమీద
తెలుగు జెండాలు నర్తించునాడు
ఢిల్లీశు నెదిరించిన తెలుగు విలుకాండ్రు
నవలక్షలోరుగల్ గలియునాడు
రాయచూరు కదనమందేని తళ్తళమంచు
తెలుగు జోదుల కత్తి తిరుగు నాడు
అల చోళ పాండ్య భూముల తెల్గు సరకార్ల
పసుపుసూయాణమై పాకునాడు
చూచి సంతోష భారంబు మోచి శిరము
నూచు భాగ్యంబునకు నింత నోచలేక
ఏల పుట్టితినిపుడిసీ ! ఏటి బ్రతుకు ?
కటకటా దాటిపోయె బంగారు యుగము

— తుమ్మల సీతారామమూర్తి





కృష్ణాతరంగ పంక్తిన్ ద్రొక్కుచుంత త్రుళ్ళి
నాంధ్ర నౌకలు నాట్యమాడునాడు
ఇంటింట దేశ సాహిత్య దీపములతో
నాంధ్ర తేజస్సు రాపాడునాడు
సుకుమార శిల్పవస్తు ప్రపంచమునందు
నాంధ్రనైపుణి పంతమాడునాడు
సమర సేనా వ్యూహ జయపతాకల క్రింద
నాంధ్రపౌరుషము చెందాడునాడు
చూచి సంతోషమున తలలూచి, గర్వ
మాచి, ఆంధ్రపుత్రీ పుత్రులందగలరు
శాంతి, నందాక లేదు విశ్రాంతి మనకు
కంకణ విసర్జనలకిది కాలమగునే

— రాయప్రోలు

భవిష్యత్తుకు వెలుగుబాట

మహోత్తుంగ జలధి తరంగాల్లా ఉత్సాహంతో ఉప్పొంగుతున్న ఈ జన సందోహాన్ని చూస్తుంటే నాలో ఆవేశం తొణుకాడుతూంది. పుట్టి ఏడాదిఅయినా నిండని మా "తెలుగుదేశం" ఇంత త్వరలోనే అధికారంలోకి రావడం ప్రపంచచరిత్రలోనే అపూర్వం. ఒక్క తెలుగువాళ్లే అసంభవాన్ని సంభవం చేయగలరని, తెలుగు పౌరుషం దావాగ్నిలా, బడబాగ్నిలా ప్రజ్వలించి అక్రమాలను, అన్యాయాలను దహించగలదని ఋజువుచేశారు. అందుకు తెలుగు బిడ్డగా నేను గర్విస్తున్నాను. నాకు నాజాతి చైతన్యం మీద, పరాక్రమంమీద అచంచలమైన నమ్మకముంది. నా అన్నలు, తమ్ముళ్లు, చెల్లెళ్లు, ఆగ్రహిస్తే వాళ్ళ హృదయాల్లోంచి లావా ప్రవాహాలు వెలికి చిమ్ముతాయని నాకు తెలుసు. తెలుగు శౌర్యం విజృంభిస్తే ఎంత శక్తివంతమైన అక్రమ శక్తిఐనా నేల కరుస్తుందని లక్షలాది ప్రజలు ఆచరణలో నిరూపించారు. అందుచేతనే మీ ముందు వినమ్రుడనై ఇది మీ విజయం-ఆరుకోట్ల తెలుగువీర ప్రజానీకం సాధించిన అద్భుతమైన అపూర్వమైన విజయమని మనవిచేస్తున్నాను. ఈ మహత్తర చారిత్రాత్మక విజయంలో నా పాత్ర ఎంత ? మహా సముద్రంలో నీటి బిందువంత మాత్రమే. కాబట్టి తెలుగుదేశం గెలుపు తెలుగు ప్రజలందరి గెలుపని ప్రకటిస్తున్నాను.

ఈ ఎన్నికలల్లో జనబలం అన్నింటినీ జయించింది. తెలుగుజాతి ఆత్మాభిమానం అంగడి సరుకు కాదని, తెలుగు వాడు మూడోకన్ను తెరిస్తే అధర్మం అక్రమం, అన్యాయం కాలి బూడిదై పోతాయని మన రాష్ట్రంలో విజృంభించిన జన చైతన్య ఝంఝూ ప్రభంజనం చాటి చెప్పింది. దానిముందు కొండలు కూడా బెండులా ఎగిరి పోతాయని ఋజువైంది. మీరిచ్చిన ప్రోత్సాహ తరంగాల మీదనే నా ప్రచార జైత్ర యాత్ర అవిఘ్నంగా అప్రతిహతంగా సాగిపోయింది.

వెలుగుబాట

నాపట్ల ప్రజలు ప్రదర్శించిన వాత్సల్యానికి, చేకూర్చిన ఈ అద్భుతవిజయానికి ఎలా, ఏమనికృతజ్ఞతచెప్పాలో నాకు తోచడంలేదు. నిజానికి మీ ప్రేమాను రాగాల గురించి వర్ణించటానికి మాటలు చాలవు. మీ ఋణాన్ని తీర్చుకోవడానికి నాకు ఒక జన్మ చాలదు. మళ్లీజన్మంటూ

మన ముఖ్యమంత్రి

గౌ॥ శ్రీ యన్. టి. రామారావు

ఉంటే తెలుగు తల్లికి తనయుడనై పుట్టి మీ సేవలో నా జీవితాన్ని చరితార్థం చేసుకోవాలని ఉంది. నాలోని ప్రతిఅణువునూ ప్రతి రక్తపు బొట్టునూ మీ కోసం ధారబోయాలని ఉంది. ఈ ఎన్నికల రంగంలో నన్ను అభిమానించి, విజయోస్తు అని ఆశీర్వదించి, రక్తతిలకం తీర్చి మంగళహారతులు పట్టిన తెలుగు మహిళలకు ప్రత్యేకించి అభినందనలు అర్పిస్తున్నాను. ఇక తెలుగువాడినో, వేడినో ప్రతిబింబించే ఉడుకునెత్తురు ఉప్పొంగే నవయువతరం గురించి ఏంచెప్పాలి ? వాళ్ళు వీరభద్రుల్లా విక్రమించారు. తెలుగుదేశం విజయసాధనలో అగ్రగాములయ్యారు. అలాంటి నా తమ్ముళ్ళకు నేను చెప్పేదొకటే. ఇది మీ భవిష్యత్తుకు మీరు వేసుకున్న వెలుగుబాట. పోతే చిన్నారి పొన్నారి చిట్టి బాలురున్నారు. వాళ్ళకు ఓట్లులేవు. అయినా శ్రీరాముని సేతు బంధనంలో ఉడుత సహాయంలా ఈ బుడతలు చేసిన కృషికి నేను ముగ్ధుణ్నయ్యాను. రేపటి పేకువ వీరిదే. ఈ లేత గులాబీ మొగ్గలను ప్రేమాభిమానాలతో ఆశీర్వదిస్తున్నాను.

'తెలుగుదేశం' ఎన్నికల ప్రణాళికలో రాష్ట్ర అభివృద్ధికి అనేక అంశాల కార్యక్రమం ఉంది. రాష్ట్ర ప్రజానీకం నామీద, తెలుగుదేశం మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారని నాకు తెలుసు. ప్రణాళికలోని వివిధ అంశాలను, వాటి ప్రాముఖ్యాన్నిబట్టి క్రమంగా అమలు జరుగుతాయి. ఈ విషయంలో ఏరుదాటి తెప్పతగలేసే తప్పుడుపని చేయబోమని హామీ ఇస్తున్నాను. ప్రధానంగా సమాజంలో అట్టడుగునఉన్న బడుగువర్గాల అభివృద్ధికి మా శాయశక్తులా కృషిచేస్తాము.

త్రాగేందుకు మంచినీళ్ళకు సైతం నోచుకోని ఊళ్ళున్నాయి. తలదాచుకోను తావులేని నిర్భాగ్యజీవులున్నారు. రెక్కాడినా డొక్కాడని శ్రమజీవులు లెక్కకు మిక్కిలిగా ఉన్నారు. వాళ్ళను వెంటనే ఆదుకోవాలి. ఆ సమస్యలను పరిష్కరించాలి. గాంధీజీ గ్రామస్వరాజ్యం గురించి కలలుగన్నారు. అదే రామరాజ్యం అన్నారు. తెలుగుదేశం గ్రామాభ్యుదయం కోసం నిర్విరామంగా పాటుపడుతుంది. బడిపిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం, రెండు రూపాయలకు కిలో బియ్యం పేదప్రజలకు అమ్మించడం సక్రమంగా అమలు జరుపుతాము. వ్యవసాయం, పరిశ్రమలు, సమతూకంలో, సత్వరాభివృద్ధికి కృషిచేస్తాను. రాష్ట్రంలో వెనుకబడిన కరువు కాటకాలకు నిలయమైన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము. ఏ రూపంలోనూ ప్రాంతీయ సంకుచిత తత్వాలకు ఆస్కారం లేకుండా ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి దీక్ష వహిస్తాము.

ఉద్యోగులు

ఈ కార్యక్రమం అనుకున్నట్టు ఆచరణలోకి రావాలంటే పాలనా వ్యవహారాలు సక్రమంగా సజావుగా సాగాలి. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి. ఉద్యోగులు ప్రజాపీడకులు కాకుండా, వాళ్ళ ఉప్పుతింటున్న సేవకులుగా భావించుకోవాలి. కాని దురదృష్టవశాత్తు మన పాలనా వ్యవస్థ అలాలేదు. అధికారదర్పం, పనిలో జాప్యం, లంచగొండితనం, వగైరా నానా రకాలైన జాడ్యాలకు అది కేంద్రమైంది. ముప్పై అయిదేళ్ళగా పొరలు పొరలుగా పేరుకొని ఘనీభవించిన కాలుష్యాన్ని ప్రక్షాళనం చేయవలసి వుంది. అయితే ఇది అనుకున్నంత తేలిక వ్యవహారం కాదని నాకు మీకుకూడా తెలుసు. తెలుగునాట ప్రవహించే సమస్య పవిత్ర నదీజలాలన్నింటితో కడిగినా ప్రక్షాళనం కానంతటి అక్రమాలకు పాల్పడినవాళ్ళు ఆ యంత్రాంగంలో ఉన్నారు. ఇది 'తెలుగుదేశం'కు సంక్రమించిన వారసత్వం. కాబట్టి ఒక్కరోజులో ఈ పాలనావ్యవస్థను మార్చడం అయ్యేపని కాదు. అయితే ప్రజల సహకారంతో, నిజాయితీపరులైన అధికారుల అండతోను ఈ కృషిలో జయప్రదం కాగలమన్న ఆత్మవిశ్వాసం నాకు వుంది. మన అధికారుల్లో సమర్థులూ, నిజాయితీగా విధి నిర్వహణ చేసేవాళ్ళూ ఉన్నారు. కాని గతంలో యిలాంటివాళ్ళకు ప్రోత్సాహం లభించకపోగా, నీతి నిజాయితీలకు కష్ట, కార్పణ్యాలే బహుమతులై మిగిలాయి. తెలుగుదేశం పాలనలో అన్నివిధాలా ప్రోత్సాహందుంటుంది. అలాగే అవినీతికి అలవాటుపడిన ఉద్యోగులకక్కూడా ఈ సందర్భంలో ఒక హెచ్చరిక చేయదలచుకున్నాను. గతంలో ఏ అనివార్య రాజకీయ కారణాలవల్లనో, ఇతర కక్కుర్తి వల్లనో అక్రమాలకూ, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వాళ్ళు ఇప్పుడైనా పశ్చాత్తాపం చెంది, తమ పద్ధతులు మార్చుకుంటే మంచిది. లేకపోతే అలాటివాళ్ళ విషయంలో నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి తీరుతాము. వాళ్ళమీద కఠిన చర్యలు తీసుకుంటాము. ఈ విషయంలో మమ్ము ఏ శక్తి అడ్డలేదు, వాళ్ళను ఏ శక్తి రక్షించలేదనికూడా తెలియజేస్తున్నాను. అన్నిశాఖల ప్రభుత్వోద్యోగులు మాతో సహకరించి తెలుగువాడు సర్వతోముఖ వికాసానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఉద్యోగుల సాధకబాధకాలను మా ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుంది. ముఖ్యంగా చాలీచాలని జీతాలతో బాధపడేవాళ్ళకు తగిన సహాయం చేస్తుంది. ఇదేసమయంలో విద్యుక్త ధర్మనిర్వహణలో నిజాయితీగా, సమర్థంగా పని చేయాలని కోరుతుంది. అనేక రంగాల్లో అనుభవజ్ఞులూ, మేధావులూ మన రాష్ట్రంలో ఉన్నారు. వాళ్ళందరి సహకారాన్ని మేము సవినయంగా అర్థిస్తున్నాము.

శాంతి భద్రతలు

రానురాను మనరాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల మాన ధన ప్రాణాలకు, స్త్రీల శీలానికి రక్షణ లేకుండా పోయిందని అందరికీ తెలుసు. మన సమాజంలో అరాచక, హింసా, దౌర్జన్య శక్తులు వికట తాండవం చేస్తున్నాయి. ఈ విషయంలో మా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. బందిపోట్లనూ, గూండాలను సమస్త సంఘవ్యతిరేకులను నిర్దాక్షిణ్యంగా అణచివేసే విషయంలో అధికారులు తీసుకునే చొరవను అభినందిస్తుంది. పోలీసుశాఖలో ఉత్సాహవంతులూ, సాహసికులూ, నీతిపరులయిన వాళ్ళున్నారు. అలాంటివాళ్ళను మాప్రభుత్వం అభిమానిస్తుంది, ఆదరిస్తుంది. ప్రజలను రక్షించవలసిన ఈ శాఖలో ఉన్న అవినీతిని నిర్మూలించేందుకు పోలీసులు జీవితాలను బాగుపరచేందుకు ప్రయత్నిస్తాము. పోలీసులను ప్రజలు నిజంగా తమ రక్షకులు అనుకునేట్లు ఆ శాఖను తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. అందుకు సహకరించవలసిందిగా ఆ శాఖ ఉద్యోగులందరినీ కోరుతున్నాను.

మన తెలుగునాడుకు వ్యవసాయము ప్రధానమైనది. అయినా రైతాంగం గిట్టుబాటు ధరలేక తగినంత పెట్టుబడి లేక నానా యిబ్బందులూ పడుతూంది. తెలుగుదేశం వ్యవసాయాభివృద్ధికి, దానితోపాటు సత్వర పారిశ్రామికాభివృద్ధి పాటుపడుతుంది. మా ఎన్నికల ప్రణాళికలో ఈ రంగాలలో తీసుకోవల్సిన చర్యల గురించి పేర్కొన్న అన్నిఅంశాలను అమలు జరుపుతామని మనవిచేస్తున్నాను. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన అన్ని వనరులూ మనకున్నాయి. వాటిని నిర్ణీత పథకం ప్రకారం పట్టుదలతో అమలు జరుపడం ద్వారా పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని అరికట్టవలసివుంది. ఇలాంటివే ఇంకెన్నో జటిల సమస్యలు మనముందున్నాయి.

వాటన్నింటినీ ఓర్పుతో నేర్పుతో పరిష్కరించుకోవల్సి వుంది. ఈ సందర్భంలో తెలుగుదేశంను అనూహ్యమైన మెజారిటీతో గెలిపించిన తెలుగుప్రజలందరికీ నాదోవిన్నపం ఈ విజయానికి మీరే కర్తలు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలలోకూడా మీ వంతు పాత్ర పూర్తిగా నిర్వహించాలి. ఇది మీ ప్రభుత్వం. మీ సేవకు మనసా వాచా కర్మణా అంకితమైన ప్రభుత్వం కాబట్టి అక్రమ ప్రభుత్వాన్ని మార్చడంలో చూపిన చొరవ, మెలుకువ, శ్రద్ధాసక్తులు సక్రమ ప్రభుత్వానికిచ్చే సహకారంలో ప్రదర్శించాలనీ, తెలుగునాడును వెలుగునాడుగా తీర్చిదిద్దే మహాయజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని అర్థిస్తున్నాను. మీరు కేవలం ప్రేక్షకులుగావుంటే చాలదని మనవి చేస్తున్నాను.

ప్రజలే అధినేతలు

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే సర్వానికి అధినేతలు. కాని ఇప్పుడు అది మనదేశంలో తలక్రిందులుగా వుంది. సామాన్యుడు ఓటుకాలంలోనే మాన్యుడవుతున్నాడు. ఆ తర్వాత ప్రజలగోడు వినుపించుకునే దిక్కేలేదు. ప్రజాస్వామ్యం ఈ మూడున్నర దశాబ్దాల్లో మేడి పండులా, కరి మింగిన వెలగపండులా తయారైంది. తెలుగుదేశం ప్రజాస్వామ్యాన్ని ఒక విశిష్టజీవన విధానంగా, చారిత్రిక పరిణామ క్రమంలో మానవజాతి అశేష త్యాగాలుచేసి సాధించుకున్న వరంగా భావిస్తుంది. వ్యక్తి స్వేచ్ఛకు సమిష్టి సౌఖ్యానికి అంతకుమించిన సాధనంలేదు. కాబట్టి ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడటం పవిత్ర కర్తవ్యంగా మేము భావిస్తున్నాము. ప్రజాస్వామ్యం ఆరోగ్యంగా పటిష్టంగా ఉండాలంటే ప్రతిపక్షం కూడా సంఘటితంగా సమర్థంగా వుండి తీరాలి. మేము ప్రతిపక్షాన్ని గౌరవిస్తాం. వాళ్లు ఇచ్చే సూచనలను శ్రద్ధగా పరిశీలిస్తాం. సముచితమైన హేతుబద్ధమైన విమర్శలనుఆహ్వానిస్తాము. మా తప్పులు నిర్దిష్టంగా చూపితే సరిదుద్దుకుంటాం. ఎన్నికల్లోనేకాదు, ప్రజాసేవలో కూడా ప్రతిపక్ష మిత్రులను పోటీపడమని కోరుతున్నాను. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ సుస్థిరంగా, శోభాయమానంగా వర్ధిల్లేట్టు కృషి చేయాలని కోరుతున్నాము. మా పార్టీకి శాసనసభలో అత్యధిక సంఖ్యాబలం ఉన్నా ప్రతిపక్షాలపట్ల ఏ మాత్రం చిన్నచూపు చూడమనీ ఆ విషయం ఆచరణలో నిరూపిస్తామని హామీ యిస్తున్నాను. అంతేకాదు మా పార్టీ హేయమైన పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించదు. ఆ విధంగా ప్రతిపక్షాన్ని బలహీనపరచి ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చే పాపానికి ఒడిగట్టదు. కాబట్టి ఈ విషయంలో మాప్రతిపక్ష మిత్రపక్షాలు నిశ్చితంగా ఉండవచ్చు. శాసన సభలను అలక్ష్యం చేసి చక్కబెట్టుకోవల్సిన వేరే స్వప్రయోజనాలు మాకు ఏమీ లేవు. అందుచేత ప్రజాసమస్యల పరిష్కారాన్ని గురించి చర్చించటానికి సరైన ఏకైక వేదికగా శాసన సభను తెలుగుదేశం భావిస్తుంది. ప్రతిపక్షంకూడా అదేవిధంగా వ్యవహరిస్తుందని ఆశిస్తుంది.

పత్రికల స్వేచ్ఛ

ప్రజాస్వామ్య సమాజంలో పత్రికలకు విశేష ప్రాముఖ్యం ఉంది. అందువల్ల పత్రికల స్వేచ్ఛ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏవిధమైన జోక్యం కల్పించుకోదు. ఎంతటి నిశిత విమర్శలనైనా సంతోషంగా స్వీకరిస్తుంది. ఆ విమర్శల్లో వాస్తవముంటే గుర్తించి లోపాలను సరిదిద్దుకుంటుంది నిర్హేతుకమైన ఆరోపణలైతే ఆవిషయం జనం ముందుంచుతుంది. ప్రజాస్వామ్య సౌధానికి గల నాలుగు మూలస్తంభాలలో ఒకటైన పత్రికా ప్రపంచంపట్ల మా ప్రభుత్వ వైఖరి యిది. ప్రజా హృదయాలను అద్దంలా ప్రతిఫలించే పత్రికలపట్ల ప్రజాసేవకు దీక్షవహించిన యే ప్రభుత్వమూ భయపడవలసిన అవసరం లేదు.

సమాన దృష్టి

మా పార్టీని, ప్రభుత్వాన్ని పొగిడినా, తెగడినా అన్ని పత్రికలపట్ల సమాన దృష్టితోనే వ్యవహరిస్తాము. పత్రికా స్వేచ్ఛను హరించడానికి అపఖ్యాతికరమైన బిల్లులను ఎట్టి పరిస్థితులలోనూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టదని అసందిగ్ధంగా ప్రకటిస్తున్నాను. మా ప్రభుత్వ విధానాలలోని ఆచరణలోని మంచి-చెడ్డలను నిర్మాణాత్మకంగా విమర్శించమని, ప్రజలకు యదార్థ పరిస్థితులను తెలియజేయమని పత్రికలకు విజ్ఞప్తిచేస్తున్నాను. అలాగే రాజ్యాంగం గ్యారంటీ చేసిన పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత వహిస్తామనికూడా స్పష్టం చేస్తున్నాము.

వ్యక్తుల స్వార్థప్రయోజనాలకోసం పార్టీమీద, ప్రభుత్వంమీద, ఏవిధమైన వత్తిడి చేయవద్దని పార్టీ ప్రముఖులకూ, కార్యకర్తలకూ విజ్ఞప్తి చేస్తున్నాను. 'తెలుగుదేశం' శాసనసభ్యులు ఈ విషయంలో జాగ్రత్తగా వుండాలని, ప్రజల సమిష్టి ప్రయోజనాలకు పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతా మీ సేవకులు

'తెలుగుదేశం' ప్రాదుర్భావం గురించి, దానిముందు వున్న బరువైన బాధ్యతల గురించి నా [illegible] భావా

లను మీకు వివరించాను. ఇకమీదటకూడా ఈ ప్రజారథాన్ని మీరే లాగాలి. తెలుగుజాతిని నయనానందకరమైన నందన వనంగా తీర్చిదిద్దేందుకు ప్రజలే ఉద్యమించాలి. అప్పుడే మన ఆశలు ఆకాంక్షలు ఫలిస్తాయి. ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వం, ఈ మంత్రివర్గం, అధికార బృందం అంతా మీ సేవకులు. నిజమైన ప్రజాస్వామ్యంలో ఉండవలసిన పద్ధతే అది. ఇంతటి మహత్తర విజయాన్ని సాధించిన తెలుగు ప్రజలకు అసాధ్యమన్నది లేదు. కాబట్టి మీ పార్టీమీదా, అది సారధ్యం వహించే ప్రభుత్వంమీద అజమాయిషీ, సర్వాధికారాలూ మీకున్నాయి. తెలుగుభాష సంస్కృతుల కోసం, జాతి సమగ్ర అభ్యుదయంకోసం అందరూ చేయూత నివ్వాలని మరోసారి అర్థిస్తున్నాను. సర్వకాల సర్వావస్థల్లో తెలుగు కీర్తిపతాకం సగర్వంగా నింగిలో ఎగిరేట్లు చూస్తాననీ మీ అందరి అభిమానం, ఆశీస్సులు రక్షాకవచంగా ధరించి, తెలుగు వెలుగులను దిగంతాల పర్యంతం వ్యాప్తి చెందేటట్లు ప్రయత్నిస్తానని, తెలుగుజాతి, మహోజ్వల భవిష్యత్తు కోసం అమరవీరులు ధారపోసిన వీరరక్తపు ధార సాక్షిగా శపథం చేస్తున్నాను.

[ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత శ్రీ ఎన్. టి. రామారావు లాల్‌బహదూర్ స్టేడియంలో అశేష జనవాహిని నుద్దేశించి చేసిన ప్రసంగం ః]

—— : o : ——

"ప్రజానీకం దీర్ఘహర్షధ్వానాలతో నూతన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆహ్వానించింది. కొత్త మంత్రివర్గం ఏదో మంచి చేస్తుందన్న ఆశలు వివిధ వర్గాల్లో చిపురించాయి. కాని, ఆచరణలోకి వచ్చేసరికి అన్ని సత్కార్యాలకు ఆర్థిక సమస్యలు ఎదురవుతాయి. పిండికొద్దీ రొట్టె అన్నట్లు ప్రభుత్వ ఆర్థిక పటిష్టతమీదనే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఆధారపడతాయి. పాలనా వ్యవహారాలు క్రమబద్ధంగా, నిష్కళంకంగా నిర్వహించడానికి, అధికార యంత్రాంగం సమర్థంగా కర్తవ్యపాలన చేయటానికి ప్రత్యేకంగా ఆర్థిక యిబ్బందులు ఉండకపోవచ్చు. కాని బడిపిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజనం, రెండు రూపాయలకు కిలో బియ్యం సరఫరాలాంటి పథకాలు అధిక వనరులతో ముడిపడినవి. వాటిని ఎలా జయప్రదంగా అమలు జరపాలన్నది ఇప్పుడు 'తెలుగుదేశం' ఎదుర్కొంటున్న సమస్య. అసలే భారీ ఓవర్ డ్రాఫ్టులతో వున్న ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకుంటే ఈ రెండు స్కీములను సక్రమంగా నిర్వహించడానికి చాలా శ్రమపడవలసి వుంది."

ఈనాడు 14-1-1983

★ ★ ★ ★ ★ ★ ★

అశేష ప్రజానీకంయొక్క అభిమానంతో, శుభాకాంక్షలతో ముఖ్యమంత్రి కాగలిగిన శ్రీ రామారావు ఎన్నో విధాలుగా ప్రజారంజకమయిన పద్ధతులను అప్పుడే అవలంభిస్తున్నారు. తెలుగువారి రాష్ట్రంలో తెలుగుకి రగిన గౌరవం లేదనికూడా బాధపడేవారికి శ్రీ రామారావు ధోరణి సంతోషం కలిగించేట్లుగా ఉంది. తెలుగుదేశం పరిపాలనలో తెలుగు వారు మరింత అభివృద్ధి సాధించగలరని ఆశించనివారు ఉండరు. కొత్త ప్రభుత్వానికి అందరి సహకార సహాయాలూ ఎంతయినా అవసరం.

ఆంధ్రపత్రిక 11-1-1983

★ ★ ★ ★ ★ ★ ★

"ఏమైనా, తెలుగుదేశం అధినేత శ్రీ యన్. టి. రామారావు చిన్న మంత్రివర్గం ఏర్పాటుచేసి, ఒక మంచి సంప్రదాయాన్ని పునరుద్ధరించడం హర్షించదగింది. పూర్వపు ముఖ్యమంత్రులకున్న పెక్కు ఇబ్బందులు, ఒత్తిడులు, సాధక బాధకాలు, బలహీనతలు కొత్తపార్టీ అధినేతగా ఆయనకు లేకపోవడంకూడా ఈ చర్యకు కొంత తోడ్పడింది. ఆయన "క్లీన్ స్లేట్"తో రాష్ట్ర నేతృత్వాన్ని ప్రారంభిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి 11-1-1983

రాష్ట్ర ప్రజలకు ప్రగతిపథం

ఆంధ్రప్రదేశ్ పురాప్రాభవ వైభవానికి ప్రసిద్ధమయినది. ఒకనాడీ తెలుగునాడు సంస్కృతీ వికాసానికీ, వారీయ చైతన్యానికి, వీరగాథలకు, పాడిపంటలకు నిలయం. కావేరి నుండి గంగానదివరకు తన సంస్కృతిక వైభవాన్ని విస్తరింపజేసినది తెలుగుజాతి. సాంచీ స్థూపతోరణాలు, అజంతాగుహలయాలు, తంజావూరు కట్టడాలు ఇందుకు నిదర్శనాలు. అమరావతి శిల్పాలలో, ఓరుగంటి బయళ్ళ శిథిలాలలో, హంపినగర ప్రాకారాలలో తొల్లింటి తెలుగు వైభవం నేటికి నిలిచే వున్నది. కాని కాలవశమున తెలుగు పేరులు కత్తికడుగగా, శిల్పి వలసపోగా, అహలికుడు ఘాతకు మూరంకాగా తెలుగుజాతి తన వెలుగును కోల్పోయింది. పరాధీనతా సాంప్రదాయాల ఫలితంగా పతనోన్ముఖమైన తెలుగువారికి తమ భాషను, తమచరితను, విస్మరించబడిన ఆత్మగౌరవాన్ని తిరిగి జ్ఞాపకంచేసి చైతన్య రథాన్ని కదలించాడు శ్రీ నందమూరి తారక రామారావు.

ప్రభుత్వ సంచాలకత్వం చేపట్టగానే ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చడం తన ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం గుర్తించింది. పేదరికం, అనారోగ్యం, నిరక్షరాస్యతల నుండి ప్రజలను రక్షించనిదే జాతి సాంస్కృతిక ప్రగతి సాధ్యంకాదు. అందువలన వెంటనే 15 అంశాలతోకూడిన "ప్రగతి పథం" కార్యక్రమాన్ని శ్రీ రామారావుగారి ప్రభుత్వం రూపొందించి, అమలుకు పూనుకున్నది. వాటి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం.

—సంపాదకుడు.

15 అంశాల కార్యక్రమము

1. అందరికీ మంచినీరు

1983-84 కాలంలో 3887 గ్రామాల మంచినీటి సమస్యను పరిష్కరించాలని నిర్దేశించబడింది. కడివెడు నీటికి క్రోసెడుదూరం నడిచే భారపు బ్రతుకులకు విముక్తి కలిగించడం ప్రథమ కర్తవ్యమని గుర్తించబడింది. కలుషితమైన నీటివాడకంతో కడగండ్లపాలవుతున్న ఎన్నోగ్రామాల పేద ప్రజల కన్నీళ్ళుతుడిచి, వారిని సేదతీర్చగల మంచినీటిని యివ్వడం దీనిలక్ష్యం. 'సమస్యాత్మక గ్రామాల' లో ప్రతి గ్రామంలోను కనీసం ఒక మంచినీటి వనరును ఏర్పాటు చేయడం జరుగుతుంది 1983 సెప్టెంబరు నాటికి 7 లక్షల మంది ప్రజలు దీనిప్రయోజనం పొందుతారు.

2. పసిపిల్లలకు పాఠశాలలు

నిర్బంధ ప్రాథమికవిద్యను భారతరాజ్యాంగం నిర్దేశించింది. కాని, పేదరికం దుర్భరమై పసిపిల్లలచేత చాకిరీ చేయించి, వారిపొట్టవారే పోషించుకునేలాగ ఏర్పాటు చెయ్యవలసిన కర్మ పడుతున్నారు గ్రామీణనిరుపేదలు అందుకే—

అ) మధ్యాహ్నభోజన పథకం

చదువుకోడానికి బడికి వెడుతూవున్నా, వారిపొట్ట వారే నింపుకోగలరనే విశ్వాసం యివ్వడానికి రూపొందించబడిన ఈ పథకం 60, 02, 938 మంది బాలబాలికలకు రోజుకొక్కసారి పౌష్టికాహారాన్ని అందిస్తున్నది.

బాలబాలికలకు చదువు చెప్పడానికి జీర్ణకుటీరాలు కొన్ని చోట్ల, అవికూడా లేక చెట్లక్రింద కొన్నిచోట్ల పాఠశాలలుగా చెలామణీ అవుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కబరచేటందుకు—

ఆ) పాఠశాల భవనాలనిర్మాణం

విద్యాప్రమాణాలు చదువుచెప్పే పరిసరాలపై కూడా ఆధారపడి వుంటాయని ప్రభుత్వం గుర్తించింది. అందువలన జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం క్రింద 83-84 నిధులలో ఎక్కువ భాగం పల్లెసీమలలో పాఠశాలల నిర్మాణానికి వెచ్చించబడుతుంది.

3. కిలో బియ్యం రెండు రూపాయలకే

ఎన్నికల ప్రణాళికలో చేయబడిన అతిముఖ్యమైన వాగ్దానం యిది. దీనిని 1983 ఉగాదినుండి అమలుపరచడం జరుగుతోంది. మొదటి దశగా :—

రూ. 6000/- కంటె తక్కువ ఆదాయంగల కుటుంబాలకు పచ్చకార్డులు యివ్వబడుతున్నాయి. వీరికి నెలకు 25 కిలోల చొప్పున 'రెండు రూపాయలకే కిలో బియ్యం' అందిచబడుతున్నాయి. ఇందుకు 15 లక్షల టన్నుల బియ్యాన్ని మిల్లులనుండి లెవీధరకు సేకరించడం జరుగుతోంది. దీనిలో 1983 మార్చి మాసాంతానికే 10.20 లక్షల టన్నులు సేకరించబడి వున్నాయి. క్రమంగా మిగతా ప్రజలకు కూడా యిదే రేటుకు బియ్యం దొరికేలాగా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం.

4. షెడ్యూలు కులాల సంక్షేమం

తరతరాల వెలివేతతో సమాజంలో అట్టడుగున మిగిలిపోయిన నేటి షెడ్యూలు కులాలవారిని జాతీయ జీవన స్రవంతిలో చైతన్యవంతులైన భాగస్వాములను చేయడం ప్రభుత్వ లక్ష్యం. వీరికి రాష్ట్ర ప్రణాళిక వ్యయంలో

16.88% అనగా రూ. 139.52 కోట్లు 1983_84 ఖర్చుపెట్ట డానికి నిర్ణయించబడింది. (గత ఏడాది రూ. 41.47 కోట్లు)

అ) ప్రత్యేక అంశ ప్రణాళిక క్రింద యిది ఖర్చుచేయ బడుతుంది.

ప్రత్యేక కేంద్ర సహాయం కార్యక్రమం క్రింద 1983_84 లో రెండున్నర లక్షల షెడ్యూలు కులాల కుటుం బాలకోసం రూ. 960.45 కోట్లు కేటాయించబడ్డాయి.

ఆ) సమీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం క్రింద లక్ష కుటుంబాలకూ—

ఇ) షెడ్యూలు కులాల సహకార ఆర్థిక సంస్థద్వారా ఒకటిన్నర లక్షల కుటుంబాలకూ —మొత్తం 960 కోట్ల 45 లక్షల రూపాయలు ఖర్చుచేయబడతాయి.

5. షెడ్యూలు జాతుల సంక్షేమం

'81 జనాభాలెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 31.76 లక్షల మంది షెడ్యూలు జాతులు, తెగలవారున్నారు. వీరి స్థితిగతులను మెరుగుపరచడం కోసం ఒక ఉప ప్రణా ళిక అమలులోవుంది.

అ) గిరిజన ఉపప్రణాళిక

క్రింద కేటాయింపుకు 19.36 కోట్ల నుండి 31.77 కోట్లకు పెంచబడింది. ఈ పథకం ద్వారా 50 వేల గిరిజన కుటుంబాలను దారిద్ర్య రేఖ దాటేలాగ చెయ్యాలనిసంకల్పం. విద్యాశాఖ ప్రత్యేకనిధులతో వీరిలో విద్యాభివృద్ధి కార్య క్రమం చేపట్టడం గూడా దీనిలోభాగం.

ఆ) సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కొరకు కేటాయింపు 4.28 కోట్లనుండి 4.90 కోట్లకు పెంచబడింది.

6. వెనుకబడిన తరగతుల సంక్షేమం

వెనుకబడిన తరగతుల సంక్షేమసంస్థద్వారా నాలుగు కోట్లరూపాయల వ్యయంతో పది పథకాలను అమలు చేయా లని నిర్ణయించబడింది.

నైపుణ్యమూ, శ్రమా అవసరమైన వృత్తుల కొరకు ప్రత్యేకపథకాలు రూపొందించబడతాయి. వీటిలో సముద్ర మత్స్యపారిశ్రామికులు, రిక్షా కార్మికులు, గీత పనివారు వున్నారు.

ఈ వర్గాల సహాయానికి ప్రాధాన్యతయివ్వబడుతుంది.

7. మహిళా సంక్షేమం

అ) గ్రామాలలో రు. 200/- నెలసరి ఆదాయం, పట్టణా లలో రు. 500/- నెలసరి ఆదాయం మించని మహిళలకు ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థద్వారా 100 ఆదర్శ స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టడం జరుగు తోంది. ఇందుకు '83-'84 లో 30 లక్షల రూపాయలు వాటా మూలధనంగా కేటాయించబడింది. మహిళాసంక్షేమా నికి '83_'84 కాలంలో కోటి రూపాయలు వినియోగించాలని ఉద్దేశిస్తున్నారు. వివిధ పథకాల క్రింద ఈ కాలంలో 30 వేలమందికి మంచి ప్రయోజనం చేకూరగలదని ఆశించ బడుతోంది.

ఆ) గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం, వివిధరకాల వైద్య సౌకర్యాలు, వయోజన మహిళల అక్షరాస్యతవంటి వివిధ కార్యక్రమాలను సమీకృత బాలల అభివృద్ధి పథకంగా రూపొందించి అమలు చేస్తున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాల తరపున అమలు అయ్యే 53 పథకాలకు 83_84 లో రు. 46.60 లక్షల ఖర్చవుతుంది. కేంద్రం ఆమోదించిన 26 కొత్త పథకాల క్రింద రు. 3.5 కోట్లు ఖర్చవుతుంది.

ఇ) మహిళలకు మరుగుదొడ్లు మొదలైన పారిశుద్ధ్య కార్యక్రమాలనిమిత్తం రు. 2.27 కోట్లు కేటాయించబడింది. మరుగుదొడ్లు సమస్య మనరాష్ట్రంలో స్త్రీలకు అతి పెద్ద సమస్య. దీనికి ప్రాధాన్యత నివ్వడానికి నిర్ణయించబడింది. అందుకు కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

8. బలహీన వర్గాలకు గృహవసతి

బలహీన వర్గాల గృహనిర్మాణానికి గతఏడాదికేవలం 23.14 కోట్లు కేటాయించబడగా, 83_84 కాలానికి 56.75 కోట్లు కేటాయింపు జరిగింది. యిళ్ళస్థలాల పంపిణీకి కేటా యింపు పది కోట్లనుండి రు. 22 కోట్లకు పెంచబడింది.

అ) కళ్ళనీళ్ళు తుడుపుగా తాత్కాలికఆశ్రయాల నిర్మాణం వలన సమస్య జటిలమవుతున్నదేకాని, పరిష్కారం కావడంలేదు. దీని బదులుగా పక్కాయిళ్ళు కట్టించి యిచ్చే పథకం తయారయింది. ప్రతి జిల్లాలో 10 వేల యిండ్లు చొప్పున 2.20 లక్షల యిళ్ళు రు. 146,40 కోట్ల మూల ధనంతో నిర్మించబడతాయి.

ఆ) ఇళ్ళస్థలాలులేని పేదవారికి '83_'84 కాలంలో రు 6,72,95,553/- వ్యయంతో 7,134,22 యకరాల స్థలం సేకరించి యివ్వాలని నిర్ణయించబడింది. రెండులక్షల కుటుం బాలకు యీ ఏడాదిలో ఇళ్ళస్థలాలు కేటాయించబడతాయి.

9. వ్యవసాయదారులకు చేయూత

అ) నీటిపారుదల వనరులు వ్యవసాయభూములకు ప్రాణ సమానమైనవి. దీర్ఘకాల వ్యవధిలో తయారై భారీగా ఫలితా లిచ్చే ప్రాజెక్టులు ఎంతముఖ్యమో వెంటనే ఫలితాలనిచ్చే చిన్న నీటిపారుదల పథకాలు అంతే ముఖ్యం. నీటి వాసన చూపిస్తే భూమాత దరహాస చంద్రికలు వెదజల్లుతుంది. అందుకుగాను గత ఏడాది 7, 750 హెక్టార్లకు కేటాయించ బడిన 7. 40 కోట్లకు బదులు '83_84' లో 10 కోట్ల మూలధనంతో 10, 500 హెక్టార్లకు నీటివసరులు కల్పించా లని నిర్ణయించబడింది.

నీటిపారుదల అభివృద్ధి సంస్థ రు 20 కోట్ల మూల ధనంతో 3, 200 మంది బడుగుకులాల కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలాగా ఇరిగేషను బావుల త్రవ్వకానికి ఏర్పాట్లు చేస్తున్నది. ఆదే సమయంలో రు. 513.50 లక్షల మూలధనంతో 60 ఎత్తిపోతల పథకాలనుగూడా ఈ సంస్థ చేబడుతున్నది.

ఆ) గ్రామాలలో వ్యవసాయ పంపుసెట్లకు కరెంటు సరఫరా యిచ్చే లక్ష్యంతో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలకు 17.34 కోట్లు కేటాయించబడింది.

ఇ) 1982_83 లో నిర్దేశించిన లక్ష్యాల మేరకు యింకా 3000 కుటుంబాలకు బియోగ్యాస్ యూనిట్లు అందవలసి వున్నాయి. అందువలన యీ పథకం 1983_84 లో గూడా కొనసాగుతుంది.

ఈ) మల్బరీ, పట్టుఉత్పత్తిని 16,500 టన్నులు అదనంగా సాధించడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఉ) టస్సార్ పట్టుకాయల ఉత్పత్తి ఈ యేడు రెట్టింపు చెయ్యాలని నిర్ణయించబడింది.

10. సమీకృత గ్రామీణ అభివృద్ధి పథకం

గ్రామీణ వ్యవసాయ దారులకు: యితర ఉత్పత్తి దారులకు వారి శ్రమఫలితం అందకుండా నిరోధిస్తున్న వాటిలో రహదార్ల లోపం ఒకటి. రహదార్ల అభివృద్ధికి ప్రాధాన్యత యివ్వబడుతుంది.

రూ. 3500 సాలుసరి ఆదాయంగూడా లేని పల్లె రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తులవారు ప్రయోజనం పొందడానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థద్వారా కృషి జరుగుతుంది. ఆయా కుటుంబాలను దారిద్ర్యరేఖ నుండి పైకి తేవడమే యీ కార్యక్రమ లక్ష్యం.

11. యువజనులకు ప్రోత్సాహం

యువతరం ప్రగతికి ప్రతీక. వారిని క్రియాశీలక కార్యక్రమాలలో నిమగ్నంచేసి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారిని భాగస్వాములు చేయడానికై యువజన కార్యక్రమాలు చేబడుతున్నారు.

యువజనులను సేవాదళాలుగా తీర్చిదిద్ది వారిలో స్వయంసేవా, సమిష్టి కృషి, సామాజిక స్ఫూర్తి, సాంఘిక సంస్కరణ, కార్యక్రమాలపట్ల ఆసక్తిని ప్రేరేపించే కృషి జరుగుతుంది. ఇందుకు పథకాలు రూపొందించబడుతున్నాయి.

12. మురికివాడల పారిశుద్ధ్యం

లక్షలాది నిరుపేదల జీవితాలు దుర్గంధ భూయిష్టమైన మురికివాడలలో గడిచిపోతున్నాయి. అనారోగ్యానికీ, నేరాలకూ, అశాంతికీ, నిలయాలుగా తయారవుతున్నాయి.

రాష్ట్రంలో 1575 మురికివాడలలో 23,40,000 మంది దుర్భరవర్గాలవారు జీవిస్తున్నట్లు ప్రభుత్వ అంచనా.

1983_84 లో 6.10 కోట్ల రూపాయలు కేటాయించి హైదరాబాదు నగరంలో మురికివాడలను పరిశుభ్రపరిచే కార్యక్రమము తీసుకోబడుతున్నది. మొత్తం రాష్ట్రంలో రూ. 56.75 కోట్ల సబ్సిడి పథకం క్రింద 40,000 నూతన గృహాలను పట్టణాలలో నిర్మించి కొన్ని మురికివాడలను ఎత్తివేసే కార్యక్రమం నిర్ణయించబడినది.

13. గ్రామీణ వృత్తులకు ప్రోత్సాహం

తెలుగునాడు కుటీర పరిశ్రమలకు నిలయం. వివిధ తిపృత్తుచేలతో జీవించే లక్షలాది కుటుంబాలు బ్రిటిష్ ప్రభుత్వ కాలంలోను, ఆపిదప వచ్చిన ప్రభుత్వాల తప్పుడు విధానాల ఫలితంగాను దుర్భర జీవితాలకు నెట్టివేయబడ్డాయి. ఈనాడు వెనుకబడిన కులాలుగా వున్నవారిలో ఎక్కువ మంది వారే. వారు తమ తమ వృత్తులను చక్కని జీవితాలకు సాధనాలుగా మలచుకొనే ఏర్పాటు చేయటం తనవిధిగా ప్రస్తుత ప్రభుత్వం భావిస్తున్నది. ఇది వెంటనే పూర్తి కావడం కష్టమే. అయినా కృషి ప్రారంభమవుతున్నది.

ప్రతి పంచాయతీ సమితిలో ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క ఆర్టిజాన్ కాంపెక్సు (హస్తకళా కేంద్రం) ఏర్పడేలాగా 22 జిల్లాలలో 319 కేంద్రాలను నెలకొల్పాలని నిర్ణయించబడింది

14. అవినీతిని అంతంచేయుడం

అ) ప్రజల ఫిర్యాదులు ప్రభుత్వానికి సక్రమంగా చేరడంలో వైఫల్యం న్యాయం చేకూర్చడంలో జాప్యానికి కారణమవుతున్నది. ఈ జాప్యం యంత్రాంగంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఇస్తుంది. అందువలన మొదటి చర్యగా "పౌరసహాయ, ఫిర్యాదుల కేంద్రం" ఒకటి రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేయబడినది. ఇది కొంత వరకు అవినీతిని నిర్మూలించడానికి తోడ్పడుతుంది.

ఈ వ్యవస్థను విస్తృతపరచి ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి అవకాశం కల్పించడం ప్రభుత్వ విధానం.

ఆ) గత సాంప్రదాయాల ఫలితంగా అధికార దుర్వినియోగం, లంచగొండితనం వ్యాపించి ఉన్నాయి. వీటిని అరికట్టి అందరికీ న్యాయం కలిగే విశుద్ధ పరిపాలన నెలకొల్పడం ప్రభుత్వ విధానం. అందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకోబడివున్నాయి. ఎంత పెద అధికారిగాని, పలుకుబడిగల వ్యక్తిగాని ఈ దర్మదండం నుండి తప్పించుకొనరాదనేది ప్రభుత్వలక్ష్యం. ఇందుకు దృఢసంకల్పంతో ప్రభుత్వము వ్యవహరిస్తున్నది.

15. భూసంస్కరణలు అమలుపరచుట

గతంలో చేయబడిన భూ పరిమితుల చట్టం క్రింద ఎంతో భూమి ప్రభుత్వ స్వాధీనం కావలసి ఉన్నది. ఆ చట్టాన్ని సక్రమంగా అమలుపరచి, మిగులు భూములను త్వరితగతిని స్వాధీనపరచుకొని వివిధ బలహీన వర్గాలవారికి ఇళ్ళస్థలాల రూపంలోను, వ్యవసాయ భూముల రూపంలోను పంపిణీచేసి ఇచ్చే కృషిని త్వరితం చేయడం జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారి సారధ్యంలో ప్రగతిపథంలో సాగుతున్న చైతన్య రథానికి వెలుగుబాట చూపవలసినవారు ప్రజలు, ప్రజా కార్యకర్తలు ఈ "ప్రగతిపథం" కార్యక్రమాన్ని గ్రామ గ్రామానా ప్రచారంచేసి నూతన ప్రభుత్వ విధానాలకు చైతన్య వంతమయిన మద్దతును సమీకరించి సేతు సీతనగా పర్యంత పరివ్యాప్తమయిన భారతావనికి తలమానికంగా తెలుగునాడును, తెలుగుజాతిని రూపుదిద్దే కర్తవ్యాన్ని పార్టీ కార్యకర్తలు చేపట్టడం ఎంతయినా అవసరం, అప్పుడే "ప్రగతిపథం" "క్రాంతిపథంగా" పరిణతి చెందగలదు.

With the best compliments from :

PHONES { Off. : 20880
Res. : 20460 }

M/s. RAYAPATI VEERAIAH

COTTON, GINNING & BALE PRESSING FACTORY

Amaravathi Road,

GUNTUR - 522 034

తెలుగుదేశం ప్రభుత్వం - పనిచేసే ప్రభుత్వం

సంగ్రహ సమీక్ష

[తెలుగుదేశం పార్టీ అవిర్భవించిన తొమ్మిది మాసాలలోనే 35 ఏండ్లుగా పాతుకుపోయి దుర్భేద్యంగా తయారైన కాంగ్రెసు పార్టీని అధికారం నుండి తొలగించ గలిగింది. తెలుగు ప్రజలలో నిక్షిప్తమైన తేజస్సునూ, తెగువనూ వెలికితీసి వారి హృదయాలలో యిల్లు కట్టుకుంది. ప్రజల ఆశలకూ, ఆశయాలకూ, ఆవేశానికీ రూపకల్పన చేసి వారి ప్రతినిధిగా అధికారానికి వచ్చింది. పరిపాలనా బాధ్యతను స్వీకరించిన మొదటి నాలుగు మాసాలలోనే తన ఎన్నికల వాగ్దానాల అమలుకు పూనుకుని, అనేక విజయాలు సాధించింది. 'పని చేసే ప్రభుత్వం' ఎలా వుండాలో ఆచరణ ద్వారా చూపెడుతోంది.

ఇప్పటి వరకూ ప్రభుత్వం చేసిన పనులను, నిర్ణయాలనూ స్థూలంగా యిక్కడ పొందుపరుస్తున్నాం.

గమనిక :- ఈ సంచిక ముద్రణ ప్రారంభమై, వెలువరించబడే లోపుగా జరిగిన నిర్ణయాలు దీనిలో లేవు.)

— సంపాదకుడు.]

అవినీతి - దురాచారాల నిరోధానికి చర్యలు

అవినీతి నిరోధానికి చర్యలు ప్రారంభించబడ్డాయి. దాదాపు కోటి రూపాయల మేరకు అక్రమ ఆస్తులు కనుగొని స్వాధీనపరచుకొనబడ్డాయి. అవినీతికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ ఉద్యమంలో సీనియర్ ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు సైతం వదలిపెట్టబడలేదు. అవినీతి నిరోధక శాఖ (ఎ. సి. బి.) వారి అధికారాలు పునరుదరించబడ్డాయి. పరిపాలనా వ్యవస్థపై నిఘావేసి వ్యవహరించడానికి ధర్మ మహామాత్రను నియమించడం జరిగింది. 'లోకాయుక్త' పరిధిలోని ముఖ్యమంత్రి పదవిగూడా తీసుకురాబడింది. లోకాయుక్త పదవికి 'న్యాయమహామాత్ర' అని నామకరణం చేయాలని నిర్ణయించబడింది. లోకాయుక్త, ఉపలోకాయుక్త బిల్లు శాసనసభ ఆమోదాన్ని పొంది రాష్ట్రపతి ఆమోదానికై నిరీక్షిస్తోంది.

ప్రజల కొరకు వెచ్చించే ధనాన్ని ఖర్చు చేయడానికి వీలు కలిగించే నిమిత్తం పరిపాలనలో దురాచారాన్నీ, విలాస వ్యయాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోబడ్డాయి. ముఖ్యమంత్రితో సహా మంత్రులందరి నివాసాలు, కార్యాలయాల అలంకరణలు, టెలిఫోన్లు, కారులమీద ఖర్చు తీవ్రంగా తగ్గించబడింది. విందులు, వినోదాలలో పాల్గొనడంమీద, దిగుమతి చేసుకోబడిన విదేశీ కార్ల ప్రయాణంమీద, ఆంక్షలు విధించబడ్డాయి. ప్రభుత్వ ఖర్చుతో నూతన సంవత్సర శుభాకాంక్షలు పంపడం వంటి అనవసర ఖర్చులు నిలిపివేయబడ్డాయి.

కొంతమంది రాజకీయవాదులకు ఆశ్రయం కల్పించి తమ వందిమాగధ బృందాలకు విలాస వసతులు ఏర్పాటు చేయడానికి గతంలో అనేక (కార్పొరేషన్లు) ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేయబడి వున్నాయి. ఇవి వృధావ్యయాన్ని పెంచడమేగాక ప్రభుత్వరంగ సామర్థ్యాన్నికూడా దెబ్బతీస్తూ వచ్చాయి. వాటి సంఖ్య యిటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయింది. దీనిని తగ్గించడానికిగాను కార్పొరేషన్ల సంఖ్యను 48 నుండి 16 కు తగ్గించడమయింది.

శాసనసభలు గాని, ప్రజాప్రతినిధుల సభలు కాని గతంలో మాజీ శాసనసభ్యులకు పెన్షన్లు యివ్వడంద్వారా ప్రజలను, ప్రజా ప్రతినిధులను కించపరడం జరిగింది. అందువలన మాజీ శాసనసభ్యులకు పింఛనులు యిచ్చే విధానాన్ని రద్దుచేయడమయింది. దీనివలనగూడా పెద్దమొత్తం రాష్ట్రకోశానికి అదనంగా మిగులుతుంది.

ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకోబడిన రాష్ట్ర శాసనసభ వుండగా వేరుగా శాసనమండలి వుండవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించింది. అలా రద్దుచేయడంవలన సాలుసరి రూ. 30 లక్షలు పైగా ఖర్చు తగ్గించవచ్చునని అంచనా వేయబడింది. పైగా రాష్ట్ర శాసనసభ చేసే ప్రగతి మార్గ నిర్ణయాలకు అటంకాలు సృష్టించడానికి మాత్రమే యీ మండలి ఉపయోగపడుతుంది. కనుక శాసనమండలిని రద్దుచేయాలని రాష్ట్ర శాసనసభ 2/3 వంతుల మెజారిటీతో శాసనం రూపొందించింది. దీనికి కేంద్రం ఆమోదం లభించవలసి వున్నది.

పక్కా యిళ్ళు - మంచినీరు

1983-84 సంవత్సరాలలో రెండుదశలలో 2,20,000 పక్కా యిండ్లను అన్నికులాల పేదలకొరకు నిర్మించి యివ్వాలని నిర్ణయించబడింది. ప్రతి జిల్లాలో సుమారు 10వేల యిండ్లు నిర్మించబడతాయి. వాటిఖర్చు 70 కోట్ల రూపాయలు. హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులతోపాటు అందరు పేదలకూ యీ ప్రణాళిక వర్తిస్తుంది.

గౌతమీ, కృష్ణా, పినాకినీ వంటి నదులు ప్రవహిస్తున్న మన రాష్ట్రంలో నేటికీ సమస్యాత్మకంగా గుర్తించబడివున్న గ్రామాలు 4350 పైగా వున్నాయి. పలుగ్రామాలలో మన ఆడపడుచులు కుండెడు నీటికోసం మైళ్ళునడచి వెళ్ళాల్సిన దుర్గతి నేటికీ వుంది. అందువలన త్రాగేనీరు అందరికీ అందించడానికి ప్రతి గ్రామంలోనూ వెంటనే ఏర్పాట్లు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1983-'84 కాలానికిగాను మొదటిదశ కార్యక్రమాలకు రూ. 12 కోట్లు కేటాయించబడ్డాయి.

చౌకబియ్యం - రైతుకు న్యాయం

1983 ఏప్రిల్ 14 వ తేదీ లగాయతు ఆరువేల రూపాయల వార్షికాదాయానికి తక్కువగల వారందరికీ కిలో బియ్యం రెండు రూపాయలకే యిప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నెలకు 25 కిలోలు చొప్పున యివ్వాలని నిర్ణయించబడింది. క్రమంగా యీ పథకాన్ని అన్ని వర్గాల ప్రజలకూ వర్తింపజేయబడుతుందనికూడా ప్రకటించబడింది.

కర్షకుల కృషికి తగిన ఫలితం సాధించి యివ్వాలనేది ప్రభుత్వ విధానం. వ్యవసాయ ఋణాలు, ఎరువులు మొదలైనవాటి సరఫరా, వ్యవసాయమార్కెటింగు సదుపాయాలు మొదలైనవాటిని ఒకే ఏజన్సీద్వారా అందజేసే విధానం రూపొందించబడాలని నిర్ణయించబడింది. రాష్ట్ర స్థాయిలో ఒక వ్యవసాయమండలిని స్థాపించి, రాష్ట్ర సహకార బ్యాంకితోనూ, మార్క్‌ఫెడ్‌తోనూ దానిని సమన్వయ పరచాలని నిర్ణయించబడింది. తాను పండించిన పంటల ధరలను తానే నిర్ణయించగల శక్తిని రైతుకు కల్పించాలనేదే ప్రభుత్వ విధానం. అందుకు అనుగుణంగా సహకార వ్యవస్థ రూపొందించబడుతుంది. ఏ పంటలు ఎంత పండించాలో, ఎరువుల కొనుగోలు, క్రిమిసంహారక మందులు అందించడం గూడా యీ వ్యవస్థ ద్వారానే జరగాల్సి వుంటుంది.

ఈ ఏడాదికి ధాన్యం ధరను కేంద్రం నిర్ణయించిన దానిమీద మరొక రూ. 20/- (క్వింటాలుకు) పెంచి కొనుగోలు చేయడానికి మార్క్‌ఫెడ్ రంగంమీదికి వచ్చింది. దాదాపు 50 క్రొత్త కొనుగోలు కేంద్రాలు తెరవబడుతున్నాయి. ఈ ధాన్యం సహకార మిల్లులద్వారా లేక అద్దెమిల్లుల ద్వారా ఆడించి తమిళనాడు వగైరా ప్రాంతాలకు సరఫరా చేయబడుతుంది.

నీటి వనరుల సద్వినియోగం

సుమారు రూ. 82.50 కోట్ల ఖర్చుతో 212 చిన్నతరహా నీటిపారుదల వనరులు రానున్న మూడేండ్లలో పూర్తిచేయబడాలని నిర్ణయించబడింది. ఇందుకు యూరోపియన్ ఆర్థిక సంస్థ సహకారం లభిస్తున్నది. ఇందులో లిఫ్టు ఇరిగేషన్ పథకాలుగూడా వున్నాయి.

నదీజలాల వినియోగం ఒప్పందం ప్రకారం కృష్ణా, గోదావరీ నదులలోని మిగులు నీటిని క్రీ. శ. 2000 వరకు వినియోగించుకునే అధికారం ఆంధ్రప్రదేశ్‌కు వున్నది. కనుక క్రీ॥ శ॥ 2000 నాటికి వీటికి సంబంధించిన యావత్తు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచెయ్యాలని నిర్ణయించబడింది. పోలవరం ప్రాజెక్టును అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించబడిన మొత్తాలను యితర ప్రాజెక్టులకు వినియోగించడానికి నిర్ణయించడమైనది. అది ఉక్కు ఫ్యాక్టరీ అవసరాలకు సంబంధించిన ప్రాజెక్టు కనుక దాని నిర్మాణ వ్యయాన్ని కేంద్రం ప్రత్యేకంగా భరించాలని స్పష్టపరడమయింది.

రాయలసీమ నిరంతర క్షామపీడిత ప్రాంతంగా తయారయింది. 1982 చివరి వరకూ వర్షాభావ ప్రాంతాలలో సంక్షేమ చర్యల నిమిత్తం కేటాయించబడిన రు. 58.77 కోట్లకుగాను కేవలం రు. 23.40 కోట్లు మాత్రమే ఖర్చు చేయబడి వున్నాయి. ఇకమీదట అలాంటి బేపర్వా కూడదని జిల్లాల అధికారులకు స్పష్టం చేయబడింది. రాయలసీమ, నెల్లూరు జిల్లాలలో సాగువనరులు పెంపొందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్-తమిళనాడు రాష్ట్రాల ఒప్పందంలో భాగంగా 'తెలుగు గంగ' పథకం అంగీకరించబడింది. కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోని అనేక ప్రాంతాలలో కరువు రక్కసి కరాళ నృత్యాన్ని శాశ్వతంగా నిలిపివేయగల వరప్రదాయిని 'తెలుగు గంగ'. చెన్నపురి ప్రజల గొంతు తడిపి, వారికి మంచినీరు యివ్వగల పునీత 'తెలుగు-గంగ'.

శ్రీశైలం ఎడమకాల్వ పథకాన్ని కృష్ణగంగ పేరిట చేపట్టడం జరిగింది. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల భూములకు సాగునీరు అందించి, తెలంగాణలోని దక్షిణ భాగాన్ని సస్యశ్యామలం చేయగల బృహత్పథకం యిది. పోచంపాడు రెండవ దశను అమలుపరచడానికి శ్రీరామసాగర్ నిర్మాణం ప్రారంభించబడింది. కృష్ణగంగ, కాకతీయ కాలువలు తెలంగాణ మాగాణాలు తమ పూర్వ ఔన్నత్యాన్ని తిరిగి సాధించడానికి ఎంతగానో తోడ్పడతాయి.

నిరుద్యోగ సమస్య

ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ వయోపరిమితి 58 ఏండ్ల నుండి 55 సంవత్సరాలకుతగ్గించబడింది. (నాలుగేండ్ల క్రితం ఇది 55 నుండి 58 కి పెంచబడింది.) ఈ తగ్గింపు వలన 30,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇదే సమయంలో ప్రభుత్వోద్యోగంలోకి ప్రవేశించే వయస్సు 34 ఏండ్లకు పెంచబడింది.

మనరాష్ట్రంలో వున్న కేంద్ర ప్రభుత్వకార్యాలయాలలో వుద్యోగాల భర్తీ స్థానిక ఎప్లాయిమెంటుఎక్స్చేంజి ద్వారా జరగాలని యిదివరకే నిబంధనలున్నాయి. కాని, వాటి అమలు జరగడం లేదు. వాటిని అమలు పరచమని కేంద్ర

ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడం జరుగుతోంది. ఈరాష్ట్రంలో పనిచేసే కేంద్రప్రభుత్వ ఉద్యోగులు తెలుగు వచ్చినవారై వుండి తీరాలని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది.

తెలుగులో పరిపాలన

ఈ ఉగాదినుండి అన్ని స్థాయిలలోనూ తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టబడింది. ఇప్పటి వరకూ వివిధ శాఖల అధిపతుల స్థాయివరకు మాత్రమే తెలుగు అధికార భాషగా వున్నది. ఇప్పుడు రాష్ట్రసచివాలయంలో పాలనా యంత్రాంగ భాషగా తెలుగు అమలులో వుంటుంది, ఇందుకు 6000 తెలుగు టైపురైటర్లు అవసరమని భావించి, అందుకు ఏర్పాట్లుచేయబడ్డాయి. వీనిలో 1000 టైపురైటర్లు అప్పుడే అందాయి. మరొక వెయ్యి అందుబాటులోనికి వస్తున్నాయి.

ప్రణాళిక - ప్రగతి

1983-84 కి కావలసిన వార్షికప్రణాళిక రు 605కోట్ల నుండి రు 825కు పెంచబడింది. దానిని 909 కోట్లకు పెంచాలనే ప్రయత్నం జరిగింది. కాని, అది కేంద్ర సహకారంపై ఆధారపడివున్నందున, కేంద్రం కేవలం 220 కోట్లుమాత్రమే పెంచడానికి అంగీకరించినందున యింతతో సంతృప్తి పడాల్సివచ్చింది. మధ్యాహ్న భోజన పథకానికి దాదాపు 100 కోట్లు యివ్వడానికి కేంద్రం అంగీకరించింది. ప్రణాళిక వ్యయంలో 45 కోట్లు షెడ్యూల్ కులాలకూ, 12 కోట్లు షెడ్యూల్డ్ తెగలకు, 30 కోట్లు వెనుకబడిన వారికీ కేటాయించబడింది.

రాష్ట్రంలో అనేక మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి సన్నాహాలు చేస్తున్నది. గోదావరి ప్రాంతంలో సూనెగనులు పడుతున్న కారణంగా అందుకు సంబంధించి వుండే పరిశ్రమలను అక్కడ నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అటవీ సంపద, వ్యవసాయ పంటలను ముడిసరుకుగా వినియోగించుకోదగిన పరిశ్రమలను నెలకొల్పడానికి సమగ్ర పథకం రూపొందించబడుతుంది.

వెంకన్న నిధులు

తిరుమల-తిరుపతి దేవస్థానపు మిగులు నిధులను ప్రభుత్వ ఖజానాలో నిల్వచేసేందుకు టి. టి. డి. చట్టం అనుమతిస్తున్నది. ఆ మేరకు ఆదేశాలు జారీచేయబడ్డాయి. వివిధ బ్యాంకీలలో యీ నాడున్న టి.టి.డి. నిల్వలు 33 కోట రూపాయల వరకూవున్నాయి. దానిని ఖజానాకు మార్పిడి చేయడం వలన రు. 125 కోట్లకు పైగా విలువగల శ్రేయో కార్యక్రమాల అమలుకు వీలుకలుగుతుంది. ఈ ఆదేశం మీద ఎంతో విమర్శజరిగింది. ఎన్నో ఆటంకాలు సృష్టించబడ్డాయి. అయినా దీని విషయంలో రాష్ట్రప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నది. కాగా యిప్పుడీ ఆదేశం కోర్టుపరిశీలనలో వుంది.

రాజరికాలుపోయి ప్రజాస్వామ్యం వచ్చినా పాలకుల మానసిక ప్రవృత్తిలో మార్పురాలేదు. ఈ సామంత వ్యవస్థాచిహ్నంగా ఆస్థాన విద్వాంసుల నియామకం కొనసాగుతూ వచ్చింది. ఇప్పుడవి రద్దుచేయబడ్డాయి.

పోలీసు యంత్రాంగం

పోలీసు యంత్రాంగం ప్రభుత్వ స్వభావానికి అనుగుణంగా వుండాలి. దౌర్జన్యం, జులుము, కర్కశత్వం, అహంభావాలకు మారురూపంగా పోలీసు వ్యవస్థ వుంటే ప్రజాస్వామ్య ప్రయోగం జయప్రదం కాజాలదు. అందువలన పోలీసుల అవసరాలు, అలవాట్లు, పద్ధతులు, సంస్కరించడానికి తగిన సూచనలిచ్చే నిమిత్తం ఏకసభ్య కమిషన్ నియమించబడింది.

విద్యావిధానం

విద్యార్థులలో చైతన్యాన్ని కలిగించడానికి, ఆసక్తి పెంచడానికీ అనువైన పాఠ్యాంశాల, పాఠ్యపుస్తకాల రూపకల్పన కొరకు ఒక నిపుణుల సంఘం నియమించబడింది. ఆరవ తరగతి మొదలు వృత్తివిద్యలు నేర్పే ఏర్పాట్లు చేయబడుతున్నాయి. రానున్న విద్యాసంవత్సరంలోనే యిది అమలులోనికి రావచ్చును.

విద్యాసంస్థలలో సీటలను కొనుగోలుచేసే లజ్జాకరమైన విధానాన్ని అంతం చేయడానికి నిర్ణయించబడింది. శ్రీమంతుల పిల్లలకే ఉన్నత సాంకేతిక, వృత్తి-విద్యలను నేర్చుకొనే అవకాశాన్ని పరిమితం చేయడం ఇకపై సాగదు. ఈ నిషేధాలతో చట్టం చేయబడింది. దీనిని అనుసరించి సీటఅమ్మకం, శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతున్నది. వృత్తి కళాశాలలో ప్రవేశాన్ని అర్హతలతో జోడించే విధంగా క్రొత్త నిబంధనలు రూపొందించబడ్డాయి.

యువశక్తి

గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమాలలో కాంట్రాక్టు పద్ధతిని తొలగించి, దాని బదులుగా యువశక్తి వినియోగానికి పథకాలు రూపొందించబడుతున్నాయి. దళారీవ్యవస్థ తొలగింపుకు, నిరుద్యోగులైన యువజనులకు తాత్కాలిక ఉపాధి కల్పించడానికీ, పునర్నిర్మాణంలో పాలుపంచుకొనే చైతన్యాన్ని యువతలు ప్రేరేపించడానికి యిది ఉపయోగపడుతుంది. తెలుగు - గంగ నిర్మాణంలో కూడా యీ ప్రయోగం చెయ్యాలని నిర్ణయించ బడింది.

మహిళల హక్కులు

పురుషులతోపాటు స్త్రీలకుకూడా ఆస్తి పంపిణీలో సమాన హక్కులు కల్పిస్తూ శాసనం రూపొందించబడింది. అది శాసనసభల పరిశీలనలో వున్నది. మహిళలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం నెలకొల్పబడుతున్నది. తిరుపతిలో యిది నెలకొల్పబడి రానున్న విద్యా సంవత్సరంలో పని ప్రారంభిస్తుంది.

✽

With best compliments from :

GRAMS : "EXTRACTION"

RESI : 76740
FAC : 867229
: 867237

Majety Prahlada Rao

Managing Partner :

Andhra Oils & Fertilisers Company

Surendra Cotton Oil Mills & Fertilisers Co.,

Oriental Export Trade Company

PATAMATA, VIJAYAWADA-6

నదీజలాల సద్వినియోగం :

రాయలసీమకు వరప్రదాయిని

"తెలుగు గంగ"

రాయలసీమ విస్తీర్ణము సుమారు 28,375 చదరపు మైళ్ళు. అనగా దాదాపు 1,81,66,896 ఎకరాలు. కోటిమంది ఈ ప్రాంతంలో జీవిస్తున్నారు. నిజానికది జీవించడంకాదు, కేవలం బ్రతకడం మాత్రమే. దీనికిగాను 13 లక్షల ఎకరాలు సాగుకు లాయకై గూడా సాగుచేయబడకుండావుంది. రాయలసీమను అనుకొని కృష్ణవేణీ, తుంగభద్రలు పరవళ్ళు త్రొక్కుతుంటాయి. కాని ఆ నదీమతల్లుల చల్లని జలాలతో సేద తీర్చుకునే యోగ్యత మాత్రం నేటివరకు రాయలేలిన సీమలో బ్రతుకుతున్నవారికి లేకపోయింది. ఇది ప్రధానంగా గిరిభూమి సింధునదీ నాగరికత కాలంలోనే తుంగభద్ర లోయ గూడా నాగరికతకు స్థావరంగా వుండేది. కాని యీనాడు అది వెనుకబడిపోయివుంది. తెలుగు తీరంలో వర్షపాతం సగటున 41.3" కాగా రాయలసీమలో అది కేవలం 27.1" ఈ కారణాన యిది శాశ్వత వర్షాభావ ప్రాంతంగా నిత్య క్షామ నిలయంగా మారిపోయింది. సాగునీరు లేకపోగా త్రాగునీరు గూడా లేని దయనీయ జీవితాలు భారంగా సాగుతున్నవి, రాయలసీమలో. పరిస్థితి యిలాగే వుంటే రానున్న నూరేండ్లలోపు యిది ఎడారిగా మారిపోయే ప్రమాదం వున్నదని శాస్త్రజ్ఞుల హెచ్చరిక.

ప్రతి ప్రభుత్వము రాయలసీమ ప్రగతిగురించి మాట్లాడుతూనే వున్నది. గత 40 సంవత్సరాలలో కృష్ణా జలాలను యీ భూములకు తరలింపేటందుకు అనేక పథకాలు చర్చించబడ్డాయి. 1944-46లో సాగిన చర్చల ఫలితంగా కృష్ణా-పెన్నారు ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 1953లో ఖోస్లానివేదిక వచ్చింది. కానీ ఏదీ ఆమోదించబడలేదు, అమలులోకి రాలేదు. ఈ స్థితిలో మద్రాసుకు తగు నీటి సరఫరాకోసం కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలు తలకొక 5 క్యూసెక్కుల నీరు అందించాలని 1976లో ఒక ఒడంబడిక జరిగింది. ఈ నీటిని రాయలసీమ ద్వారా అందించే పద్ధతులపై తీవ్రభావాలు వెలిబుచ్చబడ్డాయి.

1981 లో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. కాని ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాల మధ్య ఒడంబడిక సాధ్యపడలేదు.

ఈ పరిస్థితిలో మనరాష్ట్రంలో శ్రీ రామారావుగారి నాయకత్వాన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. ఎన్నికల వాగ్దానాల అమలులో భాగంగా రాయలసీమకు కృష్ణనీరు అందించడానికి తెలుగుదేశం ప్రభుత్వం కృతనిశ్చయమయింది. రామారావుగారి గట్టి పట్టుదల ఫలితంగా ఉభయ ప్రభుత్వాలమధ్య ఒప్పందంకుదిరింది.

ఒడంబడికలోని అంశాలు

1. శ్రీశైలం రిజర్వాయరు నుండి ఆత్మకూరు తాలూకాలోని బంకచర్లవరకూ 20 కి॥ మీ॥ కాల్వ.
2. బంకచర్ల రిజర్వాయరు నుండి ఎడమ, కుడి కాలువల త్రవ్వకం. దీనివలన కుందేరు లోయలో 1,25,000 ఎకరాలు, నగిలేరు లోయలో 1,50.000 ఎకరాలు, (కర్నూలు, కడప జిల్లాలలో) సాగు అవుతాయ.
3. మద్రాసుకు ఉద్దేశించబడిన నీరు కడప తాలూకా చిన్నమొక్కపల్లి నుండి పెన్నలోకి వదలబడుతుంది.
4. పెన్నదిగిన నీరు సోమశిల డామునుండి కండలేరు రిజర్వాయరుకు చేరుతుంది. అక్కడినుండి రాష్ట్ర సరిహద్దువరకూ ఉమ్మడి కాల్వ.
5. ఏ రాష్ట్రపు సరిహద్దులలో ఆ రాష్ట్ర ప్రభుత్వం కాలువ నిర్మాణం చేబడతారు. నీటి వాడకాన్నిబట్టి ఖర్చు భరిస్తారు.

ఈ పథకానికి "తెలుగు గంగ"అని పేరు పెట్టబడింది. దీనిక్రింద రాయలసీమలోని వివిధ తాలూకాలకు చేకూరే ప్రయోజనం యిలా వుంటుంది :

జిల్లా	తాలూకా	ఎకరాలు
కర్నూలు :	అళ్ళగడ్డ	75,000
	నంద్యాల	30,000
	ఆత్మకూరు	3,000
కడప :	బద్వేలు	1,10,000
	సిద్దవటం	1,55,000
	ప్రొద్దుటూరు	17,000
నెల్లూరు :	నెల్లూరు	9,400
	రాపూరు	39,275
	వెంకటగిరి	25,200
	గూడూరు	1,25,000
	సూళ్ళూరుపేట	25,600
చిత్తూరు :	కాళహస్తి	43,000
	సత్యవీడు	13,000

ఒప్పందం కుదరడమేమి, శంఖుస్థాపనలు జరిగి పోయాయి. 27—4—83 వ తేదీన తెలుగు గంగ రెండు కేంద్రాలకు రామారావుగారు, రామచంద్రన్‌గారు శంఖు స్థాపనలు చేశారు. దీన్నిగురించి 'ఈనాడు' పత్రిక :

"స్వప్నం సజీవాకృతి దాల్చింది : రాయలసీమ నేల తల్లిని పచ్చని పైరుల చేలంతో సింగారించడానికి, తమిళ సోదరుల దాహార్తిని తీర్చడానికి ప్రేమతో, వాత్సల్యంతో ఉప్పొంగిన కృష్ణమ్మ కరుణాంతరంగం 'తెలుగు గంగ'యై పరవళ్ళు త్రొక్కే శుభముహూర్తం ఆగమించింది".

ఈ ప్రాజెక్టు నిర్మాణారంభం "అపరభగీరథ యత్నానికి దీపారాధన-కోటికలల వెలుగు తెలుగుగంగ" అని ఆంధ్రప్రభ కీర్తించింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణం నూతన పద్ధతులలో చేపట్టా లని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దీని నిర్మాణంలో దళారీ, కాంట్రాక్టు విధానాలతో నిమిత్తం లేకుండా యువ శక్తితో దేశ నిర్మాణం సాధ్యమన్న మాట రుజువుకావాలని శ్రీ రామారావుగారు తన పిలుపుయిచ్చారు.

"కృష్ణగంగ"

తెలుగుగంగతో పాటుగా కృష్ణ-గంగకు కూడా నాంది పలుకబడింది. ఇది శ్రీశైలం ఎడమకాల్వగా పిలవ బడుతున్నది. దీని మే నెల 7 తేదీన 'భూమిపూజ' జరిగింది.

గోదావరి, కృష్ణానదుల మధ్యనున్న తెలంగాణా ఏనాడో గొప్ప సాగుగా రూపొందవలసింది. కాని, అనేక చారిత్రక, భౌగోళిక కారణాలు ఈ పరిణామాన్ని నిలిపి వేస్తూ వచ్చాయి.

నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలను తాకుతూ ప్రవహిస్తాయి కృష్ణ, మూసీ నదులు. కాని అవి యీ ప్రాంత భూమిని మాత్రం తడపడంలేదు. ఫలితంగా తరచుగా దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడుతునే వున్నాయి. గద్వాల్, అలంపూరు తాలూకాలు కృష్ణ తుంగభద్రలమధ్య వున్నప్పటికీ వాటికి ఆనదీజలాలు మాత్రం సేద్యానికి చిక్కడం లేదు. ఇప్పుడు శ్రీశైలం ఎడమకాలువ కృష్ణ గంగయై అవతరిస్తోంది. 45 కి॥మీ॥ సొరంగమార్గం ద్వారా నల్లగొండ, పాలమూరు ప్రాంతాలకు నీరందించాల్సి వస్తున్నది.

ఎన్నాళ్ళు పాలించావనికాదు, పాలించిన కాలంలో ఏమిచేశావన్నది ముఖ్యమని శ్రీ రామారావుగారు ప్రభుత్వం చాటి చెబుతోంది. వెలలేనిమాగాణిగా తెలంగాణ నేలను తీర్చిదిద్దుతున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కు-తోంది. కృష్ణగంగతోపాటు ఉత్తర తెలంగాణకై రూపు దిద్దుకున్న శ్రీరామసాగరం రెండవదశ మరో కలికితురాయి.

శ్రీ రామ సాగరం

తెలంగాణప్రాంత ప్రయోజనాలకొరకు ప్రారంభించ బడిన పోచంపాడు ప్రాజెక్టుకే 'శ్రీరామ సాగర్'గా నామ కరణం జరిగింది. మొదటి దశలో గోదావరిమీద 112 శత కోటి ఘనపుటడుగుల నీటిని నిల్వచేయగల 140 అడుగుల ఎత్తు కట్ట నిర్మించబడుతోంది.

మానేరు నదిమీద 135 అడుగుల ఆనకట్ట నిర్మించడం, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలోని 6.60 లక్షల ఎకరాలకు నీటిపారుదల కల్పించడానికి కాలువల నిర్మాణం, 234 కి॥ మీ॥ కాకతీయ కాల్వ నిర్మాణం మొదటి దశలో భాగం. గోదావరి దక్షిణ కాలువనే కాకతీయ కాలువ అని పిలువబడుతున్నది. ఉత్తర కాలువను సరస్వతి కాలు వగా వ్యవహరిస్తున్నారు. మానేరుమీద కాకతీయ కాలువ 140 వ కి॥ మీ॥ వద్ద దిగువ మానేరు ఆనకట్ట వున్నది. 1963 లో ఈ ప్రాజెక్టు మొదటిదశ ప్రారంభమయింది.

సరస్వతి కాలువ నిర్మాణం (ఉత్తర కాలువ) 1984 నాటికి పూర్తికావాలని నిర్ణయించబడింది. వరంగల్లు వరకూ 234 కి॥ మీ॥ కాకతీయ కాలువ నిర్మాణం పూర్తయింది. దీని ద్వారా వరంగల్లుకు మంచినీరు అందించబడుతుంది. మొదటి దశ మొత్తం అంచనా రూ. 435 కోట్లు. రెండవదశ పూర్తి అయితే. రెండు దశలక్రిందా కలిపి 16 లక్షల 11 వేల ఎక రాలకు నీటిపారుదల సౌకర్యం లభించగలదు.

రెండవదశ క్రింద కాకతీయ కాల్వ 234 కి॥మీ నుండి 347 కి॥ మీ కు పెంచబడుతుంది. సరస్వతి కాలువ కడెం వరకు వెళ్ళి 17000 ఎకరాలకు నీరు అందిస్తుంది. కడెం కాల్వకు 77 కి॥ మీ॥ వరకూ వెళ్ళే సరస్వతీ కాలువ చివరి భాగం మరో 41,700 ఎకరాలకు నీటి సరఫరా చేస్తుంది. కాకతీయ కాలువ రెండవ దశ క్రింద దీనిని కృష్ణాబేసిన్‌లోని మూసీలోయ వరకు పొడిగించడం జరుగుతుంది. ఇది వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుంది. తూర్పుగోదావరి బేసిన్‌లోని మోర్వంచవాగు వరకు నీరు అందుతుంది. ఈ కాలువ తూర్పున మున్నేరు, దక్షిణాన నాగార్జునసాగర్ ఎడమకాల్వ. నైరుతి దిశలు మూసీ లోయల వరకూ విస్తరిస్తుంది.

కాకతీయ కాలువ రెండవదశ మొత్తం ఐదు తెలంగాణా జిల్లాలలో మొత్తం 95 15 లక్షల ఎకరాలకు నీటి సదుపాయం కలిగిస్తుంది. గోదావరి, కృష్ణలను కలిపే ప్రయత్నంలో దీనికి కీలక స్థానంవుంది.

కదలిరావే కృష్ణవేణీ !
కదలిరా నిత్య కళ్యాణీ !
కదలిరా కదలిరా కడుపు తల్లని తల్లీ !
జల జలా పొంగుతూ కిల కిలా నవ్వుతూ
కోటి తీర్థాలు నీ నీటిలో దాచి-యు
కోటి దేవతలు నీ పైటలో ముడివైచి
కదలిరా కదలిరా కడలి రాయని రాణీ !
ఎదురు చూచుచు నున్నదీ తెల్గు మాగాణి

— కరుణశ్రీ





తెలుగుదేశం
కథానాయకుడు
గౌ॥శ్రీ॥ రామారావు గారికి
తెలుగుదేశం మహాసభలకు
విచ్చేసిన
నాయకులకు...ప్రతినిధులకు
అశేష ప్రజానీకానికి
మా అభినందనలు!

విజయ్‌దుర్గా
ఆఫ్‌సెట్ ప్రింటర్స్
ఆటోనగర్: విజయవాడ

867511 off
73355 RES

BALZI

తెలుగుజాతి ఇతిహాసం

ఏ కాలంలో ఏమి జరిగింది ?

క్రీ॥ పూ॥ 4 వ శతాబ్దినాటికే

కృష్ణా, గోదావరీ నదుల ప్రక్కన తొలి ఆంధ్ర రాజులు కోటలతో, సైన్యాలతో పరాక్రమవంతులై రాజ్యం చేస్తున్నారు.

క్రీ॥ పూ॥ 261 :

అశోకుని కళింగ విజయం దక్షిణ మౌర్యలిపి వాడకంలోకి వచ్చింది.

క్రీ॥ పూ॥ 220 :

శ్రీముఖ శాతకర్ణి ఆంధ్ర శాతవాహన వంశాన్ని స్థాపించి, మగధను జయించాడు.

క్రీ॥ పూ॥ 78 :

శాలివాహన చక్రవర్తి పేరిట శాలివాహన శకం ప్రారంభించబడింది.

క్రీ॥ శ॥ 107 – 13 :

గౌతమీపుత్ర శ్రీ శాతకర్ణి పరిపాలన. శకులు, పహ్లావులూ, యవనులూ ఓడించబడ్డారు. పంజాబు నుండి పాటలీపుత్రం దాకా జైత్రయాత్రలు జరిగాయి.

క్రీ॥ శ॥ 340 :

సముద్రగుప్తుని దక్షిణదేశ విజయం, ప్రాకృత భాషల ప్రాబల్యం తగ్గి సంస్కృతం రాజపూజితమయింది.

క్రీ॥ శ॥ 615 :

కుబ్జవిష్ణువర్ధనుడు వేంగి చాళుక్య రాజవంశాన్ని స్థాపించాడు.

కీ॥ శ॥ 700 – 1100 :

సంస్కృత ప్రభావం ఎక్కువగావున్న సాంప్రదాయాలకూ, ప్రాకృత పద్ధతులకూ తీవ్రసంఘర్షణ జరిగింది. ఈనాటి తెలుగుభాష రూపు దిద్దుకున్నది. అనేక తెలుగు రాజవంశాలు ఏర్పడ్డాయి.

క్రీ॥ శ॥ 1023 – 1060 :

వేంగి చాళుక్య ప్రభువయిన రాజరాజనరేంద్రుని ఆస్థానంలో నన్నయ భారతాన్ని తెనిగించాడు.

క్రీ॥ శ॥ 1020 – 1323 :

కాకతీయ యుగం. గణపతిదేవుడు, రుద్రమదేవి త్రిలింగ భూమిలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించారు.

బ్రహ్మనాయుడు వీరవైష్ణవ ప్రచారంచేశాడు. పలనాటి యుద్ధం జరిగింది. మనుమసిద్ధి (నెల్లూరు) ఆస్థానంలో తిక్కన సోమయాజి వున్నాడు. 'హరిహర' స్వామికి అంకితంగా భారతం తెనిగించాడు. మనుమసిద్ధి, కాటమరాజుల మధ్య యుద్ధం జరిగింది.

క్రీ॥ శ॥ 1336 - 1509 :

ముసునూరి ప్రొలయ మొదలైన కాకతీయ నాయకులు ఢిల్లీ సుల్తానులమీద తిరుగుబాట్లు చేశారు. అద్దంకిలో రెడ్డిరాజ్యం అవతరించింది. రాచకొండలో రేచర్లవారి రాజరికం నెలకొల్పబడింది. విద్యారణ్యుల ప్రేరణతో విజయనగర రాజ్యం ఆవిర్భవించింది.

శ్రీనాదుడు, పోతన, వేమన, వసంతరాయలూ ఈ కాలపు మాణిక్యాలు.

క్రీ॥ శ॥ 1509 - 1530 :

శ్రీకృష్ణదేవరాయల పరిపాలనా కాలం. తిమ్మరుసు రాజనీతి చాతుర్యం, అష్టదిగ్గజాల కవితావైవం యీ కాలాన్ని అలంకరించాయి. తెలుగు ప్రబంధ కవిత కది మహోదయం.

క్రీ॥ శ॥ 1565 :

తళ్ళికోట యుద్ధంలో అళియరామరాయలు చంపివేయబడ్డాడు. విజయనగర సామ్రాజ్య భానుడస్తమించాడు.

క్రీ॥ శ॥ 1358 - 1687 :

బహమనీ, గోలుకొండ నవాబులు కృష్ణానదికి ఉత్తరంగా తమ పరిపాలన సాగించారు.

క్రీ॥ శ॥ 1639 :

చెన్నపట్టణంలో కోట నిర్మాణానికి చంద్రగిరిరాజు ఆంగ్లేయులకు అనుమతి నిచ్చాడు.

క్రీ॥ శ॥ 1687 :

గోల్కొండపై ఔరంగజేబు విజయం. తెలుగు భూమిపై నిజాం ప్రభువుల ఆధిపత్యం.

క్రీ॥ శ॥ 1757 :

బొబ్బిలి యుద్ధం.

క్రీ॥ శ॥ 1766-1800 :

సర్కారు. రాయలసీమ ప్రాంతాలు నిజాం ప్రభువు నుండి ఆంగ్లేయులకు బదిలీ చేయబడ్డాయి.

క్రీ॥ శ॥ 1947 :

తెలుగులో అచ్చువేయబడిన తొలి గ్రంధం, బైబిలు. ఇది జర్మనీలో ముద్రించబడింది.

క్రీ॥ శ॥ 1800 - 1845 :

పర్లాకిమిడి తిరుగుబాటు, రంపపితూరీ, పద్మనాభయుద్ధం-డొక్కల కరువు

క్రీ॥ శ॥ 1845 - 1853 :

గోదావరి, కృష్ణానదులపై సర్ ఆర్థర్ కాటన్ ఆధ్వర్యంలో ఆనకట్ట నిర్మాణం - రైలుమార్గాలు నిర్మాణం.

క్రీ॥ శ॥ 1857 - 1930 :

సంస్కరణ, సాంస్కృతిక పునరుజ్జీవనాల కాలం. బ్రహ్మసమాజం, ఆర్యసమాజం, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, జస్టిసుపార్టీ, బ్రాహ్మణేతర ఉద్యమం, వ్యవహారిక భాషా ఉద్యమం, స్వాతంత్రోద్యమ ప్రారంభం.

క్రీ॥ శ॥ 1913 :

బాపట్లలో మొదటి ఆంధ్ర మహాసభ. తెలుగువారికి తెలుగు రాష్ట్రం కావాలనే కోరిక.

క్రీ॥ శ॥ 1922 - 24 :

మన్యంలో కోయరైతాంగం తరుగుబాటు - అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో విప్లవ చైతన్యం.

క్రీ॥ శ॥ 1947 :

దేశస్వాతంత్ర్యం.

క్రీ॥ శ॥ 1952 :

డిసెంబరు 15వ తేదీన పొట్టి శ్రీరాములుగారు ఆమరణ నిరాహార దీక్ష ఫలతంగా అమరత్వం చెందారు.

క్రీ॥ శ॥ 1953 :

ఆంధ్రరాష్ట్ర అవతరణ.

క్రీ॥ శ॥ 1956 :

నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.

With Best Compliments from :

THE JEYPORE SUGAR COMPANY LIMITED.,

Regd. Office

RAYAGADA,

Manufacturers of :

High Quality Crystal Sugar, Ferro Manganese, Starch, Denatured & Rectified Spirits.

CHAIRMAN

Sri P. R. Ramakrishnan, M. Sc., (M. I. T.), M. I. E.,

MANAGING DIRECTOR :

Smt. Rajeswari Ramakrishnan, B. A.,

UNITS :

1) **V. V. Sugars,** — Phone : 24
CHAGALLU-534 342 — Grams : JEYSUCO
West Godavari Dt., A. P.

2) **G. S. Sugars,**
RAYAGADA-765 002
Koraput Dist., Orissa.

3) **Ferro Manganese Factory,**
RAYAGADA-765 005

(Units 2 and 3) Phones : 24 & 34 — Grams : JEYSUCO

4) **Ramakrishna Maize Products,** — Phone : 25733
Tudialur, — Grams : JEYSUCO
COIMBATORE-641 022

With best compliments from :

Phone : 110 & 25

THE ANDHRA

Farm Chemicals Corporation Limited

KOVVUR - 534 350

WEST GODAVARI DIST. – ANDHRA PRADESH

(A Subsidiary of The Andhra Sugars Limited, Tanuku)

The Manufacturers of Superior Quality of

"HYDRAZINE HYDRATE"

36%, 56%, 80% and 100% or any concentration desired

ఆంగ్లేయాధికారంపై

తెలుగువీరుల తొలి తిరుగుబాట్లు

"సత్యకీర్తి"

వ్యాపారం సాకుతో దేశంలో అడుగుపెట్టి, సంకుచిత స్వార్థవ్యామోహంలో వుండిన రాజులనూ, నవాబులనూ ప్రలోభపెట్టి దేశాన్ని మొత్తంగా స్వాధీన పరచుకున్న బ్రిటిషు వలసవాదులు తెలుగునాడును 18 వ శతాబ్ది చివరి భాగంలో దశలవారీగా భుక్తం చేసుకున్నారు.

నిజాం ప్రభువులు తమ తెలవితక్కువ తనంలో దఫాలవారీగా యీ ప్రాంతాన్ని 1759 మొదలు 1800 లోపు ఆంగ్లేయుల పరం చేశారు. కాని యీ లొంగుబాటును సహించని అనేకమంది వీరులు ఆంగ్లేయాధికారాన్ని అడుగడుగునా ఎదిరిస్తూనే వచ్చారు.

18, 19 శతాబ్దులలో జరిగిన ప్రతిఘటనలు తెలుగు జాతి చరిత్రలో విస్మరించరాని వీరఘట్టాలు. ఆ వీరుల దివ్యస్మృతి మనలను అంటిపెట్టుకునే వుంటుంది.

పద్మనాభ యుద్ధం

తెలుగునాడు కోస్తాప్రాంతం నిజాం ప్రభువులచేత ఆంగ్లేయులకు బదిలీ చేయబడినా, విజయనగర సంస్థానాన్ని పరిపాలిస్తూ వుండిన చినవిజయరామ గజపతిరాజువారి ఆధిపత్యాన్ని సవాలుచేశాడు. అతడు కోటకు దూరంగావున్న సమయంలో అతని పినతండ్రి సీతారామరాజు లాలూచీతో బ్రిటిషువారు విజయనగర కోటను స్వాధీనపరచుకున్నారు. ఇది 1793 ఆగష్టు 2 న జరిగింది. దాదాపు ఏడాదిపాటు విజయరామరాజుకూ, బ్రిటిషువారికీ మధ్య సంఘర్షణలు సాగుతూనే వచ్చాయి. తుదకు 1794 జులై 10 వ తేదీన పద్మనాభ కొండలవద్ద భీకరసమరం జరిగింది. మూడురోజుల పాటు సాగిన సమరంలో 800 మంది విజయనగర సైనికులు మరణించారు. విజయరాముడు రణరంగంలోనే నేలకొరిగాడు.

పద్మనాభ యుద్ధం తెలుగునాట సంస్థానాధీశ్వరుల స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికింది. గుంసూరు, జలంతు, టెక్కలి ప్రభువులు బ్రిటిషువారిమీద గెరిల్లాతరహా పోరాటాలు సాగించారు. "యీ సంస్థానాధిపతుల అద్భుత సాహస చర్యలకు మించినవాటిని నేనెన్నడూ ఎక్కడా చూడలేదు" అని బ్రిటిషు సేనాని 'హోప్ గ్రాంట్' వ్రాశాడు.

కొండదొరల తిరుగుబాటు :

1834 లో ఒరిస్సా సరిహద్దులలో వున్న పాలకొండ అడవులలో కొండదొరలు బ్రిటిష్ ఆధిపత్యం మీద తిరుగుబాటు చేశారు. పాలకొండ సంస్థానాధిపతి కూర్మరాజును విశాఖపట్నం ఇంగ్లీషు కలెక్టరు అవమానించి, బంది చేసినందుకు క్రోధంతో అతని బావమరదులు కృష్ణందొర, అప్పందొర, లచ్చందొరలు తిరుగుబాటు చేశారు. మొత్తం కొండ దొరలంతా ఏకమైనారు. పన్నులు కట్టడం మాని

పేశారు. సైన్యంతో దాడిచేసిన బ్రిటిషు వారిని ఓడించారు. తమ సాహసంతో మొత్తం మన్యం ప్రజలను ఉత్తేజితులను చేశారు.

కాని బ్రిటిషు కుటిల రాజనీతి కొండదొరలలో విద్రోహుల్ని తయారు చేసింది. తిరుగుబాటు నాయకులను కుట్రతో హత్యచేశారు. కాని కృష్ణందొర, అతనిసహచరుల వీరగాధలు నేటికీ పాలకొండ సీమ కీకారణ్యాలలో కొంత జనులచే గానం చేయబడుతునే వున్నాయి.

నరసింహారెడ్డి; వెంకటయ్య

1800 లో రాయలసీమ అంగ్లేయుల దత్తం చేయబడిది. కాని ఎందరోసంస్థానాధిపతులు దీనిని ఎదిరించారు. 1845 లో యీస్టిండియా కంపెనీ అధిపత్యం మీద ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ధిక్కరించాడు. నేటి కర్నూలు, కడప జిల్లాలలోని అనేక ప్రాంతాలలో నరసింహారెడ్డికి ప్రజల మద్దతు లభించింది. ఈ తిరుగుబాటును అణచడానికి లెఫ్టినెంట్ వాట్సన్, కెప్టెన్ నాట్‌ల నాయకత్వాన పెద్ద సైన్యం వచ్చింది. అయినా ఫలితం చిక్కలేదు.

తుదకు 1847 లో నిరాయుధుడైన తరుణంలో నరసింహారెడ్డిని బంధించి, ఉరితీసారు. తిరుగుబాటు దారులందరికీ హెచ్చరికగా నరసింహారెడ్డి తలను ఉరికొయ్యకు వ్రేలాడదీసి, 1877 వరకూ అలాగే వుంచారట. అలా నరసింహారెడ్డి రక్తతర్పణంతో రాయలసీమ పునీతమయింది.

సిపాయి తిరుగుబాటుగా పిలవబడిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ కాలవుమాట. విప్లవ సిపాయిలకు నిజాం వెన్నుపోటు పొడుస్తుంటే, సహించలేని "వెంకటయ్య" తిరుగుబాటు చేశాడు. అడవులలో మకాం పెట్టి గెరిల్లా పోరాటాలుచేశాడు. తనను, తన దళాలనూ పట్టుకోవడానికి వచ్చిన నిజాం సైనికుల శిరస్సులు నరికి, వాటిని తోరణంగా కట్టి నవాబుకు పంపినాడంట. నిద్రపోతున్న తన గుండెలలో దొంగపాటున బాకు పొడిచిన విద్రోహి తల నరికి, దానిని సైనికులమధ్యవుంచి నేలకొరిగాడంటారు బందిపోటుగా పేరుబడితేనేమి, దేశభక్తుడైన వీరగెరిల్లాగా చరిత్ర గుర్తిస్తున్న తెలంగాణా వెంకటయ్య తెలుగునేలకు గర్వకారణం.

సిపాయిలు చూపిన చైతన్యంతో ఉద్రిక్తుడైన "కొంటూరు" సుబ్బారెడ్డి గోదావరి జిల్లాలో కోయ విప్లవం నడిపాడు. పదిహేనురోజులు నిర్విరామ పోరాటం తరువాత గూడా బ్రిటిషు సైనికుల విజయం లభించలేదు. అదనపు సైన్యాలు వచ్చాయి. చివరకు తనను చుట్టుముట్టిన సైనికులతో కొనప్రాణందాకా ఏకాకిగా పోరాడుతూ పట్టుబడి పోయాడు. తెలుగు వీరులకు ఆదర్శప్రాయుడైన సుబ్బారెడ్డిని తెల్లదొరలు ఉరితీశారు.

ద్వారబంధాల చంద్రయ్య!

1874 నుండి 1879 వరకూ ఐదేండ్ల కాలం ఏజెన్సీ ప్రాంతంలో అంగ్లేయాధికారం సాగకుండా చేసిన ద్వారబంధాల చంద్రయ్య కథ తెలుగు విప్లవ చరిత్రలో శాశ్వతం. కోయపడతులపై అంగ్లపాలకులు ప్రదర్శించిన అవమానకర వైఖరిమీద తిరుగుకుటుగా ప్రారంభమయిందీ పోరాటం.

చంద్రయ్య తిరుగుబాటును అణచడానికి ఆశ్వికదళాలు వచ్చాయి. మందుకొఠారులేర్పడ్డాయి. పంటచేలలోనే సైనిక గుడారాలు వేయాల్సివచ్చింది. పూర్తి గెరిల్లా పద్ధతులలో పోరాటం సాగింది. నేటికీ అతని వీరచరిత్రను ఏజెన్సీప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటారు. ఐదేళ్ళ నిర్విరామ సంగ్రామానంతరం అడ్డతీగెల పోరాటంలో చంద్రయ్య వధింపబడ్డాడు.

చంద్రయ్య వెలిగించిన చిరురత్న దీపం విప్లవాల చరిత్రలో తెలుగునాడుకు తిరుగులేని స్థానాన్ని కల్పిస్తోంది.

★

ఇమ్ముగ గాకుళమ్ము మొదలీవరకుం గల
యాంధ్ర పూర్వ రాజ్యమ్ముల పేరు చెప్పిన
హృదంతర యేలో చలించిపోవు,
నార్ద్రిమ్మగు చిత్తవృత్తుల పురాభవ నిర్ణయమేని
ఎన్ని జన్మములుగాగనీ తనువునన్
ప్రవహించునో యాంధ్ర రక్తముల్ !

— విశ్వనాథ.

With the best compliments from

Phones { Office : 211 NDD
Resi : 299 NDD

Sree Veera Venkateswara
Modern Boiled & Raw Rice Mill

Paddy & Rice Merchants

Managing Partner :
KOTTAPALLI SATYANARAYANA

NIDADAVOLE
West Godavari Dist.

With best compliments from :

Delta Paper Mills
VANDRA
WEST GODAVARI DT.

With the best compliments from :

JAYALAKSHMI FERTILISERS

Venkatarayapuram, TANUKU, A. P.

IN THE SERVICE OF THE FARMER
SINCE 1957

Factory at : Venkatarayapuram, TANUKU - 534 215
West Godavari Dt. A. P.

Mnnufacture of : 'JAYALAKSHMI' brand
N. P. K. Fertiliser Mixtures and
'JP' brand Pesticides

Phone : 77 **Grams : 'FERTILISER'**

Factory at : 59, G. N. T. Road, Madhavaram,
MADRAS - 600 110.

Formulation of 'JP' brand Pesticides

Phone : 64399 **Grams : 'PULVERIZER'**

తెలుగునాడు: నాడు - నేడు

తుమ్మల చౌదరి — డా॥ వై. లక్ష్మీప్రసాద్

త్రిలింగదేశం - తెలుగుభాష

తెలుగువారి చరిత్ర అతిపురాతనమైనది. క్రీ॥ పూ॥ 4 వ శతాబ్దములో చంద్రగుప్త మౌర్యుని ఆస్థానంలో మెగస్థనీసు అనే గ్రీకు రాయబారి వుండేవాడు. అతడు వ్రాసిన "ఇండికా" అన్న గ్రంథంలో దక్షిణాపథంలో ఆగ్నేయ భాగంలో గోదావరి, కృష్ణల ప్రాంతంలో పరాక్రమ వంతులైన ఆంధ్ర రాజులున్నట్లు చెప్పబడింది. వారికి దుర్గ ప్రాకార రక్షితాలైన 30 నగరాలు, లక్ష కాల్బలమూ, రెండు వేల అశ్వాలూ, వెయ్యి ఏనుగులూ వుండేవట. నాటికే అంతటి నాగరికత అభివృద్ధి చెందివుండాలంటే, అంతకు ఎంతో పూర్వంనుండీ గౌతమీ-కృష్ణల చల్లని ఒడిలో ఆంధ్ర సంస్కృతి, నాగరికతా ప్రభవించి వుండాలి. ఈ భూమిని త్రిలింగ భూమియనీ, త్రిలింగ దేశమనీ అప్పటికే అంటూ వుండేవారు. ఇక్కడి రాజులను మాత్రం ఆంధ్రులని పిలుస్తుండేవారు. ఐతరేయ బ్రాహ్మణం, బ్రహ్మాండ పురాణం, వాయుపురాణం, మార్కండేయ పురాణం, రామాయణం, భారతం మొదలైన అనేక పురాణాలు, త్రిలింగదేశ, ఆంధ్ర రాజ ప్రస్తావనలు చేసివున్నాయి.

క్రీ॥ పూ॥ 230 ప్రాంతంలో శాతవాహన వంశ స్థాపకుడైన శ్రీముఖుడు మగధనుగూడా జయించాడు. ఈ విషయం భాగవతంలోగూడా చెప్పబడి వుంది. దాదాపు క్రీ॥ శ॥ 200 వరకూ ఆంధ్ర శాతవాహనులు త్రిలింగ దేశాన్ని పరిపాలించారు. వీరిలో అనేకమంది గంగానది వరకూ తమ రాజ్యాన్ని విస్తరింపజేశారు. ఈ వంశీకుడైన శాలివాహన చక్రవర్తి పేరిట క్రీ॥ పూ॥ 78 లో శాలివాహన శకం ప్రారంభించబడి, నేటికీ మనచేత గౌరవించబడుతూ వున్నది. ఆంధ్రవిష్ణువు శ్రీశైల, కాళేశ్వర, భీమేశ్వర మహేంద్ర గిరులను కలుపుతూ కోట కట్టాడనీ, యీ ప్రాకారానికి ఆ మూడు లింగక్షేత్రాలను ముఖద్వారాలుగా సాక్షాత్తు ఈశ్వరుడే కావలాకాస్తూ వుండేవాడనీ మన పురాణాలు చెబుతున్నాయి. ఆంధ్రవిష్ణువు పేరిటనే శ్రీకాకుళంలో ఆంధ్ర దేవాలయం నిర్మించబడి వుంది. మట్టిబొమ్మలుచేసి, వాటికి ప్రాణంపోసి సైనికులుగా తయారుచేసి దిగ్విజయం చేశాడని శాలివాహనుడి గురించిన జానపద గాథ. అంతటి వీర సాంప్రదాయం మనది.

శాతవాహనుల పతనానంతరం గుప్త సామ్రాజ్యం కాలంనాటికి ప్రజల భాషమైన ప్రాకృతాన్ని అణగద్రొక్కి- సంస్కృత భాషను పండిత భాషగా, రాజపూజిత భాషగా ప్రతిష్ఠించే ప్రయత్నం ఎక్కువయింది. భాషనే గాక, జాతీయ సాంప్రదాయాలను గూడా ఉత్తరాదివారి ప్రయోజనాలకు అనుగుణంగా మళ్ళించే ప్రయత్నం జరిగింది. కాని త్రిలింగదేశపు వీరులు యీ ప్రయత్నాలను ఎదుర్కొన్నారు. మార్గకవిత ప్రాబల్యాన్ని నిలువరించి, దేశికవితా మార్గాన్ని బలపరిచారు. ఈ కాలపు యుద్ధాలు, రాజరికాలు, సాహిత్య ఉద్యమాలు, మతప్రచారాలు కలసిచేసిన కలపోత ఫలితంగా క్రీ॥ 9-11 శతాబ్దాలమధ్య నేటి తెలుగుభాష ఆవిర్భవించింది. ఈ తెలుగు శబ్దం త్రిలింగ శబ్దంనుండి వచ్చినదే. త్రిలింగపదము తద్భవం గనుక తెలుగు, తెనుగు శబ్దాలు వాడకంలోకి వచ్చాయని విన్నకోట పెద్దన తన కావ్యాలంకార చూడామణిలో వ్రాశాడు. త్రిలింగాకారమగుట నంధ్రదేశం త్రిలింగ దేశమయిందనిగూడా ఆయన (రెడ్డి రాజుల కాలంలో) చెప్పాడు. దేశి కవితను "తెనుంగున నిలిపి రంధ్ర విషయంబున" అని నన్నెచోడ కవి (11వ శతాబ్దిలో) చెప్పాడు. అలా తన వ్యక్తిత్వం కోసం తెలుగు భాష పోరాడింది. తమదైన వునికికోసం తెలుగువారు పోరాడారు. 11వ శతాబ్దిలో రాజరాజ నరేంద్రుని ఆస్థానంలో నన్నయ భారతాన్ని తెనుగు చేశాడు, ఆదికవి యని అనిపించుకున్నాడు. కనుకనే తరువాతి కథలు తెలుగును 'వాగను శాసనుండు' (నన్నయ) సృజియించిన భాషయని అన్నారు.

తెలుగువారి వీరగాథలు

క్రీ॥ శ॥ 11వ శతాబ్దిలో కాకతీయ సామ్రాజ్యం ప్రారంభమయింది. తెలుగు భూమినంతనూ తెలుగులో పాలించి. ఆంధ్రాధీశ్వరులనీ, త్రిలింగాధిపులనీ వీరు పేరు వహించారు. క్రీ॥ శ॥ 1326 వరకూ సాగిన కాకతీయ రాచరికం తెలుగు తేజస్సుకు అద్దంపట్టింది. మొదటి ప్రతాప రుద్రుడు, గణపతిదేవుడు, రుద్రమాంబ, రెండవ ప్రతాప రుద్రుడూ తెలుగుజాతి చరిత్రలో కాంతివంతమైన మణి దీపాలు. కదన కౌశలంలోగాని, రాజనీతి చతురతలోగానీ, వైదుష్యంలోగానీ ఏ పురుషునికీ తక్కువ కాని వీరవనితగా రుద్రమాంబ తెనుగుజాతికే గాక భారతావనికే గర్వకారణం. కాకతీయుల కాలంలో సాహితీ కళారంగాలు మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లినవి. ఆనాటి దుర్గమదుర్గాలలో అత్యంత దుర్భేద్యమైనదిగా ఓరుగల్లుకోట నిర్మించ బడింది. ప్రసిద్ధమైన వేయి స్థంభాలగుడి, స్వయంభూ ఆలయం, రామప్ప దేవాలయాలు వీరికాలంలో నిర్మించబడినవే. ఓరుగంటికోట

శిధిలాలలో యీ నాటికీ కనిపించే కాకతీయ తోరణశిల్పం, అనేక రమణీయ శిల్పాలూ నాటివైభవాన్ని వేనోళ్ళ చాటి చెబుతున్నాయి. నన్నెచోడ కవిరాజు కుమార సంభవ కావ్యం, పండితారాధ్యుడు వ్రాసిన శివతత్వసారం, పాల్కురికి సోమనాధుని బసవ పురాణం యీ కాలానివే. విద్యానాధుని ప్రతాపరుద్రీయమనే సంస్కృతకావ్యం నాటి రాజకీయ, సాంఘిక స్థితిగతులకు ఒక దర్పణం కవి బ్రహ్మగా పేరుపొందిన తిక్కన సోమయాజి భారతానువాదాన్ని యీ కాలంలో కొనసాగించాడు.

ఆ కాలం తెలుగువీరుల పౌరుషప్రతాపాల కధలకు పుట్టినిల్లు. పలనాటి వీరగాధ మొదటి ప్రతాపరుద్రుని కాలంలో జరిగింది. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, శివభక్తురాలై, కత్తిబట్టి మంత్రాంగంలో అనన్యమైన శక్తి సామర్థ్యాలను చూపిన పలనాటి నాయకురాలు నాగమ్మను తెలుగుజాతి ఎలా మరిచిపోగలదు? కులాల కట్టడులు మానవ నిర్మితాలని, భగవంతుని దృష్టిలో అందరూ సమానమని భావించి, అన్నికులాలవారు కలిసి సహపంక్తి భోజనం చేయడానికి చాపకూటి పద్ధతిని ప్రవేశపెట్టిన బ్రహ్మనాయుడు తెలుగునాట సంస్కరణోద్యమాలున్నంత కాలం చిరంజీవి. ఈ పలనాటి యుద్ధ కధ తెలుగునాట నేటికీ యింటింటి పౌరుష గాధ. అది జరిగిన రెండువందల ఏండ్ల పిదప పలనాడు పర్యటించిన శ్రీనాధ కవిసార్వభౌముడు ప్రజలలో వ్యాపించివున్న జానపదకధలనూ, వీరపదాలనూ విని వుత్తేజితుడై ఆ వీరగాధను ద్విపద కావ్యంగా వ్రాశాడు. ఆ కధను శ్రీనాధ కవిరాజు చంద్రవంకకు చెప్ప ఎదకరిగి ప్రవహించింది, ఎత్తిపోతలై దుమికింది.

యుద్ధరంగంలో వెన్నిచ్చి వచ్చిన భర్తకు యింటిలో పసుపు ముద్దలు పెట్టి, వీరధర్మం చెప్పి, రణసీమకంపిన ఖడ్గతిక్కన భార్య చానమ్మ ఆ కాలపు తెలుపు బిడ్డ. నెల్లూరు, కనిగిరి సీమల మధ్య యుద్ధం జరిగి వళ్ళు పులకరింపజేసే వీరకధగా నేటికీ మనవారిలో ప్రచారంలో వున్న కాటమరాజు కధ గణపతిదేవుని కాలంలో జరిగింది. జానపద వీరుడుగా తెలంగాణ సీమలో ఈనాటికీ ప్రసిద్ధుడైన గోన గన్నారెడ్డి రుద్రమాంబ సమకాలీనుడు.

శిల్పంలో, వాస్తునిర్మాణంలో, సాహిత్యంలో, స్త్రీ చైతన్యంలో, వీరగాధలలో, సస్కరణోద్యమాలలో తెలుగువారు పెద్ద ముందడుగు సాధించినకాలం కాకతీయయుగం. కాకతీయ సామ్రాజ్యం ప్రధానంగా పల్లెసీమలలో కర్రూ, కత్తీ ఏకకాలంలో పట్టగలిగిన వీరనాయకులపై ఆధారపడింది. అది విశిష్టత. తెలుగుజాతి తన రక్తస్వేదాలతో తన చరిత్రను లిఖించుకుంటున్న తరుణంలో ఢిల్లీ సుల్తానులు దండెత్తి వచ్చారు. రెండవ ప్రతాపరుద్రుడు బందియైనాడు. కాకతీయ రాజ్యం అంతరించింది.

కాని—

తెలుగు నాయకులు గ్రామ గ్రామానా స్వాతంత్ర్య భేరి మ్రోగించారు. చాలాకాలం వీరు తమ త్యాగాలతో ఓరుగంటిని రక్షించుకున్నారు. ఈ "తెలుగు లెంక" వుద్యమంలో ముసునూరి ప్రోలయ, కాపయల పాత్ర చిరస్మరణీయం. ఢిల్లీ, బహమనీ దండయాత్రలనుండి తూర్పుత్రిలింగ భూములను పరిరక్షించుకుంటూ రేవు పట్టణాలను, వాణిజ్యాన్ని అభివృద్ధి చేసుకుంటూ రెడ్డిరాజ్యాలు వెలిశాయి. అద్దంకి, కందుకూరు, కొండవీడు, రాజమహేంద్రవరం రెడ్డిరాజ్యాల కేంద్రస్థానాలు. ప్రోలయ వేమారెడ్డి, మల్లారెడ్డి, కాటయ వేమారెడ్డి మొదలైన రెడ్డివీరుల పేర్లు తెలుగుజాతి చరిత్రలో శాశ్వతంగా లిఖించబడి వుంటాయి. మూఢనమ్మకాలమీద, పతనాన్ముఖ సంఘ వ్యవస్థమీదా తిరుగుబాటు చేసి కవిగా, యోగిగా ప్రసిద్ధుడైన వేమన యీ వంశాలకు చెందినవాడే. శ్రీనాధ కవిసార్వభౌముడు రెడ్డిరాజుల ఆస్థానాలలోనే ఎక్కువగా తన కావ్యరచన సాగించాడు. అప్పుడే ఆవిర్భవించిన విజయనగర రాజుల ఆస్థానాలుగూడా సాహిత్య గోష్ఠులతో విలసిల్లుతూ వుండినది. బమ్మెర పోతనామాత్యుడు కవితా కన్యకలు రాజుల కమ్మనిరాకరించి, తన భాగవత భక్తికావ్యాన్ని రామాంకితం చేసి, తెలుగు భక్తకవుల కీర్తికి కలికితురాయి చుట్టినదిగూడా ఈ కాలంలోనే. అప్పటికి వీరవైష్ణవ, శివయోగ, ఆరాధ్య సాంప్రదాయాలు తెలుగునాట విస్తరించి, నూతన సాంస్కృతిక చైతన్యాన్ని ప్రేరేపించాయి. రాజకీయమూ, కరవాలమూ, సాహిత్యమూ, కళా ఏవో కొన్ని కులాలకుగాక అన్ని కులాలకూ సంక్రమించిన కారణంగా జాతి మొత్తంగా జీవకళతో తొణికిసలాడసాగిన మహోత్కృష్ట కాలం యీ కాకతీయ వీరయుగం.

సాంస్కృతిక వైభవం

మన సాంస్కృతిక చైతన్యానికి పరాకాష్ట విజయనగర వైభవం. రతనాలురాసులుపోసి అమ్మిన కాలంగా నాటి విదేశీయాత్రీకులు వర్ణించారు. ప్రబంధకవిత్వం బాగా వ్యాప్తిలోనికి వచ్చాయి. యక్షగానం వంటి జానపద కళారూపాలు బాగా ప్రచారంలో వున్నాయి. భక్తి, శృంగార, సంగీత, నృత్య సమ్మిళిత రూపాలు నాటి సమగ్ర ప్రగతికి నిదర్శనాలు.

విజయనగర సామ్రాజ్య స్థాపనాచార్యుడైన విద్యారణ్యస్వామి, శృంగేరీ పీఠాధిపతియైన విద్యాతీర్థుల శిష్యుడు. ఢిల్లీ సుల్తానులకుపట్టుబడి బలవంతంగా ఇస్లాము మతంలోనికి మార్చబడిన హరిహర, బుక్కరాయల సోదరులను మరల వైదిక మతంలోకి మార్చి, వారిచేత విద్యానగర రాజ్యాన్ని ప్రారంభింపజేశాడు. ఇది విద్యారణ్యుల పరిపక్వ రాజనీతికీ, సంస్కరణాభిలాషకూ తార్కాణం. అలా 14 వ శతాబ్ది ప్రారంభంలో ఆవిర్భవించిన విద్యానగరం, విజయ

నగరంగా వర్ధిల్లి 15 వ శతాబ్ది నాటికి సేతువు నుండి కృష్ణవేణి వరకూ గల మహా సామ్రాజ్యానికి కేంద్రమయింది. ఆ నాటి తెనుగు, కన్నడ ప్రాంతాల మతనాయకులు, రాజనీతి వేత్తలు, వీరులూ మొత్తంగా దీనిని ఒక సుస్థిర సామ్రాజ్యంగా రూపు దిద్దడానికి నిండు హృదయంతో తోడ్పడ్డారు. కర్షకుల స్థితిగతులు బాగుచేయబడ్డాయి. నేటికీ ఆశ్చర్యంలో ముంచెత్తే మహాతటాకాలు నిర్మించబడ్డాయి. సర్వధర్మ సమభావం విజయనగర వజ్రసింహాసనపు ధర్మశాసనంగా ప్రకటించబడింది. సాహితీ, కళారంగాలలో ఆయుగం దానికదేసాటి. ఆవిర్భవించిన దాది యుద్ధాలు విజయనగర పరిపాలనలో నిరంతరం భాగమే. కాని, దిగ్విజయాలను సాంస్కృతిక వైభవంతో జయప్రదంగా ముడిపెట్టినారు మన విజయనగర సార్వభౌములు.

గజపతుల నొంచి, తూర్పుతీరాన్ని స్వాధీనపరచుకొని, బహమనీలపై విజయపరంపరలు సాధించి చోళ పాండ్య రాజ్యాలపై ఆధిపత్యాన్ని సుస్థిరంచేసుకున్న శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సింహాసనమెక్కిన వారిలో కెల్లమేటి. అదేసమయంలో అల్లసాని పెద్దన్న. నంది తిమ్మన మొదలు కాగల అష్టకవి దిగ్గజాలను ఆదరించి, ప్రతివర్ష వసంతోత్సవ వైభవాలతో విలసిల్లిన శారదా పుత్రుడితడు. కృష్ణరాయలు తెలుగు వాడో, కాదో తెలియదుగాని తెలుగు, కన్నడ, తమిళ ప్రజలు రాయలు తమవాడంటే తమవాడని వివాదపడే టంతగా వారి హృదయాలను జయించిన భువనవిజేత అతడు. పరిపాలించి ఇరవై ఏండ్లే - కీర్తి మాత్రం ఆచంద్ర తారార్కం.

క్రీ॥ శ॥ 1525 లో అళియ రామరాయలు తల్లికోట యుద్ధంలో మరణించాడు. వృద్ధాప్యంలోగూడా నవయువకుల నధిగమించిన శౌర్యసాహసాలతో వీరలోకానికి ఆదర్శప్రాయుడై పోరాడిన రామరాయల మరణంతో విజయనగర వైభవం అంతరించింది. తల్లికోట కదనంలో తెలుగు బావుటా వంగిపోయింది.

క్షీణదశలో తెలుగుజాతి

తల్లికోట యుద్ధం తరువాత తెలుగునాడు రాజకీయంగా పరాధీనతా యుగంలోకి వెళ్ళిపోయింది. తెలుగు సాహిత్యం, తెలుగు కళలు తంజావూరు, మధుర రాజ్యాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. త్రిలింగ దేశం బహమనీ, గోల్కొండ, నిజాం నవాబుల ఏలుబడిలో వుండిపోయింది. ఆ నవాబులలో తెలుగు సంస్కృతి పట్ల అభిమానంతో, మతసామరస్య దృష్టితో వ్యవహరించినవారు లేకపోలేదు. కాని ప్రధానంగా రాజకీయాధికారం టర్కిష్, ఆఫ్ఘన్, పఠాన్ సరదారులు చేతులలోనికి వెళ్ళిపోయింది. అరబ్బీ, పారశీక భాషలు రాజాశ్రయ భాషలుగా తెలుగు స్థానాన్ని ఆక్రమించాయి. క్రమంగా ఉత్తర భారతంలో సైనిక శిబిరాల భాషగా స్థిరపడిన ఉర్దూ భాష పరిపాలనా భాషగా స్థానాన్ని సంపాదించుకుంది. ఫలితంగా తెలుగు [illegible] ప్రాభవాన్ని కోలుపోసాగింది.

ఈ క్షీణయుగంలో తెలుగువెలుగును పరిరక్షించడానికి కృషిచేసినవా రనేకులున్నారు. తంజావూరు, మధుర నాయకరాజులు తెలుగు కవులకు, కళాకారులకూ ఆశ్రయం యిచ్చారు. రంగాజమ్మ, ముద్దుపళని వంటి విదుషీమణులు తమ కావ్యాలతో తెలుగు శారదకు నీరాజనం పట్టారు. సముఖం వెంకటకృష్ణప్ప నాయకుడు, కందుకూరి రుద్రకవి, తెలగన. పిల్లలమర్రి పినవీరభద్రుడు యీ కాలంలో తమ కవితాకృషి సాగించి తెలుగుభాష ప్రాభవాన్ని కాపాడారు. అన్నమయ్య, క్షేత్రయ్య, త్యాగరాజులు రాజాశ్రయాలలో గాక జనాశ్రయంగా తమ కృషిని కొనసాగించారు. రామదాసుగా ప్రసిద్ధుడైన కంచర్ల గోపన్న యీకాలపువాడే. వీరందరూ క్షీణదశలోవున్న తెలుగు దీపాన్ని మరికొంత కాలం వెలిగేలాగా చూడగలిగారు. చిన్న చిన్న రాజులకు, రాజాదరణ కొరకు అష్టకష్టాలుపడి నీచకవితలకు దిగజారిన కవులకూ. కృత్రిమ పాండిత్యం పేరిట సంగీత సాహిత్యాలను ప్రజలకు దూరంగా సర్కసులాగా తయారుచేసిన కుహనా పండితులకూ నిలయంగా తయారైన ఆనాటి తెలుగునాడును ప్రజాకళలకు స్థావరంగా రూపుదిద్దడానికి ఈ భక్త వాగ్గేయ శిఖామణులు ఎంతో శ్రమపడ్డారు, ఎన్నో త్యాగాలు చేశారు. వారికి తెలుగుజాతి ఎంతో రుణపడి వుంది.

క్రీ॥శ॥ 18 వ శతాబ్ది ప్రారంభంతో తెలుగు నాట యూరోపియన్ సామ్రాజ్యవాదకాలం ప్రారంభమయింది. అన్యదేశాలనుండి వచ్చి యిక్కడే స్థిరపడి, యిక్కడి ప్రజలకు తాము పాలకులుగా తమనుతాము భావించుకుంటూ వుండిన వారికీ యీ నూతన వలసవాదులకూ చాలా తేడా వుంది. ఈ వలస వాదులు ఈ దేశంనుండి సుగంధ ద్రవ్యాలను, ముడిసరుకులనూ చౌకగా స్వాధీనపరుచుకుని తమ దేశాలలో క్రొత్తగా ఏర్పడిన పరిశ్రమలకు అందించి, అక్కడి పారిశ్రామిక తయారీలను తిరిగి యీ దేశంలో హెచ్చువెలకు అందించి లాభాలుగడించడం తమ విధానంగా పెట్టుకున్నారు. తమ పారిశ్రామిక ఉత్పత్తులలో దేశీయ వస్త్రాలు, దేశీయ కళలు, పోటీకి నిలబడకుండా చేయడం కోసం యిక్కడ తమకు లభించిన రాజకీయాధికారాన్ని దేశీయ రైతులు, కళాకారుల జీవితాలను దుర్భరం చేయడానికి నిశ్చిత పద్ధతులలో కృషి ప్రారంభించారు. భారత దేశంలో వీరు మొదటగా స్థావరాలు ఏర్పాటు చేసుకున్నది తూర్పు, పశ్చిమ సముద్రతీరాలలోనే. అందువలన ఆ తాకిడి తెలుగు దేశానికి చాలా ఎక్కువగా తగిలింది.

సంకుచిత స్వార్థం, భోగలాలసత తప్ప వేరు ఆదర్శాలు లేని నిజాం ప్రభుత్వం, వారినాశ్రయించి బ్రతుకుతున్న చిన్న చిన్న రాజులూ యీ ఫ్రెంచి, ఇంగ్లీషు వలస

With best compliments from :

TELPHONES : 21852 & 21611

SUNDARAM TOBACCOS

TOBACCO PACKERS & EXPORTERS

Post Box No. 77 :: GUNTUR - 1 :: (S. India)

WITH BEST COMPLIMENTS FROM :

GRAMS : "SUVARNA"

OFF : 23790
: 24312
RESI : 20800

SUVARNA TOBACCO COMPANY

TOBACCO EXPORTERS

H. O. GUNTUR - 522 001.

WITH BEST COMPLIMENTS FROM :

Grams : "MAARCEEPE

Phone : 21561

mrcp TOBACCO ENTERPRISES

PACKERS & EXPORTERS

Tobacco Colony :: GUNTUR - 522 001

యజమానులకు లొంగిపోయారు. క్రీ॥ శ॥ 1800 నాటికి తెలుగునాడులోని నేటి సర్కారు, రాయలసీమ ప్రాంతాలు ఆంగ్లీయుల ఆధిపత్యం క్రిందికి వెళ్ళిపోయాయి. ఈ ఆక్రమణలు, బదలాయింపుల దశలో అనేకమంది తెలుగు వీరులు దీనికి వ్యతిరేకంగా పోరాటాలుసాగించారు. 1757లో బొబ్బిలి యుద్ధం జరిగింది. తమ సాహసోపేతమైన ప్రతి ఘటనతో అనన్యత్యాగాలతో బొబ్బిలివీరులు మన చరిత్రలో తమ స్థానాన్ని రక్తాక్షరాలతో శాశ్వతం చేసుకున్నారు. రాయలసీమలో నరసింహారెడ్డి, బొబ్బిలి ప్రాంతంలో చంద్రయ్య, ఏజెన్సీలో వీరయ్యదొర, తమ తిరుగుబాటులతో తెలుగుజాతి కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.

ఆధునిక యుగారంభం

క్రీ॥ శ॥ 1850 ప్రాంతంలో తెలుగుజాతి ఆధునిక చరిత్ర ప్రారంభమయింది. బ్రౌనుదొర తాను విదేశీయుడైనా, ఆంగ్లేయ పాలనా వ్యవస్థలో భాగమే అయినా తెలుగుభాష పట్ల ఆదరాన్ని పెంచుకుని నిఘంటువు రూపొందించటానికి పూనుకున్నాడు. క్రైస్తవ మత ప్రచారకులు బైబిలును తెలుగులో ముద్రించారు. అది తెలుగులో మొదటి ముద్రిత గ్రంథం, మెకంజీదొర తెలుగుదేశ చరిత్రను వెలికి తీయ డానికి ఎంతోకృషిచేశారు. దీనినే తరువాత తెలుగు చరిత్ర కారులు కొనసాగించారు.

19 వ శతాబ్ది ప్రారంభ కాలంలో తెలుగు భూమి యావత్తు పెద్దఎత్తున కరువు కాటకాలకు గురియయింది. డొక్కల కరువును యీనాటికీ ప్రజలు మరచిపోలేదు. ఇది అనాటి భూస్వామ్య, వలస వ్యవస్థల ప్రత్యక్ష ఫలితం. దీనివలన మొత్తం వలస అధిపత్యానికే ప్రమాదం వాటిల్లగా, తెలుగునాటి నీటివనరుల వినియోగావసరం వారి దృష్టికి వచ్చింది. సర్ ఆర్థర్ కాటన్ యీ నిర్మాణ కార్య క్రమాన్ని కేవలం ప్రభుత్వోద్యోగిగా కాకుండా, ప్రజల హితవును మనసుకెక్కించుకున్న నిర్మాతగా వ్యవహరించి గోదావరి, కృష్ణలపై ఆనకట్టలను నిర్మించాడు. నీటివనరుల వినియోగానికి అనేక యితర పథకాలను రూపొందించాడు. అవిధంగా బ్రౌన్, మెకంజీ, కాటన్‌లు తెలుగుజాతి చైతన్య చరిత్రలో విడదీయరాని భాగమైనారు.

19 వ శతాబ్ది చివరి భాగంలో అప్పటికి చిన్నయ సూరి బాలవ్యాకరణం రచించాడు. రైలుమార్గాల నిర్మాణం ప్రారంభమయింది. అనేక నగరాలలో కళాశాలలు నిర్మించ బడ్డాయి. వంగదేశంలో ప్రారంభమైన సంస్కరణ, జాతీ యోద్యమాలు తెలుగుజాతిని ప్రభావితంచేయ నారంభించాయి. జాతీయ కాంగ్రెసు 1885 లో ఏర్పడింది.

కందుకూరి వీరేశలింగం పంతులుగారు బాల్యవివాహ లకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలకు అనుకూలంగా పెద్ద ఉద్యమం నిర్వహించి సంస్కరణోద్యమాలకు వైతా ళికులైనారు. తెలుగులో పత్రికా రచనను ప్రచారంలోనికి తెచ్చిందిగూడా యీయనే. గురజాడ అప్పారావుగారు దేశీ కవితారీతిని పునరుద్ధరించారు. తన కన్యాశుల్కం, ముత్యాల సరాలు, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ వంటి రచనలతో జాతీయ సంస్కరణ చైతన్యాన్ని ప్రచారం చేశారు. ఈ సంస్కర ణోద్యమంలో గాజుల లక్ష్మీనరసు చెట్టి, చిలకమర్తి లక్ష్మీ నరసింహం, రఘుపతి వెంకటరత్నంనాయుడు వంటి ప్రముఖు లెందరో ప్రధాన పాత్ర వహించారు. కులవ్యవస్థ కోరలు పీకటానికి కవిరాజు త్రిపురనేని రామస్వామి వంటివారెందరో, నడుంకట్టి పనిచేశారు. వ్యావహారిక భాషా ఉద్యమాన్ని గిడుగు రామమూర్తిగారు నిర్మించి, ప్రచారం చేశారు. కట్టమంచి రామలింగారెడ్డి వంటి బహుముఖ ప్రజ్ఞాశాలురీ కాలంలో తెలుగునాట సంస్కరణోద్యమాలకు చేయూత నిచ్చి, విద్యారంగంలో అనల్పమైన కృషి చేశారు.

జాతి తిరిగి మేల్కొన్నది

జాతీయ స్వాతంత్ర్య పోరాటం తెలుగునాట జాతీయ చైతన్యంతోపాటు రైతాంగ చైతన్యాన్ని కూడా ప్రేరేపిం చింది. పలనాడు, పెదనందిపాడు ప్రాంతాలలో జరిగిన శిస్తు నిరాకరణోద్యమం చిరస్మరణీయమైనది. ఈ పోరాటంలోనే హరిజన వీరుడైన పలనాటి కనెగంటి హనుమంతును అంగ్లేయ ప్రభుత్వం కాల్చి చంపింది. జమీందారీ వ్యతిరేక పోరాటాలు పెద్దఎత్తున సాగాయి. స్వాతంత్ర్య పోరాట కాలపుజాతినేతలలో ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కాశీనాధుని నాగేశ్వరరావు, కొండా వెంకటప్పయ్య, ఆంధ్ర కేసరి ప్రకాశం, డా॥ పట్టాభి వంటి వారెందరో వున్నారు. జాతీయోద్యమంలో తెలుగువారి పాత్రకు మహత్తరమైన కీర్తితెచ్చింది, మన్య విప్లవం. 1922లో అల్లూరి సీతారామ రాజు బ్రిటీషు సామ్రాజ్య యంత్రాంగాన్ని గడగడలాడిం చాడు. అ విప్లవజ్యోతి తెలుగు యువతకు ఎల్లప్పుడూ ప్రేరణ యిస్తూనే వుంటుంది.

జాతీయ పోరాటం సరసనే, దానిలో భాగంగానే భాషారాష్ట్రోద్యమం ప్రారంభమయింది. ఆంధ్రమహాసభలు జరుగనారంభించాయి. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి వంటివారి నేతృత్వంలో నిజాం పాలన క్రిందవున్న తెలుగువారు ఈ సమరంలో కదలి వచ్చారు. ఎందరో కవివరేణ్యులు తెలుగు చైతన్యాన్ని మేలుకొల్ప సాగారు. ఆంధ్రప్రశస్తి ఆలపించబడింది. రాష్ట్రగానం వినవచ్చింది. "వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడొ తెల్పుడీ" అంటూ కవులు వీరులను కవ్వించారు. వివిధ కళా రూపాలలో తెలుగుజాతి మరొక్కమారు తన వ్యక్తిత్వాన్ని సాధించుకోవడానికి తపనపడసాగింది. ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు. తుదకు 1947 దేశస్వాతంత్ర్య వత్సర

మయింది. శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేకాంధ్ర కోసం ఆమరణ నిరాహారవ్రతం సాగించి, అమరుడైనాడు. దాని ఫలితంగా 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడి, 1956లో ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించింది. ఇదీ స్థూలంగా జాతిచరిత్ర.

తాకట్టులో తెలుగుజాతి

ఈ త్యాగ సాంప్రదాయాలు, సమరశీల చరిత్ర, సాంస్కృతిక వ్యక్తిత్వం క్రమంగా మరుగున పడిపోసాగాయి. త్యాగాలు, పోరాటాలు ఒకరి పంతయితే, అధికారం, అందలం మరొకరిపరమైనాయి. తమ పదవులు, భోగాలు, సౌకర్యాలే తప్ప ప్రజల అవసరాలతో నిమిత్తం లేని బలహీనుల చేతులలోనికి తెలుగునాడు వెళ్ళిపోయింది.

భాషా రాష్ట్రోద్యమాలకు శ్రీకారం చుట్టిన తెలుగువారి రాష్ట్రంలో తెలుగు అధికార భాషగా అమలులో లేకుండా పోయింది. తెలుగుజాతిని మేల్కొల్పవలసిన తెలుగు కవులు వందిమాగధ బృందాలుగా మారి అధికారపీఠంచుట్టూ భజనలు సాగించారు. పలనాటి వీరుల సాంప్రదాయాలను విస్మరించిన తెలుగు యువకులు ఆధునికత పేరిట విలాస జీవితాలకు దాసులైపోయారు. కాకతీ రుద్రమ్మ వారసులైన తెలుగు ఆడపడుచులు తమ శక్తిని తాము తిరిగి సాధించుకోలేక, అబలలై అనేక అత్యాచారాలకు గురి కానారంభించారు. అవినీతి, లంచగొండితనం పెచ్చుపెరిగి ప్రజల శ్రమతో వచ్చే పన్నులు అధికార వర్గాల స్వార్థపూరిత అవసరాలకు దుర్వినియోగం కాజొచ్చింది.

ఆంధ్రప్రదేశ్ అక్షరక్రమంలోముందు, అక్షరాస్యతలో వెనుక అనిపించుకోవాల్సివచ్చింది. నిరుద్యోగ సమస్య యువశక్తిని నిర్వీర్యం చేయసాగింది. గ్రామీణ రుణభారంలో మనది దేశంలోనే రెండవ స్థానమయింది. దేశంలో అత్యంత వెనుకబడిన రాష్ట్రాలలో మనదొకటయింది. కృష్ణా తుంగభద్రా నదులు ప్రక్కనే ప్రవహిస్తున్నా రాయలసీమ నిత్యక్షామ ప్రాంతంగా కొనసాగుతూనే ఉంది. కృష్ణా, గోదావరీ నదులమధ్యనవున్న తెలంగాణ బూజుపట్టిన పాతకాలపు భూస్వామ్య వ్యవస్థనుండి విముక్తం కాలేదు. సముద్ర తీరపు జాలర్లు, నిపుణులైన చేనేతపనివారు, ఎన్నో రకాల చేతివృత్తులవారు దారిద్య్ర రేఖకు దిగువన చేరిపోయారు. ఒక్కటికాదు, ఒకరంగం కాదు-అన్ని రంగాలలోనూ తెలుగువారు వెనుకబడి పోతూనే వున్నారు. తెలుగుజాతి తన వైభవ ప్రాభవాలను కాలం కాలం చెల్లిన పౌరాణిక విషయాలుగా పరిగణించ సాగింది.

పదవుల వేటలో, విలాసమయ జీవితాలలో స్వార్థం తప్ప అన్యమెరుగని నాయకమ్మన్యులు ఢిల్లీ దర్బారు ద్వారబంధాలు పట్టుకు వ్రేలాడ సాగారు. తెలుగుజాతి ఆత్మగౌరవం ఢిల్లీ నగరపు నడివీధులలో తాకట్టు పెట్టబడింది. ఒక్కమాటలో తెలుగుజాతి అస్తిత్వమే అంతరించే ప్రమాదం ఏర్పడింది.

రాష్ట్రంలో వున్న అనేకమంది రాజకియ నాయకులు యీ ప్రమాదాన్ని గుర్తించారు. ఈ పతనావస్థకు బాధపడ్డారు. దీనినుండి జాతిని, రాష్ట్రాన్నీ కాపాడుకోవాలని నిండుగా కోరుకున్నారు. కాని అనేక చారిత్రక కారణాలవలన ఆ పని సాధ్యపడలేదు. జాతిని మేల్కొల్పి, సంఘటిత పరచగల శక్తి వారికి లేకపోయింది.

చైతన్యరథం

ఈ పరిస్థితిని గమనించిన శ్రీ నందమూరి తారక రామారావు తెలుగుజాతికి దాని తొల్లింటి ప్రాభవవైభవాలను పునరుద్ధరించడానికి తానుగా రాజకీయరంగంలో ప్రవేశించారు. సినీరంగంలో మూడు పువ్వులు - ఆరు కాయలుగా సాగుతున్న తన జీవితానికి స్వస్తిచెప్పి, జాతిని మేల్కొల్పడానికి పూనుకున్నాడు. మహానటుడు తనను ఆదరిస్తున్న తెలుగుప్రజల అభిమానాన్ని, తెలుగు చైతన్యానికి సాధనంగా మలచుకున్నాడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. తాను స్వయంగా వయసురీత్యా యువజనుడు కాకపోయినా, యువతరానికి ఆదర్శప్రాయమైన శారీరక, మానసిక శక్తులను ప్రదర్శించి తెలుగు యువతకు తిరుగులేని నాయకుడుగా శ్రీ రామారావు ఆవిర్భవించాడు - చైతన్య రథం కదిలింది. రథికుడూ, సారథీ తానేఅయి నాడు నలుమూలలా నిర్విరామంగా పర్యటించాడు. చైనా విప్లవ కాలంనాటి "లాంగ్ మార్చ్"ని మరపింపజేసే విధంగా ఆయన యాత్ర సాగింది. ఎన్నో ప్రయోగాలతో విసిగిపోయివున్న అనేకమంది కార్యకర్తలు యీ నూతన ప్రయత్నాన్ని నిండుగా ఆహ్వానించి, తమతమ పార్టీలను సైతం వదలి తారకరాముని వెనుక చేరారు. మార్గంలేక, గమ్యం తోచక, ఆదుకునే నాయుడులేక, రాజులు మారినా రాజ్యాలు మారినా తమ బ్రతుకులు మారేది లేదని నిరాశతో కాలంగడుపుతున్న లక్షలాది బాధాసర్పదష్టులు రామారావుగారిలో తమ విముక్తి ప్రదాతను కనుగొన్నారు. జనశక్తిరూపు దిద్దుకున్నది.

తెలుగు జెండా ఎగిరింది

అసంభవమనుకున్నది సంభవమయింది. తెలుగుజాతి నిద్రలేచి జూలు విదల్చి ఆవులించింది. ఎన్నికలలో తెలుగుదేశం అపూర్వమైన విజయాన్ని సాధించింది.

అధికారం చేపట్టిన రామారావుగారు ప్రజలు తనకిచ్చిన యీ అవకాశాన్ని, తనకివ్వబడిన ఆదేశంగా స్వీకరించారు. రాజభవనంలో జరగాల్సిన ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవం జనార్ణవం మధ్య జరిగింది. ఎన్నికల ప్రణాళికలో చేయబడిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా పూర్తి

చేయడం ప్రారంభమయింది. తెలుగునాడును క్రాంతి మార్గాన నడిపించడానికి ముందు తక్షణ సమస్యల పరిష్కారానికై "ప్రగతి పథం" కార్యక్రమం రూపొందించబడింది. పని చేసే ప్రభుత్వమెలావుండాలో ప్రమాణ స్వీకారం జరిగిన దాదిగా నేటి వరకూ చూపబడుతూనే వుంది.

ఇన్నేళ్ళ తర్వాత తెలుగుముఖ్యమంత్రికి వ్యక్తిత్వం వున్నదని ఋజువు చేయబడింది. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్ర-కేంద్ర సంబందాలను తిరిగి నిర్వచించడానికై ధైర్యంగా పిలుపు యివ్వబడింది. జనాభా వైశాల్యాల ప్రాతిపదికపై తమకు రావాల్సిన వాటా రెవిన్యూ కోసం డాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా అడుగుతున్నాయి.

కార్యక్రమం తర్వాత కార్యక్రమం — సాఫల్యం తరువాత సాఫల్యం — విజయం తరువాత విజయం. తొమ్మిది నెలలు వయస్సుగల ఒక పార్టీ, నూరు రోజుల పరిపాలనా కాలంలో సాధించిన ఫలితాలు యావత్తు ప్రపంచాన్నీ విభ్రాంతిలో ముంచెత్తుతున్నాయి. ఆ పార్టీ యిప్పుడు తన మొదటి రాష్ట్ర మహాసభను జరుపుకుంటోంది. ఆ నాయకునికి తెలుగుజాతి నిండుగా నీరాజనా లర్పిస్తోంది.

★ ★ ★

నాడల తళ్ళికోట కదనమ్మున వాలిన తెల్గు బావుటా
నేడు తళత్తళల్ గురిసె నింగిని, మంగళగీత వాద్యముల్
వాడల వాడలన్ విరియ వచ్చిన దాంధ్రమహస్సు; జాతికీ
వేడుక సంఘటించిన పవిత్ర చరిత్రుల కంజలించెదన్

— శ్రీ తుమ్మల సీతారామమూర్తి






'బరువును మోసే తమ్ముడు, బాధ్యత
కోసం అమ్ముడుపోతున్నాడు... నా రెండో
ప్రాణానికి మీరే ధర కట్టండి...'
బాధ్యత నిర్వర్తించడానికి
ఎంతటి
త్యాగమైనా
చేయక
తప్పదు!
espee
శ్రీ లలితా మూవీస్
ఆలయ శిఖరం
కలర్
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
కోడి రామకృష్ణ
నిర్మాత:
జి. జగదీష్ చంద్రప్రసాద్ బి.ఎ.
అన్నపూర్ణ

With best Compliments from :

MALLIKARJUNA TRANSPORTERS

(Lorry Transport, Goods Clearing & Forwarding and Commission Agents)

Administrative Office :

43/163, NARASIMHARAO PET

KURNOOL - 518 004

Telephones : 1381 & 1481

Head Office :

RAILWAY GOODS SHED

ADONI - 518 301

KURNOOL Dt.,

Telephone : 481 & 781

WORKSHOP :

Vasanth Nagar, KURNOOL - 518 004 Tel. : 1291 & 1131

With best compliments from :

THE ANDHRA PRADESH CARBIDES LIMITED

(A Joint Venture of A. P. Industrial Development Corporation Ltd.)

"JWALA" RARE FLARE IN CARBIDE

Registered Office :

6-3-659, Kapadia Lane
Punjagutta,
HYDERABAD-500 004.

Grams : APCARBIDES
Phone : 36327
Telex : 0155-567

Factory :

Dinnedeverapadu P.O.
KURNOOL - 518 002

Grams : APCARBIDES
Phones : 813 & 967
Telex : 0815-205

"తెలుగు దేశం"

తొలి మంత్రివర్గం

1983 జనవరి 9వ తేదీ హైదరాబాదు లాల్‌బహదూర్ స్టేడియంలో
ముఖ్యమంత్రిగా ప్రమాణంచేస్తున్న
గౌ॥ నందమూరి తారకరామారావు

శ్రీ నాదెండ్ల భాస్కరరావు



శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి

శ్రీ మహేంద్రనాథ్

శ్రీ ఎస్. సత్యనారాయణ

శ్రీ రామమునిరెడ్డి

శ్రీ పి. ఆనందగజపతిరాజు



శ్రీ కరణం రామచంద్రరావు



శ్రీ కె. జానారెడ్డి



శ్రీ ఎం. రామచంద్రరావు



శ్రీ వై. రామకృష్ణుడు

శ్రీ జీవనరెడ్డి

శ్రీ మహ్మద్ షరీఫ్

శ్రీమతి ప్రతిభా భారతి



శ్రీ తంగి సత్యనారాయణ
స్పీకర్



కీ॥ శే॥ ఈలి ఆంజనేయులు

కేంద్రం - రాష్ట్రం వనరుల పంపిణీ

గౌ॥ ముఖ్యమంత్రి ప్రసంగానికి

సంక్షిప్త వ్యాసరూపం

కేంద్ర-రాష్ట్ర సంబంధాలు సక్రమంగా సాగడం దేశ సమైక్యతాపరిరక్షణకు ఎంతయినా అవసరం. విభిన్న భాషా, ధార్మిక, సాంస్కృతిక వ్యక్తిత్వాలుగల దేశంలో యిది మరీ అవసరం. రాజ్యాంగంలో పొందుపరచబడిన సూత్రాలను అమలు పరచేటప్పుడు శబ్దార్థాలకు గాక, వాటి ఉద్దేశ్యాలు నెరవేర్చడానికి ప్రాధాన్యత యివ్వాలి. మన రాజ్యాంగం పూర్తి ఫెడరల్ లేదా పూర్తి యూనిటరీ రాజ్యాంగం కాదు. అయినా గత 30 సంవత్సరాలుగా కేంద్రం యావత్తు అధికారాలనూ తన హస్తగతం చేసుకోవాలనే ప్రయత్నిస్తూ వచ్చింది. ఆవిధంగా రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గించబడుతోంది. రాష్ట్రాలు కేంద్రానికి ప్రత్యర్థులుకాదు. అలాగే ఆశ్రయించుకుని వుండాని కోరుకోగూడదు. దేశంలోని వివిధ భాషా, ధార్మిక, సాంస్కృతిక వ్యక్తిత్వాలుగల వివిధ రాష్ట్రాల ప్రజలు తమ సమగ్ర ప్రగతికి సమానావకాశాలు కలిగివుండే సమతాసమాజనిర్మాణ ప్రయత్నంలో కేంద్రంతో పాటు భాగస్వాములు కావాలి. ఈ కృషికి ఏమైనా రాజ్యాంగ పరమైన, లేదా యితరమైన, ఆటంకాలుంటే వాటిని తొలగించే కృషి జరగాలి. అలా సరియైన ప్రయత్నం జరగపోతే విచ్ఛిన్నకరధోరణులు బలం పుంజుకుని దేశసమైక్యతకు భంగం వాటిల్లే ప్రమాదం వాస్తవంగావున్నది.

రాష్ట్రాలకు హెచ్చు అధికారాలు యివ్వడమనేది దానంతట అదే ఒక లక్ష్యంకాదు. వివిధ రాష్ట్రాల విశిష్టతలకు అనుగుణ్యంగా సమగ్ర అభివృద్ధి సాధించడానికి ఇది ఒక మార్గం మాత్రమే. ఈ విషయాన్ని అలాగే అర్థంచేసుకోవాలి.

కేంద్రం చేతిలో ఆర్థిక అధికారాల కేంద్రీకరణకు ప్రయత్నాలు తీవ్రంగా జరుగుతున్నాయి. ఆర్థిక వనరుల విషయంలో కేంద్రానికీ, రాష్ట్రాలకూ వున్న అంతరాలనూ, బాధ్యతల విషయంలోవున్న తేడాలనుగూడా గమనించిన కారణంగానే మన రాజ్యాంగ నిర్మాతలు ఐదేండ్లకొకసారి ఒక ఫైనాన్సు కమీషన్ (ఆర్థిక సంఘం) నియామకానికి ఏర్పాటుచేశారు. రాజ్యాంగంలో నిర్దేశింపబడిన సూత్రాలను అమలుపరచి, కేంద్రం చేతిలోని వనరులను రాష్ట్రాలకు బదలాయించే విషయమై నిర్ధారించుటకు యీ కమీషన్ నియమించబడుతూ వుంటుంది. ఇది తన పనిని రాజ్యాంగ పరిధిలో చేయవలసి వున్నది. రాజ్యాంగంలోని కొన్ని సూత్రాలను సవరించవలసిన అవసరం వస్తుందనీ, కొన్ని భాగాలను గుణాత్మకంగానే మార్చవలసి వుంటుందనీ మన రాజ్యాంగ నిర్మాతలు వూహించి వుండకపోవచ్చును. కాని యీనాడు వాటి అవసరం ఎంతయినా వున్నది.

వర్తమానం విసురుతున్న సవాళ్ళకు సమాధానం చెప్పడానికి బాధ్యతతో కూడిన కొన్ని చర్యలు అవసరమయి వున్నాయి.

కేంద్రము, రాష్ట్రాలూ పోటీదారులు కాదు. కాని అదే సమయంలో రాష్ట్రాలు తమ న్యాయమైన అవసరాల కొరకు కేంద్రం దయాదాక్షిణ్యాలమీద ఆధారపడివుండే పరిస్థితి రాకూడదు. అందుకు రాష్ట్రాల ఆర్థిక వనరుల పునర్

వ్యవస్థీకరణ నేటి తక్షణ ఆవశ్యకత. ఈ అవసరాన్ని దృష్టిలో వుంచుకునే మేము ఫిస్కల్ కమీషన్ (కోశవితరణ సంఘం) నియామకానికై కోరాము.

అలాంటి కీలకమైన మార్పులు తప్పవు. వాటి మాట అలావుంచి యిప్పుడున్న ఫైనాన్సు కమీషను వారుగూడా తమ కీలకమైన పాత్రను నిర్వహించవలసి వుంటుంది. రాష్ట్రాల ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను అంచనాకట్టి, కేంద్రం నుండి రాష్ట్రాలకు తగిన ఆర్థిక వనరుల బదలాయింపు గురించి సిఫారసుచేసే అధికారం ఫైనాన్సు కమీషన్‌కు వుంది. అదేసమయంలో, తనకివ్వబడిన పరిశీలనాంశాల పరిధిలో లేకపోయినా, కొన్నివ్యవస్థాపూర్వకమైనమార్పుల అవసరాన్ని సూచించడానికి అది పూనుకోవడం గూడా ఎతైనాఅవసరం.

అర్థవ్యవస్థలోని అనేక రంగాలలో రాష్ట్రాల వనరులను కోతబెడుతూ కేంద్రం చేతిలో అధికారాలు కేంద్రీకరించే ప్రయత్నాలు కొంతకాలంగా అధికమైనాయి.

కేంద్రవనరులు రాష్ట్రాలకు బదలాయింపు చేయడం ఫైనాన్సు కమీషనుద్వారానూ, ప్రణాళికా సంఘంద్వారానూ, కేంద్ర మంత్రిత్వశాఖలద్వారానూ జరుగుతూ వుంటుంది. 82-83 ఆర్థిక సంవత్సరంలో యీబదలాయింపులు మొత్తం 47% వరకూ వున్నది. ఈ బదలాయింపు 75 శాతం వుండాలని కొన్ని రాష్ట్రాలు కోరివున్నాయి. కాని మేము మాత్రం కనీసం 60 శాతానికి తగ్గకుండా చూడమని కోరుతున్నాం. ప్రజలదైనందిన జీవితఅవసరాలకూ, ప్రజాభివృద్ధి కార్యక్రమాలకూ ప్రధాన బాధ్యత రాష్ట్రాలది. ఈభారం, వ్యయం రోజు రోజుకూ అధికం అవుతోంది. వనరులు మాత్రం పెరగడం లేదు. అందువలన వనరులకూ, అవసరాలకూ మధ్య పొంతన కుదరడం లేదు. ఈ బదలాయింపులు తగినంతగా పెరగాల్సిన అవసరాన్ని అందుకే నొక్కి చెబుతున్నాము.

చట్టపరిధిలో జరిగే బదలాయింపులు ఫైనాన్స్ కమీషనుద్వారా జరుగుతాయి. అవి 79-83 మధ్య కేవలం 44శాతం. ఇవిగాక ప్రణాళికా సంఘాలద్వారానూ, యితరత్రానూ విచక్షణనుపయోగించి జరిగే బదలాయింపులు కొన్నివున్నాయి. అవి 39%, 17% మాత్రమేవుంటున్నాయి. ఇవి ఏడవఫైనాన్సు కమీషనువారు వుద్దేశించిన బదలాయింపు పథకాన్ని దాదాపు రద్దుచేసినట్లే. కరువు భత్యాలు, జీతాల పునఃవ్యవస్థీకరణ, పరిపాలనా వ్యయం రాష్ట్రాల ఖర్చు ఖాతాలను విపరీతంగా పెంచేస్తున్నాయి. దీనివలన ప్రణాళికేతర వ్యయాన్ని సర్దుబాటు చేసుకోవడంలో రాష్ట్రాలకు చాలా యిబ్బంది కలిగి, ఓవర్ డ్రాఫ్టులకై పరుగెత్తాల్సి వస్తున్నది. అందువలన కేంద్రం నుండి రాష్ట్రాలకు వనరులబదలాయింపులో కనీసం 60 శాతమయినా రాజ్యాంగ పరిధిలోని మార్గాలలో జరగాలని కోరుతున్నాము.

మొత్తం వనరులను కేంద్రం, రాష్ట్రాల మధ్య పంపిణీచేసే ప్రశ్న ముఖ్యమైనదే. అలాగే ఫైనాన్సు కమీషనుద్వారా బదలాయిస్తున్న మొత్తాలు ఎంత అన్నదిగూడా ప్రధాన విషయమే. కాని రాష్ట్రాలతో కేంద్రం తన నిధులను ఎలా పంపిణీ చేసుకోవాలన్నది ఎంత ముఖ్యమో, పంపిణీ చేయవలసిన నిధులను నిర్ధారించడంగూడా అంతే ముఖ్యమైనది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాల సంబంధాలు ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని నిర్వచించ గలిగేలాగా వుండాలి. గతంలో వివిధ ఫైనాన్సు కమీషన్లు యిచ్చిన నివేదికలవలనగానీ, 1978-79 జాతీయ అభివృద్ధి మండలి చర్చల సరళినిబట్టిగానీ ఒక విషయం తేటతెల్లమవుతున్నది. ఆదాయపు పన్నుమీద సర్‌ఛార్జీ, కార్పొరేషను పన్నులు పంపకం నిధికి చేర్చాలనీ, అదనపు ఎక్సయిజు సుంకాల పథకం గతంలో తీసుకోబడిన ఒప్పందం ప్రాతిపదికమీద అమలు చేయబడాలనీ, రాష్ట్రాలన్నీ దాదాపు ఏకాభిప్రాయంతో వున్నాయి. ఆరు, ఏడు ఫైనాన్సు కమిటీలు వీటన్నిటి గురించీ రాష్ట్రాల వాదనను న్యాయమైనదిగా గుర్తించాయనే చెప్పాలి. అయితే స్పష్టమైన సిఫారసులు చేయబడలేదు. అందుకుకారణం వీటిగురించిన చర్చ ఫైనాన్సు కమీషన్ల పరిధికి మించివుండటమే.

కేంద్ర ప్రభుత్వపు నిధుల పరిస్థితిని, రాష్ట్రాల అవసరాలను గమనించి బదలాయింపులను జరుపుకుంటూ ఉన్నంతకాలము, పంపకం నిధిలో చేర్చవలసిన అంశాలను గురించిన చర్చ అనవసరమనే వాదన ఉన్నది. కాని యిది సరికాదు. తాత్కాలికంగా పంపకం నిధితో సంబంధంలేకుండా హెచ్చుమొత్తాలే బదలాయించబడినా దీర్ఘకాలిక పరిస్థితి దృష్ట్యా ప్రాథమిక సమస్యలను గురించిన యీ చర్చ చాలా అవసరమని, అసలు వనరులను కేంద్రానికి రాష్ట్రాలకుమధ్య ఒకే ప్రాతిపదికమీద పంపకం చేయాలన్నది మౌలికసమస్య. రోజురోజుకి రాష్ట్రాల బాధ్యతలు, కేంద్ర వనరులు పెరుగుతూవున్న దృష్ట్యా పంపకం నిధి స్వరూప స్వభావాలపై సమగ్రమైన చర్చ ఎంతైనా అవసరం.

మొదటి ఆర్థిక సంఘం బదలాయించిన మొత్తాలు 75% కాగా 7 వ సంఘం కాలంలో అది 92% శాతానికి పెరిగింది. కాగా "గ్రాంటులు, బదలాయింపులు అనేవి తాత్కాలిక విషయాలుగానే ఉండాలి. కాగా ప్రధానమైన బదలాయింపు పన్నులలో వాటారూపంతో ఉండాలి" అని 7 వ కమీషను చేసిన వ్యాఖ్యానాన్ని నేను బలపరుస్తున్నాను. 92% స్థాయిలో యిప్పుడు సాగుతున్న బదలాయింపులు ఎట్టి పరిస్థితులలోను తగ్గకూడదు.

కేంద్రం వివిధ రాష్ట్రాలను తన గుప్పెట్లో పెట్టుకోవటానికి కావాలనే రాష్ట్రాల వనరులను దెబ్బతీస్తున్నదని, రాష్ట్రాలు భావిస్తున్నవి. ఇందుకు అనేక తార్కాణాలు వున్నవి. కేంద్రం యీ అనుమానాలను తన చర్చలద్వారా తొలగించవలసిన అవసరం ఎంతైనా వున్నది.

మే మొదటివారంలో ఎనిమిదవ ఆర్థిక సంఘం హైదరాబాదు వచ్చింది. ఆ సందర్భంగా గౌ॥ శ్రీ రామారావుగారు ముఖ్యమంత్రిగా ఒక ప్రసంగం చేశారు. కేంద్ర - రాష్ట్ర సంబంధాలపై రామారావుగారు కొన్ని విషయాలను ప్రస్తావించారు. దానిలో కొన్నిభాగాలను సంక్షిప్త వ్యాసరూపంలో యిక్కడ యివ్వడం జరిగింది.

With the best compliments from :

MODERN ROOFINGS LIMITED

Manufacturers of :

LIGHT ASPHALT ROOFING MATERIALS

Pulpe N' Pack Private Limited

Manufacturers of :

EGG TRAYS Etc.,

FACTORIES AND REGD. OFFICES :

TADIMALLA - 534 305

(Via) Nidadavole (R. S.) :: West Godavari Dist. (A. P.)

Grams : ROOF SHEETS, NIDADAVOLE. **Phone : 31**

Phones : Nidadavole : { Managing Director Res. 2
Managing Director Res. 155

With the best compliments from

Phones : No. { 3020
2375

BABA MINERAL CORPORATION

Pioneers in Mining and Minerals.

(1) ASBESTOS
(2) BARYTES
(3) STEATITE
(4) MICA

1/125, Near Railway Station Road,

CUDDAPAH - 516 004, INDIA

With best compliments from :

Phone No. 24906

విజ్ఞాన్ ట్యుటోరియల్స్

బ్రాడిపేట : : గుంటూరు-2.

యింజనీరింగ్ అండ్ మెడికల్ ఎంట్రెన్స్‌కు, నూతన కోచింగ్ విధానములను సృష్టించి,

రాష్ట్రంలో ప్రథమ స్థానమునకు ఎదిగిన సంస్థ.

యింటర్మీడియెట్ రెగ్యులర్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం

21—6—83.

Phone No. 21223

విజ్ఞాన్ లిటిల్ పబ్లిక్ స్కూలు

లక్ష్మీపురం : : గుంటూరు-2.

ప్రాథమిక విద్య బోధించుటకు శాస్త్రీయమైన పద్ధతులు ప్రవేశపెట్టి, మొదటి సంవత్సరములోనే

ఉత్తమ సంస్థగా పేరుపొందిన సంస్థ.

క్లాసులు L. K. G. నుండి 8 వ తరగతి వరకు హాస్టలు వసతి కలదు,

యల్. రత్తయ్య, M. Sc., M. Ed. Rt.

డైరెక్టరు.

రాష్ట్రాలకు ఆర్థిక స్వేచ్ఛ

డా॥ వై. శివాజి

ఇటీవల ప్రణాళికా సంఘం ప్రధాని అధ్యక్షతన సమావేశమై, ప్రణాళికా వ్యయానికి అనుగుణ్యంగా రాష్ట్రాలు తమ వనరులను ఏర్పాటు చేసుకోవటంలో విఫలమయ్యాయని విమర్శించింది. అదనపు వనరులు అందకపోతే రాష్ట్రాల ప్రణాళికా వ్యయంలో కోత పెట్టడం మినహా మార్గంలేదని హెచ్చరించింది. వాస్తవమేమంటే కొద్దిమంది మేధావులు, తమకు ఉత్పత్తి పంపిణీలలో ఏమి భాగస్వామ్యం లేక పోయినా, ఢిల్లీలో రమ్యహర్మ్యాలలో కూర్చొని కేంద్రీకృత ఆర్థిక విధానాన్ని అమలుపరుస్తూ ఉండటంవలన గ్రామీణ ప్రజానీకం దారుణమైన పేదరికానికి గురి అవుతున్నారు. ఆయా రాష్ట్రాల సమస్యలు, అవసరాలను గురించి అంచనాలు లేకుండానే ప్రణాళికా విధానం అమలు జరుపబడుతుండటంవలన రాష్ట్రాల ప్రగతి కుంటుపడుతూ వచ్చింది.

గత దశాబ్దంవరకు అప్పులద్వారా కేంద్రానికి వచ్చిన మొత్తాలలో సగభాగం రాష్టాలకు అందించేవారు. కాని యిప్పుడది 15% కి పడిపోయింది. గతంలో రాష్ట్రాల ఆదాయాల్లో భూమిశిస్తు ప్రధానమైన అంశంగా ఉండేది. కాని క్రమంగా అది అప్రధానమైనది. ఉదాహరణకు - యీ సంవత్సరము మన రాష్ట్ర రెవిన్యూ రాబడి 1626 కోట్ల రూపాయలు కాగా, భూమి శిస్తుద్వారా వచ్చినది కేవలం 30 కోట్లు. రైతుల, తదితర గ్రామీణ పేదల పేదరికం దృష్ట్యా దీనిని క్రమంగా తగ్గించడమేగాని పెంచే అవకాశంలేదు. కేంద్రం ఎక్సైజు సుంకాలను పెంచే అవకాశం రాష్ట్రాలకు లేకుండా పోయింది. రానుపోను సారామీద వచ్చే ఆదాయమే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయమౌతోంది.

రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులు నానాటికీ కుదించుకుపోతూంటే, వ్యయంమాత్రం రోజురోజుకి పెరుగుతోంది. ప్రభుత్వోద్యోగుల జీతనాతాలు, కరువు భత్యాలు, సిబ్బంది సంఖ్య పెరుగుదల, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలలో ప్రధాన భాగాన్ని తినివేస్తున్నాయి. పంచాయితీరాజ్యవ్యవస్థలో పంచాయితీలకు ఆదాయాలు తగినంత లేకపోవమేకాక, ఉన్న కొద్దిపాటి ఆదాయాలు సిబ్బంది జీతాలకు సరిపోతుండటంవలన గ్రామాలలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలన్నా, అటు ప్రజలమీద, యిటు రాష్ట్ర ప్రభుత్వంమీద-విపరీతమయిన అదనపు భారాన్ని వేయవలసివస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలకు సాంఘిక బాధ్యతలు, రోజురోజుకి పెరుగుతున్నాయి. పేద వారికి, గృహవసతి, నీరు, విద్యుశ్చక్తి, విద్య, వైద్యం, వంటి బాధ్యతలను రాష్టాలే భరించవలసివున్నది వీటివలన రాష్ట్రప్రభుత్వాలు తమబాధ్యతలను, నెరవేర్చడానికికావాల్సిన నిధుల కొరకు ఎప్పటికప్పుడు కేంద్రం మీద ఆధార పడవలసి వస్తుంది. దీనిని అసరాగచేసుకొని కేంద్రం అభివృద్ధి కార్యక్రమాలవిషయంలోను, పారిశ్రామిక ప్రగతి విషయంలోను. ప్రణాళికల అమలు విషయంలోను రాష్ట్రాలను వత్తిడి చేసి తనకు యిష్టమైన రాజకీయ, ఆర్థిక నిర్ణయాలను రాష్ట్రాలనెత్తిని రుద్దడం జరుగుతోంది.

వాస్తవానికి ఏఏ ప్రాంతాలలో ఏఏ పరిశ్రమలు నెలకొల్పాలో ఏఏ పంటలు ఎంతంతపండించాలో పంటలధరలు ఏవిధంగా ఉండాలో, రాష్ట్రాలకు తెలిసినంతగా కేంద్రానికి అవగతం కావడం సాద్యంకాదు. అయినా ఆర్థికవ్యవస్థపై వనరులపై తనకున్న అదిపత్యం అసరాగా ఢిల్లీ పెద్దల నిర్ణయాలను రాష్ట్రాలపై రుద్దడం జరుగుతోంది. రాష్ట్రాలు తమ సరిహద్దులలో పండే పంటలుగాని, తయారుచేయబడే వస్తువులుగాని, యితర దేశాలతో సరాసరి ఒప్పందాలు చేసుకొని అదాయం పెంచుకొనే అవకాశం లేదు. ఎప్పటికప్పుడు ఫైనాన్సు కమీషన్లు, కేంద్రవనరులలో రాష్ట్రాలకు కేటాయిస్తు భాగంమీదనే, రాష్ట్రప్రభుత్వాల కార్యక్రమాలు ఆధారపడి ఉండవలసి వస్తున్నది. నిజానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందాల విషయంలోకూడా, కేంద్రం జోక్యం నానాటికి పెరుగుతోంది. మన రాష్ట్రం నుండి కేంద్రదొరతనం ఖజానాకు పన్నుల రూపంలో రూ. 3200 కోట్లకుపైగా ప్రతియేటా జమపడుతోంది. కాగా కేంద్రం నుండి రాష్ట్రానికి వచ్చే మొత్తాలు, చాలా తక్కువ, ఎప్పటి

కప్పుడు కేంద్రానికి పాతబాకీలు చెల్లించి, కొత్తబాకీలకొరకు చేయి జాపవలసిన దురవస్థ ఏర్పడుతున్నది. యీ పరిస్థితి మారాలి.

కేంద్ర ప్రభుత్వానికి ప్రజలనుండి వచ్చే పన్నులలో తగుభాగం రాష్ట్రాలకు నియభద్ధంగా కేటాయించబడాలి. జాతీయ అవసరాలకు కావల్సిన పోలవరం గోదావరిబ్యారేజి వంటి వాటిని కేంద్రమే చేపట్టాలి. కేంద్రానికి అప్పుల రూపంలో వచ్చే అదాయంలో సగభాగమయిన రాష్ట్రాలకు యివ్వబడాలి. రాష్ట్రంలో పండేపంటలు, తయారయ్యే వస్తువులు, ఎగుమతుల విషయంలో యితర రాష్ట్రాలలో దేశాలతోగానీ ఒప్పందాలు చేసుకొనె అవకాశం రాష్ట్రాలకు ఉండాలి. జనాభ, వైశాల్యాల ప్రాతిపదికపై కేంద్ర వనరులలో రాష్ట్రాల భాగం చట్టబద్ధంగా నిర్ణయించబడాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకమైన కేటాయింపులు చేయవలసిన బాధ్యతను కేంద్రం తీసుకోవాలి.

కేంద్రానికి రాష్ట్రానికి మధ్య సమన్వయంతోకూడిన సంబంధాలు నెలకొనకపోతే అది, విషపరిణామాలకు దారితీయవచ్చును. దీనివలన దేశసమైక్యతకే ముప్పువాటిల్లే అవకాశం ఉంటుంధి. యికమీదటనైనా కేంద్రం యీ పరిస్థితిని సరిగా అవగాహన చేసుకొని రాష్ట్రాలకు వాటి న్యాయమైన వాటాను కేటాయించవలసి ఉంటుంది.

★

WITH BEST COMPLIMENTS FROM :

Phone : 628
CHILAKALURIPET

INDIAN TOBACCO SUPPLIERS PRIVATE LIMITED

TOBACCO DEALERS & EXPORTERS
Post Box No. 1, CHILAKALURIPET, Guntur Dt., India
Managing Director : K. SOMAIAH

WITH BEST COMPLIMENTS FROM :

RAHATH TALKIES

FILM EXIBITORS & GHOUSEYA MINERALS CO.,
GRINDERS OF ALL MINERALS
CUDDAPAH - 516 001 (A. P.)

Phones : Theatre : 2570
Factory : 2595

PROP :
S. M. BABU


మహానాడు సందర్భముగా
విజయవాడ విచ్చేస్తున్న
అశేష ప్రజానీకానికి
అభిమానులకు
మా శుభాకాంక్షలు
శాయికృష్ణ ఫిలింస్
విజయవాడ
PARMALAYA PUBS • devaiz..

తెలుగుదేశం
రథసారధి
మా
రామారావు
గారికి...
తెలుగుదేశం
నాయకులకు
ప్రతిపక్ష నాయకులకు
అతిరథ మహారథులకు
అశేష
తెలుగు ప్రజానీకానికి
తెలుగు
పూలాభినందనలు!
మేనేజింగ్ డైరెక్టర్ :
సుంకర రాజ్‌కుమార్
సౌత్ ఇండియా మ్యాంగో
పల్ప్ కంపెనీ (ప్రై) లి.,
తాళ్ళమడ
ఖమ్మం జిల్లా • సత్తుపల్లి తాలూకా
BALAJI



టి. యన్. టి. యు. సి.

శ్రీ పి. వాసుదేవ్,
అధ్యక్షులు,
టి. యన్. టి. యు. సి.

గత సంవత్సరం మార్చినెల తేదీన అన్న శ్రీ నందమూరి తారకరామారావుగారి నాయకత్వంలో తెలుగు గడ్డపై తెలుగు దేశం పార్టీ అవతరించింది. 36 సంవత్సరాల కాంగ్రెసు పార్టీ పరిపాలనలో మనరాష్ట్ర ఆరుకోట్ల జనభా అనేక కష్టాలకు, యిబ్బందులకు, రాజకీయ దుర్గతి, అవినీతి, అరాచకం తాండవిస్తున్న తరుణంలో ప్రజలు పడుతున్న కష్టాలను తొలగించి స్వచ్ఛమైన ప్రజాపాలన స్థాపించుటకు అన్న కంకణం కట్టుకొని రాష్ట్రంలో విజయ రథాన్ని నడిపి నిద్రావస్థలోవున్న ప్రజలను మేల్కొలిపి కార్మికులకు, కర్షకులకు, మహిళలకు మరియు యువతరానికి స్ఫూర్తి నిచ్చిన దృష్ట్యా జనవరి 5వ తేదీన రాష్ట్ర శాసన సభకు జరిగిన యెన్నికలలో అన్న చెప్పిన మాటలకు, చేసిన వాగ్దానాలకు, ప్రకటించిన ప్రణాళికలకు మద్దతునిచ్చి సంపూర్ణ విశ్వాసముతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను పెద్దయెత్తున గెలిపించుటకు తోడ్పడినందువల్ల తెలుగు దేశం పార్టీ కాంగ్రెసుపార్టీని చిత్తుగా ఓడించి రాష్ట్రపాలనను చేపట్టినందుకు మనరాష్ట్రము, భారతదేశ ప్రజలు మరియు యావత్ ప్రపంచం ముక్తకంఠముతో అన్న ఎన్. టి. ఆర్. దీక్ష విజయానికి జేజేలు పలికింది.

జనవరి 9వ తేదీన అన్న శ్రీ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా చారిత్రాత్మకమైన లాల్ బహాదూర్ స్టేడియంలో లక్షలాది ప్రజలముందు ప్రమాణ స్వీకారం, అతనితో సహా తన సహచర మంత్రిమండలిచే చేయించుట భారత దేశ ప్రజాస్వామ్యంలో యిది మొదటి సారిగా జరిగినందుకు ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు.

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధానమును మన ముఖ్యమంత్రి కార్యరూపములో పెట్టుటకు కృషి చేసినందువల్ల కిలో బియ్యం రూ. 2/- లకు సరఫరా చేయుటలో సఫలీకృతులై మరియు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, ముఖ్యంగా తెలుగు గంగను రాయలసీమకు మళ్ళించినందువల్ల దీర్ఘకాలమునుండి త్రాగుటకు మంచినీరులేని రాయలసీమకు యిది యెంతో ఉపయోగకరమైనది. పనిపల్ల లక్షలాది ఎకరాలు సాగుచేయుటకు తోడ్పడుతుంది. 118 రోజులలో అన్న ఎన్. టి. ఆర్. ప్రభుత్వం ప్రజల సంక్షేమముకై తీసుకొంటున్న నిర్ణయాలు లాభదాయకముగా వున్నవని చెప్పుటలో అతిశయోక్తి లేదు. తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యములో కార్మిక విభాగాన్ని తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌గా తేది 5—9—1982 న పార్టీ కేంద్ర కార్యాలయములో మన ప్రియతమ నాయకుడైన పార్టీ అధ్యక్షులు, శ్రీ నందమూరి తారకరామారావు రాష్ట్రస్థాయి కార్మికుల ప్రతినిధుల సదస్సును ప్రారంభిస్తూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చినయెడల కార్మికుల శ్రేయస్సుకై అన్నివిధాల కృషి చేస్తుందని ప్రకటించారు. యీ సభకు మన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ నాదెండ్ల భాస్కరరావు అధ్యక్షత వహిస్తూ - కార్మికులు, కర్షకులు మరియు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికై తెలుగుదేశం పార్టీ కృషి చేయగలదని ఆరోజు అన్నారు. ఈ సభలో ప్రముఖ రాష్ట్ర కార్మిక నాయకులు శ్రీ పి. వాసుదేవ్ టి. యన్. టి. యు. సి. కేంద్ర సంఘ అధ్యక్షునిగా ఎన్నికై పద్నాలుగు మందితో కార్యవర్గాన్ని యేర్పాటు చేశారు. అన్న యన్. టి. ఆర్. నాయకత్వమున కార్మిక వర్గానికి గృహవసతి సౌకర్యాలను ప్రత్యేకముగా ఏర్పాటు జరుగగలదని ఆశించవచ్చు. టి.యన్.టి.యు.సి. నాయకత్వములో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి, కార్మికవర్గ శ్రేయస్సు మెరుగు పరుచుటకు అవకాశము వున్నది.

మన రాష్ట్రములో 2 కోట్ల 50 లక్షల మంది కార్మికులు దుకాణ ఉద్యోగులు, వ్యవసాయ కార్మికులు చేనేత కార్మికులు, ప్రభుత్వ సంస్థలైన ఆర్. టి. సి., ఎలక్ట్రిసిటీ సింగరేణీ కాలరీస్ మొదలైన వానిలో మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్నారు.

తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ స్థాపించిన కొద్దికాలములోనే మన రాష్ట్రములోగల 15 లక్షల దుకాణ ఉద్యోగుల సంక్షేమానికై కృషి చేస్తున్న ఎ. పి. ఆల్ షాప్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌లో ఆంధ్రప్రదేశ్ షాప్ వర్కర్సు ఫెడరేషన్ విలీనం జరుగుట సంతోషదాయకం,

ఇప్పుడు మనరాష్ట్రంలో టి. యన్. టి. యు. సి. అనుబంధముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య వైద్య ఉద్యోగుల తెలుగునాడు కార్మిక సమాఖ్య, ఆంధ్రరాష్ట్ర విద్యుత్ సంస్థ తెలుగునాడు కార్మిక సంఘం ఆర్. టి. సి. కార్మిక పరిషత్, డైరీ డెవలప్‌మెంట్ నేషనల్ స్టాఫ్ మరియు వర్కర్సు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్లు సమాఖ్య, చేనేత కార్మికులు ప్రభుత్వ కేంద్ర ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ హమాలీ ముటా వర్కర్సు సమాఖ్య, మరియు యితర కార్మిక సంఘాలు శాఖోపశాఖలుగా యేర్పడి యింతకు పూర్వం యెన్నో సంవత్సరాలనుండి పనిచేస్తున్న సంఘాలకంటే హెచ్చు సంఖ్యత్వము, శాఖలు కలిగి కార్మికుల శ్రేయస్సు కోసం కృషిచేస్తూవున్నది.

పై ఫెడరేషన్‌లేగాక ప్రధాన పరిశ్రమలైన బి. హెచ్. ఇ. యల్., సింగరేణి కాలరీస్ సింగూరు ప్రాజెక్టు, భద్రాచలం పేపరుబోర్డ్సు, విశాఖపట్నం షిప్ యార్డు, లక్ష్మిస్టోర్స్, ఆంధ్రోబిస్కట్సు, అంబర్‌ఫుడ్స్, ఎల్‌మౌంట్ మొదలైన వాటిలో ప్రధానమైన కార్మిక శక్తిగా గుర్తించబడి పనిచేయుచున్నది.

అంతేకాక వ్యవసాయ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఆటోడ్రయివర్సు, షుగర్‌ఫ్యాక్టరీస్ సిమెంట్‌ఫ్యాక్టరీస్, వాటర్‌వర్క్సు, సిబ్బంది, పవర్‌లూమ్ యిండస్ట్రీస్ కార్మికులు, యిండస్ట్రియల్ కార్మికుల నిమిత్తం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అనేక వందల కార్మిక సంఘాలు యేర్పడి కార్మికుల సంక్షేమంకోసం కృషి చేస్తూనే వున్నది.

మన రాష్ట్రములో అన్‌ఆర్గనైజడ్ సెక్టరులో (సంఘటితముకాని కార్మికులు) అనేక లక్షలమంది కార్మికులు రోజుకు 12 నుండి 15 గంటవరకు పనిచేస్తూ కనీసవేతనాలు కూడా లేక దారిద్ర్య రేఖకంటే దిగువన జీవిస్తూ నికృష్టమైన జీవితాన్ని గడుపుతున్నారు. యీ దీనజనుల ఉద్ధరణకై టి. యన్. టి. యు. సి. కృషి చేయుటకు కంకణము కట్టుకొన్నది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వీరి కృషికి సహకారిగా ఉండగలదని భావిస్తున్నాము.

రాష్ట్రంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బి. యమ్. యస్.) వ్యవస్థాపక కార్యదర్శిగా అనేక సంవత్సరాలుగా పనిచేసి కార్మిక రంగంలో విశేష అనుభవము గడించిన శ్రీ బాయన అప్పారావుగారు, శ్రీ పి. వాసుదేవ్‌గారి అధ్యక్షతలో గల టి. యన్. టి. యు. సి. లో చేరుట, వారితో పాటుగా అనేక యూనియన్లు, కార్యకర్తలు మనలో చేరుట చాలా గర్వించతగ్గ విషయమని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

టి. యన్. టి. యు. సి. ఆధ్వర్యములో మొదటిసారిగా ప్రపంచ కార్మికుల 97 వ జన్మదినోత్సవము మే 1వ తారీఖు, 1983 న పెద్దయెత్తున అసెంబ్లి యెదుట, గన్ పార్క్‌వద్ద బహిరంగసభ జరిగినది. యీ సభకు మన ప్రియతమ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో ప్రసంగిస్తూ - కార్మికులకు గృహవసతి సౌకర్యములు కల్పించుటకు ప్రభుత్వము కృషి చేస్తుందని, ఆర్థికంగా కార్మికుడు బాగుపడినప్పుడే పరిశ్రమలు అభివృద్ధి చెందుటకు తోడ్పడగలవని సమ్మెలు, లాకౌట్లువల్ల దేశప్రగతి కుంటుపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రాథమిక హక్కులకై పోరాటం జరపటం తప్పుగా భావించరాదని అది వారి హక్కులకొరకై 97 సంవత్సరాలకు పూర్వము అమెరికా దేశంలోని చికాగో పట్టణములో పోరాటం జరిపి 8 గంటల పనిని సాధించుట జరిగినదని వెల్లడించారు. కార్మికులు తమహక్కులకై పోరాడే సమయంలో తమ విద్యుక్తధర్మాన్ని కూడా పాటించినచో దేశం మరియు మన రాష్ట్రము ప్రగతి మార్గంలో పయనించగలదని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

17. Low pressure centricleaners and thickness.
18. Hydropulpers.
19. U. T. M. Pulpers.
20. Chest agitators 20 M^3 - 200 M^3
21. Chlorine gassffiers.
22. Coal crushers and screens & various other equipments as per customers equipments.
23. Heavy structural Fabrications.
24. Tankages.
25. Other engineering goods as per drawings.

WITH BEST COMPLIMENTS FROM :

INDIRA
TOBACCO TRADERS

TOBACCO DEALERS

TANGUTUR :: PRAKASAM Dt., (A. P.)

MANAGING PARTNER :

BEZAWADA VENKATESWARLU

With best compliments from :

Sri Gopal Auto Service

Vallabhai Street, P. B. No. 76, KAKINADA-533 001

★

Manufacturers of	:	**Automobile Bronz Metal Bushes**
Distributors for	:	**International Tractors**
Distributors for	:	**Api Lamby 150 & Mac 175-S Scooters**
Dealers for	:	**Bajaj-Tempo Matador & Diesel Tempo Vehicles**
Dealers for	:	**Luna - TFR Mopeds**
Stockists	:	**'Addisons' Paints**
		Spares for : **Benze & Leyland Vehicles etc.**
Branches at	:	**Visakhapatnam**

గౌ॥ ముఖ్యమంత్రి

శ్రీ ఎన్. టి. రామారావు గార్కి

వారు నెలకొల్పిన 'తెలుగుదేశం' పార్టీకి

'తెలుగుదేశం' ప్రథమ రాష్ట్ర మహాసభల

సందర్భంగా

ప్రసాద్ ఫిలిం లేబరెటరీస్

ప్రై॥ లిమిటెడ్

రోడ్ 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034

శుభాభినందనలు

With the best compliments from

SRI PADMALAYA FINANCE CORPORATION

Subhas Road, KAKINADA - 533 001.

మహాసభలు జరుగుతున్న

కృష్ణాజిల్లా - దాని ప్రత్యేకత

శ్రీ సుంకర సత్యనారాయణ

జిల్లా పరిషత్ అధ్యక్షులు

కాకతీయ రుద్రమ్మ కలవాల దీప్తితో, కృష్ణరాయలవారి కదన కౌశల కాంతితో, బాలచంద్రుని అరుణారుణ రుధిర దర్పణతో, తాండ్రపాపయ్య పిడిబాకు మొనసలతో, మన్నె విప్లవజ్యోతి క్రాంతితేజంతో, భరతమాతకు మకుటాయమానమై వెలుగొందిన తెలుగు వారసత్వం, ప్రతి చిన్న నిర్ణయానికీ, ఢిల్లీ నగరపు నిరంకుశ పాలకుల ద్వార బంధాలవద్ద కాపలాకాస్తూ బ్రతికే కక్కుర్తి మనుష్యుల నీచ ప్రవర్తనపై ఆధారపడిననాడు, భూఆక్రమణలు, సిమెంట్ కుంభకోణాలు, కాల్వమరమత్తు దోపిడీలు, బెరైట్ గనులకై భూముల అన్యాక్రాంతాలు, పాఠ్యపుస్తకాల ముద్రణ మొదలైన కుంభకోణాలతో ప్రజాధనాన్ని నిర్మొహమాటంగా, నిర్దాక్షిణ్యంగా, నిర్లజ్జగా పటికబెల్లంవలె, పంచదారవలె, పాయసంవలె, జంటితేనెవలె జుఱ్ఱుకు త్రాగుచున్న భ్రష్టాచారులకు రాష్ట్రి ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వము కేంద్రమైనపుడు మధ్యయుగాలనాడే సహపంక్తి భోజనాలను ప్రచారంచేసి సాంఘిక సమతలై అమేయత్యాగాలు చేసిన బ్రహ్మనాయుని కన్నజాతి, భావస్వాతంత్ర్య పరిరక్షణకై దీక్షాకంకణధారియై రాజాశ్రయాన్ని తిరస్కరించి హాలికుడుగానే జీవితం సాగించిన మహాకవి బమ్మెర పోతనామాత్యునికి జన్మనిచ్చిన జాతి, ప్రజల బాషలో ప్రజా చైతన్యాన్ని మేల్కొల్పటానికి సకల భోగాలను త్యజించి త్యాగియైన యోగి వేమన్నను కన్న జాతి నిర్వీర్యమై పందగమాముళ్ళ కవులకు, వందిమాగధ బృందాలకు, సంఘ వ్యతిరేక శక్తులకు, ధనమదాంధులకు, రాజకీయ బ్రోకర్లకు, తాబేదార్లకు, తార్పుడుగాళ్ళకు తలవంచవలసిన లజ్జాకరమైన పరిస్థితి యేర్పడిననాడు "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అన్నట్లు ఆరుకోట్ల ఆంధ్రుల వెండితెర వేలుపు, ఆరాధ్యదైవం, కారణజన్ములు అయిన శ్రీ నందమూరి తారకరామారావు "తెలుగుదేశం" పార్టీ స్థాపించి ప్రపంచ చరిత్రలోనే అపూర్వము, అద్భుతము, అనూహ్యమైన రీతిలో నిరంకుశ, మతోన్మాద, భ్రష్టాచార, అభ్యుదయ నిరోధక శక్తులను ఓడించి, 1983 జనవరి 9వ తేదీన తెలుగు దేశం ప్రభుత్వాన్ని స్థాపించి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసి విరుద్ధ జీవితానికి నైతిక విలువలకు, సాంఘిక సమతకు, ఆర్థిక విప్లవానికి తెలుగు ప్రజలను పునరంకితులను చేయటం చారిత్రక అనివార్య అవశ్యక సంఘటన.

ప్రియతమ ప్రజానాయకుడు నందమూరి నాయకత్వంలో తెలుగు ప్రజలు ప్రదర్శించిన అద్భుతమైన సాహసానికి, విశిష్టమైన విజ్ఞతకు అవనతమస్తకుడనై పాదాభివందనం చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ యేర్పడి ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీకి ఎన్నికలు జరుపబడి ప్రథమ మహాసభలు జరుపుకుంటున్న ఈ చారిత్రక తరుణంలో యీ మహానాడులో పాల్గొనుటకు వచ్చిన ప్రతినిధులకు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, కాంగ్రెసేతర రాజకీయ పక్షాల అగ్రనాయకులకు కార్యకర్తలకు లక్షలాది తెలుగు ప్రజానీకానికి కృష్ణాజిల్లాప్రజలతరపున హృదయపూర్వక స్వాగతం చెపుతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కు రాజకీయాలకు రాజధానిగా ప్రసిద్ధికెక్కి, పవిత్రకృష్ణాతరంగాలతో పునీతమై, కనకదుర్గమ్మ కరుణాకటాక్షవీక్షణాలతో కాపాడబడుచున్న విజయవాడలో యీ సందర్భంగా కాంగ్రెసేతర రాజకీయ పక్షాల అగ్రనాయకులు సమావేశమై, వర్తమాన రాజకీయ పరిస్థితులలో దేశ భవిష్యత్ రాజకీయాలను నిర్ణయించటం ఎంతైనా ముదావహం.

పేరునగధీరులకు, ఉద్దండరాజకీయ నాయకులకు ప్రకాండ పండితులకు, కవులకు, కళాకారులకు, నిలయమైన కృష్ణాజిల్లాకు గతనెల 4వ తేదీన పరిషత్ అధ్యక్షుడుగా నేను ఎన్నిక అవుటకు దోహదం చేసిన ప్రియతమ నాయకులు, పీడితప్రజల ఆశాజ్యోతి శ్రీ నందమూరి తారక రామారావు గారికి, తెలుగుదేశం శాసనసభ్యులకు, మిత్రులకు, హితులకు అశేష ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ,

ప్రాంతీయ విభేదాలకు, రాగద్వేషాలకు, కుల మత వర్గ వివక్షతలకు, ఆశ్రితపక్షపాతానికి, బంధుప్రీతికి తావులేని విధంగా విశుద్ధమైన, నిర్మలమైన, స్వచ్ఛమైన, న్యాయమైన పరిపాలన సాగిస్తానని మనవి చేసుకుంటూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకమయిన శ్రద్ధతీసుకుని జిల్లాలో త్రాగు నీటి సమస్యను సరిష్కరించుటలో నా ఆఖరి రక్త బిందువును సైతం ధారపోస్తానని శపథంచేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంచాలనకత్వం చేపట్టగానే ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చటమే తన ప్రథమ కర్తవ్యంగా శ్రీ నందమూరి తారక రామారావుగారు భావిస్తున్నారు. పేదరికం, అనారోగ్యం, నిరక్షరాస్యతలనుండి సామాన్య ప్రజలను రక్షించనిదే, తెలుగు జాతి సాంస్కృతిక ప్రగతి సాధ్యంగాదని భావించిన శ్రీ నందమూరి 15 అంశాలతో కూడిన "ప్రగతి పథం" కార్యక్రమాన్ని రూపొందించారు. యీ ప్రగతిపథం అమలులో జిల్లాపరిషద్ తీసుకొనబోయే కార్యక్రమాలను మీకు వివరిస్తున్నాను. జిల్లా నైసర్గిక, ఆర్థిక, సామాజిక విశేషాలను పాఠకులముందుంచడానికి ప్రయత్నిస్తున్నాను.

కృష్ణాజిల్లా సాధారణ సమాచారము

యీ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రి పూర్వ తీరప్రాంత మధ్యభాగంలో పవిత్ర "కృష్ణా" నదీ జలములతో సస్య శ్యామలమై "కృష్ణాజిల్లా" యను సార్థక నామధేయముతో వ్యవహరింపబడుచున్నది. దీనికి పూర్వున బంగాళాఖాతము, దక్షిణమున కృష్ణానది. పశ్చిమమున గుంటూరు మరియు ఉత్తరమున ఖమ్మం జిల్లాయున్నూ సరిహద్దులై యున్నవి.

విస్తీర్ణము

యీ జిల్లావిస్తీర్ణము 8734 చ. కి. మీ. రాష్ట్రములోని 23 జిల్లాలలోని వైశాల్యమున 19వ స్థానము కలిగియున్నది మొత్తం విస్తీర్ణములో 10 శాతం అడవులుగలవు.

జనాభా

1981 సం॥రపు జనాభా లెక్కల ప్రకారం. జిల్లా మొత్తంజనాభా 30.50 లక్షల. ఇందులో 15.52 లక్షలమంది పురుషులు, 14.98 లక్షలమంది స్త్రీలు గలరు. గ్రామీణ జనాభా 3.09 లక్షలుకాగా, పట్టణ జనాభా 26.41 లక్షలై యున్నది. రాష్ట్రములోని జనసాంద్రత చ. కి. మీ. కు 184 మంది కాగా, యీ జిల్లాలో చ. కి. మీ. కు 350 మంది చొప్పున గలరని అంచనా వేయబడినది.

యీజిల్లాలో 18 తాలూకాలు. 18 పంచాయితీసమితులు గలవు.

వ్యవసాయము

జిల్లాలో వ్యవసాయము ముఖ్యవృత్తియై యున్నది. జనాభాలో 75 శాతం వ్యవసాయముపైనే ఆధారపడి జీవనో పాధిని గడించుచున్నారు. జిల్లాలో సాగుబడిలోనున్న మొత్తము పంటభూమిలో 80 శాతం ప్రకాశం బ్యారేజి నీటి వసరువల్లనూ, మిదిలిన 20 శాతం భూమి, చిన్నతరహా నీటివసరుల వల్లనూ సాగుచేయబడున్నది. సాగులోని బీడుభూమి 11% ఉన్నది

మంచినీటి సదుపాయములు

కృష్ణాజిల్లాలో అనేక ప్రాంతాలలో వేసవికాలములో మంచినీటి కొరత తీవ్రరూపము దాల్చుచున్నది. యీ కొరత మెట్టప్రాంతములలోనేగాక డెల్టా ప్రాంతములలోని గ్రామములలోకూడ ఎక్కువగా కనిపించుచున్నది. కొన్ని గ్రామములకు ప్రత్యేక ట్యాంకర్లద్వారా మంచినీటి సరఫరా చేయబడుచున్నది.

యీ వేసవికాలములో మంచినీటి ఎద్దడిని తట్టుకొనుటకుగాను 520 గ్రామములలో రూ. 1,54,84,900/- ల అంచనా మేరకు వివిధ రకముల పనులు అనగా గొట్టపు బావులు వేయుట, మంచినీటి చెరువులలో ఫిల్టరేషను బావులు త్రవ్వుట, మంచినీటి చెరువుల నిర్మాణము, హేండుదోర్సు క్రొత్తబావుల నిర్మాణము, బావులను లోతుచేయుట, రక్షణ నీటిసరఫరా పథకములు నిర్మించుట, రక్షిత నీటిసరఫరా పథకముల విస్తరింపచేయుట మరియు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయుటనుగూర్చి ప్రతిపాదనలను ప్రభుత్వమువారికి మంజూరుకొరకు పంపడమైనది.

ఒకటి మరియు రెండవ లిస్టులలోనున్న గ్రామాలలో నీటిఎద్దడి తట్టుకొనుటకు వెంటనే రూ. 60,19,900/- లు అవసరమై యున్నది.

గుర్తింపబడిన గ్రామాలలో వేసవి నీటిఎద్దడి తట్టుకొనుటకు రూ. 94,65,000/- లు కావలయునని అంచనా వేయబడినది. ప్రభుత్వమువారు గ్రామీణ నీటిపరఫరా పథకముక్రింద రూ. 63 లక్షలు విడుదల చేశారు. ఈ మొత్తము గుర్తింపబడిన గ్రామములకు అనగా ఒకటి మరియు రెండవ లిస్టు గ్రామాలకు మాత్రమే ఖర్చు చేయవలయును. మిగిలిన గ్రామాలలోని పథకములను అమలుపరచుటకు ప్రభుత్వము వారిని కావలసిన నిధులు విడుదల చేయవలసినదిగా కోరడమైనది.

జిల్లాలోని నీటి ఎద్దడిని శాశ్వతముగా నిర్మూలించుటకుగాను రాబోవు 3, 4 సంవత్సరములకుగాను రూ. 13,26,64,000/- లు అంచనా మేరకు 3402 వివిధ రకములైన పనులు రూపొందించబడినవి. అందు 1477 బావుల నిర్మాణము, 1389 గొట్టపు బావుల నిర్మాణము, 298 మంచినీటి చెరువుల నిర్మాణము, 246 రక్షణ నీటిసరఫరా పథకములు మొదలగునవి గలవు.

ప్రస్తుతము నీటిఎద్దడిని తట్టుకొనుటకుగాను, రిగ్గుల సహాయముతో వివిధ గ్రామములలో బోరులు వేయబడు

With best compliments from :

★

INTERNATIONAL CONSTRUCTION COMPANY

ENGINEERING CONSTRUCTIONISTS - ERECTION PROJECTS

Dams, Marine Works, Tunnels,

Heavy Rock and Earth Excavation

Hydro Thermal Power Plants

★

2-27-14, Gokul Street,
Srinagar,
KAKINADA-533 003
East Godavari District (A. P.)
PHONE NO. 5356 & 5357

27.20-13, Museum Road,
Governorpeta,
VIJAYAWADA-2
Krishna District (A. P)
PHONE NO. 62614

With best compliments :

Sri Sarvaraya
SUGARS LIMITED

REGD. OFFICE :
88, Commander-in-Chief Road,
Egmore,
MADRAS-600 105.

Grams : IVORY
Phone : 82716

FACTORY OFFICE :
CHELLURU-533 261,
East Godavari Dt.,
Andhra Pradesh

Grams : SARVARAYA
Phones : 45, 93, 96 & 98
Ramachandrapuram

Manufacturers of High Quality Crystal Sugar

AND

Industrial Alcohol

AND

'A' Grade Rectified Spirit and Denatured Spirit

AND

Parle's Soft Drinks
(Goldspot, Kismet, Limca, Maza, Thums-up and Soda)

చున్నవి. గొట్టపుబావుల నిర్మాణము పురోగతిలో నున్నది. మరియు ప్రతిరోజు టాంకర్లద్వారా మంచినీరు ప్రజలకు సరఫరా చేయబడుతోంది.

రక్షిత నీటిసరఫరాపథకములు

శాశ్వతముగా నీటిఎద్దడి నిర్మూలించుటకు 55 గ్రామములలో 48 రక్షిత నీటిసరఫరా పథకములు రు. 523.78 లక్షల అంచనా మేరకు ప్రతిపాదనలు చేయడమైనది. అలాగే రు. 82.00 లక్షల అంచనా మేరకు 72 "మిని" రక్షిత నీటి సరఫరా పథకములు 68 గ్రామాలలో మంజూరు చేయడమైనది. 1984 సంవత్సరమునకు యీ పనులు పూర్తిచేయబడును.

జాతీయ గ్రామీణ ఉపాధి పథకము

జాతీయ గ్రామీణ ఉపాధి పథకము ప్రస్తుతము 6వ పంచవర్ష ప్రణాళికలో ఒక ప్రధాన అంశముగా స్థానం ఏర్పరచుకొన్నది. ఏడాదిలో పనిపాటులు తక్కువగానుండి అదునులో పని చేయదలచుకొన్నవారికి అనుబంధమైనఉపాధి అవకాశములను కలిగించడమే యీ కార్యక్రమము యొక్క లక్ష్యము. ఈ జిల్లాకు యీ సంవత్సరములో విడుదలైన మొత్తము రు. 52.49 లక్షలరూపాయలు ఖర్చు చేయబడినవి.

ఇప్పటి కృష్ణాజిల్లాకి పరిషత్‌కు రు. 3,64,00,000/-లు నిధులు విడుదల కాగా రు. 3,21,00,000/-లు ఖర్చు చేయబడినవి. రు. 43.00 లక్షలు మిగిలియున్నవి. యీమొత్తము యీ నెలలో ఖర్చుచేయబడును.

1983-84 సం॥లో మంజూరుకుగాను, జాబితాలను సమితి మండలాభివృద్ధి అధికారులను, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పంపవలసినదిగా కోరడమైనది. యీ జాబితాలు అందినవెంటనే చేపట్టవలసిన పనులు మంజూరుచేసి పనులు మొదలుపెట్టుటకు ఆదేశము లివ్వబడును.

ఇంతవరకు 190-97 కి. మీ. క్రొత్త రోడ్లు వేయబడినవి. 261-16 కి. మీ. రోడ్లు గ్రావెల్ చేయబడినవి. 123-44 కి.మీ. రోడ్లు మెటల్ చేయబడినవి. 140 క్రాసు డ్రయినేజి పనులు చేయబడినవి. 264 భవనముల పనులు పూర్తిచేయబడినవి. 5 చిన్న నీటితరహా పనులు పూర్తికాబడినవి. 22 లక్షల పనిదినములు కల్పించడమైనది.

ఆహార ధాన్యములు

1981-82 సంవత్సరములో యీ పథకము క్రింద 1143 మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యములు విడుదల చేయబడినవి. 1982-83 సంవత్సరములో 961 మెట్రిక్ టన్నులు విడుదల చేయబడినవి. మొత్తము విడుదల కాబడిన 2104 మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యములో 1275 మె. టన్నులు ఉపయోగింపబడినవి. మిగిలిన ఆహార ధాన్యములు 829 మె. టన్నులు యీ సంవత్సరములో ఉపయోగపను.

అధిక దిగుబడుల రకములు

1982-83 సం॥ దాళ్వా సీజనులో 28-2-83 వరకు వివిధ రకములైన పంటలతో సాగుచేయబడిన విస్తీర్ణముల వివరములు దిగువ పొందుపరచబడినవి.

వ. నెం.	పంట పేరు	సాగుచేయబడిన విస్తీర్ణము	
1.	వరి	86,734	హెక్టార్లు
2.	మొక్కజొన్న	694	,,
3.	జొన్న	47,766	,,
4.	పెసర	42,924	,,
5.	మినుము	88,556	,,
6.	వేరుశనగ	18141	,,
7.	మిర్చి	11,711	,,
8.	పొగాకు	19,332	,,

విద్య

1982-83 విద్యా సంవత్సరముల మొత్తము 848 హయ్యరు ఫారములు, 580 లోయరు ఫారములు కావలసియున్నవి. 702 హయ్యరు ఫారములు, 524 లోయరు ఫారములు ఉన్నవి. అదనముగా 146 హయ్యరు ఫారములు, 56 లోయరు ఫారములు కావలయు. యీ అదనపు సెక్షనులు ప్రభుత్వము మంజూరు చేసిన యెడల బి.యిడిలు-146, సెకండరీగ్రేడు-56, హింది పండితులు-3, వ్యాయామోపాధ్యాయులు-29 నియమించవలసి వుంటుంది.

ప్రభుత్వమువారికి పైదహరించిన పోస్టులమంజూరు కొరకు వ్రాయడం జరిగినది.

1982-83 విద్యా సంవత్సరములో 159 ఉన్నత పాఠశాలలలో 53,774 మంది చదువుచున్నారు. అందుబాలురు 39,972, బాలికలు 23,802 కలరు. 28-2-83 నాటికి ప్రస్తుతము జిల్లా పరిషత్ యజమాన్యంలోగల ఉన్నత పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల మొత్తం (వివిధ కేటగిరీలు) 2499 మంది.

ఈ పాఠశాలలకు పక్కాభవనములు-138, అద్దెభవనములు-2, అసంపూర్తి భవనములు-19.

విద్యాప్రమాణాలు

గత శతాబ్దికాలంలో విద్యాప్రమాణాలను పరిశీలించినచో వానిస్థాయి నానాటికీ దిగజారిపోతున్నది. దీనికి ముఖ్యకారణం తరగతి సెక్షనులోని పిల్లల సంఖ్య అత్యధికం కావడం. దాదాపు సగం పాఠశాలలలో తరగతి సెక్షనులలో 80 మందికి పైగా పిల్లలుండటం, పూర్వము 60 మంది పిల్లలు దాటితే రెండవ సెక్షను యేర్పాటు కాబడేది. అందువలన విద్యాబోధన ఫలవంతముగా నుండెడిది. అట్లుగాక తరగతులలో పరిమితికి మించిన విద్యార్థుల సంఖ్య యున్న 50 శాతం పాఠశాలలో విద్యాస్థాయి కుంటుపడుచున్నది.

తరగతులకు కావలసిన సంఖ్యలో ఉపాధ్యాయులు లేరు. కొన్ని పోస్టులు భర్తీచేయబడకుండగనే విద్యా సంవత్సరము గడచిపోవుచున్నది. అందువలన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరీక్షా ఫలితములు (10 వ తరగతి) అనుకూలముగా రానందున ఆశాభంగము నొందుచున్నారు.

యీ పోస్టులు భర్తీకాకపోవుటకు కారణము ప్రభుత్వమువారి మంజూరు ఉత్తర్వులు రాకపోవడం.

పాఠ్యపుస్తకముల కొరత విద్యార్థులకు కావలసిన పుస్తకములు సంవత్సరము పూర్తి అయ్యేంతవరకు కూడ సరఫరా కాకపోవడం మరొక కారణం.

ప్రయివేటు ట్యూషన్లు - దీనివలన ఉపాధ్యాయులు తరగతి బోధనయందు శ్రద్ధ వహించకపోవడం. విద్యార్థుల యెడల పక్షపాత వైఖరి చూపడం. విద్యార్థులలో స్పర్ధలు, కొందరు ఉపాధ్యాయుల యెడల కొందరు విద్యార్థులు ట్యూషన్ల కారణంగా నిర్లక్ష్య వైఖరిచూపుట క్రమశిక్షణా రాహిత్యమునకు దారి తీయుచున్నది.

మార్కులు వల్ల ఉత్తీర్ణులగు పద్ధతి లేక పోవుటచే విద్యార్థులలో, ఉపాధ్యాయులలోకూడా బాధ్యత తగ్గినదని చెప్పవచ్చును.

గ్రామీణాభివృద్ధి సంస్థ

కృష్ణాజిల్లాలో గ్రామీణాభివృద్ధిసంస్థ ది. 16-7-1975 నుండి పని చేయుచున్నది. సదరు గ్రామీణాభివృద్ధి సంస్థ గ్రామీణ పేద ప్రజానీకానికి ఆర్థిక సహాయ పథకముల ద్వారా వారిని పేదరిక స్థాయినుండి పైకి తెచ్చుటకు ఉద్దేశించబడియున్నది.

జిల్లాలోని 18 పంచాయితీ సమితులు సదరు కార్యక్రమమును చేపట్టి దీని కృషి కొనసాగించుట జరుగుచున్నది.

కృష్ణాజిల్లా వెనుకబడిన తరగతుల సహకార సంఘము, మచిలీపట్నం.

వెనుకబడిన తరగతులలోని బలహీన వర్గముల వారికి ఆర్థిక సమపాయములు కలుగజేసి, వారిజీవన ప్రమాణమును వృద్ధిచేసెడి యుద్దేశ్యముతో యీసంఘం 18-9-1975సం॥లో స్థాపించబడింది.

కృష్ణాజిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకము

కృష్ణాజిల్లాలోనున్న జనాభా మొత్తం 30,50,435 మంది. అందులో వెనుకబడిన తరగతుల జనాభా 11,57,171 (షుమారు 38 శాతం). కృష్ణాజిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ భూసేకరణ పెంచి వెనుకబడిన తరగతులవారి అభివృద్ధి కొరకు వివిధ పథకములు రూపొందించుచున్నారు.

వెనుకబడిన వారికి సహాయము

పథకము పేరు	అభివృద్ధి పొందినవారి సంఖ్య	ఖర్చుచేసిన మొత్తము (లక్షలలో)
1. ప్రభుత్వ వసతి గృహములు	2236 విద్యార్థినీ విద్యార్థులు	15.40 లక్షలు
2. ఉపకార వేతనములు	సంవత్సరాదాయం రూ. 12,000/- లకు మించినవారికి	
3. మెట్రిక్ పూర్వ ఉపకార వేతనములు	14,069	7.00 లక్షలు
4. మెట్రిక్ అనంతర ఉపకార వేతనములు	2,764	16.50 లక్షలు
5. వర్ణాంతర వివాహములకు	2	రూ.2, 000/- లు
6. మెట్రిక్ అనంతర తరగతులకు బోధనా రుసుము, యితరములు.	2,193	12.50 లక్షలు
షెడ్యూల్డు తెగలవారికి		
1. ప్రభుత్వ వసతి గృహములు	1976	15.40 లక్షలు

కృష్ణాజిల్లాలో బలహీన వర్గముల కొరకు యిండ్ల స్థలముల భూసేకరణ

కృష్ణాజిల్లాలో బలహీన వర్గముల యిండ్ల స్థలముల కొరకు, ప్రభుత్వమువారు పట్టాభూములను సేకరించి పంపిణీ చేయుట జరుగుచున్నది. 1956 నుండి '83 వరకూ రు. 331,17 కోట్ల వ్యయంతో 1,03,867 మందికి స్థలాలు యివ్వబడ్డాయి.

కృష్ణాజిల్లా దళిత వర్గములకు యిండ్ల స్థలములు కేటాయించు నిమిత్తం సేకరణ కార్యక్రమము త్వరితగతి పూర్తి జేయుటకుగాను భూసేకరణాధికారులకు జిల్లా కలెక్టరుగారు ప్రత్యేక సూచనలిచ్చియున్నారు.

1983-84 సం॥లో పక్కా గృహనిర్మాణ పథకముల క్రింద 977 గృహములు నిర్మాణమునకు పరిపాలన ఆమోదము యివ్వబడినది. మెట్టప్రాంతాలలో ఒక్కొక్క గృహ నిర్మాణపు అంచనా రు. 6000/-లు డెల్టా ప్రాంతాలలో రు. 7000/- లు యీ సంవత్సరము యింతవరకూ నిధులు విడుదల కాలేదు. 1982-83 సంవత్సరపు మిగులు నిధులు యీ సంవత్సరము ఖర్చు చేయబడును.

With best compliments from :

SARVARAYA TEXTILES LIMITED

(Regd. Office : KAKINADA)

Manufacturers of the finest Cotton, Blended

and

Staple Fibre Yarns of

20s, 24s, 26s, 40s, 60s, 80s and 100s Carded/Combed in

Hanks and Cones

and

N.F. 26, N.F. 34, in Staple Fibre Yarn

both in Single, Double, in Hanks and Cones

MILLS AT

Beach Road,
KAKINADA-533 007
SPINDLES : 41,200

PHONES : **PMBX 4210, 3228**
3689 & 3672 (Lines)

Telex : 0491 - 228 SIRI

Vanti Thadi Agraharam,
VIZIANAGARAM-531 203 (A.P.)
SPINDLES : 25,040

PHONES : **2369 & 2594**

Telex : 0494 - 206 YARN

With Best Compliments of :

Phone : 225

Pioneer Farm Equipment

Dealers for International Tractors & Enfield India Motor Cycles

Andhra Ratna Road, CHIRALA-523 155

Branches

Kurnool Road, ONGOLE
Phone : 2187

Mangalagiri Road, GUNTUR
Phone : 25567

M. P. : **G. Venkateswara Rao**

WITH BEST COMPLIMENTS FROM :

Choday Apparow Steel Rerolling Mills

CHODAY APPAROW ENGINEERING WORKS

Jagannacikpur, KAKINADA-533 002 A. P.

Phone : 3088 & 4302

శుభాకాంక్షలతో

ఫోన్ : 4335

నవోదయ ఎంటర్‌ప్రైజస్

ప్రేజరుపేట :: కాకినాడ

డీలర్స్ : హెచ్. ఎమ్. టి. జటారు ట్రాక్టర్లు
25 H. P. 35 H. P. (కాకినాడ స్పెషల్) మరియు 58 H. P.
తయారుచేయునవి :— అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సు.

1. ట్రాక్టరు తొట్టెలు, 2. దమ్ము సెట్లు, 3. నాగళ్ళ సెట్లు, 4. దమ్ము చక్రములు,
5. లెవిలింగ్ బ్లేడు. 6. నీళ్ళ టాంకులు, 7. ట్రస్సులు, 8. ఎ. డి. వి. బండ్లు.

With best compliments from :

Telegrams : "BRAVE"

Phones : Office : 61875 & 74243
Resi : 61074

Sree Venkateswara Enterprises

Wohlesale Dealers in GALVANISED & BLACK STEEL TUBES
Raja Rangayyappa Rao Street, VIJAYAWADA - 520 001.

BRANCHES:

28-9-30, Suryabagh, Visakhapatnam-530 020
4-3-128/10, 1st Floor, Hill Street, Secunderabad-500 003
Phone : 820340

కృష్ణాజిల్లా గ్రామాలలోని స్త్రీల కొఱకు మరుగు దొడ్ల నిర్మాణము

1983-84 సంవత్సరములో యీ జిల్లాలోని గ్రామీణ ప్రాంతములో స్త్రీల కొరకు మరుగుదొడ్ల నిర్మాణనిమిత్తం, జిల్లాపరిషత్ బడ్జెటులో రు. 10.00 లక్షలు కేటాయింప బడినది. యీ మొత్తము జిల్లాని 18 పంచాయితీ సమితులకు పంపకము చేయబడును. యీ మరుగుదొడ్ల నిర్మాణము నిమిత్తము సదరు పనులు అంచనాలో 25 శాతము సమితి సాధారణ నిధులనుండి విరాళము మరియు అదే శాతము సమితి, పంచాయితీ, లేక ప్రజలు విరాళములు యివ్వవలసి యుండును. పనుల ప్రతిపాదనలు సమితుల మండలాభివృద్ధి అధికారులను పంపవలసినదిగా కోరంమైనది.

మురుగు కాలువలు

డ్రైనేజి పథకముక్రింద ఎంతో అభివృద్ధి పొందవలసి యున్నది. కృష్ణాజిల్లాలో 722.25 కి.మీ. నిడివిగల మురుగు కాల్వలు గలవు. వీటిలో 1) పెద్దతరహా మురుగు కాల్వలు, 2) మధ్యతరహా మురుగు కాల్వలు 3) చిన్నతరహా మురుగు కాల్వలు (264.45 కి. మీ.) (253.20 కి. మీ.) మొత్తము 722.25 కి.మీ. నిడినిగలిగి యున్నది. మురుగు కాల్వలపై వంతెన, కేటగిరి 1 : క్రింద నిర్మాణము అగు వంతెనలకు డ్రైనేజి బోర్డు పూర్తిగ్రాంటు మంజూరు చేయును. కేటగిరి 2 : ఈ వర్గముక్రింద నిర్మాణముఅగు వంతెనలకు అగు ఖర్చులలో (50% పంచాయతీరాజ్ సంస్థలు విరాళము చెల్లించవలసి యున్నది. జి.ప. 25% + పం.స. 12 1/2% + పంచాయతీ / ప్రజలు 1 1/2% మిగిలిన 50 శాతము ఖర్చును డ్రైనేజి బోర్డు భరించును.)

1982-83 సం॥లో గుడివాడ డివిజనులో వంతెనల నిర్వహణ, మరియు మరమ్మత్తులక్రింద రూ. 68,00,000/- విడుదల కాబడినవి. దీనికిగాను షుమారు 30,00,000/- లక్షలు ఖర్చు కాబడినవి. మచిలీపట్నం డివిజనులోగూడా మంజూరైన రూ. 40.50 లక్షలలో రూ. 30 లక్షలు ఖర్చు చేయబడింది.

కేటగిరి 2 వర్గముక్రింద యిప్పటివరకు షుమారు 100 వంతెనలు మంజూరు నియబడినవి. అందుకుగాను జిల్లా పరిషత్ 25 లక్షలు పంచాయితులు, 12,50,000/- ప్రజలు / పంచాయితీలు రూ. 12,50,000/- లు విరాళము చెల్లించినవి.

ఇరిగేషన్ కెనాల్స్

యీ జిల్లాలో పెద్ద మరియు మధ్యతరగతి ఇరిగేషన్ కాలువలు 4 రకములుగా నువ్వవి. కృష్ణాబ్యారేజి, పాలేరు, నాగార్జునసాగర్ కాలువలు, యీ కాలువలక్రింద మొత్తం 8,70,412 ఎకరాలు సాగులోవున్నది. అందు 6,63,461 ఎకరాలు సారవా మరియు 2,06,950 ఎకరాలు దాళవా సాగులో నున్నది.

అన్ని తరహా ఇరికేషనుల క్రింద 259 వనరులు కలవు. 134800 ఎకరాలు యీ 269 వనరులవల్ల సాగు కాబడుచున్నది. ఇవి కాకుండా పంచాయితీ సమితుల యాజమాన్యంలో 813 చిన్న నీటి తరహా వనరుల 61409.44 ఎకరాలు సాగు కాబడుచున్నది.

మధ్యాహ్నంభోజన పథకము

1982-83 సం॥లో యీ పథకము అమలు చేయుటకు రు. 55.00 లక్షలు విడుదల చేయబడినవి. యీ పథకము 2578 ప్రాథమిక పాఠశాలలలో అమలు చేయబడుతున్నది. 326, 669 విద్యార్థులు లబ్ది పొందుతున్నారు. అందు 41, 156 మంది హరిజనులు లబ్ది పొందుతున్నారు. 7,809మంది షెడ్యూలు తెగలివారు లబ్ది పొందిరి.

హరిజనులకు యిండ్ల స్థలములు

1983-84 సం॥లో రు. 56.50 లక్షలు ప్రభుత్వము వారు విడుదలచేసిరి. యీ మొత్తము రెవిన్యూ డివిజనర్ ఆఫీసర్లు, తహసీల్దారులకు పంపకము చేయడమైనది.

బలహీన వర్గములకు యిండ్ల స్థలములు

1982-83 సం॥లో ఒక్కొక్క ప్లాటు రూ. 30/-లు చొప్పున 5,666 ప్లాటులు మెరక చేయబడినవి. 1989-84 సం॥లో 6506 ప్లాటులు మెరక చేయుటకు ప్రతిపాదనలు మంజూరు చేయడమైనది.

రోడ్లు, గ్రామీణ రహదార్లు

జిల్లా పరిషత్ యాజమాన్యంలో 1614.207 కి. మీ. పొడవుగల రోడ్లు గలవు. అలాగే పంచాయితీ సమితుల యాజమాన్యంలో 1246.550 కి. మీ. పొడవుగల రోడ్లు గలవు.

13.20 పైసల నిధులు

1982-83 సం॥లో యీ పద్దుక్రింద రూ. 4,84,000 వుండగా 11 పనులు చేపట్టబడి రూ. 2,76,000 లు ఖర్చు చేయడమైనది.

సెంట్రల్ బోర్డు ఫండు

జిల్లా పరిషత్ 4 మరియు 5 స్థాయీ సంఘము ది. 29-4-83 తేదీ సమావేశములో 19 రహదారి పనులు, ఒక భవనము, రు. 5,11-70 లక్షల అంచనా మేరకు యీ

పద్దు క్రింద చేపట్టుటకు ప్రభుత్వమువారి ఆమోదము కొరకు ప్రతిపాదనలు చేయడ మైనది.

తనీప వనరుల పథకము

ది. 29-4-83 న జిల్లాపరిషత్ నాలుగు 4, మరియు 5 స్థాయీ సంఘముల సమావేశములో రు. 61.40 లక్షల అంచనా మేరకు 26 రహదార్లు రు. 2.00 లక్షల అంచనా మేరకు ఒకవంతెన మంజూరు చేయడమైనది.

కృష్ణాజిల్లా పరిషత్ వారిచే లేపాక్షి పుస్తకముల కొనుగోలు సరఫరా

1980-81 సంవత్సరము నోటు పుస్తకములు విద్యార్థులకు సరసమైన ధరలకు మార్కెట్‌లో లభ్యంకావడం దుర్లభమైనప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయితీ రాజ్ (ప్రోగ్రామ్స్) డిపార్టుమెంటువారు తమ జి. వో. యం. యస్. నెం. 321 తేదీ 9-6-1980 ప్రకారం లేపాక్షి నోటు పుస్తకములు, ఆంధ్రప్రదేశ్ స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ వారినుండి కొనుగోలుచేసి లాభ-నష్టములు లేని పద్ధతిపై కంట్రోలు ధరకు పుస్తకములు సరఫరాచేసే బాధ్యతను జిల్లా పరిషత్ లకు అప్పగించడమైనది.

యీ జటిలసమస్యను నిర్ణీతకాలములో ఎదుర్కొని యీ క్రిందచూపిన విధముగా కృష్ణాజిల్లా పరిషత్ వారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ శాఖ విజయవాడ వారి సహకారంతో నోటు పుస్తకములు కొనుగోలు చేసి జిల్లాలోని ప్రాథమిక ఉన్నత, పాఠశాల విద్యార్థులకు కంట్రోలు ధరలకు పాఠశాలలలో విక్రయించుటకు ఏర్పాటు చేయబడినది.

1983-84 సం॥ విజయవాడ స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ వారి సహకారంతో నోటుపుస్తకాలుకొని బ్లాకుస్థాయీ విక్రయ కేంద్రములు, పరిషదున్నత పాఠశాలలందు విక్రయ కేంద్రములు యేర్పాటు చేసి అన్ని పాఠశాలల వారికి విద్యార్థులకు కంట్రోలు ధర లేక లేపాక్షి నోటు పుస్తకములు విద్యాసంవత్సర ప్రారంభ దినము నుండి అనగా 1-6-1983 నుండి అందజేయుటకు చర్యలు గైకొనబడు చున్నవి.

✻

"నర్తకుని నాట్యాలు గాయకుని గానాలు
వాదకుని వాద్యాలు శిల్పకుని శిల్పాలు
చిత్రకుని చిత్రాలు అంగనల అందాలు
కందర్ప కయ్యాలు కవిరాజ కావ్యాలు
కర్షకా నీ కణ్ణు కదలినన్నాళ్ళే"

— కాళోజీ నారాయణరావు

Cables & Grams : "SOLTOC"
Codes : BENTLEY'S

Phones-Office : 3069 & 2277
Res : 3177 & 2395

Southern Leaf Tobacco Company

LEAF TOBACCO EXPORTERS

ONGOLE-528001

Prakasam Dist., S. India.

ఋషితుల్యుడు
మన నాయకుడు - ఎన్. టి. ఆర్.

గోవాడ మల్లిఖార్జునరావు, ఎం.ఎల్.ఏ.
నిడుమోలు నియోజకవర్గం, కృష్ణాజిల్లా

మహా విప్లవాన్ని తెలుగు ప్రజల గుండెలలో రగిలించి అతి స్వల్పకాలంలో మనరాష్ట్ర ముఖ్యమంత్రి అయిన ఎన్. టి. ఆర్. ను గురించి ఎంత చెప్పినా తక్కువే.

తెలుగుజాతి సంస్కృతి ఆన్మాన్యత్యం ప్రపంచ నాలుగు చెరుగులా ధ్వనింప జేసిన కారణజన్ముడు మన శ్రీ ఎన్. టి. ఆర్. ఆమహానాయకుని బాటలో అడుగులు వేసుకుంటు నడవటం నా అదృష్టంగా భావించే నేను యిప్పటి నా రాజకీయ, జీవిత సువర్ణ ఘడియల్లో వున్నట్లు కలకాలం భావించుకుంటూ వుంటాను. నేనే కాదు, శ్రీ రామారావు గారి తొమ్మిది నెలల విప్లవంలో భాగస్వామి అయిన నా నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ అటువంటి అదృష్టవంతులే. రాజకీయ గాడాంధకారంలో మునిగిపోయిన నా నియోజకవర్గపు ప్రజలకు వెలుగుచూపి, నా జీవితాశయాన్ని నెరవేర్చుకోవటానికి ఆవిర్భవించిన మహా జ్యోతి మన తెలుగుదేశం పార్టీ. రాజకీయ స్వాతంత్ర్యానికి నోచుకోక కొట్టుమిట్టాడుతున్న నా నియోజకవర్గం ప్రజలకు సేవచేసే మహద్భాగ్యాన్ని కల్పించిన నందమూరి తారక రాముని నాతరపున, నానియోజకవర్గం ప్రజల తరపున నివాళులర్పించు కుంటున్నాను.

నా నియోజకవర్గానికి రాజకీయ స్వాతంత్ర్యం, న్యాయం కావాలని జాతీయ పార్టీలతో పోరాడిననేను తెలుగు దేశం ప్రాంతీయపార్టీ తరపున పోటీ చేసి గెలుచుటయేగాక, తెలుగుదేశం పార్టీ అధికారపార్టీ అయినందుకు [నాజన్మ ధన్యమైనట్టు భావిస్తున్నాను] యిందుకు నా వ్యక్తిగత సంతోషాన్ని వ్యక్తం చేసుకుంటున్నాను. యిట్టి మహత్తర అవకాశక కల్పించి శ్రీ నందమూరి తారక రామారావుగారికి నాధన్యవాదములు, యిది నా జీవితములో మరువరాని మనోహర సంఘటన.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలలోనే తెలుగుజాతికి పట్టిన, ఆమాటకొస్తే జాతినే పట్టి పీడిస్తున్న అవినీతిమీద తన యుద్ధాన్ని ప్రకటించి సమూలంగా దాని నిర్మూలనకు నడుంకట్టటం ప్రతివారూ గ్రహించ దగిన విషయం.

అవినీతిపరులపై ప్రభుత్వ చర్యలు, విద్యా విధానములో కాపిటేషన్ ఫీజు రద్దు, గవర్నమెంటు డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసుకు సున్నా, అక్రమ నిల్వదారులపై ధ్వజం వంటి అనేక మహత్తర కార్యక్రమాలు రామారావు గారి పరిపాలనా దక్షతకు నిదర్శనాలు. త్రాగే నీటికోసం, తెలుగు గంగ పథకం యీ మహానుభావుని ఉదారతకు ప్రతీక.

అహరహం తెలుగు జాతి సేవకోసం తపించిపోతున్న యీ ఋషిపుంగవుని జీవితం, వెన్నెలకంటె చల్లగా మల్లెలకంటె తెల్లగా కలకాలం వర్ధిల్లాలని నిండు మనస్సుతో కోరుకొంటున్నాను.

★

తెలుగుదేశం మహానాడు

విజయవాడ

★

"తెలుగు వెలుగు"

గౌ॥ ఎన్. టి. రామారావుగారికి

పుష్పాంజలి

★

తుమ్మల వెంకట కృష్ణారావు
(మహాసభల ఆహ్వానసంఘ అధ్యక్షుడు)

ఫోన్స్ : { ఇల్లు : 63232
ఆఫీసు : 77766

With the best compliments from

Phones : Office 38, Resi. 57

South Indian Leaf Tobacco Company

TOBACCO DEALERS & EXPORTERS

SEETHARAMPURAM

MADDIPADU – Ongole Taulk – Prakasam Dt. (A. P.)

Managing Partners :

Abburi Singaiah – K. Venkateswarlu

With Best Compliments from :

PHONES Office : 2457
Res. : 2348

B. V. S. Picture Palace

ONGOLE - 523 001

Mg. Partner : B. BALAIAH

శుభాకాంక్షలతో

ది గుంటూరు జిల్లా
కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్., తెనాలి.

సెంట్రల్ ఆఫీసు - తెనాలి

స్థాపితం : 1911 ఫోన్స్ : 70, 70 ఎ

బ్రాంచీలు

1) తెనాలి, 2) గుంటూరు, 3) రేపల్లె, 4) బాపట్ల, 5) పొన్నూరు, 6) మంగళగిరి, 7) అమరావతి 8) నరసరావుపేట, 9) సత్తెనపల్లి, 10) గురజాల, 11) వినుకొండ, 12) చిలకలూరిపేట, 13) మాచర్ల, 14) పిడుగురాళ్ల, 15) ప్రత్తిపాడు, 16) పెదకూరపాడు, 17) క్రోసూరు, 18) చెరుకుపల్లి, 19) దుగ్గిరాల, 20) ఇందిరా టౌన్ బ్రాంచి-తెనాలి.

ది. 31-3-1983 నాటి

బ్యాంకు ఆర్థిక పరిస్థితి

			లక్షలలో
1.	అనుమతించబడిన వాటా ధనము	రు.	500,00,000
2.	చెల్లించిన వాటా ధనము	రు.	227,48,000
3.	డిపాజిట్లు	రు.	630,15,000
4.	క్షేమ నిధి మరియు ఇతర నిధులు	రు.	89,94,000
5.	స్టేట్ కో ఆపరేటివు బ్యాంక్ ఋణములు	రు	610,97,000
6.	వ్యాపార ధనము	రు.	1560,54,000
7.	పెట్టుబడులు	రు.	239,88,000
8.	సంఘములకు అప్పులు	రు.	1266,54,000
0.	నికర లాభము (81-82)	రు.	14,61,000

ప్రతి డిపాజిట్టుకూ రు. 90,000/- వరకు డిపాజిట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ వారి రక్షణ కలదు.

షెడ్యూల్డ్ మరియు నేషనలైజ్డ్ బ్యాంకులకంటె అధిక వడ్డీ ఇవ్వబడును.

మీరు పొదుపు చేసిన సొమ్ము వ్యవసాయోత్పత్తికి, చేనేత మరియు పాడిపరిశ్రమాభివృద్ధికి, స్వయం ఉపాధికల్పనకు వినియోగపడుతుంది.

చలమలశెట్టి నాగేశ్వరరావు, B. Com., HDC.
జనరల్ మేనేజరు.

నూతలపాటి హనుమంతరావు
అధ్యక్షులు.

With best compliments from :

Cable : "SHIPPING"
Telex : 0491-204 DSN IN

Phones : Off : 3345 PBX. Lines
4969
Res : 4379

D. S. NARAYANA & CO.,

(Estd. 1923)

STEAMER AGENTS & FREIGHT BROKERS

Post Box No. 20

KAKINADA-533001

AGENTS FOR

1. Blacksea Shipping Co., Odessa (USSR)
2. United Liner Agencies of India Pvt. Ltd., Madras
3. Scandinevian Joint Service, Oslo.

Charterers Agents :

M/s. European Grain & Shipping Ltd., London.

With best compliments from :

ASHOK INTERNATIONAL

CLEARING, FORWARDING, WAREHOUSING AND STEAMER AGENTS

Handling Tea, Tobacco,
Cigarettes, Rice, HPSGroundnut Kernals
and General Cargos to Russian and other Ports

★

Receivers Agents to
A. P. State Trading Corporation Ltd.,
Hyderabad for Imported Cement

42-6-14, Commercial Road, KAKINADA-533 007

PHONES : Off. : 3999 & 4115, Res. : 4447 & 4934, Godn. : 4503

With the best compliments from :

Laxmi Oil Mills Private Limited

(Manufacturers & Exporters of Rice Bran Oil & Rice Bran Extractions)

FACTORY & REGISTERED OFFICE :

4/198, Draksharama Road, YANAM-533 464

(Pondicherry State)

Telephones : Offi. 57 & 58 Res. 80

BRANCH OFFICE :

KAKINADA-533 001, (Andhra Pradesh)

Telephones : Offi. 4782 Res. 4783

With best Compliments from :

PHONE : Maddipadu 59

Muthu (India) Private Limited

TOBACCO EXPORTERS

Head Office :

A1 263, Safdarjung Enclave
NEW DELHI

Branch Office :

SEETHARAMAPURAM
Maddipadu Post, Ongole Tq.
PRAKASAM Dt. A. P.

1) S. R. VENKATACHALAM — CHAIRMAN
2) MADALA JANAKIRAM — MANAGING DIRECTOR
3) S. RAMAMIRTHAM — DIRECTOR
4) R. VIVEKNATHAN — ,,
5) Mrs. R. MUTHU — ,,
6) Mrs. D. NAGALAKSHMI — ,,
7) M. VENKATARAO — MANAGER

With best compliments from :



Grams : SREE DURGA Phone : 4 2 7 1 (7 Lines)

HOTEL SREE DURGA

(AIR CONDITIONED)

Boarding and Lodging

★

Pushkar Ghat, RAJAHMUNDRY - 533 101

With best compliments from :

The Ceramic Manufacturers' Association

RAJAHMUNDRY

PRESIDENT :
Sri Katari Nagamaneswara Rao

SECRETARY :
Sri Barlapudi Raveendra Kumar

MEMBERS

1. Ajantha Ceramics & Refractories
2. Balakrishna Ceramics & Refractories
3. Bhaskara Ceramic Industries
4. Bhavani Ceramic Industries
5. Bharati Ceramics & Refractories
6. Decent Potteries
7. Jaya Durga Ceramic Industries
8. Krishna Ceramics & Refractories
9. Kiran Priya Ceramic Industries
10. Katari Ceramic Industries
11. Katari Refractories
12. Khandelwal Mineral Industries
13. Lakshminarayana Potteries & Refractories
14. Mahesha Ceramics & Refractories
15. Nagarjuna Ceramic Industries
16. Rajya Lakshmi Potteries
17. Shree Ceramics
18. Sri Lakshmi Potteries
19. Sri Ravi Ceramic Industries
20. Saroja Ceramic Industries
21. Sri Malleswara Ceramic Industries
22. Sri Ramakrishna Ceramics & Refractories
23. Tirumala Ceramic Industries
24. Veeranjaneya Ceramic Industries
25. Venkateswara Ceramics & Refractories
26. Aruna Ceramics & Tower Packings
27. Anuradha Ceramics
28. Padma Ceramics
29. Sri Rama Mohan Ceramics
30. Sree Raw Material Servicing Centre.

With the best compliments from

Phone No. 3377

Urvasi & Menaka Theatres

AIR CONDITIONED

RAJAHMUNDRY

Mg. Partner : **R. Venkateswara Rao**

With best compliments :

ALIMCHAND TOPANDAS OIL INDUSTRIES PVT. LTD.,

Leading Manufacturers & Exporters of Groundnut Extraction & C. S. Extraction
'ATOM' Double Refined Groundnut Oil
'VIKAS' Refined Solvent Extracted G. N. Oil
Factory : Alur Road, P. B. No. 46, ADONI-518 301, A. P. Pbones : 354 & 221
Regd. Office : 205, Rewa Chambers, 2nd Floor, 31, New Marine Lines,
BOMBAY - 20, Phones : 311036 & 311022

With Best Compliments from :

Messrs. Alapati Rangaiah

LEAF TOBACCO DEALERS & EXPORTERS
THROVAGUNTA, **ONGOLE** Andhra Pradesh, (S. India)
Phone Off. : 2686, 2838 Res. : 2514, 2786


హైదరాబాదులో విజయవంతముగా
ప్రదర్శింపబడుతున్న
425 వ రోజు
ఇంట్లో రామయ్య
వీధిలో కృష్ణయ్య
అతి త్వరలో హిందీలో
ఘర్ మే రామ్-గల్లీమే కిషన్ పేరుతో
చిత్ర నిర్మాణం
ప్రారంభం
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
త్వరలో
విడుదలకు
సిద్ధముగా ఉన్న
మా నూతన చిత్రం
హైదరాబాద్
విజయవాడ
విశాఖపట్నం కేంద్రాలలో
225 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తరంగిణి
రంగుల చిత్రం
కోడి రామకృష్ణ
త్రివేణి
సంగమం
నిర్మాత కె.రాఘవ
సంగీతం: జె.వి.రాఘవులు
ఎడిటింగ్: కె.బాలు
గేవా కలర్
లక్ష్మీ ఫిలింస్

మొదటి మహానాడు అధ్యక్షుని ప్రసంగం

మొదటి మహానాడులో స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

"వినదగు నెవ్వరుచెప్పిన...."



తిరుపతి మహానాడు 'జనవాహిని' 28-5-82

WHAT DO THEY SAY!?

[Comments made by leading Journalists and Political Writers do enables us to analyse ourselves. Tbey also enable the people to think of our actions.

Here are some comments that we have come across during the last few months.]

— EDITOR

Mr. S. Rajappa "Like a single pebble shattering a wind screen of toughened glass, Mr. Rama Rao, from a single point of contact through the ballot box, had fuctioned at a thousond fissures the Congress (I) edifice..........Mr. Rama Rao wbose apocalyptic vision of saving self respect of Telugu people, badly bruised by the Delhi "Power brokers" and self seeking Congress (I) satraps, whicb made him give up his lucrative career in films and plunge into politics with zeal of "an Avatar born to restore Dharma," had enabled his Telugu Desam to form the next Government in Andhra Pradesh."

— The Statesman 7-1-1983

★ ★ ★

Mr. Haresh Khare : "The vibrations of the NTR cyclone would be felt much beyond the Telugu Land. The political system should now recover its lost balance Federalism has been given the much needed shot in the arm; the Judiciary should find it easiar to resist encroachments upon its independence and integreity, honest bureaucrats would feel emboldened to stand up to unscrupuleus political leaders in State Capitals and, lastly, the common man's alienation should abate a bit. Above all, the principle of accountability - these proven corrupt or incompetent must go - has been partly restored in the Indian political system.

— Hindustan Times 10-1-1983

★ ★ ★

Mr. Upendra Vajpeyi "........a party which had taken birth Bardly nine months ago with a screen hero as its president swept the polls. Mrs. Gandhi's description of Nandamuri Taraka Rama Rao (NTR) as a "Joke", was summarily dismissed by the people who had played a vital role in bringing her back to the seat of authority at New Delhi within three years of her being thrown out in 1977".

— Free Press Journal 12-1-1983

★ ★ ★

Mr. N. C. Menon "Caught between a corrupt and brickering administration and the absence of a viable opposition alternative, the people gravitated towards the unknown and untested but beautifully packaged Telugu Desam. The name had connotations of regional pride and the extra clean immage of founder movie idol N. T. Rama Rao was an added point in its favours NTR made concrete, specific promises involving tangible and immediate benefits for the people."

— Hindustan Times 12-1-1983

★ ★ ★

Mr. V. Hanumantha Rao "There is welcome relief in the State from the thirty years old congress rule. The assurances of Chief Minister N. T. Rama Rao that he will put down corruption and cleanse the administration have raised hopes among the common people. Even if he succeeds to this extent, it will mean opening a new chapter in the history of the State."

— Economic Times 17-1-1983

★ ★ ★

Mr. Suman Dubedy "NTR's message is direct, and aimed at the Telugu heart. He speaks of the persistence of poverty in spite of nearly four decades of independence, of Telugu honour which is trampled upon because Delhi appoints and topples Chief Ministers at will, of the Telugu language and its neglect, of the need to give property rights to women, of inflation, costly fees which deny poor people education and medical help."

— India Today : January 15, 1983

* * *

Mr. Cho Ramaswamy "This man from Andhra Pradesh has given the fright of her life to Mrs. Gandhi, the proud mother of Sanjay Gandhi (formerly daughter of Jawaharlal Nehru.)

NTR is a symptom, and by brushing him aside, we would only be allowing the disease called degradation to spread."

— Sunday : January 16-22, 1983

* * *

"No single politician in India has, in recent years, been able to match the crowd-pulling charisma of Prime Minister Indira Gandhi. Nandamuri Taraka Rama Rao, 60, a film star-turned - politician and leader of nine-month-old party in Andhra Pradesh State, may have become the first to break that monopoly."

— Asiaweek : January 21, 1983.

* * *

Mr. P. S. Sundaram "In bundling the Congress (I) out of office in Andhra Pradesh the Telugu people have unmistakably dispelled the notion that they are ever bonded to Indiramen or the Nehru family............what hurt the sentiments of the Telugus most Was the contemptuons mannet in which the Prime Minister devalued, the office of the Chief Minister."

— Indian Express 21-1-1983

* * *

Mr. G. S. Reddy "The one - man demolition squad, N. T. Rama Rao, who ripped through the Congress (I) fortress in Andhra Pradesh and took over the reins of Administration as Chief Minister, is yet to find his bearings in his new real-life role. The 60 million people of the State are now looking forward to the promissed "Rama Rajya" an ideal state assured by N. T. Rama Rao."

— The Illustrated Weekly of India : January 30, 1983.

* * *

There is little doubt that he is a new star on the political horizon of the country and many believe he is a match to Mrs. Indira Gandhi."

— Deccan Chronicle 7-2-1983

* * *

Mr. Amarnath K. Menon "The new Andhra Pradesh Chief Minister, N. T. Rama Rao, is a man in a hurry. Unlike his slowfooted predecessors he has plunged into his new job at a brisk run. Since he took office on January 8, Rama Rao has been concerned with pushing through the populist measures he promised

— India Today : February 15, 1983

* * *

Mr. Ramoji Rao, Chief Editor of 'Eenadu

"Telugu Desam is the first political party in the country to refuse admission to defectors. The fledgling party started with an image that it stands for 'clean' politics in order to give a clean administration to the state which was its main slogan during the election campaign………"

— The Illustrated Weekly of India : February 20, 1983

* * *

Anita Pratap : "The hallmark of the Telugu Desam government is that it a very tangible Government, with clearly delineated priorities. Though it is only a matter of two months, NTR's most spectacular achievement has been the effective toning of the administration……Yet another creditable achievement is that in no time NTR has restored the perspective on the centre - state relations ……… As CM, the most striking thing about NTR is that he is a man capable of taking decisions."

— Sunday : March 20-26, 1983.

* * *

Mr. Kuldip Nayar Even NTR's critics say that there is less corruption since he took over………His faith is in the people, and there is no doubt that he has their support.

— Free Press Journal : 24-3-1983

* * *

Mr. S. Sahay, "Mr. Rama Rao can by no means be accused of non performance. There have been rapid-five decisions. Rice is now available at Rs. 2 a kilo to all those with an annual income of less than Rs. 6000…………there is a massive programme to construct, in two stages, 2,20,000 houses in 1983-84……The State Secretariat looks spick and span……The settlement of the Krishna water problem with Tamil Nadu is certainly a plus point…….'

— The Statesman : 22-4-1983

* * *

Mr. Inderjit "NTR's popularity has greatly grown since he assumed office as shown by my talk with a cross section of young and elderly people including detached observes belonging to various communities. Their views could be summed up as follows "NTR is doing well. We hope he will be allowed to continue his good work." - Person after person I met during my five day stay described Mr. Rama Rao as sincere, honest and incorruptible."

— Indian Express 3-5-1983

* * *

Mr. K. R. Sundar Rajan : Mr. Rama Rao has emerged as the seniormost partner in the southern enterprise and it is going to be very difficult for Mrs. Gandhi to win over "MGR."

— The Sunday Observer : May 8, 1983

* * *

NTR's transformation from a cine idol into a politician has been remarkable, He sbould now change into a Statesman.

— The Hindustan Times 14-1-1983

* * *

"Between a performer and a sincers man, the latter wins………NTR is no saint. He is a shrewd politician who sounds sincere - how sincere he is time alone will tell."

Miss Prabhadutt, (Commentator)

— The Hindustan Times, 4-2-83

WITH BEST COMPLIMENTS FROM :

THE EAST GODAVARI DISTRICT INDUSTRIAL CO-OPERATIVE SERVICING SOCIETY LIMITED

1) President : **Sri Barlapudi Raveendra Kumar**

2) Secretary : **Sri Katari Nagamaneswara Rao**

3) Treasurer : **Sri Ayodyala Syama Sunder**

4) Director : **Sri Kallepalli Somalingam**

5) Director : **Sri Karri Venkata Rao**



శ్రేయోరాజ్య చైతన్య రథం నూతన ప్రభుత్వ ప్రగతి పథం

— నాదెండ్ల భాస్కరరావు
ఆర్థిక మంత్రి

ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో చైతన్యవంతమైన రాష్ట్రం. భారత రాజ్యాంగ ఫెడరల్ విధానాన్ని అనుసరించి మన రాష్ట్రానికి ప్రత్యేక శాసనసభ, ప్రతిపత్తి వున్నాయి. అనాదిగ తెలుగునాట, తెలుగువారు భారతజాతికి జీవకర్రగ నిలిచి దేశ సమగ్ర ప్రగతికి, జాతీయ పునర్నిర్మాణానికి సాటిలేని కృషి చేశారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో - సాంఘిక సంస్కరణోద్యమాలలో తెలుగువారు ఎవరికీ తీసిపోని విధంగా జాతిని నడిపించారు. ప్రతి రాష్ట్రం సమర్థవంతంగా, స్వయంసమృద్ధంగా, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ప్రగతి సాధించినప్పుడే దేశం ముందుకు పోగలదనీ - అటువంటి రాష్ట్ర సమైక్య కృషికి భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు అవసరమని, ఉద్యమించి మొట్టమొదట భాషాప్రయుక్త రాష్ట్రంగా అవతరించిన పురోగామి ఆంధ్రప్రదేశ్.

1953 లో ఆంధ్రరాష్ట్రంగానూ, 1956 లో ఆంధ్రప్రదేశ్‌గానూ అవతరించిన మన రాష్ట్రం తనదంటూ ఒక ప్రత్యేక రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ పరిపాలనా కాలంలోకూడా తెలుగువారి కలలను పండించలేకపోయింది. రైతుకూలీ జనులకు రక్షణ కల్పించలేకపోయింది. వ్యావసాయిక, పారిశ్రామిక ప్రగతిలోని లక్ష్యాల దరికికూడా చేరలేకపోయింది. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, ఆశయసాధనకు అనుసరించవలసిన పలు నిర్మాణ కార్యక్రమాలూ నిర్లక్ష్యం చేయబడి రాష్ట్రేతర శక్తులు నడిపే రాజకీయ చదరంగంగా మారిపోయింది ఆంధ్రప్రదేశ్. ఈ పరిస్థితులు యీ దశాబ్ది తొలిభాగంలో పరాకాష్ట అందుకొని రాష్ట్ర ప్రజావళిని నైరాశ్యంలో ముంచి వేశాయి. నిరాశతో, నిస్పృహతో భవిష్యత్తుఎండిన మోడులా పగిలిన బీడులా కనిపిస్తున్న రోజులలో తెలుగు ప్రజల అవసరాలను గుర్తించి, తెలుగునాట బంగారు బాటలు వేయడానికి ఉత్తమ లక్ష్యాలతో - స్పష్టమైన, నిర్దుష్టమైన నిర్మాణ ప్రణాళికలతో తెలుగువారి ఆశాజ్యోతిగా "తెలుగుదేశం" పార్టీ ప్రియతమ నాయకులు శ్రీ నందమూరి తారకరామారావుగారి అధ్వర్యంలో అవతరించింది క్రిందటి సంవత్సరం.

పార్టీ అవతరించిన కొద్దికాలంలోనే 'తెలుగుదేశం' ప్రజలలో ఒక నూతన చైతన్యాన్ని చిగురింపజేసి, నూతన తేజాన్ని వెలిగించి కాంతికిరణంలా సాగిపోయింది. వారి ఆశలకు, నమ్మకానికి ప్రతీకంగా - ఈ సంవత్సరారంభంలో జరిగిన రాష్ట్ర ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించి సుస్థిర ప్రభుత్వంగా శ్రీ నందమూరి తారకరామారావుగారు ముఖ్యమంత్రిగా పరిపాలనను స్వీకరించింది. సంపూర్ణ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, తెలుగుజాతి సమగ్ర పురోగమనమే గమ్యంగా ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టి ప్రజల ఆశలకు రూపకల్పన కలిగించే రీతిలో అనేక ఆర్థిక, పరిపాలన, సాంఘిక, వ్యవసాయిక, పారిశ్రామిక సంస్కరణలు ప్రవేశపెట్టి 'ప్రగతిపథం'వైపు వేగంతో సాగిపోతున్నది తెలుగుదేశ ప్రభుత్వం.

నియంతృత్వ ధోరణులలోగాక ప్రజా విశ్వాసమే తన బలంగా - శ్రేయోరాజ్యస్థాపన తన లక్ష్యంగా పెట్టుకున్న మన నూతన ప్రభుత్వం ఆ లక్ష్యసాధనకూ అహరహమూ శ్రమిస్తున్నది. రాష్ట్ర సమగ్ర నిర్మాణానికి అవసరమైన ఆర్థిక నిధులను సమకూర్చుకుని, వాటిని విస్తృత సమాజాభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక పరిగణన, ప్రథమస్థానం కల్పించే నూతన ఆర్థిక విధానాన్ని రూపొందించింది. అయితే ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజాహిత కార్యక్రమాలనే చేపట్టుతున్నట్లు ప్రచారం చేయడం సూక్ష్మంగా పరిశీలిస్తే అది నిజంకాకపోవడం జరుగుతున్నది. నూతన ప్రభుత్వం అలాకాక ప్రజలందరకూ విస్పష్టంగా దర్శనీయమైన రీతిలో ఒకవైపు సామాజిక ప్రోత్సాహక చర్యలను గైకొంటూ - వేరొకవైపు వృధా ఖర్చును, అనవసర పరిపాలనా వ్యయాన్ని పూర్తిగా నిరోధించి ఆ వనరులను ప్రజాహిత కార్యక్రమాలకు మళ్ళించటం జరుగుతోంది. దీనికి ఉదాహరణగా నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినరోజున రాష్ట్ర రిజర్వు బ్యాంక్ అధిగ్రహణం 137 కోట్లు కాగా, రెండున్నర నెలలు గడిచేసరికి అది 12 కోట్లు మాత్రమే అయింది. ప్రజాధనం వినియోగంలోవున్న అన్ని ప్రభుత్వ శాఖలలోనూ, సంస్థలలోనూ అనవసర ఖర్చులు

జరుగకుండా నిధుల స్తంభనద్వారా, పొదుపు కార్యక్రమాల ద్వారా ధనాన్ని ఆదాచేసి ఆర్థిక పరిస్థితిని పరిరక్షించడం జరిగింది. రాజకీయ నాయకులకు పునరావాసం కల్పించే రీతిలో మాత్రమే ఏర్పడిన కార్పొరేషన్‌లను రద్దుచేసి వాటిలోని ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణకు తగుచర్యలు తీసుకోబడ్డాయి. పూర్వప్రభుత్వ రాష్ట్ర మంత్రుల సాలీనా ఖర్చు ఒక కోటి 30 లక్షలు కాగా, యిప్పుడది 20 లక్షలు మాత్రమే పరిమితం చేయబడింది. ఇంతకుపూర్వ మెప్పుడూ కనీవినీ యెరుగని రీతిలో మంత్రులు సంయమనాన్ని పాటించి అధికార ఆడంబరాలను, ప్రయాణ ఖర్చులను తగ్గించుకొని తమ సమయాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతోంది. ఈవిధమైన నిధుల స్తంభన, మాజీ శాసన సభ్యుల పింఛను రద్దు, పొదుపు కార్యక్రమాలు మొదలైన వాటిద్వారా ఇప్పటికే సుమారు 200 కోట్లు నూతనప్రభుత్వం ఆదా చూపించగలిగిందంటే ఆ ధనం వినియోగింపబడే ప్రజారంగాలు ఎంత ఉత్తేజం అవుతాయో మనం ఊహించుకోవచ్చు.

అయితే ప్రభుత్వ ఆశయాలు పూర్తిగా విజయవంతం కావడానికి ఎంతో కృషి, ఆర్థిక నిర్వహణ అవసరం. ఎంత ఫెడరల్ రాజ్యాంగమనుకున్నా మనదేశంలో కేంద్ర - రాష్ట్ర ఆర్థిక సంబంధాలు మార్గదర్శకంగా సూచింపబడ్డా నిర్దుష్టంగా నిర్ణయించబడలేదు. పెరుగుతున్న రాష్ట్ర ఆర్థిక అవసరాల దృష్ట్యా ఎక్కువ నిధుల కేటాయింపుకు ప్రయత్నిస్తున్నా - మన ఆర్థికావసరాలకు, వనరుల వినియోగానికి తగినన్ని నిధులు మనకు సమకూరడంలేదు. పెట్టుబడిదారీ వ్యవస్థనుంచి సామాజిక వ్యవస్థవైపు సాగిపోయే మన ఆర్థిక విధానం కేంద్ర విధానాల ప్రభావానికి లోనుగాక తప్పటం లేదు, పన్నుల పంపకం విధానంలో రాష్ట్రావసరాలకు తగినంత వాటా లభించడంలేదు. పొగాకు, పంచదార, వస్త్ర పరిశ్రమ మొదలైన వాటిపై వచ్చే కేంద్ర సుంకాలలో 40 శాతం మాత్రమే రాష్ట్రానికి లభిస్తున్నది. భారీ కర్మాగారాల, భారీ పరిశ్రమల ఏర్పాటు విషయంలోకూడా ఆశించినంత కేంద్ర సహాయం లభించకపోవడంవలన రాష్ట్ర ప్రగతికి యిబ్బంది కలుగుతున్నది.

ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, ఆరవ ప్రణాళిక చివరి సంవత్సరంలో వున్న మనం-నూతన ప్రభుత్వం యెంతో పట్టుదలతో నిర్ణయించిన ప్రగతి పథకాల సాధనకు కృషిచేయవలసి వస్తున్నది. ఏకోణంనుంచి చూసినా మనం చేయనున్న కృషి మారుమూల గ్రామంలోనే అతి బడుగువానివరకూ చేరే రీతిలో ప్రణాళికలు, పథకాలు రూపొందించడం జరిగింది.

1983-84 వ సంవత్సరానికి మొత్తం ప్రణాళికా పెట్టుబడి 826 కోట్లుకాగా - అందులో 59 శాతం అంటే 486 కోట్లు గ్రామీణాభివృద్ధికి, బడుగువర్గాల సహాయ కార్యక్రమాలకు కేటాయించడం జరిగింది.

రైతులే రాష్ట్రానికి వెన్నెముకగా వుండి ఆ రైతులు పండించే పంటల వల్లనే భారతదేశ ధాన్యాగారంగా పేరు పొందిన ఆంధ్రప్రదేశ్ పూర్తి గ్రామీణ వ్యవసాయక రాష్ట్రం. కనుకనే వ్యవసాయదారులకు చేయూతనిచ్చే చిన్నతరహా నీటి పారుదల పథకాలకు, సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు విస్తృతంగా నిధులు కేటాయించడం జరిగింది. చిన్నతరహా నీటి పథకాలకు 1982-83 సంవత్సరానికి 7.40 కోట్లు, 83-84 లో ,10 కోట్లు కేటాయించిన యీ రెండు సంవత్సరాలలో 18.250 హెక్టార్ల భూమికి నీటిపారుదల వసతులు కల్పించడానికి నిర్దేశించడం జరిగింది. అలాగే యీ రెండు సంవత్సరాలలో సమీకృత గ్రామీణాభివృద్ధికి 52.90 కోట్లు కేటాయించడం జరిగింది. అంతేకాక అనావృష్టి ప్రాంతాలకు యిప్పటికే అభివృద్ధి కార్యక్రమాల కోసం 83 కోట్ల రూపాయలు వివిధ జిల్లాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు తోడుగా రైతుకు గిట్టుబాటు ధర ఏర్పాటు, క్రిమి సంహారక మందులు, ఎరువులుపంపిణీ, వ్యవసాయ ఉత్పాదనల సమీకరణ, మార్కెటింగు, గిడ్డంగి సౌకర్యాలు విస్తృతంగా అందజేయడం జరిగింది.

వ్యవసాయికంగానేగాక గ్రామాల సమగ్ర అభివృద్ధికి, పోషకాహార, విద్యా, వైద్య సదుపాయములు కల్పించి పారిశుద్ధ పరిసరాలలో గ్రామాలు మనగలగాలనే సంకల్పంతో సాలుసరి ఆదాయం రూ. 6000 లు మించని అల్పాదాయవర్గాల వారికి ఒకలక్ష ఎనభై వేల ప్రత్యేక రేషన్‌కార్డుల మీద కిలో 2 రూపాయలకే 25 కేజీలదాకా బియ్యం అందించేందుకు 1983-84 సంవత్సరానికి 33 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది. జీవనానికి మూలాధారమైన మంచినీటి సరఫరా కోసం 1982-83 లో 1800 గ్రామాలకు 83-84 లో 3,887 గ్రామాలకు మొత్తం 58.38 కోట్ల రూపాయల ఖర్చుతో రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటుకు నిర్ణయం జరిగింది.

ఈనాడు వ్యవసాయాభివృద్ధికి విద్యుశ్ఛక్తి ఎంతగానో తోడ్పడుచున్నది. గొట్టపుదావులద్వారా నీటి పంపిణీ కోసం గ్రామీణ విద్యుదీకరణ పథకాలను యీ రెండు సంవత్సరాలకూ రూ. 42.34 కోట్లు కేటాయించి 1,11,000 వేల పంపుసెట్లకు విద్యుశ్ఛక్తి అందివ్వడానికి ప్రభుత్వం పూనుకుంది. రైతుల సంక్షేమం దృష్ట్యా ఒకయూనిట్ విద్యుదుత్పాదన ఖర్చు 50 పైసలు అయినా సాలీనా సుమారు రూ. 100 కోట్లు నష్టాన్ని భరించి వ్యవసాయ వినియోగదారులకు యూనిట్ 12 పైసలు మాత్రమే వసూలు చేసే పద్ధతిలో ఒక హెచ్. పి. కి 50 రూపాయలు మాత్రమే నిర్ణయించడం జరిగింది. నూటికి 75 శాతం మాత్రమే గ్రామాలు విద్యుదీకరణ అయివుండడంవల్ల మిగిలిన గ్రామాలకుకూడా విద్యుత్సరఫరా ఏర్పాటుచేసి, వ్యవసాయదారులకు గ్రామీణ ప్రజలకు తోడ్పడేందుకు నిర్ణయించింది, మన నూతన ప్రభుత్వం. 1982-83 లో 1600 గ్రామాలకు,

1983-84 లో 1000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కలిగింది. రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో 90 శాతం గ్రామాలు విద్యుచ్ఛక్తి సదుపాయం పొందేటట్లు పథకాలు రూపొందించబడ్డాయి.

వీటితోడుగా సమగ్ర గ్రామీణ ఆర్థిక నిర్వహణకు, రైతులకు ఆర్థిక సహకారానికి, ఉపాధి కల్పనావకాశాలకు బ్యాంకులను ఏర్పాటుచేసి రైతులకు ఋణసౌకర్యాలు కలిగిస్తున్నది. రాష్ట్రంలోని రైతాంగానికి 600 కోట్లు రూపాయలు ఋణసహాయం అవసరంకాగా, రూ. 400 కోట్లు మాత్రమే పలు బ్యాంకులు యివ్వగలుగుతున్నాయి. మన ప్రభుత్వం చేపట్టిన వివిధ నిర్మాణ, కార్యక్రమాలవలన ఈ లోటు పూర్తయి రైతు ఆత్మస్థయిర్యంతో నిలబడగల అవకాశం ఏర్పడుచున్నది.

బాపూజీ కలలుగన్న సమసమాజ స్థాపనకు అనేక యితర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను తెలుగుదేశ ప్రభుత్వం చేపట్టింది. ఇందుకు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలపై యిచ్చే కేటాయింపులను తగినంతగా పెంచడం జరిగింది. రానున్న రెండు సంవత్సరాలలో 525 సంక్షేమ హాస్టళ్ళ నిర్మాణానికి 4 కోట్లు, వృద్ధాప్య పింఛనులకు 13.1 కోట్లు, గిరిజన సంక్షేమానికి 13.28 కోట్లు. ఆర్థికంగా, యితరత్రా వెనుకబడినవారి సంక్షేమానికి 24 కోట్లు, విద్యాభివృద్ధికి 56.19 కోట్లు, పారిశ్రామికాభివృద్ధికి 18.18 కోట్లు, చిన్నతరహా నీటిపారుదలకు 17.40 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రత్యేకంగా గ్రామీణ ఉపాధికల్పనకు 10 కోట్లు. ఏ రూపేణా చూసినా 1983-84 సంవత్సరంలో రిజర్వు బ్యాంకునుండి అతిగ్రహణం లేకుండా రాష్ట్ర సాంఘిక సంక్షేమానికి 200 కోట్లు వినియోగించడానికి నిర్ణయించడం జరిగింది. తెలుగువారి చరిత్రలో యింత పెద్దఎత్తున సంక్షేమ నిధులకు కేటాయింపు జరగడం యిదే ప్రథమం.

మన రాష్ట్రాన్ని అనాదిగా పీడిస్తున్న జాడ్యాలలో ముఖ్యమైనది నిరక్షరాస్యత. తమ పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించడం మాట అటుంచి, వారికి తిండిపెట్టలేక పనిపాటల్లో ప్రవేశపెట్టి ఆ పనివారి సంపాదనమీద బ్రతుకుతున్న ఎన్నో పేదకుటుంబాలకు యితర పేదకుటుంబాలకు ఉపశమనం మధ్యాహ్న భోజన పథకం. బాలల సంక్షేమం దృష్టిలో వుంచుకొని రాష్ట్రంలోని వివిధ విద్యాలయాలలోని 80 లక్షలకు పైగా విద్యార్థులకు రాబోయే రెండు సంవత్సరాలలో 110.85 కోట్ల వినియోగంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

పెరుగుతున్న జనాభాతో పెరుగుతున్న సమస్య గృహవసతి. కనుకనే యీ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించడానికి కృతనిశ్చయంతో వుంది. నూతన ప్రభుత్వం. పేదలకు యిళ్ళస్థలాలు యివ్వడం కోసం ప్రైవేటు భూమిని సేకరించడానికి మొత్తం 22 కోట్లు కేటాయించడం, అందులో యిప్పటికే 11 కోట్లు విడుదల చేయటం జరిగింది. రానున్న రెండు సంవత్సరాలలో గృహనిర్మాణ కార్యక్రమాలకు 79.89 కోట్లు కేటాయించడమే కాక, అలా కట్టించియిచ్చే యిళ్ళ పక్కా నిర్మాణంలో జరగాలని ఒక్కొక్క యింటికి కనీస వ్యయం రూ. 6,000/- లు నిర్ణయించడం జరిగింది. ఈ పథకం క్రింద ప్రతి జిల్లాకు 10 వేల యిళ్ళ చొప్పున 2,30,000 యిళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించడం - ఆ లక్ష్యం మేరకు 56 కోట్లు యిప్పటికే విడుదల చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఉత్పత్తికి ఎంతో స్తోమత గల రాష్ట్రం. అయినా అనేక కారణాల వల్ల రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి అందించినంతగా జరుగలేదు. మన ఖనిజ, వ్యవసాయ సంపదలను ఉన్నత స్థాయి మేరకు వినియోగించుకొని పారిశ్రామిక పురోగతిని సాధించడానికి మన ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటోంది. విశాఖ ఉక్కు కర్మాగారపు పనిని త్వరితం చేయడానికి తగినన్ని నిధులు సమకూర్చడం కోసం కేంద్రంపై తగు వత్తిడి తీసుకు వచ్చింది. అంతేకాక ప్రతిపాదనల స్థాయి దాటి ముందుకుసాగి మంగళగిరి ప్రైల కర్మాగారం, కాకినాడ నాగార్జున ఎరువుల కర్మాగారం, గోదావరి ఎరువుల కర్మాగారాలను తొందరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంది.

ఇలా రాష్ట్ర విస్తృత ప్రగతికి చర్యలు తీసుకోవడమే కాకుండా సామాజికశ్రేయస్సు దృష్ట్యా స్త్రీలకు ఆస్తిలో సమానభాగాన్ని చట్టరీత్యా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు కేంద్ర అనుమతికి పంపింది. రాష్ట్రంలో ప్రప్రథమంగా స్త్రీల విద్యాభివృద్ధికి ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పింది. విద్యాలయాలతో అర్హులైన విద్యార్థులకు ప్రవేశం కల్పించడానికి సాంకేతిక కళాశాలలు వసూలు చేసే 'కాపిటేషన్' ఫీజులు రద్దుచేసింది. డాక్టర్లు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రులద్వారా యితోధికంగా రోగులకు సేవచేయడానికి అనువుగా ప్రైవేట్ ప్రాక్టీసు రద్దు చేసింది.

సమర్థవంతమైన పరిపాలన సన్మార్గంలో కొనసాగేందుకు. లంచగొండితనాన్ని నిర్మూలించి పరిశుద్ధమైన పరిపాలనకు వీలుగా అధికార దుర్వినియోగానికి పాటుబడ్డ అందరిని కఠినంగా శిక్షించింది. అలా శిక్షించడానికి చర్యలు తీసుకుంది.

పై కార్యక్రమాలను నిత్యం సమీక్షించి, చర్యలు గైకొనే నిమిత్తం మన ముఖ్యమంత్రి ప్రత్యేక 15 సూత్రాల కార్యక్రమాన్ని రూపొందించారు. అందరికీ మంచి నీరు, విద్యార్థులకు పోషకాహార పథకం, రెండు రూపాయలకు కిలో బియ్యం సరఫరా బలహీనవర్గాల అభివృద్ధి పథకాలు, బడుగు వర్గాలకు గృహ నిర్మాణం, పట్టణ పారిశుద్ధ్య కార్యక్రమాలు, గ్రామీణ పరిశ్రమాభివృద్ధి, వ్యవసాయ

వారలకు మధ్యతరహా పారుదల, గ్రామీణ విద్యుదీకరణ, పంపుసెట్లకు విద్యుత్తు యితర పథకాల ద్వారా వ్యవసాయ వారలకు సహాయం, ఎరువులు, క్రిమిసంహారక మందుల సరఫరా, స్వయం ఉపాధి పథకాల ద్వారా స్త్రీ సంక్షేమం, ప్రజా సమస్యా పరిష్కార చర్యలు, భూపంపక విధానం, గ్రామీణాభివృద్ధికి, కరువు, తుఫాను బాధితులకు సహాయ కార్యక్రమాలు, క్రీడలు, యువజన సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాల ప్రోత్సాహం, రిక్షాలాగే వారికి, చేనేత పనివారికి, మత్స్యపరిశ్రమలవారికి యితర బడుగువర్గాలకు సహాయం, తెలుగును ప్రభుత్వ భాషగా అన్ని స్థాయిలలోను అమలుజరపడంమన ముఖ్యమంత్రి గారి 15 సూత్రాల కార్యక్రమం ముఖ్య లక్ష్యాలు.

ఇంతటి బృహత్తర బాధ్యత పైన వేసుకున్న తెలుగుదేశం ఎంతో జాగరూకతతో, బాధ్యతతో వ్యవహరిస్తోంది. పెరుగుతున్న పెరుగుతున్న ధరలు, మారుతున్న ఆర్థిక ధోరణులను దృష్టిలో వుంచుకొని ప్రజల సంపూర్ణ సహకారాలతో లక్ష్యసాధనకు కృషిచేస్తున్నది. ప్రజలపై క్రొత్త పన్నులు విధించకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత యిచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని తెలుగుదేశ ప్రభుత్వం ఆశిస్తున్నది. ఆకాంక్షిస్తున్నది. ఆ నిరంతర నిర్మాణ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అర్థిస్తున్నది.

With best compliments from :

Phone : 2735 (Ongole Exchange)

Navabharat Tobacco Traders

TOBACCO DEALERS & EXPORTERS

THROVAGUNTA-523 262

(Via) ONGOLE, Prakasam Dist. (A.P.) India

Mg. Partner : **Pokuri Seshaiah**



బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి - హైదరాబాదు

జాతి సమైక్యతకు కులం, మతం అడ్డుకారాదు

ఆశతో అన్నకొరకు



ఎడ్లబండిపై రైతుబిడ్డ

రామన్నను చూస్తే ఆదివాసులకు పండుగ





మా కష్టాలు తీర్చునాయనా !

ఎందుకు బాబూ నీకీ అవస్థ ?

మహామనిషి మన రామారావు

— తాతినేని ప్రకాశరావు

గతంలో రాజకీయ అనుభవం లేని రామారావుగారు ఒక పార్టీ నిర్మాతగా రాజకీయాలలోనికి వచ్చేసరికి చాలా మంది ఆశ్చర్య పోయారు. పార్టీరాజకీయాలతో సంబంధం లేకపోయినా మొదటి నుండీ ఆయనలో సామాజిక స్పృహ వుంటూనే వచ్చిందని వీరు గమనించకపోవడమే యీ ఆశ్చర్యానికి కారణం. విద్యార్థిదశలోనే స్వాతంత్ర్యోద్యమాన్ని అభిమానిస్తూ, విప్లవనాయకులపట్ల ప్రత్యేక ఆశక్తి కలిగి వుండేవారు. దేశభక్తిపూరితమైన నాటకాలనేకం ఆయన ప్రదర్శించారు.

1947 లో ఆయనా, నేనూ ఒకేసారి సినీరంగంలోకి ప్రవేసించాం. ఆయన తొలిచిత్రం "మనదేశం" దానికి నేను సహాయ దర్శకుడిని. పాత్రస్వభావాన్ని మనసుకు పట్టించుకుని, లీనమై నటించడం ఆయన తరహా. "మన దేశం" లో పోలీసు ఉద్యోగిగా ఆయన లాఠీ చార్జీచేయాలి. నేను వలంటీరు దేశనాయకుడిగా పాల్గొన్న దృశ్యంలో మా మీద ఆయన లాఠీచార్జి నిజంగానే ప్రారంభించారు. దర్శకుడు ప్రసాద్‌గారు "కట్" అంటున్నా సాగింది లాఠీ చార్జి అదేమని డైరెక్టరుగారు అడిగితే పోలీసులు అలాగే ప్రవర్తిస్తారు సార్" అన్నారు. అది ఆయన స్వభావం.

అంతరంగిక మదనం నుండి నటనాశక్తిని పెంచుకున్న రామారావుగారు నేను తొలిగా దర్శకత్వం వహించిన "పల్లెటూరు" చిత్రంలో కథానాయకుడు. ముందుచూపుగల గ్రామీణ యువ నాయకుడిగా నటించడానికి ఆయన ఎంతో కృషిచేశారు. నాకు తెలుసు. అలాంటి పాత్రలు ఎన్నో వేయడం, ప్రతి సందర్భంలోనూ ఆ పాత్ర భావ, స్వభావాలను మననం చేసుకోవడం ఆయనలో సామాజిక ఆవేదన ఆవేశాలను పెంచింది. వాటి ప్రభావం యీ రోజు అయన ముద్ర వేసుకొని వున్నది.

సినీ కథానాయకుడుగా ఆయన ప్రజా హృదయాలను ఎప్పుడో దోచుకున్నారు. వేలాది తెలుగువారు బృందాలు, బృందాలుగా మదరాసులో ఆయన ఇంటికివచ్చి ఆయనను ఒక్కసారి చూడాలని వేచివుండడం నిత్యం కానవచ్చే దృశ్యం. ఇంతటి అపరాభిమానాన్ని తననుండి ఏమీ కోరకుండా ప్రదర్శిస్తున్న తోటి తెలుగుప్రజలకు తాను ఏదైనా చెయ్యాలనే కోరిక బలపడుతూ ఆయన రాజకీయాలలో ప్రవేశించేలాగా చేసింది.

తెలుగువారిలో సంకుచిత ప్రాంతీయ తత్వాలు పెరిగి సమైక్యతకే ప్రమాదం వచ్చినవేళ, అది తప్పని ఎలుగెత్తి చాటారాయన. తెలుగుజాతిలో తెలుగుతనం లోపిస్తున్న సమయంలో తెలుగుకొరకు పరితపించారాయన. ఆరుకోట్ల తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని ఢిల్లీ అధినేతలు అవమానించగా చూచి జాతిని మేల్కొల్పడానికి ఆయన కదలివచ్చారు. ఆవేదన, ఆవేశాలనుండి "తెలుగు దేశం" పుట్టింది. తెలుగునాడు నాలుగు చెరగులా తిరిగి చైతన్య రథయాత్రలో ప్రజలను కదిలించి వారికి నాయకుడు లేని లోటు తీర్చారు.

ఫ్రాంకో సైన్యాలు, స్పానిష్ ప్రజాదళాలతో తల పడిననాడు, ట్రెంచిలోనుండి గొంతెత్తి "మనమంతా సోదరులం. పరస్పర సంహారం ఎందుకు ? మనంమనం ఒకటైతే రక్తపాతం లేకుండా రాజ్యాన్ని మార్చగలమని" పాట పాడి సైనికులను ముగ్ధులనుచేసి, వారి ఆయుధాలు నేలమీద పడేలాగా చేసిన పాల్ రాబ్సన్ కళాకారుని మహత్తర శక్తికి గొప్పనిదర్శనం. సుప్రసిద్ధ కళాకారుడు చార్లీచాప్లిన్ తన కళాజీవితాన్ని ప్రపంచ ప్రజల శాంతి, సమైక్యతల కొరకు అంకితం చేశాడు. ఆయన అవిధంగా అరవై ఏండ్లు క్రితమే ఐరోపా, అమెరికా ఖండాల ప్రజలను గొప్పగా ప్రభావితం చేశాడు.

సినీ, నాటక రచయితలుగా, నటులుగా, వుండి తమిళనాడు ప్రజల చైతన్యానికి నాయకులైన వారి చరిత్ర మనం ఎరిగి వున్నదే.

అలాగే కళామూర్తియైన రామారావుగారు సాగించిన చైతన్యయాత్ర విజయయాత్రగామారి రాజ్యాన్నేమార్చింది.

విజయం నిజమేగాని రామారావుగారికి సిద్ధాంతం ఏమిటని ప్రశ్నించేవారు లేకపోలేదు. వారిని ఒక్కమాట ఆలోచించమని కోరుతున్నాను. పాల్‌రాబ్సన్, చార్లీచాప్లిన్ లకు ఏ సిద్ధాంతాలున్నాయి ? వారికీ యిజాలతో సంబంధం లేదు. కాని, వారిది మానవతా వాదం అట్టడుగు ప్రజల అభ్యున్నతిమే వారి ఆదర్శం. పీడిత, తాడిత ప్రజల శ్రేయస్సే వారికి గీటురాయి. రామారావుగారు గూడా అంతే. అత్యున్నత శిఖరాలనందుకున్న మాన వతా వాది ఆయన.

ఆయనకు అండగా, దండగా నిలిచి తెలుగు ప్రజల ప్రగతికితోడ్పడడం తెలుగుదేశం కార్యకర్తలుగా మన అందరి కనీస ధర్మం.

విప్లవ వీరుల కోవలో

'తెలుగు వెలుగు'

అక్కినేని కృష్ణారావు

(కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు)



చంద్రశేఖర్ అజాద్

భారతావని దాశ్యశృంఖలా బద్ధమైవున్న రోజులలో "దాస్యంతో పరమాన్నం తినేకంటే స్వేచ్ఛా రాజ్యంలో గంజినీళ్ళే" మేలని ఆలోచింపజేసే మానసిక పరిపక్వతను ప్రసాదించారు లాల్, బాల్, పాల్ త్రయం. (లాలాలజపతిరాయ్, బాల గంగాధర తిలక్, బి. పిన్. చంద్రపాల్) స్వాతంత్ర్య సమర శంఖారావాన్ని స్వేచ్ఛా జీవన సౌభాగ్య భావనలను భారతదేశంలో ప్రజలకు అందించారు. దేశభక్తి ప్రపూరితమైన వారి ప్రభుదాలతో ఉత్తేజితులై ఎందరో భారత వీర కిశోరాలు స్వాతంత్ర్యసమర యజ్ఞంలో సమిథ లయ్యారు.

భగత్‌సింగ్

ఆ కోవకు చెందిన విప్లవ సింహాలలో నేతాజీ, సర్దార్ భగత్‌సింగ్, చంద్రశేఖర్ అజాద్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు, అల్లూరి సీతారామరాజు. ప్రాతఃస్మరణీయులు. విద్యార్థిగా వుంటూ వారి త్యాగశీల చరిత్రలు చదివి ఎంతో ఉత్తేజం పొందేవాణ్ణి. ఆ రోజుల్లో నేను పుట్టి వుండలేదని మథన పడేవాణ్ని.

స్వాతంత్ర్యానంతరం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామన్న భ్రమనుండి తేరుకోవడానికి ఎక్కువ సమయం పట్టలేదు. రాజకీయ స్వాతంత్ర్యం లభించినా సమసమాజ సాధన గగన కుసుమంగానే మిగిలిపోయింది. అంగ్లేయుల పాలనే మేలనే నిరాశా నిస్పృహాలకు ప్రజలు లోనవుతూ వచ్చారు. నాయకుల స్థానే వినాయకులొచ్చారు. అవినీతి, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం, సంకుచిత కులమత తత్వాలు, కుట్రలు, కుతంత్రాలు రక్కసిలా పెరిగి 'దేశభక్తి'ని పురావస్తు ప్రదర్శనశాలకు నెట్టివేశాయి. "స్వాతంత్ర్యానంతరం ఎందుకు పుట్టానా ?" అనే ప్రశ్న చైతన్యం కలిగిన యువజనులలో రగుల సాగింది. స్వాతంత్ర్య సమర సంగ్రామంలో ఆనాటి విప్లవ కిశోరాలతోపాటు వీరమరణం పొందే అవకాశం ఎందుకు కలుగలేదా అని నేను చింతించే వాణ్ని.

నేతాజీ

జాతిని సరైన పంథాలో నడిపించే నాయకుడు లేడా అని వాపోతున్న తరుణంలో - పరిణిత సమయంలో - సంఘర్షణలో నుండి పుట్టుకు వచ్చారు. శ్రీ నందమూరి తారక రామారావుగారు.

ఆదర్శ నాయకునికోసం అర్రులు చాస్తున్ననాకు అన్న కొండంత ఆశా, బలమూ అందజేశారు. ఆయన నిస్వార్థ త్యాగశీలతా దేశభక్తి ప్రబోధాలూ నన్నమితంగా ఆకర్షించాయి. ఆనాటినుండి ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నాను.

కారణం —

ఆయనలో నాకు ఓ నేతాజీ కనిపించాడు.

ఆయనలో నాకు ఓ భగత్‌సింగ్ కనిపించాడు.

ఆయవలో నాకు ఓ ఆజాద్ కనిపించాడు.

ఆయనలో నాకు ఓ సీతారామరాజు దర్శనమిచ్చాడు.

ఆయనలో నాకు ఓ బాలచంద్రుడు కనిపించాడు.

ఆయనలో నాకు ఓ తాండ్ర పాపయ కనిపించాడు.

ఆయనలో నాకు ఓ వీరపాండ్య కట్టబ్రహ్మన కనిపింభాడు.

ఆయనలో నాకు ఓ "బెబ్బులి పులి" కనిపించింది.

ఆయనలో నాకు ఓ విప్లవరూపం కనిపించింది.

ఆయనలో నాకు సమ సమాజ స్వప్నం కనిపించింది.

ఆయనలో నాకు ఓ ఆశాజ్యోతి కనిపించింది.

ఆయనలో నాకు నా శ్వాస వినిపించింది.

ఆయన మార్గదర్శకత్వంలో తెలుగు యువత తమనుతాము దిద్దుకుంటుంది. తెలుగుదేశం కాంతి కిరణాలను భారతావని అంతటా తోరణాలుగా కడుతుంది. 'రామ'రాజ్యం తిరిగి భారతావనిలో వెలుస్తుంది. అందుకే ఆయన వ"దనీయులు!

With the best compliments from :

ELURU RETAIL MERCHANT & ICE FISH & LIE FISH EXPORTERS

ELURU

With best compliments from :

CABLE : EASTIND TELEX : 471-259 EITC IN

Phones : 20224
21443

EAST INDIA
TOBACCO COMPANY Ltd.,

LEAF TOBACCO EXPORTERS

Post Box No. 16

Mangalagiri Road, GUNTUR - 522 001 (India)

"జయంబు నిశ్చయంబురా"

చైతన్యరథం కదిలింది

" ఆత్మాభిమానం అంగడి సరుకుకాదు "



" మీ సేవలో నా జీవితం చరితార్థం చేసుకుంటాను "



వీరభద్రులై విక్రమించండి !



"వాగులు వంకలు నదీనదాలూ ఎడారులా మనకడ్డంకి—"

పదండి తోసుకు పదండి ముందుకు



రేపటి పౌరులకొరకే నేటి మహాపోరాటం.



అదిగో అన్నొస్తున్నాడు ?
ఆనందం తెస్తున్నాడు !!

చైతన్య యాత్రలో రామారావుగారు

రథంలో రెండూళ్ళమధ్య

స్నాన పానాదులన్నీ దారిప్రక్కనే

ప్రపంచ రికార్డును సృష్టించిన

'అన్న' జైత్రయాత్ర

— పి. ఉపేంద్ర

తరతరాల తెలుగుజాతి ఆత్మాభిమానం, ఆత్మగౌరవం దెబ్బతిని, సరియైన నాయకత్వం లోపించిన నిరాశామయ వాతావరణంలో, జాతిని మేల్కొల్పి గత వైభవ-ప్రాభవాలను జ్ఞాపకంచేసి, నిద్రాణమైన జాతిని వెన్నుతట్టి, జాగృత పరచి రక్తపాతంలేని ప్రశాంత విప్లవానికి ప్రేరణ నిచ్చి, పాంచజన్యం పూరించి, సమరాంగణంలో నిలబెట్టిన మహా నాయకుడు మన 'నందమూరి'.

తెలుగుజాతి సర్వతోముఖ వికాసానికై మేధావులకు, దేశభక్తులకు శ్రీ నందమూరి అందించిన పిలుపు నందుకుని ఢిల్లీలో నా ఉద్యోగానికి రాజీనామా యిచ్చి, రామారావుగారిని కలియడానికి వచ్చాను. ఆయన సమ్మోహనాశక్తికి అచ్చెరు వంది, ఆయనను నా 'అన్న'గా భావించడం ప్రారంభించాను.

తెలుగుజాతి పూర్వ వైభవ-ప్రాభవాలకు వారసులైన ఆరుకోట్ల ప్రజల సభ్యతాసంస్కృతుల్ని పరిరక్షించే పవిత్ర భావనతో పరువు-ప్రతిష్టలను నిలబెట్టి నైతిక, సాంఘిక, ఆర్థిక జీవనప్రమాణాలను పునరుద్ధరించడానికి తలయెత్తిన ఉత్తేజకర ప్రజా ఉద్యమ ఉత్తుంగ తరంగం "తెలుగు దేశం". అది కేవలం ఒక పార్టీ మాత్రమే కాదు. తెలుగు జాతి భవితవ్యానికి అది ఒకపిలుపు. అదిఒక మహోద్యమం! తెలుగుజాతిని సచేతనం గావించే తేజోకేతనం.

యావత్తు తెలుగుజాతి అన్న వెలిగించిన తెలుగు దీపంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎన్నోకలలుగన్నారు. తెలుగునేల నాలుగుచెరగులా చుట్టి సాటి సోదరుల, ఆడ పడచుల వెన్నుతట్టి జాతిపునరుజ్జీవనానికై సమరశంఖారావమై నిలచిన అన్న చైతన్య రథమెక్కి జైత్రయాత్ర ప్రారంభించారు.

అపూర్వ చైతన్యం

అన్న రానున్నారని తెలిసిన తమ్ముళ్ళు అన్ని పనులు మాని స్వాగత సత్కారాలలో మునిగిపోయారు. రైతులూ, కూలీలూ, ఆడపడచులూ, చిన్నపిల్లలూ, యువకులూ, కార్మికులూ అన్నిపనులూ వాయిదా వేసుకుని అన్న రాకకై ఎదురు చూడసాగారు.

తిలకం దిద్దేది కొందరయితే, వీరావేశంతో రక్తం చిమ్మించి, అన్న నుదుటన రక్తతిలకం దిద్దేవారు మరి కొందరు. పుట్టమీద, చెట్టుమీద, గట్టుమీద, మిట్టపైన, నేలా నింగీ ఏకం చేస్తూ జనార్ణవం ప్రతిచోటా చెలియలికట్టలు త్రెంచుకు రాసాగింది. నేలయీనింది, నింగివంగింది. వీర పాణం చేసే యువకిశోరుల సింహనాదాలు, నవ నాయకత్వాన్ని ఆహ్వానించే మంగళవాద్యాలు, గ్రామీణుల వీరంగాలూ, జానపద నృత్యాలు .... నాడు నాలుగు చెరగులా యివే దృశ్యాలు.

ఎన్నికలొచ్చాయి

తెలుగుజాతి ఆత్మగౌరవం నిలపాలని నందమూరి పూరించిన విప్లవ శంఖారావం తెలుగునాట, తెలుగునోట పాటగామారి ఢిల్లీ పాలకుల కంచుకోటకు ఘంటారావంగా చేరింది. అంతఃపురపు అతిరథ మహారథులంతా ఇంతలో ఎన్నికలన్నారు. ఊహించని పరిణామానికి ఉలిక్కి పడిన జనమంతా "అన్నా!" అన్నారు. కించిత్తుతొణకని స్థిర చిత్తంతో "నేనున్నా"నన్నారు మన నందమూరి.

బెబ్బులిపులిగా మారి జబ్బ చరిచారు. క్రాంతి రథం కదిలింది. తెలుగునాడు సంక్రాంతివైపు సాగింది. 'అన్న' ప్రబోధయాత్ర, సమీకరణ యాత్రగా మారింది. ధనాన్ని కాదని జనాన్ని ఆశ్రయించారు. గగనవిహారాన్ని కాదని జన సందోహన్ని చేరుకున్నారు. అన్నకోసం అన్నపానాదులు మానివేశారు జనం. తన జనంకోసం అన్నిటినీ త్యాగంచేసి వచ్చారు అన్న. తననింతవాడిని చేసిన తెలుగునేలకోసం తనేమయినా ఫరవాలేదన్నారు. జనం ఋణం యీ జన్మలోనే తీర్చుకోవాలన్నారు.

రథ నిర్మాణంలోనే వ్యూహరచన

ప్రచార రథనిర్మాణంలోనే శ్రీ నందమూరి ముందు చూపు, వ్యూహరచన కనిపిస్తాయి. తెలుగుదేశానికి పల్లెసీమలే పట్టుగొమ్మలని ఆయనకు తెలుసు. ఒక వంక నాగరికత విస్తరిస్తున్న రహదారులూ, విద్యుత్తూలేక గ్రామసీమలు అస్తవ్యస్తంగా వున్నాయన్న విషయం నందమూరికి బాగా తెలుసు. అందువల్లనే తెలుగునేల మారుమూలలకు సైతం చేరగల వాహనాన్ని ఆయన ఎన్నుకున్నారు. దీపాలులేని దీవుల్లాంటి గ్రామాలలో ప్రజలను చేరి, చూడడంకోసం తన వాహనంలోనే దీపాలు ఏర్పాటు చేసుకున్నారు. అభిమాన ధనమేగాని ఆర్థికవనరులులేని తన అభిమానులు వేదికలు నిర్మించలేరని తన వాహనాన్నే వేదికగా నిర్మించుకున్నారు.

ఊరూరా అవిశ్రాంతంగా తిరిగే యత్నంలో సుఖాలకు సలాంకొట్టి క్షణం కునికిపాటుకోసం కుర్చీమాత్రమే అమర్చుకున్నారు. సుశిక్షిత సైనిక వేషంలో కునుకుతీస్తున్నా "ఎన్. టి. ఆర్. జిందాబాద్" అనే అభిమానుల అనురాగ పూరిత నినాదాలకు ఉలిక్కిపడి కొదమసింగంలా ఎగిరి, ప్రచారరథ ఉపరిద్వారంనుండి పైకివచ్చి అలుపూ సొలుపూ తెలియని అమృతవదనంతో అభిమానుల జేజేలకు ప్రత్యభివాదాలు చేస్తూ రేయింబవళ్ళు పల్లె పల్లె నా తిరగగలిగిన సత్తా, సామర్థ్యం ఆయన సొత్తులు. ప్రచారరథమే ఆయన ఇల్లూ, వాకిలీ, విశ్రాంతిగదీ, భోజనశాలా, పూజామందిరమూ, పఠనాలయమూ, పత్రికా గోష్ఠిప్రాంగణమూ, దూరశ్రవణ యంత్రమూ, చాకిరేవూ, తాలింఖానా, ఆయన సర్వస్వమూ అదే. జాతీయ, అంతర్జాతీయ పత్రికా ప్రతినిధులు సయితం దాన్ని చూసి అబ్బురపడిపోయారు.

చేసింది యాత్ర – సృష్టించింది చరిత్ర

ప్రచార రథం చేసింది "యాత్ర". సృష్టించింది "చరిత్ర". పూరీజగన్నాథుని పవిత్ర రథంలా సర్వత్రా ఆబాలగోపాలాన్నీ అమితంగా ఆకర్షించింది.

ప్రచార రథంలో అన్నతోపాటువున్న మేమంతా అన్నచేసే పరామర్శతో, ఆప్యాయంగా చేసే పలకరింపుతో అలసట తెలియని నిత్యనూతనోత్సాహంతో అలసట మరచి ముందుకు సాగే వాళ్ళం. ఎంత అలసినా అన్నలో రవ్వంతయినా చిరాకు గోచరించేదికాదు. కేవలం రెండు రొట్టె ముక్కలు, గోరంత వెన్నతో రోజులూ, నెలలూ గడిపే అన్న మమ్మల్నందరినీ పేరుపేరునాపిలిచి "భోజనంచేశావా ?" అని పరామర్శించేవారు. ఏకారణం చేతనైనా ఎవరైనా ఆహారం తీసుకోలేదని తెలిస్తే ఆయన కోపమూ, బాధా కట్టలుతెగేవి.

ఆడపడుచుల ఆదరం

హారతులిచ్చి హారాలు వేసి టెంకాయలు కొట్టి ప్రవక్తను చూడడానికై వచ్చిన వారిలాగా జనం తొక్కిసలాడుతూవుంటే, అన్న విసిరిన హారాలకోసంఆడపడుచులలో పెనుగులాట ప్రారంభమయేది. వృద్ధమహిళలు ఆయనను చూసి జాలిపడుతూ "నీకెందుకు బాబూ! ఇంతశ్రమ? ఈ రొంపిలో అసలెందుకు దిగావు బాబూ?" అంటూ ఆవేదనతో బాధపడి అడిగేవారు. అశేష జన సందోహంలో "నా రాముడేడి? నా కృష్ణుడేడి ?" అంటూ అలమటించే అంధుల్నీ వృద్ధుల్నీ యువకులు మోసుకురాగా పొంగిపొరలే ఆనందాతిరేకంతో వారంతా అన్నను ఆప్యాయంగా నిమురుతూ జన్మ తరించినట్లుగా భావించేవారు. అన్న దానికి చలించిపోతూ కళ్ళతో ఆనందబాష్పాలు రాలుస్తూ "బ్రదర్! వాళ్ళబాగుకోసం మనం వెంటనే ఏదైనా చెయ్యాలి" అంటూ ఆవేదన చెందేవారు. బరువెక్కిన గుండెతో అన్న ఊరు విడిచి మరొక ఊరు వెళుతూవుంటే ఎంతచూసినా తనివి తీరని బాలలు, యువకులు, మహిళలు రథంవెంటపరుగులు తీస్తూ బృందావనం నుంచి మధురకు తరలిపోతున్న తమ కృష్ణునికై ఆరాటపడిన రేపల్లె వాసుల్లా అది కనుమరుగయ్యే వరకు వెంబడించేవారు.

అభిమానుల బరువుతో వేదికలు కూలినా, తోరణాలు కంఠానికి తగిలి గాయం చేసినా, ప్రచార రథం గోతుల్లో పడి తలకు గాయాలైనా కించిత్తు చలించేవారు కాదాయన. ఆయన అసాధారణ సహనం దైవప్రేరితమనిపించేది. అర్థరాత్రికి చెరువు ప్రక్కనో, కాలువ ప్రక్కనో, దారి ప్రక్కనో చేరి భద్రతలేని తావుల్లో భయంలేక విడిది చేసేవారు. ఆయన రథంలో కునికిపాట్లు పడుతూవుంటే అనుచరులందరం చాపలమీద నిద్రతీసేవాళ్ళం. కాలకృత్యాలన్నీ ఆరుబయటే తీర్చుకోగా మళ్ళీరథం సాగేది, సహచరులపై అన్నవేసే చతురోక్తులతో.

ఊపిరి సలపని పర్యటనతో దారిపొడుగునా అభిమానులు అడ్డంకులు సృష్టిస్తూ అన్నను కొద్దిక్షణాలు ప్రసంగించి వెళ్ళమని పట్టుబట్టేవారు. ఒంట్లో వోపిక, చేతిలో సమయం లేకపోయినా అన్న వారికోర్కెను మన్నించేవారు. ఫలితంగా ప్రసంగసభలకు ఆయన 72 గంటలు ఆలస్యంగా చేరినా జనం వోపికతో కదిలేవారు కాదు. చలిమంటలతో, చద్దిమూటలతో రోడ్లమీదా, బహిరంగప్రదేశాలలో జాగారం చేసేవారు. వోపికతో అన్న, ఆయన అభిమానులు పోటీ పడుతున్నారనిపించేది. ఉభయులకూ వోపిక తగ్గలేదు. సహనం వాడలేదు. ఏఊరు తిరిగినా అన్న అక్కడ వున్న గుడులూ, గోపురాలూ, చర్చిలూ, మసీదులూ అన్నీ దర్శించి వచ్చేవారు. ఏ మాత్రం అవకాశం దొరికినా హరిజన వాడల్లో సహపంక్తి భోజనాలు చేసేవారు. గిరిజన స్త్రీ, పురుషులు ఆయనతో కలిసి నృత్యం చేసేవారు ఆనంద పారవశ్యంతో. ఆయన జన ప్రియత్వం అలాంటిది.

తనను నమ్ముకున్న తమ్ముళ్ళ, చెల్లెళ్ళ కలలు నిజం చేయాలని ఆరోగ్య ప్రాణాలను సయితం లెక్కచేయక కేవలం మూడుమాసాల వ్యవధిలో 35 వేల కిలోమీటర్ల దూరాన్ని చుట్టి ప్రపంచ రికార్డు మార్చివేయగలిగారు. కళ్ళారా చూడగలిగిన వైనం కావడం వల్లనే కట్టుకథలుగా కొట్టిపారవేయక "గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డు" లో మహాద్భుతంగా భద్రపరుస్తున్నారు ప్రపంచ పత్రికా ప్రతినిధులు, చరిత్రకారులు ఆయన విచిత్ర పర్యటనా విశేషాలన్నీ.

పరిణిత వ్యక్తిత్వం

ఆనాటి సభల్లో పరిణతి చెందిన రాజకీయ వేత్తగా, ప్రభావితం చేయగలిగిన మహావక్తగా, అడిగిన ప్రశ్నలకు తడుముకోక జవాబులివ్వగలిగిన అపారవిజ్ఞానఖనిగా, సమ్మో

హనాశక్తిగా, స్థానిక సమస్యలనుండి అంతర్జాతీయ విషయాల వరకు కూలంకషజ్ఞానంతో శ్రీ నందమూరి చేసిన ప్రసంగాలకు విస్మయం చెందని వారెందరున్నారు ? ఆయన అకలంక దేశభక్తికి జోహర్లు అర్పించని వారెవరున్నారు ? చిత్తశుద్ధితో, త్యాగనిరతితో, రాష్ట్రాభిమానంతో, తెలుగు జాతి చరిత్రను తిరిగి రాయాలనే ఆయనతపనకు, తపస్సుకు కంట తడిపెట్టని తెలుగు సోదరులేలేరు. నందమూరి పసివాడు పసివాడిపోతున్నాడని ఎంతమంది తల్లులు తల్లడిల్లలేదు? ఎన్నికోట్ల గుండెలు నీరైపోలేదు? తెలుగుజాతి ఆత్మ గౌరవ పరిరక్షణా మహాయజ్ఞంలో ఆయన సమిధికాక తప్పదేమోనని ఎన్నికోట్ల కనులు చెమర్చలేదు ?

జీవన స్థాయిని మెరుగుపరచాలని, ఏ "యిజము" దిగుమతి చేసుకోవడం సాధ్యం కాదని ఆయన చేసిన వ్యాఖ్యలు మేధావులను సయితం ఆలోచింపజేశాయి. సమాజావగాహనపట్ల, జటిల సమస్యల పరిష్కారంలో ఆయనకు నిశిత పరిశీలన వుందని రుజువయ్యింది.

విజయసిద్ధి

అందువల్లనే తెలుగుజాతి అన్నకు పట్టంగట్టింది. అపారసంకల్పబలం ఉన్నందుకే అనతికాలంలోనే ఆరుకోట్ల తెలుగుప్రజల అధినేతగా ప్రపంచ చరిత్రలో ఏ నాయకుడు సాధించి ఎరుగని ఘనవిజయం సాధించారు.

ఆరుకోట్ల తెలుగు ప్రజల ఆశల బావుటాగా తెలుగు జాతి ప్రత్యేక ప్రతిపత్తిని చాటుతూ నేటి దేశనాయకుల యావద్భారత ప్రజల దృష్టినేగాక ప్రపంచ ప్రజల దృష్టిని గూడా ఆకట్టుకుంటున్నారు.

ఆయన కారణజన్ముడు. కార్యశీలి, ఆశావాది, మహోన్నతుడు, మానవతావాది. ఆయన చేతిలో తెలుగు జాతి భవిష్యత్తు ఉంది. అది భద్రంగా ఉంటుంది. అది ఆచంద్రతారార్కం ఆదర్శంగా ఉంటుంది. అందుకు తెలుగుజాతి చేయూత నివ్వాలి. త్యాగశీల తెలుగు యువత ఆయనకు అండగా నిలవాలి. జైత్రయాత్ర నిరాటంకంగా కొనసాగుతూనేఉంటుంది. ఇది ఆరంభం మాత్రమే.

"ఏవో కోరికలు బుర్రలో వుంచుకొని చేసే పనులున్నాయే, అవి 'కామ్యకర్మలు''. ఇలాంటి కర్మలను విడిచి పెట్టడమే సన్యాసం. చేసిన కర్మల ఫలితాన్ని విడిచిపెట్టడం త్యాగం. ఈ గీతాబోధ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు పూర్తిగా మనస్సుకు పట్టినట్టే కనిపిస్తోంది."

— ఆంధ్రప్రభ 17-4-1983

* * *

"మొత్తంమీద ఈ ఉప ఎన్నికల ఫలితాలు ఎన్.టి.ఆర్. ప్రభుత్వం పట్ల సామాన్యప్రజల్లో ఉన్న నమ్మకాన్ని సూచిస్తున్నాయి. అవినీతిని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలూ, కొన్ని అవకతవకలతోనైనా అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం; ఉగాది నుంచి రెండు రూపాయలకు కిలోబియ్యం అమ్మించే స్కీము వగైరా అమ్మ రాజ్యం కన్నా అన్న పాలనలో మేలు జరుగుతుందని స్థూలంగా జనం భావిస్తున్నట్లు విదితమవుతుంది."

— ఈనాడు 2-3-1983



గ్రామ రాజ్యమే 'రామ' రాజ్యం!

— వడ్డే శోభనాద్రీశ్వరరావు, B.Sc., B.E.

బ్రిటీషువారి రాకకుపూర్వం స్వయంపోషకత్వంతో వాసిల్లిన భారత గ్రామీణ వ్యవస్థ పరాయిపాలనలో కృంగి కృశించి అత్యంత దీనమైన స్థితికి చేరుకుంది. ఇంగ్లండులోని ప్రజలకు పని చూపించడంకోసము అక్కడ తయారయిన వస్తువులను ఇక్కడ అమ్మడానికి రూపొందించబడిన విధానమువలన ఎంతో ప్రసిద్ధి చెందిన భారతీయ కళలకు, పనితనానికీ, నైపుణ్యానికి గ్రహణం పట్టినట్లయింది. ఈ బ్రిటీషు వారి పీడ తొలిగితే తిరిగి గ్రామాలు సుసంపన్నం కాగలవని రైతులు, చేతివృత్తులవారు, వ్యవసాయ కూలీలు సత్వరంగా సాంఘిక, ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చునని గ్రామీణ ప్రజలు ఎన్నో కలలు గన్నారు. అందువలననే స్త్రీ-పురుష విచక్షణ లేకుండా మహాత్మా గాంధీ నాయకత్వాన స్వాతంత్ర్య పోరాట ప్రథమ శ్రేణిలో నిలబడి తెల్లదొరలతో తలపడ్డారు. కాని పరాయిపాలన పోయి స్వపరిపాలన వచ్చిన పిమ్మట సైతం మన గ్రామీణప్రజల బ్రతుకులలో అన్నీ గతుకులే మిగిలాయి. గాంధీజీ కలలుగన్న గ్రామీణ అభ్యున్నతికి తిలోదకాలిచ్చి తమ పొట్టలను నింపుకోవడమే ప్రధాన లక్ష్యముగా పెట్టుకున్న కాంగ్రెసు పాలకుల నిర్లక్ష్యవైఖరే దీనికి ప్రధాన కారణం. ఫలితంగా 5,75,936 గ్రామాలకుగాను 1,68,639 గ్రామాలకు మాత్రం మెటలు రోడ్లు ఏర్పరచబడ్డాయి. వేసవిలోమాత్రమే వెళ్ళగలిగిన సావకాశం 92,827 గ్రామాలకు మాత్రమేవుంది. అంటే యిప్పటికీ ఏవిధమైన ప్రయాణ సౌకర్యములేని యింకా 3,14,470 గ్రామాలు వున్నాయన్నమాట. సరిఅయిన రహదారి సౌకర్యమున్నప్పుడే వ్యవసాయ ఉత్పత్తులకు సరియైన ధరలు లభించి, ఎకరా దిగుబడులు పెరగటానికి, ఇతోధిక వ్యవసాయాభివృద్ధికి మార్గం సుగమం అవుతుంది. 1978 డిశంబరు 31 నాటికి దేశం మొత్తముమీద కేవలం 2,25,000 గ్రామాలకు మాత్రమే విద్యుత్ సౌకర్యం కల్పించబడింది. అంటే యింకనూ నూటికి గ్రామాలు గాఢాంధకారములో మ్రగ్గిపోతున్నాయి. త్రాగడానికి మంచినీటిని మూడు కిలోమీటర్ల దూరమునుంచి తెచ్చుకుంటున్న దౌర్భాగ్య పరిస్థితి వున్న గ్రామాలు యింకా లక్షలకొలది వున్నాయి.

టూత్‌బ్రష్ లాంటి చిన్న వస్తువునుండి ప్రతి పారిశ్రామిక ఉత్పత్తులన్నిటి ధరలనూ అది తయారు చేస్తున్న పారిశ్రామిక వేత్త నిర్ణయిస్తున్నాడు. కాని తన సర్వస్వం ధారపోసి ప్రజలకు తిండిగింజల నుండి అవసరమైన నిత్యావసర వ్యవసాయక ఉత్పత్తులను పండిస్తున్న రైతన్నకు మాత్రము తాను పండించే వాటిగిట్టుబాటు ధర కోసము బస్తీలలో వున్న కొద్దిమంది అధికారులు, రాజకీయ నాయకుల వైపు అర్రులు చాచవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది.

గిట్టుబాటుధరలు యివ్వకపోగా కాంగ్రెసు (ఐ) ప్రభుత్వం వ్యవసాయానికి కావలసిన ఎరువులు, క్రిమి సంహారక మందులు, విద్యుశ్ఛక్తి మున్నగువాటి ధరలు ఎప్పటికప్పుడు అత్యధికంగా పెంచివేస్తోంది.

రైతువాడే వస్తువులధరలు 1970-71 నాటికి జూలై 1975 నాటికి ట్రాక్టరు ఆయిలు 216 పాయింట్లు, వ్యవసాయపు పనిముట్లు 96.8 పాయింట్లు, సిమెంటు 63.4 పాయింట్లు దుక్కయినుము 76.8 పాయింట్లు, ఎరువులు 115.3 పాయింట్లు, క్రిమిసంహారక మందులు 98.3 పాయింట్లు చొప్పున పెరిగాయి. ఇదే వ్యవధిలో గోధుమ సేకరణ ధర 38.16 శాతము, బియ్యముధర 31.46 శాతము మాత్రమే పెరిగాయి, అంటే రైతు ఎండనక, వాననక, రాత్రనక పగలనక శ్రమించి పండిస్తూవున్న ఉత్పత్తులకు తక్కువధరలే వస్తూ అతనికి వ్యవసాయము నిమిత్తం అవసరమైన వస్తువులకు అధికమైన ధరలు చెల్లించడం వలన రైతాగం పరిస్థితి 'నానాటికి తీసికట్టు నాగంబొట్లు' అన్న సామెతగా తయారయింది.

కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం రైతాంగంపట్ల చూపిన అనాదరణ ఫలితంగా 8 వేల కోట్ల రూపాయల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. ఏటా వందలాది కోట్ల రూపాయల విలువైన వంటనూనెను, ప్రత్తిని దిగుమతి చేసుకుంటున్నాం. అన్నిటికంటే చిత్రమైన విషయ మేమంటే ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రత్తికి లభించిన ధరకూడా ఈనాడు లభించడంలేదు. కాని యిదేకాలంలో ప్రత్తి ఉత్పత్తి ఖర్చు 150 శాతము పెరిగిపోయింది. ఫలితంగా అప్పులోపుట్టి అప్పుతో చనిపోతున్నాడు మన రైతు. ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతులు భూములను అమ్ముకొని వ్యవ

సాయ కూలీలుగా మారుతున్న దయనీయ పరిస్థితి మనకు కనబడుతోంది. 1961 మార్చి 1వ తేదీ నాటికి 8,36,01000 మంది రైతులుండగా 1971 ఏప్రిల్ 1 నాటికి వీరి సంఖ్య 7,81,77000 లకు తగ్గిపోయింది. వ్యవసాయ కూలీలసంఖ్య మొత్తం జనాభాలో నూటికి 17 నుండి 26కు పెరిగింది.

ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెసు (ఐ) ప్రభుత్వంపై గుత్త పెట్టుబడిదారుల ప్రాబల్యమే. కేంద్ర మంత్రుల వద్ద, అధికారులవద్ద వీరు తమ ప్రయోజనాల కనుగుణంగా ప్రచారం జరిపి, నిర్ణయాలు తీసుకునేట్లు చేస్తున్నారు. ప్రత్యేకంగా దక్షిణాది ప్రజలు పండించే ధాన్యము, పుగాకు, ప్రత్తి, మున్నగు పంటల విషయంలో మరింత ఎక్కువ అన్యాయం జరుగుతూంది. కావున వ్యవసాయ పంటల ధరల నిర్ణయాధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆయా రాష్ట్రాలలో అవుతూవున్న వుత్పత్తి వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వాలే కనీస సేకరణ ధరలను నిర్ణయిస్తాయి. ఇటీవల శ్రీ రామారావుగారి ప్రభుత్వం దాళ్వా పంటకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన సేకరణ ధరకు క్వింటాలుకు రూ. 20/- లు ఇవ్వడం అత్యంత ముదావహం. రానున్న సంవత్సరంనుండి రైతుల శ్రమను వాపారస్తుడు లేక పరిశ్రమదారుడు దోచుకొనడానికి వీలులేని ఏర్పాట్లను చేయాలని స్థిర సంకల్పంతో వున్న అన్నగారి ప్రయత్నం జయప్రదం అవుతుందని ఆశిద్దాం.

వ్యవసాయం సుసంపన్నం కావాలంటే తక్కువ రేటుకు దీర్ఘకాలపు అప్పును రైతుకు అందిజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ప్రపంచములోని అనేక దేశాలలో వ్యవసాయక రంగములోని ఆర్థిక అవసరాలను తీర్చడానికి దీర్ఘకాలిక, మధ్యకాలిక ఋణాలను అందించేందుకు సకల చర్యలు తీసుకుంటూ వుండగా భారతదేశంలో మాత్రము అవసరానికి అనుగుణంగా ప్రభుత్వంకాని, సహకార రంగంకాని రైతుల అవసరాలకు ఆదుకోలేదన్నది నగ్న సత్యం. బ్యాంకుల జాతీయకరణ తర్వాత గూడా గ్రామీణ ప్రాంతాలనుండి ప్రజల డిపాజిట్లను పట్టణాలకు తరలించడం జరుగుతోందన్నమాట. మొత్తంమీద పబ్లిక్ రంగంలోని బ్యాంకులు దేశం మొత్తంమీద యిచ్చిన ఋణాలను పరిశీలిస్తే వ్యవసాయానికి ప్రత్యక్షంగా 10 శాతము మాత్రమే వెళ్ళగా మధ్యతరగతి, పెద్దతరహా పరిశ్రమలకు మరియు ప్రయివేటు టోకు వ్యాపారస్తులకు కలిపి సగానికి సగం వెళ్ళింది. వ్యవసాయ రంగానికి వచ్చిన యీ కొద్దిపాటి మొత్తంనుండి ఎక్కువ భాగం 10 ఎకరాలకు మించిన పెద్దరైతులకు వెళ్ళగా కొద్దిభాగం మాత్రం చిన్న రైతులకు లభిస్తోంది.

గ్రామీణ ప్రజలలో అయిదింట రెండు వందలమంది దుర్భర దారిద్ర్యములో క్రుంగుతున్నారు. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చర్మకార, చేతివృత్తులవారి పరిస్థితినా నాటికి దిగజారి పోతోంది. మనదేశంలో చాలా ఎక్కువగా నున్న జనాభా, తక్కువగావున్న పెట్టుబడి అంశాలను దృష్టిలో పెట్టుకునే మహాత్మా గాంధీ కుటీర పరిశ్రమలను, చిన్నతరహా పరిశ్రమలను బాగా అభివృద్ధి చేయాలని అప్పుడే ప్రజలందరికీ పని చూపించవచ్చునని భావించారు. దానికి చిహ్నమే రాట్నం. ఈనాడు మన రాష్ట్రంలో 35 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా సాగిన కాంగ్రెసు పరిపాలన తర్వాత 15 లక్షలమంది నిరుద్యోగులు ఉండటం కాంగ్రెసు (ఐ) అవకతవకల విధానాలకు, దివాళాకోరు తనానికి సజీవ తార్కాణము. పట్టభద్రులైన వేలాదిమందికి ఉద్యోగం కాదుగదా కనీసం వయోపరిమితి పూర్తయ్యేలోగా ఏ చిన్న ఉద్యోగానికికూడా ఇంటర్వ్యూరాని దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలో నెలకొని వున్నది. ఇట్టి పరిస్థితులలో తెలుగుదేశం ప్రభుత్వం శ్రీ నందమూరి తారక రామారావుగారి నాయకత్వంలో ఏర్పడిన స్వల్పవ్యవధిలోనే నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలనే సదుద్దేశంతో, చిత్తశుద్ధితో అహరహము శ్రమించడం ముదావహం. మంగళగిరి స్పైర్ల ఫ్యాక్టరీ, కాకినాడ ఎరువుల కర్మాగారాలు త్వరితతిని చేపట్టడం దీనికి ప్రత్యక్ష నిదర్శనం.

మూడున్నర దశాబ్దాల కాంగ్రెసుపాలనలో సుశిక్షితులైన, ఉత్సాహవంతులైన, సకల అర్హతలు కలిగిన యువ పారిశ్రామిక వేత్తలకు సరైన ఆదరణ యివ్వక, తమ బంధువులకు, తాబేదార్లకు, అసమర్థులకు పరిశ్రమలు స్థాపించుటకు అవకాశాలు కల్పించబడినాయి. అందుచేత అనేకమంది ఉత్సాహవంతులైన యువపారిశ్రామిక వేత్తలు పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకువలస పోవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. కాని శ్రీ నందమూరి నాయకత్వాన ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు ఎక్కడ ఉన్నాసరే మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించబూనితే వారికి సకల సౌకర్యాలు కల్పిస్తామని వారిని ఆహ్వానించడం అత్యంత హర్షదాయకం. అవినీతికి ఆలవాలమైన కాంగ్రెసు ప్రభుత్వ స్వార్థ పరచర్యలతో నిరాశనిస్పృహలకు లోనై సామాజిక స్పృహను త్యజించి అలసత్వంతో జీవితం సాగిస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువకులకు శ్రీ నందమూరి ఆశాకిరణం వలె భాసించారు. నిద్రాణమై యున్న యువశక్తిని వెన్నుతట్టి నిద్రలేపి జాతీయ పునర్నిర్మాణ పథంలో వారిని పునరంకితులను చేశారు. "తెలుగు గంగ" పనిలో తమంతతాముగా ఉత్సాహంతో పాల్గొనడానికి వేలాది మంది తెలుగు యువజనులు నడుంబిగించి ముందుకు రావడం ఎంత హర్షదాయకం। ఇది మనజాతి చరిత్రలోనే అపూర్వం.

ఈ విధమైన ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను చేస్తూ గ్రామీణ ప్రజానీకపుఅభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న అన్న నందమూరికి మనమందరం సైదోడుగా ఉండటం అత్యంత ఆవశ్యకం. ఆరోజునే గాంధీజీ కలలు గన్న రామరాజ్యం అన్న ఆశించిన సుఖరాజ్యం సాధించగలుగుతాం. ఆనాడే గ్రామరాజ్యం " రామ " రాజ్యం అవుతుంది.

శుభాకాంక్షలతో

ది విజయనగరం జిల్లా మోటారు ఆపరేటర్స్ అసోసియేషన్

అధ్యక్షులు : పి. లింగరాజు

ఉపాధ్యక్షులు : గద్దె బాబూరావు

With

best

compliments

from :

Sri Yalamanchili Ramamohan Rao

ARUGOLANU

శుభాకాంక్షలతో :

యం. గోవిందు అండ్ సన్స్

గుంటూరు

With best Compliments from :

FOR THE BEST RESULTS IN YOUR CONSTRUCTION
ALWAYS INSIST UPON

"DURGA BRAND"

Portland Pozzolana Cement

(Indian Standard Specification I. S. 1489-1976)

ADDITIONAL ADVANTAGE

1. **Better Resistance to Soils**
2. **Better Resistance to Acidic Waters**
3. **Better for Marine Works and Underground Works**
4. **Better for Mass Concreting**
5. **Better for Hard Waters**
6. **Reduce Water Seepage**
7. **Develops Better Strength at Long Run**

MANUFACTURERS

The Andhra Cement Co. Ltd.,

Post Box No. 501 - Gandhinagar

VIJAYAWADA - 520 003

PHONES : 73187, 72592, 63424, 73557, 61175, 76007

జనవరి 2వ తేదీ గుడివాడ నియోజకవర్గ జనయాత్ర

"అన్నీ వదులుకుని మీకోసం వచ్చాను"



గుడివాడ ప్రజలకు హామీ - 2-1-'83

జనవరి 5వ తేదీ బారులుతీరి నిలబడిన గుడివాడ నియోజకవర్గ మహిళా ఓటర్లు

మా రామారావును గెలిపించుకు తీరుతాం

"తెలుగుదేశం"

కేంద్ర పరిషత్ సభ్యులు

శ్రీకాకుళం జిల్లా :-

సర్వశ్రీ

పాలిశెట్టి మల్లిబాబు
వైశ్యరాజు శ్రీరామరాజు
తంగి శివన్నారాయణ
గట్టి మహేశ్వరరావు

విజయనగరం జిల్లా :-

యాళ్ళ శశిభూషణరావు
కర్రి రాజినాయుడు
సారివల్లి శివరావు
శెట్టి గంగాధరస్వామి

విశాఖ-రూరల్ :-

రెడ్డి కృష్ణనాయుడు
వోట్లూరి సుధాకరరావు
నూరు వెంకటరావు
మొకర నారాయణరావు

పశ్చిమ గోదావరి జిల్లా :-

కర్రి సీతారామయ్య
బి. వి. సోమరాజు
శ్రీమతి మద్దుల బాలకృష్ణవేణమ్మ
షేక్ మహ్మద్ ఆలీ

కృష్ణా జిల్లా :-

నర్రా సాంబశివరావు
మూల రామారావు
ఎర్నేని నాగేంద్రనాథ్
మాచవరపు మీరయ్య

గుంటూరు జిల్లా :-

గుడిపాడు మల్లిఖార్జునరావు
ఎ. ఛార్లెస్ శోభన్‌కుమార్
గాలి కృష్ణమూర్తి
దేవరకొండ సుబ్బారావు

నెల్లూరు జిల్లా :-

టి. రమేష్‌రెడ్డి
బి. రామదాస్
వి. చిన్నం గోపాల్‌రెడ్డి
మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్

చిత్తూరు జిల్లా :-

సర్వశ్రీ

యస్. పి. వీరరాఘవులునాయుడు
వి. ఆర్. మోహన్
టి. ప్రకాశంరెడ్డి
జి. ఎ. షౌకర్ ఆలీ

కడప జిల్లా :-

ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి
బి. చిదంబరం
డా॥ యం. వేణుగోపాలరెడ్డి
వై. బాలిరెడ్డి

అనంతపురం జిల్లా :-

జబ్బార్
బి. వి. చౌదరి
కె. గోవిందప్ప
వి. అశ్వర్థనారాయణ

కర్నూలు జిల్లా :-

కె. వెంకటస్వామి
బి. వి. రెడ్డి
కె. రామచంద్రారెడ్డి
శిఖామణి

మహబూబ్‌నగర్ జిల్లా :-

వి. రాధాకృష్ణ
వి. కృష్ణారెడ్డి
టి. వి. ఆర్. శాస్త్రి
యం. ఖలీల్ రహమాన్

హైదరాబాద్ సిటీ :-

పి. ఉపేంద్ర
కె. వి. రమణారావు
యం. అన్సార్ బేగ్
కె. గోపాల్

మెదక్ జిల్లా :-

చంద్రశేఖర్
కూర వెంకటేశం
తుర్లపాటి సత్యనారాయణ
కరణం వెంకటేశం

నిజామాబాద్ జిల్లా :-

సర్వశ్రీ

టి. పండరి
మహమ్మద్
పి. పాపేశ్వరరావు
ఎ. మహిపాల్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా :-

పిన్నమనేని సత్యనారాయణ
పి. వాసుదేవ్
డా॥ వెంకటకృష్ణారావు
వి. కె. ప్రభాకర్

కరీంనగర్ జిల్లా :-

జనార్థన్ రెడ్డి
ఎర్ల మల్లయ్య
కె. వి. రాజేశ్వరరావు
రాజేంద్రప్రసాద్

వరంగల్ జిల్లా :-

జన్నారెడ్డి జితేందర్ రెడ్డి
బోనేపూడి రమేశ్ బాబు

సర్వశ్రీ

వి. టి. దశరథ్
యం. ప్రమోద్ పాల్ రెడ్డి

ఖమ్మం జిల్లా :-

యెట్టి అశ్వవతి
పాశం రంగారావు
కుతుంబాక బసవనారాయణ
కాజా రామమోహనరావు

నల్గొండ జిల్లా :-

కె. వి. సత్యనారాయణ
శ్రీమతి శాంతాదేవి
విజయనారాయణరెడ్డి
యల్. నర్సింగ్ నాయక్

తూర్పుగోదావరి జిల్లా :-

యం. బాబి
కె. వరిమిరెడ్డి
శ్రీమతి దుర్గం నాగమణి
కె. తాతారావు

"తెలుగుదేశం"

కేంద్ర ప్రతినిధుల మహాసభ ప్రతినిధులు

శాసన సభ్యులు

శ్రీకాకుళం జిల్లా :-

	సర్వశ్రీ
ఇచ్ఛాపురం	మండవ వెంకట కృష్ణారావు
టెక్కలి	అట్టాడ జనార్దనరావు
హరిశ్చంద్రాపురం	కింజరపు ఎర్రన్నాయుడు
నర్సన్నపేట	నిమ్మా ప్రభాకరరావు
పాతపట్నం	తోట తులసీదాస్ నాయుడు
కొత్తూరు	గోపాలరావు, నిమ్మల
వణుకూరు	కిమ్మిడి కళా వెంకటరావు
పాలకొండ	గోనేపాటి శ్యామారావు
ఆమదాలవలస	తమ్మినేని సీతారాం
శ్రీకాకుళం	తంగి సత్యనారాయణ
ఎచ్చెర్ల	కావలి ప్రతిభాభారతి

విజయనగరం జిల్లా :-

	సర్వశ్రీ
పార్వతీపురం	మరిశెర్ల వెంకటరామనాయుడు
సాలూరు	బోయిన రాజయ్య
బొబ్బిలి	నంబంగి వెంకట చిన్నఅప్పల నాయుడు
తెర్లాం	జయప్రకాష్, తెంటు
చీపురుపల్లి	శ్రీమతి త్రిపురాన వెంకటరత్నం
గజపతినగరం	జంపన సత్యనారాయణరాజు
విజయనగరం	పూసపాటి అశోకగజపతిరాజు
భోగాపురం	వత్తివాడ నారాయణ స్వామి నాయుడు
ఉత్తరాపల్లి	కోళ్ళ అప్పలనాయుడు
శృంగవరపుకోట	దుక్కు లబుడు బాలికి

విశాఖపట్నం జిల్లా :-

భీమునిపట్నం	పూసపాటి ఆనందగజపతిరాజు
విశాఖపట్నం-1	శ్రీమతి గ్రంధి మాధవి
విశాఖపట్నం-2	ఈశ్వరపు వాసుదేవరావు
వెందుర్తి	పతకంశెట్టి అప్పలనర్సింహం

విశాఖపట్నం జిల్లా :-

సర్వశ్రీ

మాడుగుల	రెడ్డి సత్యనారాయణ
చోడవరం	గూనూరు ఎర్రునాయుడు
అనకాపల్లి	రాజా కన్నబాబు
వరవాడ	వెలా అప్పలనాయుడు
యలమంచిలి	కె. కె. వి. సత్యనారాయణరాజు
పాయకరావుపేట	శ్రీమతి గంటెల సుమన
నర్సీపట్నం	చింతకాయల అయ్యన్నపాత్రుడు
చింతపల్లి	కోరాబు వెంకటరత్నం

తూర్పు గోదావరి జిల్లా :-

ఎల్లవరం	చిన్న జోగారావు
బూరుగుపూడి	పెందుర్తి సాంబశివరావు
రాజమండ్రి	గోరంట్ల బుచ్చయ్యచౌదరి
కడియం	గిరిజాల వెంకటస్వామినాయుడు
జగ్గంపేట	తోట సుబ్బారావు
పెద్దాపురం	బలుసు రామారావు
ప్రత్తిపాడు	ముద్రగడ్డ పద్మనాభం
తుని	యనమల రామకృష్ణుడు
పిఠాపురం	వెన్నా నాగేశ్వరరావు
సంపర	తిరుమాని సత్యలింగనాయకర్
కాకినాడ	ముత్తా గోపాలకృష్ణ
తాళ్ళరేవు	చిక్కాల రామచంద్రరావు
అనపర్తి	నల్లమిల్లి మూలారావు
రామచంద్రాపురం	రాజా కాకర్లపూడి రామచంద్రరాజు
ఆలమూరు	వల్లూరి నారాయణమూర్తి
ముమ్మిడివరం	శ్రీమతి వలతాటి రాజాసక్కుబాయి
అళ్ళవరం	అనితాబత్తుల జోగీశ్వర వెంకట బుచ్చిమహేశ్వరరావు
అలంపురం	మెట్ల సత్యనారాయణరావు
కొత్తపేట	చిర్లా సోమసుందరరెడ్డి
నాగారం	ఉండ్రు కృష్ణారావు
రాజోలు	అల్లూరి వెంకట సూర్యనారాయణ రాజు

పశ్చిమ గోదావరి జిల్లా :-

సర్వశ్రీ

నర్సాపూర్	చేగొండి వెంకటరామజోగయ్య
పాలకొల్లు	అల్లు వెంకటసత్యనారాయణ
ఆచంట	కోట భాస్కరరావు
భీమవరం	పెనుమత్స వెంకట నర్సింహరాజు
ఉండి	కలిదిండి రామచంద్రరాజు
పెనుగొండ	శ్రీమతి పత్తిమనెమ్మ
తణుకు	చిట్టూరి వెంకటేశ్వరరావు
అత్తిలి	వేగిసెన కనకదుర్గా వెంకట సత్యనారాయణరాజు
ఉంగుటూరు	కంఠమని శ్రీనివాసరావు
దెందులూరు	గారపాటి సాంబశివరావు
ఏలూరు	చెన్నకేశవుల రంగారావు
గోపాలపురం	కారుపాటి వివేకానంద
కొవ్వూరు	పెండ్రాల వెంకట కృష్ణారావు
పోలవరం	మొడియం లక్ష్మణరావు

కృష్ణా జిల్లా :-

జగ్గయ్యపేట	అక్కినేని లోకేశ్వరరావు
నందిగామ	వసంత నాగేశ్వరరావు
విజయవాడ వెస్ట్	బి యస్. జయరాజు
విజయవాడ ఈస్ట్	అడుసుమిల్లి జయప్రకాశ్
కంకిపాడు	దేవినేని రాజశేఖర్
మైలవరం	నిమ్మగడ్డ సత్యనారాయణ
తిరువూరు	మిర్యాల పూర్ణానంద్
గన్నవరం	మునుసూరు రత్నబోస్
గుడివాడ	నందమూరి తారకరామారావు
మల్లేశ్వరం	అంకం ప్రభాకరరావు
బందర్	బొర్రా వెంకటస్వామి
నిడుమోలు	గోవాడ మల్లిఖార్జునరావు

గుంటూరు జిల్లా :-

కూచినపూడి	మోపిదేవి నాగభూషణం
రేపల్లె	డా॥ యడ్ల వెంకటరావు
వేమూరు	నాదెండ్ల భాస్కరరావు
దుగ్గిరాల	మర్రెడ్డి వెంకటశివరామకృష్ణారెడ్డి
తెనాలి	అన్నాబత్తుని సత్యనారాయణ
పొన్నూరు	ధూళిపాల వీరయ్యచౌదరి
బాపట్ల	చెన్నపాటి విజయరామరాజు
ప్రత్తిపాడు	మాకినేని పెదరత్తయ్య
గుంటూరు-1.	ఉమర్‌ఖాన్ పఠాన్
గుంటూరు-2.	నిశంకరరావు వెంకటరత్నం
మంగళగిరి	డా॥ యం. యస్. యస్. కోటేశ్వరరావు
తాడికొండ	జె. ఆర్. పుష్పరాజు
సత్తెనపల్లి	శ్రీమతి నన్నపనేని రాజకుమారి
పెదకూరపాడు	అల్లంశెట్టి విశ్వేశ్వరరావు
గురజాల	జూలకంటి నాగిరెడ్డి
మాచర్ల	కొర్రపాటి సుబ్బారావు
నర్సరావుపేట	డా॥ కోడెల శివప్రసాదరావు
చిలకలూరిపేట	ఖాజా కృష్ణమూర్తి

ప్రకాశం జిల్లా :-

చీరాల	చిమటా సాంబు
పర్చూరు	దగ్గుబాటి చౌదరి
అద్దంకి	డా॥ బాచిన చెంచుగరటయ్య

ప్రకాశం జిల్లా :-

	సర్వశ్రీ ...
ఒంగోలు	పనుగుపాటి కోటేశ్వరరావు
సంతనూతలపాడు	ఆరేటి కోటయ్య
కనిగిరి	ముక్కు కాశిరెడ్డి
కొండెపి	మోరుబోయిన మాలకొండయ్య
పర్చూరు	కాట్ూరి నారాయణస్వామి
మార్కాపూర్	వి. వి. నారాయణరెడ్డి
గిద్దలూరు	ముడియం పీరారెడ్డి

నెల్లూరు జిల్లా :-

కావలి	పొట్లపల్లి వెంగళరావు
అలూరు	బెజవాడ పాపిరెడ్డి
కొవ్వూరు	నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
ఆత్మకూరు	ఆనం వెంకటరెడ్డి
రాపూరు	మలిరెడ్డి ఆదినారాయణరెడ్డి
నెల్లూరు	ఆనం రామనారాయణరెడ్డి
సర్వేపల్లి	పెంచలరెడ్డి చెన్నారెడ్డి
గూడూరు	జోగి మస్తానయ్య
సూళ్లూరుపేట	నట్టి ప్రకాశం
వెంకటగిరి	నల్లపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

చిత్తూరు జిల్లా :-

శ్రీకాళహస్తి	అద్దూరి దశరథరామిరెడ్డి
సత్యవేడు	తలారి మనోహర్
నగరి	ఇ. వి. గోపాలరాజు
పుత్తూరు	గాలిముద్దు కృష్ణమనాయుడు
వేపంజేరి	తలారి రుద్రయ్య
చిత్తూరు	శ్రీమతి ఝాన్సీలక్ష్మి
పలమనేరు	ఆంజనేయులు
కుప్పం	యన్. నాగస్వామినాయుడు
పుంగనూరు	బగ్గిడి గోపాల్
మదనపల్లి	రాజకొండ నారాయణరెడ్డి
వాయల్పాడు	చింతల సురేందర్ రెడ్డి
పీలేరు	చల్లా ప్రభాకరరెడ్డి
చంద్రగిరి	మేడసాని వెంకట్రామనాయుడు
తిరుపతి	డా॥ కత్తుల శ్యామల

కడప జిల్లా :-

కోడూరు	సెట్టిపల్లి శ్రీనివాసులు
లక్కిరెడ్డిపల్లి	రెడ్డిప్పగిరి రాజగోపాల్ రెడ్డి
కడప	సిరిగిరెడ్డి రామమునిరెడ్డి
ప్రొద్దుటూరు	మల్లెల రమణారెడ్డి
జమ్మలమడుగు	పొన్నపురెడ్డి శివారెడ్డి
కమలాపురం	వడ్డమాని వెంకటరెడ్డి

అనంతపురం జిల్లా :-

	సర్వశ్రీ ...
కదిరి	మహ్మద్ షకీర్
నల్లమడ	కె. రామచంద్రారెడ్డి
గోరంట్ల	డా॥ వి. కేశన్న
హిందూపురం	వి. రంగనాయకులు
పెనుగొండ	యన్. రామచంద్రారెడ్డి
కళ్యాణదుర్గం	టి సి. మారప్ప
ఉరవకొండ	వై. భీమిరెడ్డి
గుత్తి	వత్తి రాజగోపాల్
సింగనమల	పి. గురుమూర్తి
అనంతపూర్	డి. నారాయణస్వామి
ధర్మవరం	జి నాగిరెడ్డి
తాడిపత్రి	ముతాల్ల కేశవరెడ్డి

కర్నూలు జిల్లా :-

ఆలూరు	కె. బసప్ప
అదోని	యన్. ప్రకాశ్ జైన్
ఎమ్మిగనూరు	బి. వి. మోహన్ రెడ్డి
కర్నూలు	రాంభూపాల్ చౌదరి
కోయలకుంట	బి. నర్సింహారెడ్డి
ఆళ్ళగడ్డ	యన్. వి. సుబ్బారెడ్డి
పాణ్యం	చల్లా రామకృష్ణారెడ్డి
నంద్యాల	సంజీవరెడ్డి
ఆత్మకూరు	బుడ్డా వెంగళరెడ్డి

మహబూబ్‌నగర్ జిల్లా :-

అచ్చంపేట	పుట్టపాగ మహేంద్రనాథ్
జడ్చర్ల	యం. కృష్ణారెడ్డి
మహబూబ్‌నగర్	పి. చంద్రశేఖర్
వనపర్తి	బాల కిష్టయ్య
ఆలమూరు	రజనీబాబు
అమరచింత	మహ్మద్ ఇస్మాయిల్

హైద్రాబాద్ జిల్లా :-

ముషీరాబాద్	శ్రీపతి రాజేశ్వర్
సనత్‌నగర్	కుమారి కాట్రగడ్డ ప్రసూన
సికింద్రాబాద్	మేచినేని కిషన్‌రావు
ఖైరతాబాదు	యం. రామచంద్రరావు
సికింద్రాబాద్	
కంటోన్‌మెంట్	యన్. ఎ. కృష్ణ
మహరాజ్‌గంజ్	పి. రామస్వామి

మెదక్ జిల్లా :-

గజ్వేల్	అల్లంసాయిలు
నారాయణఖేడ్	యం. వెంకట్ రెడ్డి
మెదక్	కరణం రామచంద్రరావు

నిజామాబాదు జిల్లా :-

సర్వశ్రీ

బాలకొండ	జి. మధుసూదన్‌రెడ్డి
ఎల్లారెడ్డి	కిషన్‌రెడ్డి
బాన్సువాడ	కిషన్‌సింగ్
బోధన్	బి. సాంబశివరావు చౌదరి
నిజామాబాదు	డి. సత్యనారాయణ
డిచ్‌పల్లి	మాదవ యం. జె. థామస్ చౌదరి

ఆదిలాబాదు జిల్లా :-

నిర్మల్	అయిండ్ల భీమారెడ్డి
లక్సెట్టిపేట	మాదవకపు మురళిమనోహర్‌రావు
సిరిపూర్	కె. వి. నారాయణరావు

కరీంనగర్ జిల్లా :-

మ్యాడారం	మాతంగి నర్సయ్య
హుజురాబాదు	కొత్త రాజిరెడ్డి
చొప్పదండి	గుర్ర మాదవరెడ్డి
జగిత్యాల	టి. జీవన్‌రెడ్డి
సిర్సిల్లా	వుచ్చిడి మోహన్‌రెడ్డి

వరంగల్ జిల్లా :-

చెర్యాల	నిమ్మ రాజరెడ్డి
జనగాం	రొండ్ల లక్ష్మారెడ్డి
వరంగల్	బండారు నాగభూషణరావు
హన్మకొండ	యన్. సత్యనారాయణ

ఖమ్మం జిల్లా :-

సర్వశ్రీ

కొత్తగూడెం	కోనేరు నాగేశ్వరరావు

నల్గొండ జిల్లా :-

సూర్యాపేట	ఈద దేవయ్య
కోదాడ	వీరేపల్లి లక్ష్మినారాయణరావు
చలికుర్తి	కుందూరు జానారెడ్డి
ఆలేరు	మోత్కుపల్లి నర్సింహులు

విధాన మండలి సభ్యులు,

విశాఖ జిల్లా	ఆర్. యస్. కృష్ణమూర్తి రాజు
పశ్చిమ గోదావరి జిల్లా	యం. నరేంద్రనాథ్
నిజామాబాద్ జిల్లా	యం. గంగారెడ్డి
ఖమ్మం జిల్లా	యన్. హిమవంతరావు
కడప జిల్లా	కె. శివానందరెడ్డి

పార్లమెంటు సభ్యులు

నెల్లూరు జిల్లా	పుచ్చలపల్లి పెంచలయ్య
హైద్రాబాదు	బి. సత్యనారాయణరెడ్డి

జిల్లా పరిషత్ ఛైర్మన్లు

కృష్ణాజిల్లా	సుంకర సత్యనారాయణ
ప్రకాశం జిల్లా	జి. హనుమంతరావు
నెల్లూరు జిల్లా	డా॥ సి. హెచ్. బాలచెన్నయ్య
మహబూబ్‌నగర్ జిల్లా	బి. గోపాలరెడ్డి
తూర్పు గోదావరి జిల్లా	బొడ్డు భాస్కర రామారావు

నియోజకవర్గం నుండి వచ్చు ప్రతినిధులు

శ్రీకాకుళం జిల్లా :-

సర్వశ్రీ

ఇచ్చాపురం	1.
	2.
సోంపేట	బెందాళం రామమూర్తి
	మెట్ట తాతయ్య
టెక్కలి	దొంకాన రామకృష్ణరావు
	అట్టాడ ప్రసాదరావు
హరిశ్చంద్రపురం	వల్లి సూర్యనారాయణ
	చల్ల నారాయణ
నర్సన్న పేట	1.
	2.
పాతపట్నం	మాతల లోకనాథం
	లావాటి సాయిరాజు
కొత్తూరు	తాండ్రోతు అప్పనాయుడు
	భోగి వెంకటరమణ

సర్వశ్రీ

ఉణుకూరు	బి. వాసుదేవరావు నాయుడు
	కె. సాంబమూర్తి
పాలకొండ	యం. క్రిష్ణమూర్తి
	సమతం సోంబాబు
ఆముదాలవలస	కిల్లి విశ్వేశ్వరరావు
	వరదా గోవిందరాజులు
శ్రీకాకుళం	సున్నా అచ్యుతరావు
	ఇప్పిలి శేషగిరిరావు
ఎచ్చెర్ల	తంతులూరి కృష్ణమూర్తి రాజు
	నడిమింటి అప్పలనరశి నాయుడు

విజయనగరం జిల్లా :-

పార్వతీపురం	యర్రం క్రిష్ణమూర్తి
	మూడడ్ల ఎరుకునాయుడు
సాలూరు	పత్తిగూళ్ళ ఎల్లం నాయుడు
	మూడెడ్ల సత్యనారాయణ

విజయనగరం జిల్లా :-

బొబ్బిలి సర్వశ్రీ	మర్రాపు సత్యనారాయణ
	రెడ్డి స్వామినాయుడు
తెర్లాం	శ్రీమతి కాశీభట్ల సీత
	కర్రి ప్రభాకరరావు
చీపురుపల్లి	మాడుగుల పాపారావు
	రావాడ వెంకటరావు
గజపతినగరం	గద్ది గాంధీనాయుడు
	సాగి నారాయణమూర్తిరాజు
విజయనగరం	పిల్లా అప్పలస్వామినాయుడు
	జి. అప్పలరాజు
సత్తివాడ	బయిగెడ్డి సూర్యనారాయణ
	చింతపల్లి సూర్యనారాయణ
భోగాపురం	చిల్ల పెదశంకరరెడ్డి
	రెడ్డి నారాయణస్వామి
ఉత్తరాపల్లి	గొంప శ్రీరాములునాయుడు
	గనివాడ దండు
శృంగవరపుకోట	మోపాడ వెంకటరమణ
	కలవలపల్లి జగ్గారావు
నాగూరు	కోట రామారావు
	శ్రీమతి వెంపటాపు భారతి

విశాఖ రూరల్ :-

భీమునిపట్నం	దంతులూరి వెంకట సత్యనారాయణరాజు
	బోదిరెడ్డి శ్రీరామమూర్తి
పాడేరు	సల్లంగి నారాయణ
	బొండా మత్స్యలింగం
మాడుగుల	రావాడ సింహాద్రి నాయుడు
	పాలకుర్తి శ్రీనివాసరావు
చోడవరం	వి. ముత్యాలునాయుడు
	బొడ్డు జోగినాయుడు
అనకాపల్లి	దంతులూరి సూర్యనారాయణరాజు
	వి. ఆర్. సి. మూర్తి
పరవాడ	పి. ఆనందగజపతిరావు
	బండారు నారాయణ
యలమంచిలి	చింతలపాటి బుచ్చివెంకటపతిరాజు
	బంధం సూర్యనారాయణ
పాయకరావుపేట	శ్రీమతి కిమిడి కమలాదేవి
	వీరభద్రరావు
నర్సీపట్నం	1.
	2.

విశాఖ జిల్లా :-

విశాఖపట్నం -1	1.
	2.
	సర్వశ్రీ
విశాఖపట్నం -2	టి. కరుణానిధి
	కొణతాల అప్పారావు
పెందుర్తి	యం. సుబ్బారావు
	అవగెడ్డ అప్పలనాయుడు

తూర్పు గోదావరి జిల్లా :-

ఎల్లవరం	పూసర్ల జ్ఞానభూషణం
	కారం బాబూరావు
బూరుగుపూడి	పెందుర్తి నాగరత్నం
	పోలి సూర్యారావు
రాజమండ్రి	కక్కిరాల సత్యసాయికుమార్
	మోతా నారాయణరావు
కడియం	అడపా వీరవెంకట సత్యనారాయణ
	గళ్ళా సత్యనారాయణ
జగ్గంపేట	తోట వీరవెంకట సత్యనారాయణమూర్తి
	కోర్సు లచ్చయ్యదొర
పెద్దాపురం	డా॥ గోలి బాబీ
	డా॥ యార్లగడ్డ రామారావు
పత్తిపాడు	గోడె లక్ష్మీపతిరావు
	వెమన వీరాస్వామి అనే చంటిబాబు
తుని	నల్లపరాజు రామచంద్రరాజు
	చోడిశెట్టి నూకరాజు
పిఠాపురం	1.
	2.
సంపర	యన్. రామకృష్ణారెడ్డి
	గిరజాల సింహాద్రిరాజు
కాకినాడ	సకలా సోమరాజు
	సూరపనేని ప్రసాద్ చౌదరి
తాళ్లరేవు	కాకర్లపూడి సీతారామరాజు
	సత్యంశెట్టి పట్టాభిరామయ్య
అనపర్తి	తేతలి సత్తిరెడ్డి
	చింతలపూడి సత్తిరాజు
రామచంద్రపురం	బులుసు సూర్యనారాయణ
	యస్.వి.వి.వి.యస్. వర్మ
ఆలమూరు	వల్లూరి సత్తిరాజు
	గొడవర్తి రామచంద్రరావు
ముమ్మిడివరం	పండు కృష్ణమూర్తి
	రామాయణం అప్పారావు
అల్లవరం	ఆకుల సూర్యనారాయణమూర్తి
	అయితాబత్తుల వెంకటేశ్వరరావు
అమలాపురం	మేడిద సూర్యనారాయణ
	చిక్కాల నరసింహమూర్తి
కొత్తపేట	నయ్యపరాజు గాంధీరాజు
	జి. వి. సత్యనారాయణరెడ్డి

తూర్పు గోదావరి జిల్లా :-

	సర్వశ్రీ
నగరం	వక్కలంక కైలాసనాథశర్మ
	కణదల బాబ్జీ చౌదరి
రాజోలు	ముదునూరి వేణుగోపాల కృష్ణం రాజు
	బిక్కిన గోపాలకృష్ణారావు

పశ్చిమ గోదావరి జిల్లా :-

నరసాపూర్	గోటేటి రాధాకృష్ణ
	పెనుగొండ మల్లేశ్వరరావు
పాలకొల్లు	అందే పిచ్చయ్య
	కొయ్యాన పోలయ్య
ఆచంట	బోళ్ల నరేంద్ర
	ముడికల సుబ్బారావు
భీమవరం	మంతెన వెంకట రాయపరాజు
	అంకెళ్ల రామస్వామి శాస్త్రి
ఉండి	పెన్మెత్స కృష్ణంరాజు
	చెన్నంశెట్టి వెంకట నాగకృష్ణ సూర్యవరప్రసాద్
పెనుగొండ	ప్రత్తి శేషయ్య
	గొల్ల మోహనరావు
తణుకు	తోట సుబ్బారావు
	బొల్లి సత్యనారాయణ
అత్తిలి	గుడిమెట్ల సత్తిరెడ్డి
	మంతెన ధర్మరాజు
తాడేపల్లిగూడెం	సి. వరహా వెంకట లక్ష్మీ నరసింహస్వామి
	ఆకాశపు అప్పల నరసింహారావు
ఉంగుటూరు	యస్. ఆర్. కె. వి. వి. ఆర్. సుంకవల్లి
	వకుళాభరణం సిరిపురం జగన్నాథాచార్యులు
దెందులూరు	ఆలపాటి శివరామకృష్ణ
	లంక రంగారావు
ఏలూరు	పిల్లా నారాయణరావు
	కె. సుభాష్ చంద్రబోస్
గోపాలపురం	శెట్టి ఆనందరావు
	గెడా వివేకానంద
కొవ్వూరు	కొత్తపల్లి శ్రీరాములు
	తేగలపల్లి వీరరాజు
పోలవరం	మండవ లక్ష్మణరావు
	కొణతాల నారాయణస్వామి
చింతలపూడి	1.
	2.

కృష్ణా జిల్లా :-

	సర్వశ్రీ
జగ్గయ్యపేట	1.
	2.
నందిగామ	పోశాని రాధాకృష్ణమూర్తి
	పుష్పాల శేషయ్య
మైలవరం	దగ్గుమల్లి మధుసూదనరావు
	వజ్రాల బ్రహ్మరెడ్డి
తిరువూరు	దేవభక్తుని సీతారాంప్రసాద్
	కొల్లి మాధవరావు
నూజివీడు	జాస్తి రామలింగేశ్వరరావు
	దేవినేని అచ్చయ్య అనే రాధాకృష్ణరావు
గన్నవరం	తాతినేని రవికుమార్
	గోగినేని లజపతిరాయ్
ఉయ్యూరు	1.
	2.
గుడివాడ	తుమ్మల చౌదరి
	మన్నె కోటేశ్వరరావు
ముదినేపల్లి	దుగ్గిరాల త్రివిక్రమరావు
	మురుగుడు రంగారావు
కైకలూరు	నైదు గంగరాజు
	నంబూరి వెంకట నరసింహరాజు
మల్లేశ్వరం	కాగిత వెంకట్రావు
	బూర్లగడ్డ రామకృష్ణ
బందరు	1.
	2.
నిడుమోలు	పర్చూరు పూర్ణచంద్ర
	చిన్నం సుబ్బారావు
అవనిగడ్డ	1.
	2.

విజయవాడ :-

విజయవాడ-పశ్చిమ	1.
	2.
విజయవాడ-తూర్పు	1.
	2.
కంకిపాడు	1.
	2.

గుంటూరు జిల్లా :-

కూచినపూడి	యం. యస్. వి. మార్కండేయరావు
	నాయుడు వెంకటేశ్వరరావు
రేపల్లె	వేములపల్లి రాజేశ్వరరావు
	శామ్యూల్ జాన్
వేమూరు	లంకపల్లి రాఘవయ్య
	యలవర్తి హైమారావు

గుంటూరు జిల్లా :-

	సర్వశ్రీ
దుగ్గిరాల	నిమ్మగడ్డ మురళీకృష్ణ
	సుంకర వెంకట్రామయ్య
తెనాలి	అన్నాబత్తుని బాబూరావు
	వల్లూరు రంగారావు
పొన్నూరు	వంకాయలపాటి సుబ్బారావు
	కొసరాజు వెంకటరాయుడు
బాపట్ల	షేక్ ఆదం షఫీ
	చినుకుల వెంకటేశ్వర్లు
ప్రత్తిపాడు	చెన్నుపాటి యానాదిరావు
	వాసిమళ్ళ ప్రసాదరావు
గుంటూరు-1	షేక్ సైదా సాహెబ్
	సంగపు బసవ శంకర్
గుంటూరు-2	యలమంచిలి శివాజీ
	వాసిమళ్ళ శంకరరావు
మంగళగిరి	గోలి గోపాలరావు
	పాలెపు రామారావు
తాడికొండ	వెంపరాల నాగేశ్వరరావు
	జొన్నకూటి కృష్ణారావు
సత్తెనపల్లి	ద్రోణాదుల రోశిరెడ్డి
	సుధాకర్ యన్. బండారు
